# 1) పృధ్విని స్వర్గముగా మార్చటానికి కావలసిన శక్తులు

## హ్రీం - శ్రీం - క్లీం

హ్రీం - శ్రీం - క్లీం అనేవి మూడు బీజాక్షరములు, అంటే మూడు ఆవరణలు.

**క్లీం**:- సాధారణముగా మనిషి క్లీం పరిధిలో జీవిస్తాడు. అంటే వాడికి స్వంత నిర్ణయాలు ఏమీ ఉండవు. అబ్బాయికి చదువు చదివించాలి, అమ్మాయికి పెళ్లి చేయాలి. అనారోగ్యముగా ఉంటే మందు వేసుకోవాలి. ఇవి మన నిర్ణయాలు కావు. అవసరముతో వచ్చే నిర్ణయములు. కానీ జీవితములో కాలాన్ని ఉపయోగించుకున్న వాడు క్లీం బీజ సాధకుడు. సమయాన్ని ఉపయోగించుకోని వాడు సాధకుడు కానే కాడు. ఎవరి పవిత్ర శరీరము కాలము మీద చెరగనటువంటి పాద ముద్రలు వేసిందో వారిని మహాత్ములు అంటాము. వారి ఆచరణలు మనకు మార్గదర్శక సూత్రములు. మన దేశములోనే కాదు, విదేశాలలో కూడా. ఇక్కడ గాంధీ అయితే, అక్కడ మార్టిన్ లూథర్ కింగ్. ఇక్కడ నెహ్రూ అయితే అక్కడ కెన్నడీ. ఇక్కడ ఒక లీడర్ అయితే అక్కడ ఒక లీడర్. కానీ వీరందరు లక్ష్యం కొరకు కాలాన్ని ఉపయోగించుకున్నవారు. ఒక లక్ష్యము కొరకు కాలాన్ని ఉపయోగించుకునే వ్యక్తులు క్లీం బీజ సాధకులు. అది ఏ లక్ష్యం అయినా కావచ్చు.

**శ్రీం**:- కొంత మంది సాధకులు వనరులను బాగా ఉపయోగించుకుంటారు. వ్రాసిన మాటలను కాపీ చెయ్యడం కష్టం కనుక ప్రింటింగ్ మిషన్ కనిపెట్టాడు. చెప్పింది విని గుర్తుపెట్టుకోవడం కష్టం కనుక టేప్‌రికార్డర్‌ని కనిపెట్టాడు. జరిగిన సంఘటనలు యధాతథంగా చూడాలంటే వీడియో కనిపెట్టాడు. లెక్కలు వేగముగా చేయాలంటే కంప్యూటర్ కనిపెట్టాడు. వీరందరు శ్రీం బీజ సాధకులు. వనరుల సామర్థ్యాన్ని పెంచే సాధకులు. వీరు క్లీం బీజ సాధకుల కన్నా ఒక మెట్టు పైన ఉంటారు. ఎందువల్లనంటే క్లీం బీజ సాధకులు ఉన్న సమయాన్ని ఉపయోగించుకుంటే, శ్రీం బీజ సాధకులు సమయాన్ని అనంతంగా పెంచుతారు. ఈ రోజు పోస్టు చేసిన ఉత్తరం వేరే దేశం చేరాలంటే, సముద్ర తపాలా ద్వారా కొన్ని నెలలు పడుతుంది. కానీ ఈనాడు ఉన్న ఇమెయిల్ ద్వారా తక్షణమే వెళ్లిపోతుంది. అంటే సమయాన్ని ఎన్నో రెట్లు పెంచుతున్నారు. నెలల కాలాన్ని ఒక సెకండులో చేసేసారు. క్లీంని ఉపయోగించుకోవడం శ్రీం. సంపద అంటే అది. సంపద కావాలనే బాధ ఉంది తప్ప సమయాన్ని ఎలా ఉపయోగించుకోవాలో



అర్థం చేసుకొనడం లేదు.

శ్రీం బీజ సాధకుడు కాలమును వేగముగా ఉపయోగించుకుంటాడు. కాలమును వేగముగా ఉపయోగించుకోవాలంటే మనుష్యులు కావాలి. డబ్బు కాదు. డబ్బుతో మనుష్యులను ఉపయోగించుకోవచ్చనే భ్రమ మనుష్యులలో ఉన్నది. డబ్బు అవసరమే కానీ బాగా డబ్బున్న వాళ్లని చూస్తే తెలుస్తుంది. వాడెప్పుడు పోతాడా, ఆ ఆస్థి ఎప్పుడు చేతికి వస్తుందా అని ఎదురు చూసే వాళ్లు తారసపడుతూ ఉంటారు. డబ్బు మనుష్యుల ప్రేమను సంపాదించలేదు. ప్రేమ ఉంటే ఆటోమేటిగ్గా కలిసి పని చేస్తారు. కలిసి పని చేయలేకపోతున్నారు అంటే శ్రీం బీజ సాధన అర్థం కావడం లేదు. అర్థం కావాలంటే కలిసి పని చేయాలి. లక్ష్యం ఉంటే కలిసి పని చేస్తారు. ఇది శ్రీం బీజ సాధన.

**హ్రీం**:- దీని కన్న ఇంకో మెట్టు పైన హ్రీం బీజ సాధన ఉన్నది. హ్రీం బీజసాధన సంకల్పం యొక్క సాధన, వనరుల యొక్క సాధన కాదు. వనరుల సామర్థ్యాన్ని పెంచడం కాదు. కాలము యొక్క సద్వినియోగము కాదు. అసలు కాలాన్ని, వనరులని సృష్టించేటటువంటి సాధన హ్రీం బీజ సాధన.

హ్రీం బీజ సాధనని మహా సరస్వతి సాధన అని, శ్రీం బీజ సాధనను మహాలక్ష్మి సాధన అని, క్లీం బీజ సాధనను మహాకాళీ సాధన అని అరవిందో అంటారు. చాలా మంది గురువుల శిష్యులు మహాకాళీ సాధన దగ్గరే ఆగిపోతారు. ఎందుకంటే సాధకులు ఒక రిజిడ్ టైమ్ టేబుల్‌లో (స్థిర సమయపు గాడిలో) పడతారు. ఫలానా గురువు శిష్యుడయితే ఈ సమయానికి గాయత్రి యజ్ఞం చేసుకుంటూ ఉంటాడు, ఫలానా సమయానికి ప్రాణాయామం చేయాలి అని చేసుకుంటూ ఉంటాడు. రామకృష్ణ పరమహంస శిష్యుడైతే ఫలానా సమయానికి ఈ పని చేసుకోవాలి అని, యోగానంద శిష్యుడైతే ఈ పని చేసుకోవాలి అని ఒక స్థిరమైన దైనందిన కార్యక్రమాలలో పడిపోతాడు. అదే క్లీం సాధన అంటే. కానీ ఈ కార్యక్రమాలలో శ్రీం ఉండదు. లక్ష్యం అనేదిఉండదు. అందువలన సాధకులందరూ సాధారణంగా మహాకాళి సాధన దగ్గర ఆగిపోతారు. కానీ అది గురువుల తప్పు కాదు, సాధకుల తప్పు.

కొంతమంది సాధకులు శ్రీం స్థాయి వరకు వెళ్తారు. శ్రీం స్థాయి అంటే వాళ్ల దగ్గరకు వచ్చిన వాళ్లను, వాళ్ల కాలాన్ని సద్వినియోగం చేయించి గొప్ప స్థాయికి తీసుకువెళ్తారు. శ్రీం బీజాన్ని ఉపయోగించుకుని మనుష్యుల చేతనత్వములో మార్పు

తేవడంలో షిరిడి సాయి అద్భుతమైన వ్యక్తి. ఆయన ఆణిముత్యాలను తయారు చేసాడు. వారిలో మెహర్‌బాబా, ఉపాసిని బాబా, నారాయణ్ మహరాజ్ మనకి తెలిసిన కొన్ని పేర్లు. వాళ్లు కూడా మహాగురువులు అయ్యారు.

ఈ శ్రీం బీజ సాధననే తిరుపతి వెంకటరమణ మూర్తి చేసాడు. ధనాధిపతి కుబేరుని అప్పు అడిగాడు. కుబేరుడు ఉత్తరదిశ అధిపతి. గ్రహములలో ధనాధిపతి. బృహస్పతి - గురువు (ఉత్తరదిశ). మనిషికి అసలైన ధనము కాలమే. వేంకటేశ్వరుడు కాలాన్ని అప్పు తెచ్చుకున్నాడు. మనము చాలా జాగ్రత్తగా ఈ దిశలో ఉన్నటువంటి దాన్ని అవగాహన చేస్తే కుబేరుడి దగ్గర వెంకటేశ్వర స్వామి అప్పు తీసుకున్నదేమిటో అర్థం అవుతుంది. మనము కూడా గురువుల దగ్గర నుంచి వారి జ్ఞానాన్ని అప్పు తీసుకుంటాము. న్యూటన్, ఐన్‌స్టీన్ లాంటి వాళ్ల దగ్గర నుంచి వాళ్ల జ్ఞానాన్ని అప్పు తీసుకుంటాము. చాలా సంవత్సరములు కష్టపడితే వాళ్ళకు ఆ జ్ఞానం వచ్చింది. న్యూటన్ నుంచి మనము వారి జ్ఞానాన్ని తీసుకున్నాము అంటే అర్థం వారి సమయాన్ని తీసుకున్నామనే. ఆ జ్ఞానమంతా వాళ్ల జీవిత కాలములో వారు సంపాదించినటువంటి కాలము యొక్క సారము.

అశ్వమేధ యజ్ఞము అంటే ఏమిటో మనకి తెలియాలి. ఏం చేయాలి? ఉత్తర దిశ నుండి వచ్చిన జ్ఞానాన్ని తీసుకోవాలి. తిరుపతిలో అది క్రోడీకరింపబడాలి. అద్భుతమైన తిరుపతి క్షేత్రములో అదే ఉత్తర దిశ నుండి వచ్చిన జ్ఞానాన్ని అప్పుగా తీసుకుంటున్నాము. అప్పు అంటే మనది కానిది అని అర్థం. అప్పుంటే అప్పనే తీసుకోవాలా ఏమిటి? గాలిని ప్రకృతి నుంచి తీసుకుంటున్నాము. అప్పేగా. నీరు తీసుకుంటున్నాము, అది మనదా ఏమిటి. నీటి పన్ను కట్టినంత మాత్రానా అది మనది అవుతుందా?భావము అర్థం చేసుకోవాలి.

తిరుపతి వెంకట రమణమూర్తి 32 లక్షల సార్లు శ్రీం బీజ సాధన చేశాడుట. క్లీం నుండి శ్రీం కి జరిగేటటువంటి ప్రక్రియ. గురువుల ప్రణాళికలో సమస్త గురువుల జ్ఞానాన్ని ధన రూపములో తీసుకున్న వ్యక్తి. ధనము ఉత్తర దిశ నుండి వచ్చే అప్పు మాత్రమే. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. ధనాధిపతయే నమః ఉత్తరదిశ వైపు ముఖము పెట్టి కూర్చోవడం, ఉత్తర దిశ వైపు ముఖము పెట్టి కూర్చున్నవాడికి దక్షిణ దిశలో మీరు కూర్చుని తీసుకుంటే సైకిల్ (రౌండ్ లేదా చక్రము) పూర్తి అవుతుంది. ఇలా వస్తుంది, అలా వెళుతుంది. వాడికి డబ్బు వెళ్లకూడదు అనుకుంటే వీడికి కూడా రాదు. సైకిల్ బ్రేక్



అవుతుంది. సర్క్యూట్ పూర్తి అవ్వాలి. ఈ సర్క్యూట్ ప్రాముఖ్యత తెలుసుకోవాలి. అశ్వమేధ యజ్ఞములో ఈ సర్క్యూట్ పూర్తి అవుతుంది. ఉత్తరదిశ నుండి జ్ఞానమనే ధనము తిరుపతిలో 5 రోజుల పాటు లభిస్తుంది. ఈ అవకాశము ఉపయోగించుకోవాలంటే, మన వంతు సహకారాన్ని అశ్వమేధ యజ్ఞం కొరకు ఇవ్వాలి.

కాలాన్ని వినియోగించుకోవడం క్లీం. వనరులని ఉపయోగించుకోవడం శ్రీం. వనరులని, కాలాన్ని ఉత్పత్తి చేసే విద్య హ్రీం.

భూమిని స్వర్గంగా మార్చడానికి కావలసిన శక్తులు హ్రీం, శ్రీం, క్లీం - ఇవే గాయత్రి మంత్రము యొక్క 3 పాదములు.

1. హ్రీం -- తత్‌సవితుర్ వరేణ్యం -- సవితా శక్తి. కాలాన్ని, వనరులని తయారు చేసే శక్తి.

2. శ్రీం -- భర్గో దేవస్య ధీమహి - అంధకారమును పోగొడుతుంది, వనరులు, సామూహికత.

3. క్లీం -- ధియోయోనః ప్రచోదయాత్ -- ఆచరణ.

తత్సవితుర్వరేణ్యం - హ్రీం - కాలాన్ని, వనరులని తయారు చేసే శక్తి. అదే సవితా శక్తి. భర్గోదేవస్య ధీమహి - శ్రీం- అంధకారాన్ని పోగొడుతుంది. చదువుకోవాలనుకుంటే పుస్తకం, కాగితాలు, కలం ఉండాలి. వింటున్నటువంటి ఉపన్యాసం మరల వినాలంటే టేప్‌రికార్డర్ ఉండాలి. ఇవన్నీ వనరులు. శ్రీం అంటేనే సామూహికత. భర్గోదేవస్య ధీమహి - ఏదో ఒక అంధకారాన్ని పోగొడుతుంది. రసాయన శాస్త్రం చదువుకుంటే ఆ శాస్త్రంలోని అంధకారాన్ని పోగొడుతుంది. అందువల్ల ఏ పుస్తకము చదివితే ఆ పుస్తకము మనలోని ఏదో ఒక అంధకారాన్ని పోగొడుతుంది. కానీ ఆ మార్గమున వెళ్లగలగాలి. మంచిది అని తెలిస్తే సరిపోదు. మంచిది అని తెలిసినా మన ఆచరణ శూన్యం అవుతున్నది.

**ప్రకృతిలో హ్రీం, శ్రీం లకి కొదవలేదు. కొదవ ఆచరణలో ఉంది.** ఆ ఆచరణ చేయించే శక్తి గాయత్రి మంత్రానికి ఉన్నది. అందుకే శ్రీరామశర్మ ఆచార్య గాయత్రి మంత్రాన్ని ఇంటింటికీ తీసుకు వెళ్లింది. అప్పుడు మొదలు పెట్టిన దానికి ఎన్ని గందరగోళాలో, ఎన్ని యుద్ధాలో. గాయత్రి మంత్రం అందరూ చేయచ్చా అని కొందరి అనుమానం. అందరూ గాయత్రి మంత్రం చేయడం వలన గందరగోళములు

జరుగుతున్నాయని కొందరి భ్రమ. ఆ భ్రమ పోగొట్టగలిగినటువంటి స్థితికి తీసుకువెళ్లాడు ఆయన.

## శ్రీరామ శర్మ ఆచార్య - గురుసత్తా

పరమపూజ్య శ్రీరామ శర్మ ఆచార్య గురుదేవుల శరీరము పురుషశరీరము అయినప్పటికీ ఆయన హృదయము, అంతఃకరణము తల్లి ప్రేమతో కలిసి ఉండేది. ఆయన రోమరోమము గాయత్రిమయమే. వారు ఆ ఆదిశక్తి యొక్క సజీవ విగ్రహము. జీవితమంతా ఆ తల్లి యొక్క లీలలను గానం చేసిన మహాపురుషుడిని, ఆ దేవ పురుషుని చివరకు ఆ తల్లి తన ఒడిలో చేర్చుకున్నది. ఆయన గాయత్రి జయంతి నాడు శరీరమును వదిలి వేశారు. శరీరము వదలక ముందు ఆయన ఏమని ఘోషణ చేశారంటే ఏ కార్యం అయితే ఆయన స్థూల శరీరముతో సంభవము అయిందో అంతకన్నా లక్షరెట్లు పని ఆయన కారణ శరీరము చేస్తుందన్నారు, కానీ ఇంత వరకూ చేసింది తక్కువా? శరీరములో ఉన్నప్పుడే చాలా ఎక్కువ చేసారు.

భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అది ఊహించలేము. మనము ఊహించేది మన మెదడుతో. గురువుల ప్రణాళికలు వారి మెదడుతో వేసేవి. ఆ తేడా ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ గురువు యొక్క భవిష్య ప్రణాళిక అర్థము చేసుకొనలేము. అందుచేత గురువు యొక్క మార్గములో నడవదలచుకున్న వారికి ఒకే ఒక మార్గము ఉన్నది. "కరిష్యే వచనం తవ" - నీవు చెప్పింది చేస్తాను. కాకపోతే మనము ఊహించుకోవచ్చు, ఆనందించవచ్చు. ఓహో ఇది జరగబోతోందా అని ఊహించుకోవచ్చు. జరిగితే ఓకే. జరిగినా, జరగకపోయినా ఏ రోజుకారోజు చెప్పింది చెప్పినట్లు చేయాలి.

ఇంకోక గుర్తుంచుకొవల్సిన విషయం ఏమిటంటే గాయత్రి మంత్రమే సశరీరముగా రూపు దాల్చినటువంటి ఒక మహావ్యక్తి, మహాకాల స్వరూపమే అయినటువంటి ఆ మహావ్యక్తి, శరీరము వదిలివేసే ముందు, నేను ఇప్పుడు భౌతిక శరీరముతో చేసిన దానికంటే కొన్ని లక్షల రెట్లు ఎక్కువ పని చేస్తాను అని అన్నప్పుడు , మనం చేస్తున్న పనులలో అతని స్థాయికంటే కొన్ని రెట్లయినా స్థాయి మనకి కనిపించకపోతే ఆ గురువుని కిందకి లాగేశాము తప్ప ఆ గురువుని పైకి తేలేదు. ఎప్పుడు గురువు శరీరము వదిలి వేస్తాడో, శిష్యుడు జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. శిష్యులు ఎప్పుడైతే



ఆయన చెప్పిన పని చేయరో అప్పుడు మాత్రమే గురువు శరీరము వదిలి వేస్తాడు లేకపోతే గురువు శరీరము వదల వలసిన పని లేదు. కారణశరీరము సర్వాత్మకమైన శరీరము. దానిచే ఎలాగూ కొన్ని లక్షల రెట్లు పని చేయించగలడు. కొన్ని లక్షల మందికి తన భావములను అందివ్వగలడు. కొన్ని లక్షల మంది చేత చేయిస్తానంటే మన పరివార్ సభ్యుల చేత చేయిస్తాడనే ఆలోచన సవ్యమైనది కాదు.

కారణశరీరం సర్వాత్మకమైనది - హ్రీం. మనకు కలిగిన భావానుభూతి శ్రీరామశర్మ ఆచార్యది అని అనిపిస్తే మనము గంగలో దిగినట్లే. ఎందుకంటే శ్రీరామశర్మ ఆచార్యగా ఆయన చెప్పదలచినది చెప్పేశాడు. ఇక కారణశరీరముతో చెప్తాడు. శ్రీరామశర్మ ఆచార్యగా మాత్రము చెప్పడు. శ్రీరామశర్మ ఆచార్యగా చెప్పదలచుకుంటే ఆ శరీరముతోనే చెప్పేవాడు. ఎప్పుడైతే శిష్యులు ఆ గురువు చెప్పిన ప్రణాళికకు అనుగుణ్యముగా జీవించరో, అప్పుడు ఆ గురువు శరీరము వదిలివేస్తూ, నా కారణ శరీరము పని చేస్తుంది అంటాడు. కారణశరీరం పని చేస్తుందంటే ఆ గురువు స్థాపించిన ఆ సంస్థలోని వ్యక్తులు పని చేస్తారనుకునే భ్రమ ఈనాటికి, ఏనాటికి ఉంది. ఆ భ్రమ పోగొట్టుకోవాలి. ఎందుచేతనంటే ఆయన స్పష్టంగా చెప్పాడు-నా కారణ శరీరము పని చేస్తుంది అన్నాడు తప్ప, శ్రీరామశర్మ ఆచార్య పని చేస్తాడు అనలేదు. **ఆయన భౌతిక శరీరం పేరు శ్రీరామశర్మ ఆచార్య**. ఆయన కారణశరీరానికి పేరు ఏమన్నా ఉన్నదేమో మనకి తెలియదు. ఎవరికి ప్రేరణ ఇస్తానో, ఎవరి చేత పని చేయిస్తానో అది వారి వాక్కుల ద్వారా తెలుస్తుంది అన్నాడు. గాయత్రీయే చెయ్యమని చెప్పాలనుకోండి, శ్రీరామశర్మ ఆచార్య శరీరము వదలవలసిన పని లేదు. అదే చెప్పదలచుకుంటే శరీరం వదలడం ఎందుకు? చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. 1940లో చెప్పిన మాటనే, 2001లో కూడా చెప్పాడనుకోండి, ఆ గురువు వ్యర్థము. ఏ రోజుకారోజు కాలము మారిపోతుంటే, ఏ రోజుకారోజు పరిస్థితులు మారిపోతూ ఉంటే, పద్ధతి మారాలి కదా. అవగాహన స్పష్టంగా ఉండాలి.

ఆ దివ్య చేతనత్వము మౌనముగా ఉండలేదు. లైఫ్ లేదా జీవము ఉన్న చోట మార్పు ఉంటుంది. నిన్నలాగా ఈ రోజు ఉన్నదా? ఇవాళ ఉన్నట్టు రేపు ఉంటుందా? ఉంటే ఆలోచించవలసిందే. కారణ శరీరము ఎక్కడ ఎలా పని చేస్తుందో మనము చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ప్రతీ గురువు చెప్పేదేమంటే తన్, మన్, ధన్

(శరీరము, మనస్సు, ధనము) మూడూ ఇచ్చేయండి. శిష్యుడు ఆ విధముగా జీవించాలి.

మనము ఏం చేయగలమో ఆలోచించండి. చాలా సంవత్సరాలు అవగాహన లేకుండా బ్రతుకుతున్నాము. గాయత్రి మంత్రము చేయక పోతే గురువుగారికి ద్రోహము అవుతుందేమో. ఇంకో గురువు దగ్గరకి వెళ్తే గురువుకి ద్రోహం అవుతుందేమో అనే భ్రమలో ఉంటాము మనం. అంటే అసలు అర్థం కాలేదు గురుచేతనత్వము. గురువుగారు ఎన్నో పుస్తకాలు చదివారు. ఎన్నో లైబ్రెరీలకు వెళ్లారు. ఆయన ఆర్య సమాజము మధుర బ్రాంచి ప్రెసిడెంట్. వాళ్లు మూర్తి ఉపాసన చేయకూడదంటే ఏకముఖి గాయత్రిని తీసుకొచ్చి పెట్టాడు. తరువాత మీరు ఏకముఖి గాయత్రీతోనే ఉండిపోతే? వేగం తెలియడం లేదు లక్ష్యం గుర్తుండడం లేదు. కాన్సర్‌కి మందు కావాలని ఎలా దాని గురించి వెంపర్లాడుతున్నారో, **భూమిని స్వర్గంగా మార్చడానికి తపన కావాలి.** అది చాలా ముఖ్యం.

మన కళ్ల ముందే ఇంత మంది గురువులు ఈ కాలంలోనే శరీరం దాల్చి వెళ్లిపోయారు. ఎందుకు వెళ్లిపోయారు? గురువు తన పని జరుగుతుంటే బాధ్యత వదిలేసి, ఇంకొకరి మీదకు నెట్టి శరీరము వదిలేసి పోయేటువంట వ్యక్తి కాదు. వయస్సు అయిపోయింది, టైమ్ అయిపోయింది అని చెప్పుకునేటటువంటి వాడు కాదు. నేను చేయవలసిన పని పూర్తి అయిపోయింది అనుకునే వ్యక్తి అసలు కాదు ఆయన. ఎందుకంటే గురువులు అందరూ భూమిపై స్వర్గావతరణ కావాలి అనుకునే వ్యక్తులు కదా. భూమి స్వర్గముగా మారిందా? మరి మారకుండా ఎందుకు వెళ్లిపోయారు?

మనము అనేక ఉదాహరణలు నెమరు వేసుకోవాలి. **కబీర్‌దాసుగా** ఉన్నప్పుడు మతాల ప్రసక్తి వద్దు, హిందువులు, ముస్లీములు కలిసి ఉండండి అని చెప్తే ఆయన శరీరం వదిలి వేసినప్పుడు మా మత పద్దతిలో ఆయనను ఖననం చేస్తాము అని, మా మత పద్ధతిలో కాలుస్తాము అని ఈ హిందువులూ, ముస్లీములూ కొట్టుకున్నారు. తీరా తరవాత ఆయన శరీరముపై కప్పినటువంటి బట్ట తీసి చూస్తే పువ్వులు కనిపించాయి. ఆ పువ్వులను కూడా పంచుకుని కాల్చిన వాళ్ళు కొందరు, పాతిపెట్టిన వాళ్ళు కొందరు. శరీరం వదలక ఏమి చేస్తాడు ఆయన. గురువు యొక్క లక్ష్యాన్ని విస్మరించారు కనుక ఆయన శరీరం వదిలి వెళ్లిపోయాడు.

తరువాత సమర్ధ గురు రామదాస్‌గా, శివాజీని ఎన్నుకున్నాడు. తలనొప్పిగా

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఉన్నది, సింహిని పాలు కావాలంటే వెళ్లి పితికి తీసుకువచ్చాడు. మామూలు వ్యక్తి కాదు శివాజి. మనము తేగలమా సింహిని పాలు? ఆ శక్తి నువ్వే ఇవ్వు అని గురువుని అడుగుతాము. కానీ ఇయ్యలేడు. గురువు చెయ్యలేని అసంభవాలలో ఇది ఒకటి. "ఆ గురువు శక్తి నువ్వు తెచ్చుకోవాలి-ఆయన ఇవ్వడం అనేది ఉండదు". అలాంటి శివాజీ ద్వారా రామరాజ్య స్థాపన చేయించదలచుకున్నాడు ఆయన. 13 అక్షరాల మంత్రం చేసారు ఆయన "శ్రీరామ జయ రామ జయ జయ రామ". శివాజీ హిందూ ధర్మ రాజ్య స్థాపన అన్నాడు. అంటే శివాజీ ద్వారా ఏమి చేయించదలచుకున్నాడో అది శివాజీ ద్వారా అవదని అర్థం అయ్యింది. ఆయన శరీరము వదిలేసాడు. తర్వాత తుకారాం వచ్చాడు. నీ శిష్యుడిని అవుతాను అన్నాడు. వద్దులే రాజ్యం చేసుకో అన్నాడు. తుకారాం గొప్పతనం ఏమంటే అమృతత్వాన్ని సాధించుకుని ఉచ్ఛలోకాలకి అందరూ చూస్తుండగానే సశరీరముగా వెళ్లిపోయాడు. అటువంటి చేతనత్వము గురించి తపన ఉన్నదా మనకి? అమృతత్వాన్ని సాధించాలని ఏ మాత్రం అయినా అనిపిస్తున్నదా? అనిపించకపోతే గురువు ఏమి చేయాలి? వెళ్లిపోతాడు. ఇంకొక రూపములో వస్తాడు. ఇంకొక కోణములో చెప్తాను అర్థం అవుతుందేమోనని అనుకుంటాడు.

**రామకృష్ణ పరమహంసగా** వచ్చాడు. రామకృష్ణ పరమహంస గురించి చదవాలి. గురువుగారు ఆయన గురించి చాలా వివరాలు ఇచ్చారు. రామకృష్ణ పరమహంస అన్ని దేవతల ఉపాసన చేసారు. ముస్లీమ్ మతం ప్రాక్టీస్ చేసారు. క్రైస్తవ మతం ప్రాక్టీస్ చేసాడు. శిక్కుల మతం ప్రాక్టీస్ చేసాడు. ఇలా ప్రాక్టీస్ చేయడంలోని అంతరార్థం ఏమిటి? **అన్ని మతములు ఒక్కటేనని చెప్పడం కాదు. మీరు ఏమి చేసినా ఒకే చేతనత్వాన్ని ఉపయోగించుకుంటారు.** ఒకే కారణ జగత్తుని ఉపయోగించుకుంటారు. ఒకే హ్రీం శక్తిని ఉపయోగించుకుంటారు.

శ్రీరామకృష్ణ పరమహంస వివేకానందను వెతికి పట్టుకున్నాడు. ఆనాటి బ్రాహ్మణ సమాజములో వివేకానంద పలికి ఉండకపోతే ఇంకొకడు పలికి ఉండేవాడు. అది జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. వివేకానంద కోసం వెళ్లలేదు. వివేకానందలాంటి వారి కోసం వెళ్లాడు. వివేకానంద క్లిక్ అయ్యాడు కనక ఆ పేరు చెప్పుకుంటాము. శివాజీ క్లిక్ అయ్యాడు కనుక సమర్థ గురు రామదాస్ కాంబినేషన్‌లో వేసుకుంటున్నాము. బుద్ధుడికి ఎవరు

క్లిక్ కాలేదు. గురుశిష్య పరంపర అంతటితో ఆగిపోయింది.

శ్రీరామకృష్ణ పరమహంస సమస్త దేవతా శక్తులను సాధన చేసి వాటికి ప్రాణము పోసి, వాళ్లను సూక్ష్మ జగుత్తులో స్థాపించాడు. అందుచేత ఇప్పుడు అందరు దేవతలు పలుకుతారు, క్రైస్ట్ పలుకుతాడు, మహమ్మద్ పలుకుతాడు, మహావీరుడు పలుకుతాడు, రాజరాజేశ్వరి పలుకుతుంది. ఇదంతా రామకృష్ణ పరమహంస అనుగ్రహమే.

తరవాత ఇది అంతా సమన్వయం చేసి ఒక సమగ్రమైనటువంటి దర్శనములాగా తయారు చేద్దామని వివేకానందకు చెప్తే సమగ్రత పోయి హిందూత్వమునకు ప్రాముఖ్యత ఇచ్చాడు. హిందూత్వములో ఉంది ఇది. శాశ్వత, నిత్యనూతన,సనాతన ధర్మం అని మనము చెప్పినప్పుడు అది హిందూయిజమే. కానీ హిందూయిజమ్ అనే మాట వాడినప్పుడు మనుష్యులకు ఏమి అర్థం అయ్యేటట్లు చెప్పాలనుకున్నావో అది అర్థం కాలేదు. భ్రాంతి దర్శనం అయ్యింది. అప్పుడే నిర్ణయించుకున్నాడు. చనిపోయే ముందు ఈశాన్య దిశలో గాయత్రి మంత్రం ప్రచారం చేయడానికి వస్తాను అని ముందే చెప్పాడు. గురువులు ప్రణాళికా బద్ధముగా పనులు చేస్తారు తప్ప ఇంకోలాగా పని చేయరు. మనము చేయలేకపోయాము కాని వాళ్లు ఏమీ అనరు. హ్రీం అంటేనే అర్థము వనరులు సమకూర్చుకోవాలి. కాలాన్ని సమకూర్చుకోవాలి. **''కాలాన్ని, వనరులను సమకూర్చుకోవడమే అశ్వమేధము.''**

**గురుసత్తా:-** శివాజీ తరువాత మెహర్‌బాబా వచ్చాడు. మెహర్‌బాబా తాను క్రిందటి జన్మలో శివాజీనని అన్నాడు. అందుచేత మెహర్‌బాబా క్రిందటి జన్మలో గురువు ఎవరు? సమర్థ గురురామదాస్. రామకృష్ణ పరమహంస, సమర్థ గురు రామదాస్ ఒక్కరే. అందువల్ల రామకృష్ణ పరమహంసకి, మెహర్‌బాబాకి లింకి సంబంధం ఉన్నదా లేదా? గదాధరుని పేరుచెప్పి రామకృష్ణ పరమహంస చేసే పని షిరిడి సాయి తీసుకున్నాడు. అందువల్ల రామకృష్ణ పరమహంసకు, షిరిడి సాయికి సంబంధం ఉంది కదా. వీరందరి సంబంధం ఇలా ఉంటే అరవిందకు వివేకానంద గొంతుక చెప్పింది. మరి అరవిందోకి రామకృష్ణ పరమహంసకి సంబంధం ఉన్నదా లేదా? ఈ అవగాహన లేనంతవరకూ మనకు కారణజగత్తు అర్థం కాదు. శ్రీరామశర్మ ఆచార్య స్పష్టంగా చెప్పారు. నేను ఒక్కడినే కాదు, సంపూర్ణ గురు చేతనత్వము పృథ్విని స్వర్గముగా మార్చడానికి నిర్ణయము తీసుకుంది. మహర్షి ఛానెల్ చూస్తే మీకు బాగా అర్థం అవుతుంది. ఆయన 40 మంది

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

మినిస్టర్లను పెట్టాడు. ఒక బ్యాంక్ స్థాపించాడు. ఒక రాజును పెట్టేశాడు. అందువల్ల గురువుల ప్రణాళిక జరిగిపోతుంది. మనము కూడా ఆ ప్రణాళికలో భాగముగా పని చేయగలిగితే స్వర్గము ఇంకా తొందరగా దిగుతుంది.

గురుసత్తా ఒక్కటే. అందరికి సంబంధబాంధవ్యాలు ఉన్నాయి. ఆయన పని ఈయన, ఈయన పని ఆయన చేసుకుంటూనే ఉన్నారు. అందువల్ల ఆయన గొప్ప లేదా ఈయన గొప్ప అనే ప్రసక్తి రాదు, రాకూడదు. మహాకాలుడు ఎవరి గురించి ప్రతీక్షించడు. అతను మేల్కొల్పే వాళ్లకి, మేల్కొని పని చేసే వాళ్లకి తన అనుగ్రహం ఇస్తాడు. అందువల్ల కాలం ఏమి చెప్తుందో అర్థం చేసుకుని ఆ పని చేస్తే మీ దారులు తెరిచే ఉంటాయి. అడ్డంకులు వస్తున్నాయంటే అర్థము ఏదో తప్పు చేసాము. సరి చేసుకోవాలి. ఎక్కిరాల వేదవ్యాస, ఐ.ఏ.ఎస్. రాసిన ''వేంకటేశ్వర వైభవం'' చదవాలి. దత్తాత్రేయ అవతారము, షిరిడి సాయి, సమర్థ గురు రామదాస్, క్రైస్ట్, మహమ్మద్ మధ్య లింకు ఉన్నది. అందుకే వెంకటేశ్వర స్వామి దగ్గరకు అందరూ వస్తున్నారు. ఆయన విశ్వవ్యాప్తమైన భగవంతుడిగా పిలవబడుతున్నాడు. ముస్లీమ్స్ వస్తున్నారు, సిక్కులు వస్తున్నారు, అందరూ వస్తున్నారు. అదీ ఆ క్షేత్ర మహిమ. తిరుపతి అన్నీ ధర్మాలను సమన్వయం చేయగలిగే ఏకైక తీర్థ స్థలము. ఆ పుణ్యతీర్థ స్థలములో కాశీరాం బాబా సమాధి ఉన్నది. తిరుపతి తీర్థ మహిమ తెలిసాక, తిరుపతి వెళ్లి ఆ స్థలము దర్శించాలి.

తెలివైన వారు కాలానికి అనుగుణ్యముగా జీవించాలి. కాలము పృథ్విపై స్వర్గావతరణ కోరుకుంటున్నది. భూమిపై స్వర్గావతరణ కొరకే ఇంత మంది గురువులు భారతదేశములో జన్మించారు. విదేశాలలో పని చేస్తున్న మహేష్ యోగి కూడా భారతీయుడే. ఇంత మంది గురువులు భారతదేశములో పుట్టడానికి కారణము భారతీయ జెనెటిక్ ఎఫెక్ట్ (జన్యు ప్రభావము). భారతీయ శరీరము తప్ప ఇతర శరీరములు స్వర్గీయమైన పరిస్థితిని భరించలేవు. గాయత్రి మంత్రం ఎవరు చేస్తే వాడు భూసురుడు అవుతాడు కనక గాయత్రి మంత్రాన్ని అందరికి ఇవ్వమన్నారు. గాయత్రి మంత్రాన్ని ఎవరైతే 24 లక్షల సార్లు చేస్తాడో వాడి శరీరము స్వర్గాన్ని అనుభవించడానికి తగిన శరీరముగా మారుతుంది. అందుచేత రోజు 3 మాలలు చేసుకుంటూ పోతే 21 సంవత్సరములలో 24 లక్షల గాయత్రి పూర్తి అవుతుది. ఆ రోజు వాడికి స్వర్గములో జీవించడానికి తగిన శరీరము వస్తుంది.

# ౨) దేవాసుర సంగ్రామము - దేవ సంస్కృతి దిగ్విజయ యాత్ర

**యుగముల పునరావృతము :**

బాధ, పాపము, పతనము యొక్క లక్షణములు ఏవైతే ఈనాడు కనిపిస్తున్నాయో అవి ఇది వరకూ కూడా ఉన్నాయి. పాపము కలియుగములో తప్పని సరి అనే ఆలోచన ఒక భ్రాంతి మాత్రమే. ఈ యుగానికి పాపానికి ఎటువంటి సంబంధము లేదు. ఇప్పుడున్నటువంటి పరిస్థితులు అన్నీ ఇదివరకూ జరిగిన యుగముల పునరావృతమే. ఈ రోజు నిన్నటి రిపిటీషన్. ఇప్పటి వర్షఋతువు క్రిందటి సంవత్సర ఋతువు యొక్క పునరావృతమే. కాలములో అలా ఋతువులు తిరుగుతూ ఉంటాయి. సంవత్సర కాలం పునరావృతము అవుతూ ఉంటుంది. కానీ మనిషి ఎదుగుతూఉంటాడు. అప్పుడు 1వ క్లాసు చదువుతుంటే, ఇప్పుడు రెండవ క్లాసు చదువుతూ ఉంటాడు. అప్పుడు 2వ క్లాసు చదువుతుంటే ఇప్పుడు 3వ క్లాసు చదువుతూ ఉంటాడు. తరగతులు పెరుగుతున్నాయి. కాలము మాత్రము పునరావృతమవుతుంది. ఇదే విధంగా పాపము, కష్టాలు, పతనములాంటివి కూడా పునరావృతము అవుతాయి. కానీ మనిషి ఎదగాలి. ఎలాగయితే ఋతువులు మరల, మరల వస్తుంటాయో అలాగే యుగములు కూడా మరల మరల వస్తాంటాయి. సత్యయుగము తరవాత త్రేతాయుగము, త్రేతాయుగము తరవాత ద్వాపరయుగము, ద్వాపరయుగము తరవాత కలియుగము, తరవాత మరల సత్యయుగము పునరావృతమవుతుంది. యుగాలు అవే అయినా చేతనత్వము మారుతుంది. చేతనత్వము చాలా పైకి ఎదుగుతుంది. క్రిందటి కలియుగములో ఉన్నది ఈ కలియుగములో ఉండదు. ఎన్నో రెట్లు ఎత్తుకు మనిషి ఎదగాలి. ఎదుగదల లేదంటే 5వ క్లాసు వాడు 4వ క్లాసులోకి వచ్చినట్లే. కానీ సామాన్యముగా ప్రకృతిలో అలా జరగదు.

దుష్పవృత్తులు, ఆసురి ప్రవృత్తులు సత్యయుగములోనూ ఉన్నాయి. త్రేతాయుగములోనూ ఉన్నాయి. ద్వాపరయుగములోనూ ఉన్నాయి. వాటి నియంత్రణ కూడా ఒకేలాగా జరిగేది.



**"యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతః**
**అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్" (భ.గీత 4-7)**

ఎప్పుడెప్పుడు ఇలాంటి పరిస్థితులు వచ్చాయో అప్పుడప్పుడు దేవతాశక్తులన్నీ కలిసి ఆసురీ శక్తులపై ఆక్రమణ చేసేవి. మార్కండేయ పురాణములో 73వ అధ్యాయము నుంచి 85వ అధ్యాయము వరకూ (దుర్గా సప్తశతి) దేవతాశక్తులు సంఘటితమై ఆసురీ శక్తులను ఎలా లొంగదీసుకున్నాయో విపులముగా చెప్పబడినది. అసురులపై విజయము దుర్గాదేవి వల్ల సాధ్యమయ్యేది. భగవతీ దుర్గాదేవినే మహాశక్తిగా చెప్తారు. ఈ మహాశక్తి యొక్క ఆవిర్భావము దేవతాశక్తుల ఏకీకరణ వలన జరిగినది. రావణాసురుని వధ కొరకు ఋషుల రక్తకణాల సముదాయము ఎలా సీతగా ఆవిర్భవించిందో, అలాగే మహాత్ముల దేవశక్తి క్రోడీకరింపబడి అసుర శక్తులను నాశనము చేస్తుంది. వీటన్నింటికి మూలములో ఆధారముగా ప్రాణశక్తి ఉన్నది. ఈ ప్రాణశక్తినే గాయత్రి అని కూడా అంటాము. దానిని ఏ పేరుతోనైనా పిలవండి, భగవతీ దుర్గ అని పిలిచినా, సీతాదేవిగా పిలచినా, వేదమాత, దేవమాత, విశ్వమాత గాయత్రిగా పిలిచినా, అక్కడ ఉన్నది దేవతాశక్తుల సముదాయమే.

2. అసురులను తీసివేసే మహాశక్తి ప్రాదుర్భావము అనేకసార్లు జరిగినది. మొదటిసారి విష్ణుమూర్తి నిద్రపోతున్నాడు. విష్ణువు యొక్క నాభి నుంచి బ్రహ్మదేవుని ఆవిర్భావము జరిగింది. విష్ణువు యొక్క చెవిలోని మలముతో **మధుకైటభులు** అనే ఇద్దరు రాక్షసులు ఆవిర్భవించారు. బ్రహ్మదేవునిపై దాడి చేశారు, చంపేస్తాము అన్నారు. దీని అంతరార్ధము ఏమంటే **తప్పుడు మాటలు వింటే సృజనాత్మకత బదులు నాశనము జరుగుతుంది.** గురువుల ప్రణాళిక ఒకసారి విని అర్ధం అయ్యింది అనుకుంటే మనము మధుకైటభుల వశములో ఉన్నట్లే. ఒక సారి విని అర్ధం చేసుకునే స్థాయిలో మనము లేము. బాగా మననము చేసుకోవాలి. బాగా మననము చేసుకుంటే సృజనాత్మకత సవ్యముగా ఉంటుంది. లేకపోతే బ్రహ్మ మరణిస్తాడు. **బ్రహ్మ అనగా మనలోని సృజనాత్మకత అని అర్ధం.**

మన యొక్క లక్ష్యము భూమిని స్వర్గముగా మార్చడము. భూమిని స్వర్గముగా మార్చడానికి, కావలసిన పరిస్థితులను నిర్మించడానికి గురువులు చెప్పింది చేయాలి.

కానీ గురువుల వాణిని వినడంలో, అర్థం చేసుకోవడంలో మధుకైటభుల అవాంతరాలు వస్తుంటాయి. జాగ్రత్తగా వినాలి. మనము హిందువుగా వింటాము, లేదా ముస్లిమ్‌గా వింటాం, లేదా క్రిస్టియన్‌గా వింటాము లేదా శ్రీరామశర్మ ఆచార్య శిష్యునిగా వింటాము. ఇలా జరిగితే మధుకైటభుల ప్రభావమే. అంటే ఏది విన్నా ఒక రంగు వచ్చేసింది. రంగు రాకుండా వినటానికి చాలా జాగ్రత్త పడాలి. దీని కొరకు 10 మంది కలిసి చర్చించుకోవాలి. 10మంది అనేసరికి కాస్త నోరు ఉన్న వాడు మిగితా వాళ్లను మాట్లాడనివ్వడు. మధుకైటభులు వచ్చేశారు. వినడములో మాలిన్యం వచ్చేసింది. అందువల్ల చర్చించుకోవాలి. నోరు విప్పి మాట్లాడనివ్వాలి. మాట్లాడాలి.

అసహాయుడైన బ్రహ్మ ఆదిశక్తిని ప్రార్థించాడు. ఆ ప్రార్థన ఆలకించి ఆదిశక్తి విరాట్ పురుషుని నిద్ర లేపింది. పురుషుడు అనగా పురములో నివసించేవాడు. నవద్వారములు కలిగిన మానవ శరీరరమే పురము. స్త్రీయా, పురుషుడా అని కాదు. మన చేతనత్వము నిదురపోతున్నది, అప్పుడు ఎవరు రక్షించగలరు, ఆ మహామాయే రక్షించాలి. దీని కొరకు శ్రీసూక్త - పురుష సూక్తాలను పారాయణ చేయాలి.

విష్ణువు 5 వేల సంవత్సరాలు మధుకైటభులతో యుద్ధం చేసాడు. ఈ కాల వ్యవధిని చాలా జాగ్రత్తగా గమనించాలి. శ్రీకృష్ణ నిర్యాణం తరవాత 5000 సంవత్సరాలు గడిచిపోయాయి. విష్ణువు యుద్ధము చేస్తున్నప్పటికి గెలవలేదు. అప్పుడు మహామాయ తన మాయాశక్తిని ఆ అసురులపై ప్రయోగించింది. ఆ మాయలో పడి మధుకైటభులు మదముతో, గర్వముతో విష్ణువుతో అంటారు. "నీవు ఎలాగూ ఓడిపోతావు. వరము ఇస్తాము, కోరుకో". నా చేతిలో చచ్చిపోండి అని విష్ణువు అంటాడు. మధుకైటభులు చనిపోయారు. **మధుకైటభులు అనగా మన మనస్సే.** మీ మనస్సు మీ చేతిలో చావవలసినదే తప్ప ఏ గురువు చేతిలో చావలేదు. ఎవరి మాట వినదు. ఈ కథ నిజమైన కథ అవదు. ఎందువల్ల అంటే భగవంతుడు నిద్రపోడు. అలాగే ఎవరి చెవిలో నుంచి ఎవరూ పుట్టరు.

**భవగంతుడు అంటే శ్రద్ధ, విశ్వాసము.** మనకి దేని మీద శ్రద్ధ ఉందో ఆ పనే చేస్తాము. డబ్బు మీద శ్రద్ధ ఉంటే డబ్బు కొరకు ప్రయత్నం చేస్తాము. పృథ్విపై స్వర్గావతరణ చేయాలంటే మన ఆచరణ, మన ప్రయత్నాలు ఆ దిశలో ఉండాలి. ప్రయత్నాలు, మరల, మరల చేస్తున్నప్పుడు మన విశ్వాసము కూడా పెరుగుతూ ఉంటుంది. అందుచేత



భగవంతుడు అంటే మన శ్రద్ధ, మన విశ్వాసము.ఎప్పుడైతే మనుష్యులలో శ్రద్ధ, విశ్వాసములు నాశనము అవుతాయో, అప్పుడు సమాజములో అడ్డదిడ్డమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ కాలపు మనిషి దేనినీ నమ్మడు, దేని మీదా శ్రద్ధ లేదు. ఎప్పుడైతే శ్రద్ధ, విశ్వాసాలు పోయాయో కష్టతరమైన పరిస్థితులు ఏర్పడతాయి. అపరాధాలు ఎక్కువ అవుతాయి. మనకి మన పిల్లలంటే ఎంత ఇష్టమో, భగవంతునికి తన సృష్టి అంటే అంత ఇష్టము. అందువల్ల ప్రేమతో సరి చేద్దామని ప్రయత్నిస్తాడు. కానీ పిల్లలు బాగా పాడైపోయిన తరువాత ఉపదేశాలు పని చేయవు. దెబ్బలు తగిలితే తప్ప పిల్లవాడు మంచి మార్గములోకి రాడు. ఇదే పరమాత్మ యొక్క మహామాయ.

దేవతలు విజయం సాధించిన తరవాత ఆ మహామాయను పరమజ్యోతియని, మహాప్రాణమని, ఆద్యశక్తియని, సర్వకారణ స్వరూపమని అనేక సంబోధనలతో పూజించారు. ఈ శక్తులన్నీ భగవతి గాయత్రి యొక్క విశేషణాలే. గాయత్రి అంటే హ్రీం, శ్రీం, క్లీంల సమన్వయ రూపమే. గాయత్రి అంటే 5 తలకాయలున్నాయా, ఒక తలకాయ ఉన్నదా అని కాదు. గాయత్రి అంటే కాలము, వనరులు. కాలము+వనరులను సృష్టించేటటువంటి శక్తి. గాయత్రిని పరమాత్మ యొక్క స్త్రీ శక్తిగా భావించవచ్చు. ప్రకృతిశక్తిగా లేదా మాతృశక్తిగా భావించవచ్చు. పురుషసూక్తము ద్వారా అభ్యర్థన చేసేటటువంటి శ్రీసూక్తము అదే శక్తి.

మధుకైటభుల వధ జరిగిన తరవాత ఇంకొక ప్రమాదము ముంచుకొచ్చింది. మహిషుడు అనే రాక్షసుడు దేవతలను ఓడించి స్వర్గమును తన ఆధిపత్యములోకి తీసుకున్నాడు. దుఃఖితులైన దేవతలు బ్రహ్మను ముందు పెట్టుకుని శివుని దగ్గరకు, విష్ణువు దగ్గరకు వెళ్లారు. తమ కష్టాలు చెప్పుకున్నారు. ఇది వినగానే వారికి కోపం వచ్చింది. విష్ణువు ముఖము నుండి, శివుని ముఖము నుండి శక్తులు ఆవిర్భవించాయి. అలాగే బ్రహ్మదేవుని నుంచి వచ్చిన శక్తి, దేవతల శరీరముల నుండి దేవతాశక్తులు అన్నీ ఏకీకరణ చెందాయి. ఈ సమస్త దేవతాశక్తుల సమన్వయము హూంకరించింది. అలా హూంకరించినప్పుడు మూడు లోకములు అతలాకుతలములు అయ్యాయి.

ఆ దేవి యొక్క హూంకారము విన్న మహిషాసురుడు స్వయముగా యుద్ధానికి రాలేదు. మొదట సేనాపతి "చిక్షురుడిని" పంపించాడు. **చిక్షురుడు అనగా క్రిమికీటకాల వలే జీవించేవాడు.** సంకీర్ణమైన జీవనము జీవించేవాడు. దీని అంతఃరార్థము ఏమంటే

మానవశరీరమును భగవంతుని ఆలయముగా చెప్తారు. దేవాలయాన్ని ఎంత పవిత్రముగా చూచుకుంటామో, మన శరీరమును అంత పవిత్రముగా చూచుకోక పోతే ఖచ్చితముగా మన శరీరము మీద చిక్షురుడు అనేటటువంటి ఆసురిక శక్తి పని చేస్తున్నదని గుర్తించాలి. **ఎక్కడ పురుగులు ఉంటే అక్కడ చిక్షురుడు అనే ఆసురి ప్రవృత్తి ఉన్నదని తెలుసుకోవాలి.**

తరువాత "చామరుడు" అనే సేనాపతి యుద్ధానికి వస్తాడు.**చామరుడు అనగా శారీరిక సౌందర్యానికి ప్రాముఖ్యతనిచ్చేవాడు.** బ్యూటీపార్లర్లు అన్నీ ఆసురిక ప్రవృత్తియే. అక్కడ శారీరక సౌందర్యము తప్పితే శరీరము లోపల ఉండే సంస్కారాల అభివర్ధనకు ఏ ప్రయత్నము ఉండదు. చర్మం యొక్క అందము చూస్తున్నాము కానీ, చర్మము లోపలి అందము చూడడము లేదు. వివాహాల సమయాలలో వధువు, వరుల చర్మం రంగు నిర్ణయాత్మకమైనదంటే అది చామరుడనే ఆసురీ ప్రవృత్తియే.

తరవాత "ఉదగ్రుడు" అనే సేనాపతి యుద్ధానికి వస్తాడు. **ఉదగ్రుడు అంటే ఉదర పరాయణుడు** వాడికి కడుపు, తిండి ఇవే ముఖ్యం. మనము చాలా సేపటి నుంచి పని చేస్తున్నప్పుడు ఒక కప్పు కాఫీ త్రాగాలనిపిస్తే తప్పుకాదు. ఎప్పుడు ఏది అవసరమో అది తీసుకోవాలి. కాఫీలు, టీలు త్రాగటం తప్పనుకోవడం ఒక భ్రాంతి. కానీ వీటిని ఔషధముల వలె తీసుకోవాలి. రుచి కొరకు తాగితే మాత్రము అది ఉదగ్రుడి మహిమే. కానీ సిగరెట్లు అనవసరము. అది లేకపోయిన మెదడు బాగానే పని చేస్తుంది. కాఫీలు, టీలు త్రాగడం అసురీ ప్రవృత్తి కాదు. దేవతా ప్రవృత్తి కూడా కాదు. "సమత్వం యోగ ఉచ్యతే". అసురలందరిని చంపి వేయకూడదు. అసురులు, దేవతలు కలిసి సముద్ర మంధనము చేస్తే అమృతము వస్తుంది తప్ప, దేవతలు మాత్రమే మంధనము చేసి ఉంటే ఏమయ్యేదో! అసురులందరిని వదలలేము. శరీరాన్ని వదిలితే లాభం ఏముంటుంది?

తరవాత వచ్చిన వాడు **మహాహను. దేన్నైనా చంపేసి తినేసేవాడు.** మన నిత్య జీవితములో ఎంతో మంది అడ్డు వస్తుంటారు. అడ్డువచ్చిన వాడు ప్రక్కకి పోతే బాగుండును, వాడికి ట్రాన్స్‌ఫర్ అయితే బాగుండును అని అనుకుంటాము. అలా అనుకుంటే మహాహనే. వాడు చచ్చిపోవాలని అనుకోకపోవచ్చు, కానీ వాడు మనకు



అడ్డు తగలకూడదు. ఆ అడ్డును ప్రకృతిలో ఒక మైలురాయిగా భావించాలి. అది ఇంకో మార్గం చూపుతుంది, తప్ప వాడిని ఎదిరించకూడదు. షిరిడిసాయి చరిత్రలో ఇది కనిపిస్తుంది. ఎవడో వచ్చి షిరిడి సాయితో మల్లయుద్ధం చేస్తానంటాడు. సరేనంటాడు, ఓడి పోతాడు. ఇంకెవడో వచ్చి షిరిడి సాయి యొక్క గురువుని నేనేనంటాడు. సరేనని వాడి వెంట వెళతాడు. ఎవరయినా అడ్డు తగిలితే పని ఆపకూడదు. పని ఆపితే అసురుడు గెలిచినట్లే, వేచి ఉంటే ఆసురీ శక్తి ఓడి పోతుంది. వేరే మార్గం దొరుకుతుంది.

తరవాత వచ్చిన వాడు "అసిలోమా" అనేవాడు. **ఎవరి రోమరోమమందు హింస ఉన్నదో వాడే అసిలోమా.** ఎవరినో **ఒకరిని బాధ పెట్టడానికే నోరు విప్పుతుంటాము.** మన నాలుక మీద అసిలోమ అనే రాక్షసుడు ఉన్నాడు. ఎదుట వాడిని కించపరచాలనే ప్రయత్నం అందరిలోనూ ఉంటుంది. ఎవరూ అతీతులు కారు. అసిలోమ అనే రాక్షసుడు మన నెత్తి మీద కెక్కి ఈ పనులు చేయిస్తున్నాడని గుర్తుంచుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ మన వాక్కు ఇతరులను బాధ పెట్టకూడదు. ఇతరులను మంచి మార్గములో పెట్టడానికి అయినా సరే. ఎంత సమర్ధించుకున్నా తప్పు తప్పే.

తరవాత వాడు **"వాష్కల్." ఎదుటి వాడు బాధ పడుతూ ఉంటే ఆనందించే రాక్షస ప్రవృత్తి.** ఇది అందరిలో అంతో, ఇంతో ఉంటుంది. బాధపడే వాళ్లను చూసి అయ్యో పాపం అంటూ ఉంటాము. అయ్యో పాపం అంటే ఏమి లాభం? ఏదో ఒకటి ఉపయోగపడేది చెయ్యాలి.

తరువాత వాడు **"విడలాక్షుడు" - అంటే పిల్లి లాంటి వాడు.** ఆధ్యాత్మికవేత్తలు పిల్లిని **ఈర్షకి చిహ్నంగా చెప్తారు.** ఈర్ష్య అంటే అసూయ. దత్తాత్రేయుడు రావాలంటే అసూయ లేని స్థితి రావాలి. దీనినే అనసూయ స్థితి అంటారు. విడలాక్షుడు లాంటి వాళ్లకి గురుపరంపర పలకదు.

చిక్షురుడు, చామరుడు, ఉదగ్రుడు, మహాహను, అసిలోమా, వాష్కల్, విడలాక్షుడు వీరందరూ చనిపోయిన తరవాత దుర్ధరుడు, దుర్ముఖుడు అనే అసురులు యుద్ధానికి వస్తారు. **"దుర్ధరుడు"** అంటే ఆకతాయి. అల్లరి చేసి బాధ పెట్టేవాడు. "దుర్ముఖుడు" అంటే కుటిలుడు, మోసగాడు. వీరు కుటిలమైన తంత్రం వేసుకుని

వస్తారు. ఇవంతా ఈనాడు ప్రపంచములో కనిపిస్తున్న ఆసురీ ప్రవృత్తులే.

**చిక్షరుడు - పేడపురుగులాంటి జీవితము, చామరుడు--శారీరక సౌందర్యానికి ప్రాముఖ్యత ఇవ్వటము, ఉదగ్రుడు-కడుపు గురించే ఆలోచించడం, మహాహను-ఎవడు అడ్డు వచ్చినా సరే వాడి అడ్డుపోతే బాగుండును అనుకునేవాడు, వాష్కల్-ఇతరుల బాధలో ఆనందాన్ని పొందే వాడు, విడలాక్షుడు- ఈర్ష్య ఉన్నటువంటి వాడు.** ఇదంతా కాకుండా దుర్ధరుడు, దుర్ముఖుడు అనేటువంటి వారు ప్రపంచములో అనేక చోట్ల కనిపిస్తారు. మన శరీరములో కనిపిస్తారు. వీరందరు చనిపోయినప్పుడు మహిషాసురుడు స్వయముగా యుద్ధానికి వస్తాడు.

**మహిషాసురుడు అంటే పంచతత్వాలతో తయారయిన మనస్సు.** పంచతత్వాలతో తయారయిన మనస్సు రాక్షస ప్రవృత్తుల వైపు వెళ్తుంది. మనస్సు మంచి మాటలు చెప్పినా వినదు. కానీ బుద్ధికి తెలుసు, మంచి ఏమిటో. మనము బుద్ధి చెప్పింది చేస్తుంటే, ఎదురు చెప్పడం మానేస్తే మహిషాసుర వధ జరిగిపోతుంది. మనస్సు ఎగిరిపోతుంది. ఈ మహిషాసురుడు చాలా మాయావి. రకరకాల రూపాలు ధరిస్తుంటాడు. దేవి తన పులి వాహనముపై నుంచి దూకి, మహిషుడిని తన రెండు కాళ్ల మధ్య ఇరికించుకుని, కత్తితో వాడి తల నరుకుతుంది. దీని అంతరార్థం ఏమిటంటే, గురువు యొక్క పాదాలను ఆశ్రయించి, ఆయన చెప్పిన పనులు చేస్తూ ఉంటే ఆసురీ ప్రవృత్తులు మన జోలికి రావు. **గురువు యొక్క పాదాలను ఆశ్రయించాలి** అనే జ్ఞానానికి కత్తి ప్రతీక. మన మనస్సు గురువు పాదాల మధ్య ఇరుక్కుపోతే ఏ సమస్యా ఉండదు.

మనలో పరమాత్మ యొక్క చేతనత్వము ఉన్నది. దానినే గురుచేతనత్వము అంటాము. ఆ చేతనత్వము దేహములోని దేవతా శక్తులను క్రోడీకరించగలదు. భ్రష్టు పట్టినటువంటి కోరికలు దీనికి అడ్డు తగల గలవు. అందు చేత ముందు మనం మారాలి. ఇలా మారినవారందరూ కలిసి ఉండాలి. కలిసి ఉన్నప్పుడు తప్ప దైవశక్తి పని చేయలేదు. **దేవతల కలయిక అంటే సాధకుల కలయిక** అని అర్థం చేసుకోవాలి. కలవడం అంటే ఒక గురువు శిష్యులు కలవడం కాదు. **లక్ష్మి దేవి యొక్క సాధకులు, దుర్గాదేవి యొక్క సాధకులు, శివుని యొక్క సాధకులు, క్రీస్తు యొక్క సాధకులు, మహమ్మద్ యొక్క సాధకులు అందరూ కలవాలి**. గురువులు అందరూ అదే చెబుతారు. కొంతమందికి భగవంతుడిపై నమ్మకం లేకపోవచ్చు. మంచి మీద నమ్మకం ఉంటే చాలు. మంచి మీద ప్రేమ ఉంటే ఏ గురువు అవసరము లేదు. మనము మంచి వారిని కలుపగలగాలి, సాధకులను కలపగలగాలి. సాధకులు కలవలేక పోతున్నారు అంటే అసురుల చేతిలో ఓడిపోతున్నట్లే. సాధకులందరూ కలిసి సామూహికముగా గురుచరణాలకు సమర్పణ చేసుకోవాలి. ఏ గురువు అనే ప్రశ్న రాకూడదు. గురుచేతనత్వమునకు సమర్పణ చేసుకోవాలి. సామూహిక ప్రయత్నం జరిగినప్పుడు దేవతలు గెలుస్తారు. అన్నీ వైపులా సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. దుర్గ అనగా సామూహిక శక్తియే. గాయత్రి అంటే సామూహిక శక్తియే. గురుపరంపర అంతా గాయత్రీయే. ఇది అర్థం కావాలి.

మహిషాసురుని సంహరించిన తరవాత మహిషాసురిని తేజస్సు తల్లిలోనే లీనము అవుతుంది. అందుచేత అసురీ శక్తి అంటూ ఏమీ లేదు. మన యొక్క శరీర నిర్మాణము సక్రమముగా జరగలేదు. **అసురీ శక్తులు అంటే నెగటివ్ నిర్మాణము. దేవత్వమునకు అనుకూలమైన నిర్మాణం జరగలేదు. కానీ దేవత్వమునకు మానవశరీరమును మించి నిర్మాణము జరగలేదని ఉపనిషత్తులు చెప్తున్నాయి.** అందుచేత శరీర నిర్మాణము పోగొట్టుకోకూడదు. శరీరాన్ని ఏదో విధంగా లొంగదీసుకోవాలి.

మూడో కథలో శుంభనిశుంభులనే రాక్షసులు వస్తారు. దేవతలు దేవి శరణు కోరినప్పుడు భగవతి పార్వతి యొక్క దేహము నుంచి అంబికా రూపములో వెలువడుతుంది. చాలా అందమైన స్వరూపము ఆవిడది. ఆమె అందాన్ని చూచి తనను పెళ్లి చేసుకోమని శంభుడు సందేశం పంపుతాడు. నన్ను ఎవరైతే యుద్ధములో ఓడిస్తారో వారినే పెళ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేశానని దేవీ చెప్తుంది.

శంభుడు ధూమ్రలోచనుడు అనే రాక్షసుడిని యుద్ధానికి పంపుతాడు. వాడు చనిపోయిన తరవాత చండాముండాసురుడిని యుద్ధానికి పంపుతాడు. కాళీ అనే దేవత వారిని చంపుతుంది. దేవతా శక్తుల సమన్వయమే కాళి. తరువాత రక్తబీజుడు అనే రాక్షసుడు యుద్ధానికి వస్తాడు. వాడి నెత్తురు ఒక చుక్క భూమి మీద పడితే ఇంకొక రక్తబీజుడు తయారు అవుతాడు. అది వాడి గొప్పతనము. అప్పుడు భగవతి, నేను రక్తబీజుడిని కొడతాను, వాడి నెత్తురు భూమి మీద పడకుండా చూడు అని కాళిని అడిగింది.

ఇది రక్తం క్రిందకి వెళ్లకుండా పైకి వెళ్లే ప్రక్రియ. సాధనాత్మకమైన ప్రక్రియ. దృష్టి ఎప్పుడూ ఆజ్ఞాచక్రము కన్న క్రిందకు రాకపోతే రక్తబీజుడు క్రిందకు రాలేడు. ఈ సాధనా విధానము రక్తబీజుని వధే, **నిరంతరం దృష్టి ఆజ్ఞాచక్రం పైన, గురుపాదుకల పైన ఉంటే రక్తం క్రిందకి రాదు. ఆటోమాటిక్‌గా రక్తబీజ వధ జరిగిపోతుంది.**

రక్తబీజుని వధ అనంతరం నిశుంభుడు వస్తాడు. నిశుంభుడి మరణము తరవాత శంభుడు వస్తాడు. దేవి దగ్గర ఉన్న అష్టమాతృకలను చూస్తాడు. అవి "బ్రహ్మణి, మహేశ్వరి, ఏంద్రి. అష్టమాతృకలను చూచి శంభుడు అంటాడు. మీరు దేవి ఆధారంగా యుద్ధం చేస్తున్నారు. మీకు సిగ్గుండాలి అని. దేవి అంటుంది, ఇవన్నీ నా శక్తులే, నాలోకి సమాహితము చేసుకుంటాను, వేరుగా చూపించను.

ఎప్పుడు అయితే మనము అంతర్‌దృష్టితో లోనికి వెళ్లిపోతామో, బాహ్య ప్రపంచము లోనికి వెళ్లిపోతుంది. అష్టమాతృకలు, అష్ట ప్రకృతిలో వచ్చినటువంటి అహంకారం, బుద్ధి, మనస్సు, పంచతత్వాలు - వీటితో ఏర్పడిన సృష్టి లీనము అవుతుంది. లీనమయిన తరవాత శుంభుడు భగవతితో యుద్ధం చేస్తాడు. అంతర్‌జగత్తులోనికి వెళ్లినా, గురుపాదుకలపై దృష్టి పెట్టినా మన అహంకారం మిగిలిపోతుంది. నేను సాధకుడిని, నా దృష్టి అంతర్ దృష్టిగా ఉన్నది అనేటటువంటి అహంకారం మిగిలిపోతుంది. ప్రకృతి యొక్క మాయశక్తి అవసరము లేదు, నేను ఒక్కదాన్నే నిన్ను చంపేస్తాను అని చెప్పి, దేవి వాడిని చంపేస్తుంది.

దేవతలు ఆనందంతో ఆద్యశక్తిని ప్రార్ధన చేస్తారు. హే! మహామాయి, నీవు విపత్తులో ఉన్న వ్యక్తులను రక్షిస్తావు, ఈ ప్రపంచం యొక్క తల్లివి నీవు, అన్ని విద్యలు, అన్ని దేవతా శక్తులు నీ శక్తే. తల్లి రూపములో ఉన్న నీకు మేము నమస్కరిస్తున్నాము. ప్రసన్నురాలైన భగవతి వరదానము ఇచ్చింది. ధైర్యం చెప్పింది. ఎప్పుడెప్పుడు పృథ్విపై అసురుల శక్తి పెరుగుతుందో, ఏదో ఒక అవతారం ఎత్తి వాళ్లను నాశనం చేస్తాను. మిమ్మల్ని రక్షిస్తాను అంటుంది. కానీ ముఖ్యం ఏమంటే సాధకులు ఏడవాలి రక్షించమని. ఆ ఏడుపు రావడం లేదు సాధకులకి. **సాధన చేస్తున్నాము అంటున్నారే తప్ప నన్ను రక్షించు అనే ప్రార్ధన చేయడం లేదు. కానీ అడగకుండా గురువు ఏమీ చేయలేడు.** నిజంగా మనకి కష్టం వస్తే గురువుని తప్పక పిలుస్తాము. కష్టము మనకి ఎంత పెద్దది

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

అయినా సర్వసమర్థుడైన గురువుకి కష్టం కాదు. అందువల్ల ఎందుకు అనవసరంగా కష్టపడడం. ఏమి చేయాలి?

"కార్పణ్యదోషోపహత స్వభావః,
పృచ్ఛామిత్వాం ధర్మ సమ్మూఢ చేతాః
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తే2హం శాధి మాం త్వాం ప్రసన్నమ్" (భ.గీ 2-7)

అర్థము:-పిరికితనమునకు లోనై, ధర్మాధర్మముల విచక్షణకు దూరమై నా కర్తవ్యమును నిర్ణయించుకోలేక ఉన్నాను. నాకు నిజముగా శ్రేయస్కరమైన దానిని తెలుపుము. నేను నీ శిష్యుడను. శరణాగతుడను. ఉపదేశింపుము.

మార్కండేయ పురాణములోని దుర్గాసప్తశతి అనే పేరుతో ఈ కథ ప్రసిద్ధి కెక్కినది. ఇవన్నీ గాయత్రి యొక్క విభిన్న రూపాలే. మూడు కాలములలో సృష్టికన్నా ముందు మధుకైటభుల వధ, తరువాత మహిషాసుర వధ, తరవాత శంభునిశంభుల వధ. దీనిని జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. దీనినే మన శరీరములోని నాడీమండలములతో పోలుస్తాము.

1) పెరిఫీరియల్ నెర్వస్ సిస్టమ్ : మధుకైటభులు- జ్ఞానేంద్రియముల- కర్మేంద్రియముల సమన్వయము-బాహ్య జగత్తు.
2) సింపథటిక్ నెర్వస్ సిస్టమ్ : బుద్ధి, యాక్టివిటీ - నిశుంభ
3) పారా సింపథటిక్ నెర్వస్ సిస్టమ్ : చిత్తము, నిద్ర- శుంభ.
4) ఎండోక్రైన్ సిస్టమ్ : అహంకారము-మహిషుడు.

1) పెరిఫీరియల్ నెర్వస్ సిస్టమ్ :- జ్ఞానేంద్రియాల నుంచి వచ్చే జ్ఞానముతో కర్మేంద్రియాలకు ఆదేశాలు ఇస్తాము. కర్మేంద్రియాలు బాహ్యజగత్తులో పని చేస్తాయి.
2) సింపథటిక్ నెర్వస్ సిస్టమ్ :- యాక్టివిటీని కలుగచేస్తుంది. నిర్ణయాత్మకమైన బుద్ధిని కలుగచేస్తుంది.
3) పారా సింపథటిక్ నెర్వస్ సిస్టమ్ :- చిత్తానికి సంబంధించినది. నిద్రకు సంబంధించినది. అలవాట్లకి సంబంధించినది.

ఎండోక్రైన్ సిస్టమ్‌ను మహిషుడితోనూ, శుంభనిశంభులను పారా సింపథటిక్ సిస్టమ్‌తోనూ, మధుకైటభులను జ్ఞానేంద్రియ కర్మేంద్రియ సమన్వితమైన మనస్సుతోనూ

పోల్చుకుని అర్ధం చేసుకొనవచ్చు. **ఇది మన శరీరములో జరిగే దేవాసుర సంగ్రామము.** వ్యక్తిగతముగా చేసేది. ఈ మహావిద్యను అనేకమంది బ్రాహ్మణులు పొగుడుతూనే ఉంటారు. మనిషికి మనో, బుద్ధి, చిత్త అహంకారాలు అని నాలుగు ఉంటాయి. వీటి వల్ల మధుకైటభులు, శంభునిశంభులు, మహిషుడు ఉంటారు. వీరిని చంపడానికి దైవీ శక్తి వస్తూనే ఉంటుంది. ఈ చక్రం ఇలా తిరుగుతూనే ఉంటుంది. ఎప్పుడైతే మనోబుద్ధి చిత్త అహంకారాలు నెత్తికెక్కి తాండవం చేస్తుంటాయో, అప్పుడప్పుడు ఆ మహాశక్తి గాయత్రి దిగి వస్తూనే ఉంటుంది. గాయత్రి అంటే హ్రీం, శ్రీం, క్లీం. దుర్గాసప్తశతిలో ప్రస్తావించబడిన మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి అనేటటువంటి శక్తుల సమన్వయమే గాయత్రి. పేరు ఏది ఉపయోగించిన ఉన్నది జాగృత, స్వప్న, సుషుప్తి స్థితులు. **జాగ్రదావస్థలో మధుకైటభులు అంటే వినికిడి పని చేస్తుంది. స్వప్నావస్థలో శంభునిశంభులు పని చేస్తూ ఉంటారు. అంటే వినికిడే. కానీ స్వయం వినికిడి.** జాగ్రదావస్థలో, స్వప్నావస్థలో ఒకేలాగా ఉంటుంది, కానీ స్వప్నావస్థలో నీవు వింటున్నది బయట వాడు వినలేడు. తరువాత నిద్రావస్థలో అహంకారం ఉంటుంది. ఈ మూడు స్థితుల సమన్వయమే గాయత్రి మహాశక్తి.

## బాహ్యాజగత్తులో దేవాసుర సంగ్రామం

సాధకులందరూ కలిసి చేసే సంగ్రామము బాహ్య జగత్తులోనిది. పరాప్రకృతిలో ఉన్నటువంటి అదృశ్య మహాసత్తా ఎప్పుడు బాక్‌గ్రౌండ్‌లో ఉంటుంది. 1992లో శపథ సమారోహములో కొన్ని లక్షల మంది దేవాసుర సంగ్రామము చేసి తీరతామని పిలిచాము. పిలిచాక రియాక్షన్ రాకుండా ఉండదు. ఒక సారి పిలిచాక తలుపులు తెరుచుకుంటాయి, మొదలయ్యింది. మొదలయిన ఆ ప్రవాహము భూమిపై స్వర్గావతరణ జరిగేవరకూ ఆగదు. అందుచేత ఎవరు పిలిచారు అన్నది ముఖ్యంకాదు. ఎవరు పిలిచారు అనేది పట్టించుకోదు, దిగుతుంది. దిగుతున్న దానికి తగిన వాతావరణము ఇచ్చుకుంటూ పోతుంటే ఆవిడ వచ్చేస్తుంటుంది. ఎవరు దానికి తగిన వాతావరణము వారి సామర్ధ్యాన్ని బట్టి ఇస్తూ ఉంటే అక్కడక్కడ మొలకెత్తుతుంది. అది చిన్న చెట్టా, పెద్ద చెట్టా అని కంగారు పడనవసరం లేదు. నీ సామర్ధ్యానుసారం నాటు. నీ సామర్ధ్యానుసారం పెంచుకో. దైవీ

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

శక్తికి అడ్డులేదు కనుక పరాప్రకృతిలో అది ఎలాగూ పెరుగుతుంది.

శపథ సమారోహములో ఆ దుర్గాశక్తి అంటే దేవమానవులందరు కలిసి తీసుకున్నటువంటి ప్రమాణము, ఇంతమంది కలిసి శపథము తీసుకున్నప్పుడు అశ్వమేధం చేయాలనిపించింది వారికి. నిర్ణయం తీసుకున్న సంవత్సర కాలములోనే దానిని అమలు పరిచారు.

ఈ అద్భుతమైన ప్రయోగము మన శరీరములోని సూర్యచక్రములో కేంద్రీకృతమై ఉన్నది. బాహ్యాజగత్తులో సూర్యునిలో కేంద్రీకృతమై ఉన్నది. సూర్యుడు అన్నా, హృదయం అన్నా ఒక్కటే. సూర్య చక్రము అంటే హృదయమే. అందుచేత సాధన చేస్తున్నప్పుడు హృదయానికి సూర్యుని స్థానమిస్తాము.

గురువు - నుదురు, శుక్రుడు - వెండ, నూర్యుడు-హృదయం, బుధుడు-మణిపూరక చక్రం(నాభి). అందుచేత తాంత్రికముగా సూర్య చక్రం, ఉపాసనా పరంగా సవితా, ఉపాసన అంటే పది మంది కలిసి చేసేది. తాంత్రికుడు అంటే ఒకడు చేసేది. అందువల్ల ఉపాసకులు తాంత్రికులను తక్కువగానే చూస్తారు. ఎందుకంటే వాళ్లు రాక్షసులు కనుక, రాక్షసులందరూ తాంత్రికులే. వాళ్లు వాళ్ల హృదయం చూచుకుంటారు తప్ప ఇతరులను గురించి పట్టించుకోరు.

అశ్వమేధ ఆయోజనము, విధివిధానము, సంఘటనలు, కర్మకాండ, ఈ దేవాసుర సంగ్రామ పరిధిలోనికి వస్తాయి. అశ్వమేధ యజ్ఞాల లక్ష్యం భూమి స్వర్గంగా మారుట. ఆ లక్ష్యాన్ని ఎన్నడూ మరువకూడదు. ఆ లక్ష్యం వైపు ఒక అడుగు వేస్తే ఆ మహాశక్తి ఎంత ఆనందిస్తుందో. 1923లోనే చెప్పాడు అరవిందో మనిషి ఖచ్చితముగా అమరుడేనని. కానీ ఆయనే శరీరము వదిలి వేయవలసి వచ్చింది. ఆయన సావిత్రి సాధన చేసాడు. అతను సవితా సాధనే చేసింది రకరకాల పేర్లు. అమృతత్వాన్ని తన శరీరములో నిరూపించుకున్న వ్యక్తి శరీరాన్ని వదిలి వేయవలసి వచ్చింది. ఎందుకు? **అమృతభాండం ఎదురుగా ఉన్న అది తప్ప ఇంకేమిటో కావాలంటారు.** అసలు మొత్తం సృష్టికే అమృతత్వము ఇవ్వగలము. ఊహాజగత్తు కాదు. రెడీమేడ్‌గా ఉన్నది అమృతభాండం. గురువులకి వచ్చిన పెద్ద ప్రశ్న ఏమంటే, ఇది ఎవరి చేతికి ఇస్తే ఏమి చేస్తాడోనని. ఇలాంటి అశ్వమేధములు మన యొక్క మనస్సుని విప్పి చెప్తాయి గురువుకి. పరిపూర్ణమైనటువటి శరణాగతితో ఎక్కడబడితే అక్కడ, ఏ పని చేయిస్తే ఆ పని

చేయడానికి తగిన స్థితిలో ఉన్నామో, లేమో నిరూపించుకోవాలి. ఇక్కడ గురువేమీ చేయలేడు. గురువు పాఠం చెప్పాడు. ఇంకా ఇన్విజిలేటర్‌గా కూర్చున్నాడు. అదే టీచర్. కానీ నీకు జవాబు చెప్పడు. ఇంక నీ మధుకైటభులు, నీ శుంభనిశంభులు, నీ మహిషుడు అడ్డు తగలుతారా లేదా?నీలో ఉన్న దైవత్వము ప్రకటీకరిస్తుందా అన్నది సామూహికముగా మనము నిరూపించగలిగితే ప్రపంచానికి అమృతత్వము అందివ్వగలము. ఒక ఐన్‌స్టీన్ కనిపెట్టిన థియరీ ఆఫ్ రిలెటివిటీ కొంతమంది శాస్త్రజ్ఞులు ప్రజలందరికి అందించారు. ఫారడే కనిపెట్టిన విద్యుత్‌ను ఎలక్ట్రీషియన్లు ప్రపంచానికి అందించారు. ఇప్పటికీ అందిస్తున్నారు. అలాగే గురువులు కనిపెట్టిన అమృతభాండము మనము కొంతమంది ఖచ్చితంగా ఇవ్వగలము. దానికి తగినటువంటి మానసిక స్థితిని, శారీరక స్థితిని మనము ఎంత తొందరగా పెంపొందించుకుంటే అంత మంచిది.

లక్ష్యవిహీనమైన సాధన ఎంత గొప్ప సాధన అయినా ఇటు నీకూ పనికి రాదు, అటు ప్రపంచానికి పనికి రాదు. అన్నమయ కోశం 4 భాగాలుగా చెప్పారు. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం. మనస్సంటే జ్ఞానేంద్రియాల, కర్మేంద్రియాల సమన్వయము. మనకు అంతకంటే ఎక్కువ తెలియదు. జ్ఞానేంద్రియము ద్వారా వచ్చే ప్రేరణకి కర్మేంద్రియముల ద్వారా రియాక్ట్ అవుతాము. ఇది కాకుండా సింపథటిక్ నెర్వస్ సిస్టమ్, పారా సింపథటిక్ నెర్వస్ సిస్టమ్. ఒకటి బుద్ధిని యాక్టివేట్ చేస్తుంది. చిత్తం కాన్షస్‌నెస్ యొక్క కంట్రోల్ లేకుండా పని చేయగలదు. మనము నిద్రపోతున్నప్పుడు కూడా అది పని చేస్తుంది. గుండె కొట్టుకోవడం, రక్తప్రసరణము, అరుగుదల, గోళ్లు పెరగడం, వెంట్రుకలు పెరగడం లాంటి పనులు చాలా జరుగుతాయి. బుద్ధి అంటే యాక్సిలేటర్, చిత్తం ఒక బ్రేక్ జీవితంలో. మనస్సు, బుద్ధి, చిత్తం అహంకారం కంట్రోల్ చేయడానికి యోగాసనాలు, ప్రాణాయమం, తప్ప వేరే మార్గం లేదు. బుద్ధి ద్వారా ఒక విషయం కరెక్ట్ అని తెలిసాక ఆ ఫంథాలో పరిగెత్తాలి. పరిగెత్తలేదంటే బుద్ధి పని చేయడం లేదని అర్థము. దానిని పని చేయించడానికే 200 సంవత్సరాల నుండి గురువులు ప్రయత్నిస్తున్నారు. అందుకొరకే గాయత్రి మంత్రాన్ని సర్వజనీనం చేసారు.

\- - - - - - - -



# 3) దేవ సంస్కృతి యొక్క ఆధారములు

# సత్ చింతనము, సత్ కర్మలు, సద్ వ్యవహారములు

పూర్వకాలములో జరిగినటువంటి అశ్వమేధ యజ్ఞాలు సాంస్కృతిక విప్లవానికి సంబంధించినవి తప్ప ఆధ్యాత్మికతకు సంబంధించినవి కావు. అశ్వమేధ యజ్ఞాలు సంపూర్ణ రాష్ట్రాన్ని సంఘటితము చేసేవి, రాష్ట్రములోని వారందరిని కలిపి ఒక త్రాటి మీద నడిపించేవి. దేవ సంస్కృతి అంటే ఒక విశేష ధర్మం కాదు. **దేవ సంస్కృతి అంటే సత్‌చింతనము, సత్‌కర్మలు, సత్‌వ్యవహారములు**. ఈ దేవ సంస్కృతి తిరిగి మనిషిలో ఆవిర్భవించాలి, ప్రతి మనిషిలోనూ వీటిని నాటాలి. దీనిలో దేవత్వం ఖచ్చితముగా గెలిచి తీరుతుంది. దానికి కావలసిన శక్తిని గురువులు 5 వేల సంవత్సరాల నుండి ఏకత్రితము చేసుకుంటూ వస్తున్నారు. ఇది కలిధర్మం అని అనుకోకుండా మంచి వాళ్లందరూ ఈ దేవ సంస్కృతి దిగ్విజయ యాత్రలో పాలుపంచుకోవాలి.

సత్ చింతనలు, సత్‌కర్మలు, సత్‌వ్యవహారములు దేవసంస్కృతి యొక్క ఆధారములు. దేవ సంస్కృతి యొక్క మేరుదండము యజ్ఞము అని చెప్పబడింది. సాంస్కృతిక పరంపరలు అంటే మనము జీవించే విధానము. రకరకాల సంస్కారాలు అనగా పాణిగ్రహణ, ఉపనయన, విద్యారంభ సంస్కారములు మొదలైనవి తత్వదర్శియైన ఋషులు సూక్ష్మదృష్టితో వాటి ఉపయోగము మనస్సులో ఉంచుకుని నిర్ధారించారు. ఈ సంస్కారాలన్నింటితో యజ్ఞము జోడింపబడే ఉంటుంది. యజ్ఞము చేస్తే వచ్చే భౌతిక లాభాలు, ఆత్మిక లాభాలు దృష్టిలో ఉంచుకుని ఋషులు దానికి అంత ప్రాముఖ్యత ఇచ్చారు. శాస్త్రములలో భగవంతుని ఒక పేరు యజ్ఞపురుషుడు.

ఋగ్వేదం యొక్క ఆరంభములోనే యజ్ఞముకు మార్గదర్శకుడైన పురోహితుడే గురువని చెప్పారు. అందువలన సద్గురువు కొరకు యజ్ఞములో వెతుక్కోవాలి. "అగ్నిమీళేపురోహితం యజ్ఞస్యదేవ ఋత్విజమ్ హోతారం రత్నధాతమం" అనేటటువంటి మంత్రములో పురోహితుడు అంటే నవద్వారములు కలిగినటువంటి ఈ పురానికి (మానవదేహానికి) మేలు చేసేవాడు అని అర్థము. యజనము(యజ్ఞ యజమానిగా

ఉండడాన్ని) చేయడాన్ని, రత్నరాసులు పొందడాన్ని సమానంగా వర్ణించారు. అంటే యజ్ఞం చేసేవారికి రత్నరాసులు లభ్యమవ్వాలి. వేదవాఙ్మయములో చాలా ఎక్కువగా యజ్ఞముల గురించి, వాటి మహత్యాన్ని గురించి చెప్పబడింది. యజ్ఞాగ్ని యొక్క మహత్యము కూడా వివరించబడింది. వేదాలు యజ్ఞకర్మ చేయుటకే. నాలుగు వేదాలలో యజ్ఞము ప్రతిష్టితమై ఉన్నది. వేద వాఙ్మయములోనే కాకుండా మామూలు జీవితాలలో కూడా పరంపరాగతముగా వచ్చేటటువంటి, కుటుంబాలో వరుసగా జరిగేటటువంటి ధర్మకృత్యాలలో కూడా యజ్ఞము అవిచ్ఛిన్న రూపముగా మన భారతీయ జీవిత విధానములో కలిసే ఉన్నది. 16 సంస్కారాల రూపములో మన జీవితములో ఉన్నటువంటి పశుప్రవృత్తులను నిర్మూలించి దేవప్రవృతుల అభివర్ధన కొరకు షోడశ సంస్కారాలు చేయబడతాయి. మనము ఏ పండగ చేసుకున్నా, మంచి పని మొదలు పెట్టాలన్నా, ఖచ్ఛితముగా మనము యజ్ఞము చేసుకుంటాము. హోలి, దీపావళిలాంటి పండుగలు సంవత్సరానికి ఒకసారి చేసే యజ్ఞీయ కర్మలే. 5 ఆహుతులు వేసేటటువంటి బలివైశ్య యజ్ఞము నిత్యకృత్యములలో భాగముగా చెప్పబడింది. షిరిడిసాయి చరిత్రలో మనము చదువుకున్న - భోజనము చేసే ముందు ఒక ముద్ద అన్నం తీసి బయట పెట్టే కర్మ కూడా యజ్ఞీయమైన కర్మే. భారతీయులలో పాణిగ్రహణ సంస్కారము యజ్ఞముతో కలిసి ఉంటుంది. ఆఖరికి మనిషి చనిపోయినప్పుడు కూడా పార్థివ శరీరమును యజ్ఞములోనే ఆహుతిగా వేస్తారు. ఇదంతా గమనిస్తే ఋషులు ఏదో విధముగా యజ్ఞకర్మ మన జీవితాలలోకలిసి ఉండేటట్లు చూచారని తెలుస్తుంది. అందువల్లనే ఈ పారంపరంగా వచ్చేటటువంటి అవిచ్ఛిన్నతే దేవసంస్కృతిని యజ్ఞ సంస్కృతిగా చెప్పడానికి ఆధారమయినది. **"యజ్ఞం అంటే పరమార్థ ప్రయోజనము కొరకు చేయబడేటువంటి సత్కర్మ."**

అసలు మనము చేస్తున్న పనులలో యజ్ఞీయమైనటువంటి పనులు ఏమిటి?

**"సహయజ్ఞాః ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వ మేష వోఽస్త్విష్ట కామధుక్" (భ.గీ 3-10)**

మనతో పాటు యజ్ఞ విధానాన్ని సృష్టికర్త సృష్టించాడు. అంటే యజ్ఞము చేస్తూ మనిషి పుడతాడు. కర్ణుడు సహజ కుండలాలతో ఎలా పుట్టాడో, అలాగే మనిషి యజ్ఞీయ



కర్మ ద్వారా పుడతాడు. పరమార్థ ప్రయోజనము కొరకు చేసే సత్కర్మలను యజ్ఞీయ కర్మగా వర్ణించారు. **"యజ్ఞము అనే పదానికి మూడు అర్థాలు ఉన్నాయి. 1) దేవపూజనము, 2) సంగతీకరణము, 3) దానము. యజ్ఞం అంటే ఈ మూడూ ఉండాలి." ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకపోయినా అది యజ్ఞము కాదు. ఈ మూడూ లేనటువంటి ఏ యజ్ఞం అయినా అది యజ్ఞము కాదు.** ఈ మూడూ లేనటువంటి ఏ యజ్ఞము అయినా అది కేవలము కర్మకాండ అవుతుంది తప్ప యజ్ఞము కానేరదు. ఈ మూడు ప్రవృత్తులు దేవపూజనము, సంగతీకరణము, దానము సమాజాన్ని ఉత్కర్ష స్థితి వైపు తీసుకుని వెళ్లడానికి అవసరమయ్యే దివ్య ధారలుగా తీసుకోవచ్చు.

**దేవపూజనము :**

దేవపూజనము అంటే దేవతా లక్షణాలను మనలో పెంపొందించుకొని ఉత్కర్షమైనటువంటి పరిష్కృతమైనటువంటి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడం. దేవపూజనము అంటే కోరికలు తీరుటకై దేవతలని పూజించడం కాదు, అని. మనము దేవతల వలే మారాలి. ఎలాగయితే ఒక హీరో ఫోటో పెట్టుకుని, వాడిలాగా జుట్టు పెంచుకుంటామో, వాడిలాగా డ్రస్‌లు వేసుకుంటామో, అలాగే ఏ దేవతను పూజిస్తున్నామో ఆ దేవత యొక్క లక్షణాలు మన జీవితములో రావాలి. అది దేవపూజనము అంటే.

**సంగతీకరణము :**

సంగతీకరణము అంటే ఒకే పనిని అందరూ కలిసి చేయగలగడం, ఒకరితో ఒకరు సహకరించడం, ఒక గ్రూపుగా తయారవ్వడం, ఒక గ్రూప్ ఇంకొక గ్రూప్‌కి సహాయం చేసుకొనడం. మన శరీరములో రకరకాల అంగములు ఉన్నాయి. జీర్ణకోశము, నాడీ మండలము, అస్థి పంజరం మొదలైనవి అనేకము ఉన్నాయి. ఇవన్నీ ఒకదానికి ఒకటి నిరంతరము ఉపయోగపడుతూ ఉంటాయి. అవి ఒక సంఘములాగా ఏర్పడి ఉన్నాయి. అంత బాగా మనము ఒకరికొకరు ఉపయోగపడాలి. భూమి స్వర్గముగా మారాలంటే అంత ఉత్కృష్టత మన జీవిత విధానములో ఆచరణలోకి రావాలి. ప్రతీ ఒక్కరు ప్రతీ ఒక్కరికి ఉపయోగపడాలి. ఎవరయినా లేకపోయిన వాడు లేడే అని బాధతో గమనించాలి తప్ప, అమ్మయ్య వాడు రాలేదు అని అనుకోరాదు. అన్నింటికన్న ముఖ్యముగా

గుర్తుంచుకోవలసింది ఏమంటే ప్రతీ వ్యక్తి సమాజములో భాగమే. లేకపోతే వాడు పుట్టడు. ఒకానొక దేశకాల పరిస్థితులలో జీవించి ఉన్నటువంటి ముసలాడయిన, కేన్సర్ పేషెంట్ అయిన, పక్షవాతం వచ్చిన వ్యక్తికి కూడా వాడి పాత్ర వాడికి ఉన్నది. ఆ పాత్రని మనము గుర్తుంచుకోగలగాలి.

**దానము :**

దానము అంటే ఉదారత్వము. వసుదైక కుటుంబము.

నేను ఒంటరిగా జపం చేసుకుంటాను అంటే యజ్ఞం అవలేదు. ఎందువల్లనంటే సంగతీకరణ లేదు. దానం లేదు. ఎందుకంటే ఏదేదో లాభం అవుతుందని జపము చేస్తున్నారు. అందువల్ల జపము ఎప్పుడు యజ్ఞముగా మారుతుంది అంటే నేను చేసిన జప ఫలితము అంతా సమాజానికి అర్పిస్తున్నాను అని అన్నప్పుడు. అందువల్ల జపం యొక్క ఫలితం నారాయణుడికి ఇచ్చేస్తున్నాను అని అంటాము. నాకేమీ అక్కరలేదు. నేను చేసిన జపఫలితాన్ని స్వీకరించు. సమాజానికి ఎలా ఉపయోగపడుతుందో అలా వినియోగించు.

“ఎలాగయితే మన జాతీయ పతాకములో మూడు రంగులు కనిపిస్తాయో అలాగే యజ్ఞం అనగానే ఈ మూడు లక్షణాలు దేవపూజనము, సంగతీకరణము, దానము కనిపించాలి. మనము ప్రతీ రోజూ దీపం వెలిగించవచ్చు. ఏదైనా కార్యక్రమము ఉంటే చేసే దీపప్రజ్వలన కూడా చిన్న తరహా యజ్ఞమే. ఆ యజ్ఞ ఉద్దేశ్యము కూడా దేవపూజనము, సంగతీకరణము, దానము. ఇది బాగా అర్థం చేసుకోవాలి. సద్భావనలు అందరికి ఉంటాయి. ఆ **“సద్భావన సదాచారముగా మారటమనే ప్రక్రియ యజ్ఞము.” అందుచేత ఏ మంచి ఆలోచన రూపుదాల్చినా అది యజ్ఞమే.** మానవుడు ఆధ్యాత్మికముగా ఎదగాలి అంటే తపస్సు చేయాలి. యాగము చేయాలి. సత్కర్మలు తపస్సు, సత్‌జ్ఞానము యోగము. భౌతికముగా ఎదగాలంటే శ్రమ ఉండాలి, శిక్షణ ఉండాలి. ఇక్కడ శిక్షణ బదులు సత్‌జ్ఞానము, శ్రమ బదులు సత్కర్మలు ఉన్నాయి. “సత్‌జ్ఞానము, సత్కర్మల యొక్క సమన్వయమే యజ్ఞము”.

యజ్ఞము వంటరిగా చేసుకొనుటకు ఋషుల అనుమతి లేదు. ఎవరూ లేకపోతే కనీసం భార్యాభర్తలు చేసుకోవాలి. యజ్ఞము మానవ సమాజానికి ప్రకృతికీ మధ్య ఉన్నటువంటి అతిమధురమైన సంబంధం అని ఒక పండితుని అభిప్రాయం. ఓ పవిత్ర



కార్యక్రమము చేయదలచుకున్నప్పుడు మానవ సమాజము యజ్ఞము ద్వారా అగ్నిదేవుని ఆహ్వానించి ఆహార పదార్థములను ఒకడే తినకుండా వాయురూపములో సూక్ష్మీకృతము చేసి ప్రపంచములో ఉన్నటువంటి అందరికి అందచేస్తాము. యజ్ఞము పూర్తి చేస్తున్నప్పుడు వశోధారామంత్రం చదవడంలో అర్థం ఏమిటంటే వ్యక్తి సమిష్టిగా పని చేయడం, అందరికొరకు ఒకడు పని చేయడం. ఒకడి కొరకు అందరు పని చేయడం, యజ్ఞం అంటేనే అనేకమంది కలిసి పని చేయాలి. యజ్ఞము చేసినంత పని అయ్యింది అంటాము. అంటే మనము అడుతూ పాడుతూ యజ్ఞం చేస్తుంటే అది యజ్ఞం కాదు అన్నమాట.

యజ్ఞమునకు కావలసినది పవిత్రజలాశయములలోని జలము అంటే తీర్థాలలోని నీరు. పవిత్రమైన వనమూలికలు సంగ్రహించుకోవాలి. యజ్ఞకుండము తయారు చేసుకోవాలి. అవి కూడా జియోమెట్రికల్ ప్రపోర్షన్స్‌తో. ఏ పరిణామములో ఎంత ఉండాలో అంత ఉండాలి. ప్లగ్ పిన్ తెచ్చారనుకోండి, ఇక్కడ ఉన్న సాకెట్‌కు సరిపోకపోతే ఉపయోగపడదు. యజ్ఞం చేస్తున్నప్పుడు ఇలా ఆలోచించాలి. యజ్ఞకుండాల నిర్మాణములో యజ్ఞకుండములు ఏ సైజ్‌లో ఉండాలనేది చాలా ముఖ్యము. యజ్ఞ మండపము నిర్మించాలి. మండపము నిర్మించడములో యజ్ఞము చేసినప్పుడు వాయుమండలములో యజ్ఞధూమము ఆవరిస్తుంది. యజ్ఞధూమము ఎంత ప్రాంతములో ఆవరించాలి? ఏ దిశలో ఆవరించాలి? మనము వేసే ఆహుతుల సాంద్రత ఎంత, ఆ ధూమము ఎలాంటి వాతావరణములోకి పంపించాలి అనే దానికి మండపము ఏర్పాటు చేస్తాము. అందుచేత యజ్ఞమండపానికి కూడా కొలతలు ఉంటాయి. కొలతలను బట్టే యజ్ఞ మండపము, యజ్ఞకుండము నిర్మించుకోవాలి. ఏ విధమైన యజ్ఞం చేయబోతున్నామో దానికి కావలసిన వనౌషదులు, మూలికలు తయారు చేసుకోవాలి. దానికి కావలసిన జలమును తీసుకురావాలి. ఎంత అద్భుతమైన వాళ్లమంటే మంత్రం చదివేస్తాం. కలశంత సమా. . . . అని మంత్రం చదివేస్తే సరిపోదు. తీసుకురావాలి నీళ్లను. నర్మదా లేదు, గంగా ఉండదు. మంత్రం చదువుతూ ఉంటాము. ఒక్కసారి కూడా ఆ జలాలను తీసుకురావాలనే ఆలోచన రాని మేధా సంపత్తి మనది. ఆ నీటి అవసరము ఏమిటి? ఆ నదులకు మన శరీరములకు గల సంబంధం ఏమిటి? సంకల్పములో శుభయోగే, శుభకరణే తరవాత శుభతిథౌ. . . . అని చదువుతాము. అక్కడ శుభ అనే మాటను తీసివేసి ఆ రోజు తిథి చెప్పుకోవాలి. అంతేగాక మంత్రోచ్చారణ చేస్తున్నప్పుడు,పరిక్రమ చేస్తున్నప్పుడు, ఆహుతులు వేస్తున్నప్పుడు అందరూ కలిసి మెలసి

ఒకే స్వరముతో ఒకే విధముగా, ఒకే పద్ధతిగా చేయాలి. ఈ విధముగా కలిసిమెలసి చేయడం వల్ల మనిషి మహామానవుడిగా మారతాడు.

దేవతలు దేవత్వాన్ని యజ్ఞం చేయడం ద్వారా పొందారని చెప్పబడింది. మనిషి దేవత్వాన్ని పొందాలంటే సమాజంలో ఎలా జీవించాలో నేర్చుకోవాలి. ఇప్పుడు ఎలా జీవిస్తున్నాము? పక్కింటి వాడి పేరు కూడా తెలియదు. కానీ యజ్ఞమయ జీవితం జీవించేవారి సమాజం చాలా విచిత్రంగా ఉంటుంది. ప్రతీ ఒక్కరూ ప్రతి ఒక్కడికి అనేక రకాలుగా ఉపయోగపడుతూంటారు. అద్భుతమైన శీలవంతులు ఉంటారు ఆ సమాజములో. సమాజానికి ఎప్పుడో ఒకసారి ఉపయోగపడడం కాదు. అనుక్షణం అనేకరకాలుగా ఉపయోగపడుతూ ఉంటారు. ఒక మనిషి బాగుపడాలన్నా సమాజము బాగుపడాలన్నా ఇదే మార్గము. దేవగుణాలు అంటే 1)సద్గుణాలు పెంపొందించుకొనుట, 2)సంగతీకరణము-కలిసి మెలసి పని చేయుట, 3)దానము-మనకన్నా కింద వాళ్లకి మన దగ్గర ఉన్నది ఎక్కువ శాతం ఇవ్వాలి. ముందు వాడికి పెట్టి, ఏదైనా మిగిలితే మనము తినాలి. యజ్ఞీయకర్మలను అర్థము చేసుకుంటే వ్యక్తికి, సమాజానికి శిక్షణ ఇచ్చేటటువంటి తత్వాలు ఇందులో ఉన్నట్లు ఇంకెక్కడా కనిపించవు.

**యజ్ఞములో ఉపయోగించే అగ్నికి చాలా విశేషమైన గుణములు ఉన్నాయి.**

1) ఎప్పుడూ వేడిగా ఉండడం - అంటే ఎప్పుడూ ధుమధుమలాడుతూ కోపంగా ఉండడం కాదు. ఎప్పుడూ ఉత్సాహంగా ఉండడం.

2) ఎప్పుడూ వెలుగుతూ ఉండాలి. వెలుగు ఇతరులకు మార్గదర్శనం చేస్తుంది. అంటే **మన జీవితము కూడా ఇతరులకు మార్గదర్శనం చేస్తూండాలి.** అందరు గురువులు "నా జీవితమే నా సందేశము - నేను ఎలా జీవించానో మీరు కూడా అలా జీవించండి" అనే చెప్తారు.

3) **మనిషి సంగ్రహించకూడదు.** అంటే కూడ బెట్టకూడదు. కూడబెట్టుటమనేది పవిత్రమైనటువంటి స్వర్గాన్ని నిర్మించడానికి ఉపయోగపడదు. ప్రకృతిలో ప్రవహించకుండా నిలువ ఉండడం అనేది ఉండదు. శక్తి ఎక్కడ ఆగకూడదు. శక్తి ప్రవహించాలి. విద్యుశ్ఛక్తి, ఎక్కువ శక్తి నుండి తక్కువ శక్తికి ప్రవహించకపోతే ఉపయోగపడదు. మానవ జీవితములో



బ్యాంకుల వల్ల పెద్ద ప్రమాదం జరిగింది. ఇవాళ కాకపోతే రేపు ఈ బ్యాంకులన్నీ అన్నీ ఫెయిల్ అవుతాయి. వడ్డీ తీసుకోవడము ప్రకృతి ఒప్పుకోదు.

ఒక విత్తనము నాటితే అనేక రెట్లు వస్తుంది. అలాగే **మన ఆలోచనలు నాటడం అనేది యజ్ఞవిద్య.** ఈ నాటుకునే విద్య నేర్చుకోవాలి. విత్తనం భూమిలో నాటుతాము. విత్తనము తన సామర్థ్యాన్ని ఇతరులకి పంచింది. ఒక చిన్న విత్తనము అనేక విత్తనములుగా మారింది. మరల నాటుతావు. చివరకు అనంతమైపోతుంది. అందుచేత యజ్ఞీయకర్మలో కూడా నాటుకునేటటువంటి విద్య నేర్చుకుంటే అంతా మల్టిప్లై(ఎన్నో రెట్లు) అవుతుంది. షిరిడిసాయి, సత్యసాయి వారి దగ్గర ఉన్న ఆహారాన్ని కొబ్బరికాయ నీళ్ల చల్లి మల్టిప్లై (ఎన్నో రెట్లు) చేసారని చదువుకుంటాము. అలాగే ఏసుక్రీస్తు రొట్టెలను, చాపలను మల్టిప్లై (ఎన్నో రెట్లు) చేసాడు. అది ఒక ఆలోచనా విధానము. ఆలోచించడం నేర్చుకోవాలి. ఆరోగ్యము బాగా లేదు. ఖచ్చితముగా మీ ఆలోచనలు స్టాగ్నేట్ (కదలిక లేకుండా ఉండిపోయాయి) అయిపోయాయి. ఎక్కడో ఆపేసుకున్నాము ఆలోచనల ప్రవాహాన్ని. దాన్ని సరిచేసుకోగలిగితే, నీ ఆలోచనలను నీవు నాటగలిగితే, అటోమాటిగ్‌గా నీ శరీరములో ఉన్న రోగాలు అన్నీ వాటికి ఎరువుగా పని చేస్తాయి. మన మలమే మనము తినే ఆహారానికి ఎరువుగా పని చేస్తుంది. అంటే ఏమి చెయ్యాలి? వితరణ- పంచిపెట్టడం, దానం చేయ్యడం ఎలా? ఆలోచించండి. చెయ్యండి. మనం చేయలేనప్పుడు గురువు చేస్తాడు. గురువుని చెయ్యనిచ్చినప్పుడు ఆ రోగం తక్షణమే నయమై పోతుంది.

**అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః**

**ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ (భ.గీత 15-14)**

ఈ శ్లోకం భోజనం ముందు చదివేస్తాం. కానీ ఉపయోగించడం నేర్చుకోవాలి. **కానీ ఋషులు ఎంత గొప్పవాళ్లంటే భగవద్గీత 15వ అధ్యాయాన్ని భోజనం చేసే ముందు ఖచ్చితముగా చదవమని చెప్పారు.** చదివితే ఆ సంస్కారము మన శరీరములో పడుతుంది. యజ్ఞాగ్ని ఆ పని చేస్తుంది. దానం-వితరణ అనేది ఆ మంత్రంలో ఉన్నది.

యజ్ఞములో ఆహుతులు వేస్తున్నప్పుడు అగ్ని బాగా ప్రజ్వల్లుతూ ఉండాలి తప్ప పొగ వస్తున్నప్పుడు వేయవద్దు అంటాము. మంచిపనిని చెడుగా మార్చే మేధా సంపత్తి ఈ కాలము మనుష్యులకు ఉన్నది. పాలలో టీయో, కాఫీయో కలిపి విషముగా

మార్చేస్తాము. పాలు త్రాగము. యజ్ఞాగ్ని యొక్క ఉద్దేశ్యము ఏమంటే నీ ఆలోచనలను మండిస్తుండు. ఆరిపోతుంటే మరల మండించుకోవడమే. **యజ్ఞాగ్ని మనకు నేర్పేదేమంటే**

**1) నిరంతరం ఉత్సాహంగా ఉండడం.**

**2) వెలుగును ఇస్తూ ఉండడం.**

**3) సంపర్కములోనికి వచ్చిన వారిని మన దారిలోనికి మార్చుకోవడం.**

**4) పొందిన ఉపలబ్ధిని సంగ్రహించకుండా పంచి పెట్టడం.**

**5) నిరంతరం మండుతూండడము.**

ఇవి యజ్ఞాగ్ని యొక్క లక్షణాలు. అగ్నిని దేవతల ముఖము అన్నారు. వరప్రదాత అన్నారు. అందుచేత ఆ దేవతల నోట్లో ఏమి వేస్తే అది అనేక రెట్లు ఎక్కువ అయ్యి మనకు లభిస్తుంది. భూమిలో మనము విత్తనం నాటితే అనేక రెట్లు ఎక్కువై మనకు ఎలా లభిస్తుందో, అలాగే **అగ్నిలో సవ్యముగా ఒక ఆలోచన నాటగలుగుతే, దాన్ని ఆపగలిగే శక్తి ప్రపంచములో ఎవరికి లేదు.** యజ్ఞవిద్య యొక్క గొప్పదనం అర్థం చేసుకోవాలి. ఆత్మను స్వర్గము వరకు తీసుకుని వెళ్ళేటటువంటి వాహనము ఏది అయి ఉండవచ్చు అనేటటువంటి ప్రశ్న ఉదయించినప్పుడు శాస్త్రం ఇలా చెప్పింది. "యజ్ఞాగ్ని". యజ్ఞాగ్నికి కల 5 లక్షణాలు ఎవరిలో ఉంటాయో అలాంటి వ్యక్తులున్న సమాజము ఖచ్చితముగా స్వర్గాన్ని భూమి మీదకు దింపుకుంటుంది.

శతపథ బ్రాహ్మణములో "యజ్ఞో భువనస్య నాభిః" అని చెప్పబడింది. యజ్ఞము భువనము యొక్క అంటే ప్రపంచము యొక్క కేంద్రము. ఈ ప్రపంచము యొక్క కేంద్రాన్ని అర్థం చేసుకోగలిగితే, సవ్యముగా ఉపయోగించుకోగలిగితే ప్రపంచమంతటికి నీవు కేంద్రం అవుతావు. విశ్వబ్రహ్మాండమంతా యజ్ఞమనే నాభి చుట్టూయే తిరుగుతుంది. **యజ్ఞము ఉదారత్వము, పవిత్రత, సహకారము అనే త్రివేణి మీద ఆధారపడి ఉన్నది.** ఈ మూడు ప్రపంచాన్ని ఆనందదాయకముగాచేసి, ఊర్ధ్వముఖిగా తయారు చేస్తాయి.

గ్రహాలు, నక్షత్రాలు ఒకదానితో ఒకటి గురుత్వాకరణ శక్తితో కలిసి ఉండడమే కాకుండా వాటికి కావలసిన అనేక శక్తి తరంగాలను ఇచ్చి పుచ్చుకుంటాయి. ఈ ఇచ్చిపుచ్చుకోవడమే లేకుంటే సృష్టి ఇంకోక విధంగా ఉండేది. పృథ్వికి సూర్యుడికి మధ్య ఒక ఆకర్షణ మాత్రమే గాక ఆదాన ప్రదానాలు ఉన్నాయి. పరమాణువులలో గానీ,



జీవాణువులలోగానీ ఉదారత, పవిత్రత, సహకారము అనే మూడు లక్షణాలు కనిపిస్తాయి. పవిత్రత అంటే సోడియమ్ సోడియమ్ లాగానే ఉంటుంది తప్ప దానిలో ఇంకోటి కలవదు. ప్రతి అణువు పవిత్రంగా ఉంటుంది, ఏ కాంపౌండ్‌లో (మిశ్రమములో) ఉన్నప్పటికీ. ఎలాంటి పరిస్థితులలో కలిసి ఉన్న హైడ్రోజన్, హైడ్రోజన్‌లాగానే పని చేస్తుంది. కార్బన్ కార్బన్ లాగానే పని చేస్తోంది. పవిత్రత అంటే అది. అంతే గాక ఎలాంటి పదార్థముతో కలిసి ఉన్నాయో దానితో పూర్తిగా సహకరిస్తుంది. ఈ విధముగా మనిషి జీవించగలిగితే పృథ్వి మీద స్వర్గావతరణ జరుగుతుంది. యజ్ఞమయ జీవితము వస్తుంది. సృష్టి యొక్క రచన, దాని గతిశీలత , దాని సువ్యవస్థలతో యజ్ఞపరమైన సిద్ధాంతేలే పని చేస్తున్నాయి.

ఏకాలజీ - ప్రకృతి సంతులన. పశువులు గడ్డిని ఆహారంగా తీసుకుంటాయి. ఆ పశువుల మలమే ఎరువుగా మారుతుంది. ఆ ఎరువుతో పృథ్వి పోయిన శక్తిని సంతరించుకుని చెట్లను, ఆకులను తయారు చేస్తుంది. ఆ ఆకులను ప్రాణులు మరల తింటాయి. ప్రాణుల మలమే కాక ప్రాణులు చనిపోయినప్పుడు వాటి శరీరము కూడా ఎరువుగా మారుతుంది. ఈ చక్రము యజ్ఞీయ చక్రమే. ఒకదాని మీద ఒకటి ఆధారపడేటువంటి సహకారమే ప్రకృతి యొక్క ఆధారము.

సముద్రములోనుంచి మేఘాలు, మేఘాలలోనుంచి భూమి మీద తడి, ఆ తడి నుంచి నదుల యొక్క ప్రవాహము, నదుల యొక్క ప్రవాహముతో సముద్రములోనికి భాష్పీకృతమైన నీటి యొక్క పూర్తి. ఈ విధమైన జలచక్రం కూడా మానవజాతి భూమి మీద జీవించడానికి ఆధారమైనటువంటి చక్రము. అన్నీ ఒక దానితో ఒక్కటి సహకరించుకుంటాయి. **శరీరములోని అంగాలన్నీ కూడా ఒకదానితో ఒకటి సహకరించుకుని జీవితాన్ని కొనసాగిస్తున్నాయి.** ఏ అవయవమైనా మొండికేస్తే చికాకు వచ్చేస్తోంది మనకి.

సమాజము సవ్యముగా ఉంటేనే శాసన వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ నడుస్తాయి. సమాజము సవ్యముగా లేకపోతే ఈ రెండూ అస్తవ్యస్తముగా ఉంటాయి. ఈ యజ్ఞీయ పరంపర వల్లనే జడచేతనాల రెండింటిలో కూడా సువ్యవస్థ ఉన్నది. అందువల్లనే యజ్ఞమును ప్రపంచము యొక్క నాభి కేంద్రముగా చెప్పారు. ఇదంతా ఇచ్చి పుచ్చుకోవడమే. అంతేగాక యజ్ఞము వాయువులో ఉన్నటువంటి అనే దోషయుక్త

పదార్థాలను తీసివేసి వాయువుని శుద్ధి చేసి, మనిషికి కావలసిన ప్రాణవాయువును శుభ్రముగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. **యజ్ఞ విధానమును వాతావరణ కాలుష్యమును నివారించడానికి ఏకైక మార్గముగా భవిష్యత్తులో తెలుసుకోగలుగుతారు.** ఈ యజ్ఞ విధానమునే ఇంకా శాస్త్రీయంగా అభివృద్ధి చేసుకోగలిగితే వాతావరణ కాలుష్యంలో ఉన్నటువంటి అనేకప్రమాదాల నుంచి మానవజాతిని బయటపడగలదు. కొంచెం శ్రద్ధ ఉన్నవాళ్లు దీని మీద ప్రయోగాలు చేసుకోవచ్చు.

## 4) అష్టాంగ యోగ విద్య - సప్తాహ విద్య

సప్తాహ విద్య నేర్చుకోవాలి. ఈ సప్తాహ విద్య భాగవత విద్య. అశ్వమేధ యజ్ఞములో ప్రయాజగా నేర్పబడుతున్న విధానమే రేపు ప్రపంచానికి కావలసిన విద్య అవుతుంది. ఈ విద్యనే పతంజలి యోగ శాస్త్రములో "అష్టాంగ యోగ విద్య"గా చెప్పారు. రాబోయే రోజులలో ప్రతీ వ్యక్తి ఈ విద్య నేర్చుకోవాలి. లేకపోతే ప్రపంచం ఇలాగే ఉంటుంది.

**"యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యాన, సమాధి" అనబడు ఎనిమిది యోగవిద్యకు అంగములు. "అహింస, సత్యం, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము, సౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిదానము" అనే పదింటిని యమనియమములని అంటారు.**

యమ నియమాలకి ఆహారానికి దగ్గర సంబంధం ఉన్నది. రోజు 3,4 లీటర్ల నీరు త్రాగాలి. పుదీనా నీరు గానీ, వాము నీరు గానీ, తులసి నీరు గానీ తీసుకోవాలి. సాధకుని వాతపిత్తకఫములకు అనుగుణ్యముగా ఈ పద్ధతి అభివృద్ధి చేయబడ్డది. ఇది జీవని విద్య. మనము మన ఆలోచనలు సవ్యముగా ఉన్నాయని మన జీవితములో దుర్వ్యసనాలు లేవని అనుకుంటున్నాము.కాని ఉచితమైన ఆహారము తీసుకుంటే మంచిదని ఋషులు చెప్తున్నప్పుడు అది చేయలేకపోతున్నాము. కారణమై ఏదైతేనేమి,



డాక్టరు గానీ, గురువుగానీ, ముఖ్యం కాదు. మన ఆలోచనలు మారాలి. మన ఆహారం మారాలి. మనస్సు ఆహారం ద్వారా మారుతుంది. **మారిన ఆహారం తీసుకున్న వారే ఈ అహింస, సత్యం, అస్తేయం, అపరిగ్రహం, బ్రహ్మచర్యము, సౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిదానము అనేవి అభ్యాసం చేయగలరు.**

**గయాన్ త్రాయతి ఇతి గాయత్రి - ప్రాణాలను రక్షించే గాయత్రి యొక్క పది భుజములు ఇవే. ఆ మానసిక స్థితికి ఏ సాధన అవసరము లేదు. అహింస అభ్యసించాలంటే ఏ సాధన చెయ్యాలి? హింస చేయకుండా ఉండడమే**. అస్తేయం అంటే దొంగతనం చేయకుండా ఉండడమే. ఇతరులకి పెట్టకుండా తినడం దొంగతనమే అవుతుంది. భోజనం చేస్తున్నప్పుడు ఎక్కడ తింటూ ఉన్నా కూడా, మనకన్నా చిన్నవి, ఆకలితో ఉన్న మిగితా జీవరాశి కోసం ఒక అన్నం ముద్ద బయట పెట్టి రావాలి. ఈ పని చేయడానికి సిగ్గు పడతాము. ఒక ముద్ద ప్రపంచములో ఉన్న ఆకలిగా ఉన్న ప్రాణికి పెడుతున్నాను అని ఇతరుల చేత చేయించవలసింది పోయి, వాళ్లు నన్ను ఏమంటారోనని మానేస్తాము. మార్చుకోవాలి ఆ మానసిక స్థితి. మానసిక స్థితి మారాలంటే ఆహారం మారాలి. మంచి పనులు చేయడానికి సిగ్గు పడతాము. వెధవ పనులు చేయడానికి ఏ సిగ్గూ ఉండదు. ఇది సరి చేసుకోకుండా యోగాసనాలు వేస్తాము. ఈ మురికి శరీరముతో దేముడు వచ్చినా గుర్తించగలమా? మురికి కాలువలో గంగ నీరు పోస్తే అది గంగ నీరు అవదు. మురికి నీరే అవుతుంది. **యమనియమాలకి, ఆసనప్రాణాయామాలకి ఆహారనియమాలు ముఖ్యం.**

రోజు 3, 4 లీటర్ల నీరు త్రాగాలి. మూడు రకాల నీరు గురించి చెప్పబడింది. 1)వామునీరు, 2)పుదీనా నీరు, 3)తులసి నీరు. ఏ రకం నీరు ఎవరు తీసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి? అన్నది ఆయుర్వేదంలో చెప్పబడిన వాతపిత్తకఫాల మీద ఆధారపడి ఉంటుంది. వాతపిత్తకఫానికి, పల్స్‌రేట్ (గుండె కొట్టుకునే వేగానికి) చాలా దగ్గర సంబంధం ఉంది. ఆ పల్స్‌రేట్ ఎలా ఉందో తెలుసుకోవడానికి, అమావాస్య, పౌర్ణమికి మధ్య నాడి ఎలా మారుతోందో తెలుసుకునే 16 రోజుల సాధన ఒకటి ఉన్నది. పల్స్‌రేట్ నాడిని బట్టే తెలుస్తుంది.

## ఆసన ప్రాణాయామము :

ఇవి జంట. ఆసన, ప్రాణాయామములు వేరు కాదు. ఆసనమే ప్రాణాయామము. **ప్రాణాయామము అంటే ప్రాణమును కొలుచుట, లేదా ప్రాణమునకు దిశా నిర్దేశము చేయుట. ప్రాణశక్తి నాడులలోంచి వెళ్తుంది. నాడులు అంటే నరాలు కావు.** నాడులను మడతపెట్టగలిగితే ప్రాణము యొక్క దిశ మారుతుంది. అందుచేత ఆసనమే ప్రాణాయామము అవుతుంది. ఆసనము వేస్తుంటేనే ప్రాణాయామము చేస్తున్నావని అర్థం. పంపులోనుంచి ప్లాస్టిక్ ట్యూబ్ ద్వారా నీరు వస్తున్నాయి. కొంచెం నొక్కి పట్టుకుని దిశ ఇస్తే ఎటు పంపాలో అటు, దూరముగా కూడా పంపవచ్చు. **అలాగే మన శరీరములో ఉన్న ప్రాణశక్తికి ఒక దిశ ఇవ్వవచ్చు.** మన శరీరములోకి కాదు, బాహ్య ప్రపంచములోనికి. ప్రాణము సర్వత్రా వ్యాపించి ఉంటుంది. మన ప్రాణాయామ కోశాలన్ని ఒకదానితో ఒకటి కలపబడి ఉన్నాయి. ప్రతీ ప్రాణి ప్రాణమయ కోశము కూడా అంతః గతంగా కలపబడి ఉంటాయి. మనం గాలి పీలుస్తున్నాం, వదులుతున్నాం. ఒకరు వదిలిన గాలి ఇంకొకరు తీసుకుంటున్నారు. ఇంకొకరు వదిలిన గాలి నేను తీసుకుంటున్నాను. ఇలాగే ప్రపంచములోని ప్రాణులన్నీ గాలీ పీల్చుకుంటున్నాయి, వదులుతున్నాయి. ప్రాణశక్తి కూడా ఇలాగే ఉంటుంది సర్వత్రా. మీ లోపలికి వెళ్లగానే మీ గాలి అయ్యింది. వాడి లోపలికి వెళ్లగానే వాడి గాలి అయ్యింది. వదిలేసే సరికి నీ గాలీ కాదు, వాడి గాలీ కాదు. అందరి గాలి. ప్రాణశక్తి కూడా ఇలాగే ఉంటుంది. దానిని గుర్తించగలగాలి. ఏ ఆసనములో ఏ ప్రాణశక్తి, ఎక్కడ ప్రభావితం చేస్తుందో తెలియాలి. "మనుష్యులు పీల్చి వదిలిన గాలే కొంపముంచుతోంది".ఆసనం అనేది ఒక మానసిక స్థితి. మీరు ఆ ఆసనంలో ఉంటే ఆ శక్తులు వస్తాయి. అందుకే ఆసన, ప్రాణాయామము లేని మంత్రజపము ఫలించదు. శ్రీకృష్ణుడు గరుడాసనం మీద ఉంటాడు. దుర్గాదేవి సింహం మీద (సింహాసనం) ఉంటుంది. శివుడు వృషభ ఆసనం మీద ఉంటాడు. సర్పాసనం ఎక్కువుగా వాడుకుంటాడు. మెడలో సర్పాలే కదా ఉండేది. వినాయకుడు మూషికాసనం. ఆహారంలో మార్పులేకపోవడం వల్ల ఆ మానసిక స్థితి ఆసనాల వల్ల రావడం లేదు. అందుచేత ఆసనాలకి కూడా ఆహారములో మార్పు అవసరము. ఆసనాలు వేస్తున్నప్పుడు అది ఏ



మానసిక స్థితి కలుగచేస్తుందో చూసుకోండి. మీ మనస్సుని మారుస్తుంది అది. **పర్వతాసనం అంటే ఎలాంటి పరిస్థితులు ఉన్నా చలించరు.** పర్వతం యొక్క లక్షణం అచలం. కదలదు. పర్వతం ఎక్కడ ఉంటుంది? ఆ భూభాగం ఎతైన స్థలం అయి ఉంటుంది. ఎలాంటి బాహ్య పరిస్థితులు ఉన్నా ఖచ్చితముగా వాటి కన్నా ఎత్తుకు ఎదుగుతారు. కానీ మీరు ఆ మానసిక స్థితి తెచ్చుకోవాలి. అది చేయకపోతే కనీసం ఆరోగ్యం అయినా బాగుపడుతుంది. పొడుగు అవ్వవచ్చు. ఛాతిలోని, పిర్రలలోని కొవ్వు కరుగుతుంది. భౌతిక అందం కోసమైనా చేసుకోవచ్చు. ఆసనంతో పాటు ప్రాణాయామం కలుపుతున్నాము. ఆసనం వేరు, ప్రాణాయమం వేరు అనే భ్రమ తొలగించుకోండి. **ఆసనమే ప్రాణాయామము. ప్రాణాయామమే ఆసనము. బొమ్మ, బొరుసు లాగా. ఆసనంలో ఉంటూ ప్రాణాయామం చేయాలి.**

ఈ సాధనలకి ఫలితాలు తక్షణమే రావు. షిరిడి సాయికి రాలేదు, వెంకయ్యస్వామికి రాలేదు. శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల మూడు జన్మల బ్యాక్‌గ్రౌండ్ మనకి తెలుసు. వాళ్లే అంత కష్టపడాల్సి వస్తే మనమెంత కష్టపడాలి? ఎటువంటి ప్రయత్నం కావాలి. మొదలు పెట్టగానే తలనొప్పి వచ్చిందండి, వస్తుంది మరి.

ఆసనాలు వాక్కుకి శక్తిని కలుగచేస్తాయి. ప్రిన్సిపాల్ ఆసనంలో కూర్చున్న వాడు ఏమి చెప్తే అదే రైట్ ఆ కాలేజీలో. ఆసనం అంటే అది. ఆ స్థితి మీకు ఆసనంలో వస్తుందో లేదో చూసుకోండి. ఋషులు ప్రసాదించిన అద్భుతమైన విద్యను కేవలం భౌతిక వ్యాయామంగా మార్చాము. దాని లాభాలు దానికి వస్తాయి. ఒక్క హలాసనము వేసుకుని పరిస్థితులను దున్నేయవచ్చు. హలాసనం వేసుకుని తొడలోని కొవ్వుని కరిగించి కాలు అందంగా కనిపించడానికి చేస్తానంటే ఏమవుతుంది? దీనిని ఉపయోగించుకోలేడు. చాతకాని వాడిని కుర్చీలో కూర్చోబెడితే ఏమవుతుంది? హలాసనం వల్ల శరీరము అందముగా మారవచ్చు. బరువు తగ్గవచ్చు. కానీ హలాసనం ఏమి చేయగలదో తెలుసుకోండి. **జీవితములో ఖచ్చితముగా "నాటు-కోసుకో" అనే** సిద్ధాంతాన్ని ఉపయోగించుకునే వాడు హలాసనాన్నే వెయ్యాలి :- భూమిని దున్నకుండా నాటుకోగలరా? జపాలు చేస్తున్నాము కానీ ఫలితాలు రావడం లేదు.

హలాసనం వెయ్యాలి. హలాసనంతో పాటు ప్రాణయామం చెయ్యాలి. కాలు ఎత్తుతున్నప్పుడు శ్వాస పీల్చుకోవాలి, దించుతున్నప్పుడు శ్వాస వదలాలి. ఆ స్థితిలో ఉన్నప్పుడు శ్వాసను నార్మల్‌గా ఉంచి, పట్టించుకోవద్దు. లోపలికి వెళ్లే గాలి వెల్తుంది, బయటకు వచ్చేది వస్తుంది. శ్వాసను గమనించండి.

గాయత్రి మంత్రము - ధియోయోనః ప్రచోదయాత్ - నా బుద్ధి సన్మార్గం వైపు వెళ్లు గాక. గాయత్రి మంత్ర సాధన చేసి సన్మార్గం వైపు వెళ్లిన వ్యక్తులు దయానంద సరస్వతి, విశ్వామిత్రుడు, వశిష్ఠుడు, శ్రీరామశర్మ ఆచార్య మొదలైన వాళ్లు ఉన్నారు. మనము ఆ స్థాయికి ఎదగాలి. ఇన్ని లక్షల మంది గాయత్రి మంత్రాన్ని చేస్తున్నా ఎదగక పోవడానికి కారణం ఏమిటి? ఆహారంలో మార్పు లేదు. ఆసన,ప్రాణాయామాలు లేవు. ఎదగరు. శ్రీరామశర్మ ఆచార్య గాయత్రి మంత్రం వల్ల మాత్రమే అంత గొప్ప వ్యక్తి కాలేదు. ఆహారము చాలా మార్చుకున్నారు. గోసంస్కారిత ఆహారము తీసుకున్నారు. బార్లీ గింజలు ఆవుకి పెడితే, అది పేడ వేశాక అరగని బార్లీ గింజలు బయటకు వస్తే అవి ఏరుకుని, కడుక్కుని,ఎండ బెట్టి,ఆయనే స్వయముగా విసురుకుని పిండి చేసుకోవాలి. ఉంటే తిండి ఉంటుంది. లేకపోతే లేదు. 24 సంవత్సరాలు అలా జీవిస్తూ జైలుకు వెళ్లారు. లాఠీ దెబ్బలు తిన్నారు. నాలుగు లైబ్రెరీలలో పుస్తకాలు చదివాడు. రోజుకు 8 గంటలు గాయత్రి జపము, దైనందిన జీవితము, భార్యపిల్లలతో మామూలే. ఇదంతా ఆయన ఆ ఆహారముతో చేయగలిగాడు. ఆయన మనలాగా ఆహారం తీసుకుంటే ఎలాగుండేదో.

**ప్రత్యాహారము – ధారణ :**

ఇది ఇంకో జంట. ఇంద్రియాల యొక్క లక్షణములకు విరుద్ధముగా అంతర్గతమైన ఆహారం ఇస్తాము. ప్రతి-ఆహారం. ఆ ఆహారం బదులు ఈ ఆహారం. బయట ఉన్న శ్రవణానికి బదులు దివ్యశ్రవణం. బయట ఉన్న స్పర్శ బదులు దివ్యస్పర్శ. ఐదు ఇంద్రియాలకు అంతర్గతముగా లభిస్తుంది. ఈ అంతర్గతమైన కలిసిఒకటిగా (కాంటాక్ట్‌లో) ఉన్న ప్రత్యాహారము విడివిడిగా కలిపి (కాంటాక్ట్‌లో) ఉంచుకోవడమే ధారణ. మేధస్సులో ధారణ చేయాలి.ఇంద్రియాలకి ఏమి కావాలి? ఇంద్రియములు ఎక్కడికి వెళుతున్నాయో, అక్కడికి వెళ్తున్నాము మనం. కంటికి ఏది ఇంపుగా ఉన్నదో అది చూస్తున్నాము. కన్ను ద్వారా ఏమి చూడాలి? అన్నీ చోట్లా నిండి ఉన్న అఖండ గురు చేతనత్వాన్ని చూడాలి. మనము ఏమి చూస్తాము? నా వాడా? పరాయి వాడా?,



స్త్రీయా? పురుషుడా? కంటికి ఇంపుగా ఉన్నదా? లేదా? అని చూస్తాము.

అంటే కన్ను అనే ఇంద్రియానికి బానిస అయిపోయాము. చెవులు ఏది వినాలో అది వినాలి. అంత కంట్రోలు కావాలి. ప్రత్యాహారం అంటే దానికి ఏది ఆహారమో అది స్వీకరించాలి. ధారణ అంటే అది తప్ప వేరేది పట్టించుకోకూడదు. చదువుకునే కుర్రాడికి నాలుకకి, రుచికి ఏ ఆహారం ఇస్తున్నాము? 7 స్వరాలతో ఎలా అనేక రాగాలు ఏర్పడుతాయో, అలాగే 7 రకాల రుచులతో అనేక రోగాలు ఏర్పడతాయని అంటారు. ధారణ చదువు మీద ఉండాలి. వ్యాపారస్తుడి ధారణ వ్యాపారం ఎలా అభివృద్ధి చేయాలి అనే దాని మీద ఉండాలి. ఇది నిత్య జీవితంలో 24 గంటలూ చేయవలసిందే. ఒక పూట, ఒక గంట చేసేది కాదు.

తినడానికి బతకాలా? బతకడానికి తినాలా? అనేది మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. రుచికి పూర్తిగా బానిసలము అయ్యాము మనం. కానీ మనము దానిని ఒప్పుకోము. శరీరము పెరుగుతుంది. బి.పి. వచ్చేస్తుంది. డయాబెటిస్ వచ్చేసి ఉంటుంది. కళ్ల పని చేయవు. కానీ పాపం నాలుక మాత్రం దాని పని అది చేసుకుంటూనే ఉంటుంది! దానికి ఎదురు తిరగాల్సిందే. యుద్ధం చేయాల్సిందే. డాక్టర్ దగ్గర మందు తీసుకున్నా అది ఉపశమనమే కానీ నివారణ కాదు. గురు అనుగ్రహము తాత్కాలికమే. మనసు మన మాట వినడం లేదు అంటారా! "ప్రత్యాహార - ధారణ" అనే సాధన జరగడం లేదు అని అర్థం. మన ధారణ మేధస్సుతో ఉండడం లేదు.

## ధ్యానం - సమాధి :

ఇవి శరీరాతీత స్థితులు. ఇంద్రియాతీయ స్థితులు. ధ్యాన స్థితి. ఓంకార సాధనలో మ్‌మ్. . . . . . అని అంటున్నప్పుడు ఆ శాబ్దాతీత స్థితిలో లయం అయిపోగలుగుతే ఆటోమాటిగ్గా ధ్యానంలోకి వెళ్లిపోతారు. అది ప్రాక్టీస్ చేసుకోవాలి. ఇదే జీవనీ విద్య, ఇదే సంజీవినీ విద్య. ఇదే బ్రహ్మ విద్య కూడా. మీరు పేరు ఏదైనా పెట్టుకోండి. కానీ ఆహారములో మార్పురాకుండా ఇది వస్తుందనే భ్రమలో ఉండకండి. కానీ సాధన చేసుకుంటూ ఉంటే ఎప్పుడో అప్పుడు ఆహారంలో మార్పు వస్తుంది.

**"ఆహారం ద్వారా మనస్సులో యమనియమములు తెచ్చుకుని, ఆ శక్తిని ఆసన, ప్రాణాయామముల ద్వారా ప్రత్యాహార, ధారణలకు ఉపయోగించుకుని, తద్వారా ధ్యాన, సమాధి స్థితులను పొందడమే మానవజాతి సిలబస్."**

ఏ గురువు అయినే ఇదే చెప్పాలి. భాగవత సప్తాహ విధి అంటే భాగవతం గురించి చెప్పడం కాదు. **యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యానములే "భాగవత సప్తాహ విధి" అంటే. ఆ ఏడింటి ఫలితమే ఎనిమిదవ అంగముగా "సమాధి స్థితి"గా, మనకు లభిస్తుంది.** అందుచేత ముందు మొదటి 7 అంగాలు నేర్చుకోవాలి.

ఆసన ప్రాణాయామము వల్ల ఎప్పుడు ఫలితాలు వస్తాయి అనే ప్రశ్న కలుగుతుంది మనకు. సాధారణంగా కనీసం 3 లేదా 4 సంవత్సరాలు క్రమం తప్పకుండా చేయాలి. ఆహారంలో మార్పు తెచ్చుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఈ రోజే మొదలు పెట్టి ఇవాళే రాలేదంటే ఎలా? ఉదాహరణకి ఒక పిల్లవాడు పుట్టాడు, వాడిని ఇంజనీరు చేద్దామని సంకల్పించుకున్నారు. ఎన్ని ఏళ్ల తరవాత వాడు ఇంజనీరు అవుతాడు? దేనికైనా సమయం ఇవ్వాలి. చేసుకుంటూ పోవడమే. అనేక జన్మల సంస్కారాలు మనలో నిద్రపోతున్నాయి. అవి ముందు పోవాలి. మనం పూర్తిగా ఖాళీ అవ్వాలి.

7 రోజులలో మనిషి తన ఆలోచనా విధానం మార్చుకుని, ఆహారపు అలవాట్లని మార్చుకోవాలి. ఈ రోజున మనిషి మనిషిగా జీవించడం లేదు, జంతువుగా జీవిస్తున్నాడు. **మనిషి జన్మ ఎత్తాక ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి, దృష్టి మార్చుకోవాలి, శ్వాస మార్చుకోవాలి. లేకపోతే మానవ జీవితానికి విలువ లేదు.**

ఆహారనియమములే యమ నియమాలకి ఆధారం. ఆహార నియమము లేని వారు యమనియమాలను పాటించలేరు. యమ నియమాలు మానసిక స్థితికి సంబంధించినవి. ఎలాంటి ఆహారం తీసుకుంటామో అలాంటి మనస్సు ఏర్పడుతుంది. ఆహార నియమాలు మార్చుకున్న వాడికి యమనియమాలు సాధ్యము అవుతాయి.

దేహో దేవాలయ ప్రోక్తః మానవ దేహమే దేవాలయం కావాలి. ప్రతీ మానవ దేహములో ఉన్న దైవత్వం వెలికి రావాలి. దీని కొరకు మరల యమనియమములు, ఆహారంలో మార్పు రావాలి. పండ్లు, కాయగూరలు ఋతువులననుసరించి వస్తాయి. కొన్ని సంవత్సరం పొడుగునా పండుతాయి. ఏ ఋతువులలో వచ్చేవి ఆ ఋతువుల కాలంలో తీసుకుంటే మీ శరీర రసాయనిక శాస్త్రము కూడా ఒక క్రమములో పడుతుంది. ఆహారంలో నీళ్ల పరిమాణం కూడా ఎక్కువగా ఉండాలి. దీనితో పాటు వాము, అల్లం,



పుదీన అద్భుతమైన ఫలితాలు ఇస్తాయి. ఇది ఒకటవ స్టెప్.

దీని తరవాత రెండవ స్టెప్. ఆసన, ప్రాణాయామాలు. ఆసనమును ఒక మానసిక స్థితిగా తీసుకోవాలి. ఇక్కడ ఒక కథ గుర్తుంచుకోవాలి. ఒక పొలం పక్క నుంచి వ్యక్తులు పోతుంటే పొలములోని మంచె మీద ఉన్నవాడు అంతా కోసుకు తినేయండి అనేవాడట. తింటున్న వారి కొరకు మంచి నీళ్లు ఇద్దామని మంచె మీద నుంచి క్రిందకి వచ్చిన తరవాత ఎవరిని అడిగి తింటున్నారు అని కసిరేవాడట. వాడి ప్రవర్తనకు అందరూ ఆశ్చర్యపోయేవారు ఎప్పుడూ. ఆ మంచె క్రింద విక్రమార్క సింహాసనం పాతిపెట్టబడి ఉందట. వాడికి తెలియదు. మంచె మీద ఉన్నంత సేపు అందరికి దానం ఇచ్చేద్దాం అనిపించేది. దిగగానే మనస్సు మారిపోతూ ఉండేది. ఆసనాలు మానసిక స్థితిని మారుస్తాయి. మీరు ఏ ఆసనం వేస్తున్నారో ఆ ఆసనం యొక్క లక్షణాలు మీకు అలవడతాయి. ఉదాహరణకి వజ్రం లాంటి మనస్సు కావాలి అంటే వజ్రాసనం వల్ల అది సిద్ధిస్తుంది. ఇది ఆసనాల విద్య. సింహాసనం మీద కూర్చున్నట్టే. ఇది తెలియకపోవడం వల్ల ఆసనాల ప్రభావం కనిపించడం లేదు. అసనాలు మనస్సును ఒక స్థితిలో ఉంచుతాయి. ప్రిన్సిపాల్ అనేది ఒక ఆసనము. ప్రిన్సిపాల్‌గా ఆసనంలో కూర్చున్న ఒక వ్యక్తి ప్రిన్సిపాల్‌గా ప్రవర్తిస్తాడు. కానీ అతడు ఇంటికి వచ్చిన తరవాత ఇంట్లో మాత్రం కొడుకుకి తండ్రిగా, భార్యకి భర్తగా మాత్రమే వ్యవహరిస్తాడు. ఇంట్లో అతని ఆలోచనా విధానం అతను నిర్వహిస్తున్న ఆసనం లేదా పాత్ర మీద ఆధార పడి ఉంటుంది. కాలేజీలో ఉన్నప్పుడు ఉన్న ప్రిన్సిపాల్ ఆలోచనా ధోరణి ఇంట్లో ఉండదు. అలాగే ముఖ్యమంత్రి అనేది ఒక ఆసనము. కలెక్టరు అనేది ఒక ఆసనము. తల్లి అనేది ఒక ఆసనము. కోడలు ఒక ఆసనము. అత్త పాత్ర ఒక ఆసనము. అత్త అత్తలాగే ప్రవర్తించాలి. కోడలు కోడలిలాగానే ప్రవర్తించాలి. ఇంకోలాగా ప్రవర్తించరాదు.

ఆసనాలు మనం జీవితంలో నిత్యము, నిరంతరము వేస్తూనే ఉన్నాము. కానీ అక్కడ తెలియకుండా వేస్తున్నాము. కానీ ఇక్కడ తెలిసి **ఫలానా మానసిక స్థితి కావాలి** అని **ఆసనాలు వేస్తాము.** ఆత్మోన్నతికి కావాల్సిన మానసిక స్థితులను పూర్వం సాధకులు ఆసనాల ద్వారా సాధించి, ఋషుల స్థాయికి ఎదిగారు. ఆసనాలు అంత ముఖ్యమైనవి.

**అసనము అంటే మానసిక స్థితి. ఆసనాలు వేస్తున్నప్పుడు మానసిక స్థితిని మార్చుకోవడానికి ఉపయోగించుకోవాలి.** ఆసనాలు వేయడం అనేది ఆరోగ్యం

కొరకు చేయడం లేదు. వేయడం వలన ఆరోగ్యం ఎలాగూ వస్తుంది. వేరు వేరు మానసిక స్థితులలో మీరు మీ ప్రాణశక్తిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పేది ఆసనాలలో చేసే ప్రాణాయామ ప్రక్రియ.

**మనము తీసుకునే ఆహారము మన మానసిక స్థితిని నిర్ధారిస్తుంది.** అందువల్లే ఆహారము మీద అంత శ్రద్ధ పెట్టమని చెప్పేది. ఇతరులకి పెట్టకుండా తింటే దొంగే. స్తేన యేవసః - అతిథి వచ్చినప్పుడు వాడికి పెట్టకుండా భోజనం చేసే సాంప్రదాయం ఇదివరకు భారత దేశంలో లేదు. కానీ ఇప్పుడు అతిథి ఎక్కడ వస్తాడోనని బెంగ. పరమ దొంగలము అయిపోయాము మనం. ఇంకొకరికి పెట్టాలి అనే మానసిక స్థితి లేదు. అందుకు కారణం ఉడకపెట్టిన ఆహారమే. ఇతరులకు పెట్టాలి అనే భావన ఇవ్వదు. **అందుకే అపక్వ ఆహారంగానీ, యజ్ఞాగ్ని మీద ఉడికించిన ఆహారం కానీ తీసుకోమనే వారు. ఇతర ఏ ఆహారమైనా స్వార్థపరుడిగా మారుస్తుంది.**

**ధ్యానం సమాధి :-** ఇదోకజంట ముందు ధ్యానము ప్రాక్టీస్ చేసుకోవాలి. ధ్యాన స్థితి వచ్చిందని ఎలా తెలుస్తుంది? భూతభవిష్యత్‌వర్తమానాలు అర్థం కావడం మొదలు పెడితే, లేక నీవు చేసే పనులతో ప్రపంచములో మార్పు తీసుకురాగలిగితే ధ్యానం కుదిరినట్టు. షిరిడి సాయి చిన్న పని చేసేవాడు. షిరిడి సాయి నాణాలు తీసి రుద్దేవాడట. ఇది శ్యామాది, ఇది నానాది అంటూ. ఇలా పేరు పేరున చదివి రుద్దేవాడట నాణాన్ని. దానితో ఏమయ్యేదో. ఏదో ఒకటి అయ్యేది గ్యారెంటీగా. మనం రుద్దితే ఏమవుతుంది? ఆయనను కాపీ చేసి ప్రతీరోజు నిద్రపోయే ముందు ఇది ఫలానా వాడి నాణెం, ఇది ఫలానా వాడి నాణెం అని రుద్దితే . . . . . ఎందుకు చేయలేవు? నాణెం రుద్దడమేగా చాలా ముఖ్యం. ధారణ కావాలి. ధారణ చేసాక, ధ్యానం చేయగలగాలి. ధ్యానస్థితిలో ఉన్న వాడు అది ఎవరికి చెందాలో వాడికి పంపగలడు. ఇది చెయ్యగలిగితే ఇక్కడ, ఇక్కడ ఈ పని చేసాను. ఇక్కడ రియాక్షన్ వచ్చింది. ఇది నీకు తెలిస్తే చాలు. పది మందికి తెలియక్కరలేదు. తెలిసి ఆ మార్పులు చేయగలిగితే ధ్యానస్థితి వచ్చినట్లు లేదా భూత, భవిష్యత్, వర్తమానాలు తెలియాలి. ఎవరైనా నీ దగ్గరకు వచ్చినప్పుడు, ఎవరైనా నీతో మాట్లడినప్పుడు వాళ్లకేమి జరుగబోతోందో తెలుస్తుంది. తెలిసాక చెప్పకూడదు. చెప్పకుండా ఉండకూడదు. ఈ మానసిక స్థితి ఉంటే ధ్యానం సిద్ధిస్తుంది.

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

**"ఏది చూసినా, ఏది తెలిసినా, ఏది విన్నా, ఏమి జరుగుతున్నా చలించకుండా సమస్థితిలో (స్థితప్రజ్ఞత్వ స్థితిలో) ఉండగలిగే మానసిక స్థితి నీకు వచ్చిన రోజున ధ్యానం నీకు సిద్ధిస్తుంది."**

ఎవరయిన నీ దగ్గరకి వచ్చినప్పుడు, నీతో మాట్లాడినప్పుడు వాళ్ల ప్రమాదములో ఇరుక్కుపోతున్నారు అని తెలియవచ్చు లేదా ఏదో లాభం రాబోతున్నదని తెలియవచ్చు. వారికి రాబోయే లాభాన్ని ఎక్స్‌ప్లాయట్ (స్వలాభం కోసం ఉపయోగించాలి అనే ఆలోచనల లాంటివి) చేయడానికి ప్రయత్నించకూడదు. అలాంటి మానసిక స్థితి రావాలి. లేదా వాడికి కష్టం రాబోతున్నది అనుకోండి. లాభం రాబోతున్నదని ఎలా చెప్పకూడదో కష్టం రాబోతున్నదని కూడా చెప్పకూడదు. కానీ చెప్పాలి. ప్రకృతి లేదా గురువు హింట్స్‌లాగా, సూచనామాత్రంగా డైరెక్ట్‌గానే చెప్తారు. గురుచరిత్ర పారాయణ చేసేవారికి ప్రకృతి అనే గురువు హింట్స్, సూచనలు ఇస్తూనే ఉంటుంది. ఏదో ఒక వ్యక్తిని గురువు అనుకోకండి. ఆ వ్యక్తి కూడా ప్రకృతిలోని భాగమే. ప్రకృతి జరగబోయే సంఘటనలను చెప్తూనే ఉంటుంది. దానిని అవగాహన చేసుకుని అభివృద్ధి చేసుకునే విద్య ధ్యానము. నిరంతరము, 24 గంటలూ ఆ స్థితిలో ఉండగలిగితే సమాధి. **సమాధి స్థితిలో ఉన్న వాడికి క్రింద ఏడు అవసరం లేదు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యానములు అక్కరలేదు. ఈ విద్య గురుచేతనత్వ విద్య.**

అందరూ యోగులు దీని గురించే చెప్తారు. ముస్లీం యోగి దగ్గరకు వెళ్లినా దీని కోసమే వెళ్తాము. ఆ స్థితికి వెళ్లిన వారిని ప్రశ్నించము మీరు ముస్లీమా, హిందువా అని. షిరిడి సాయిని ఎవరైనా అడిగారా? అలాంటి మానసిక స్థితి తేగలిగితే ప్రపంచ వాతావరణము అద్భుతంగా మారుతుంది. ఆహారములో రుచి కొరకు పంచదార, ఉప్పు ఎట్టి పరిస్థితులలోనూ వాడకూడదు. నిమ్మకాయ, తేనె వాడుకోవచ్చు. **ఈ ఆహార నియమములతో యమనియమములు అంటే అహింస, సత్యం, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము, సౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిదానము** అనేది మీ జీవితంలో ఆటోమాటిగ్గా వస్తాయి. మీరు దేని కొరకు ప్రయత్నించక్కర లేదు. ఎలాంటి ఆహారం తీసుకుంటే అలాంటి మనస్సు ఏర్పడుతుంది.

ఆహారం మార్చుకుంటే యమనియమాలను పాటించగలుగుతారు.

**గురుదీక్ష :-** గురువు దీక్ష ఇవ్వడు. దీక్ష మీరు లాక్కుంటారు గురువు నుంచి. శ్రీరామశర్మ ఆచార్య గాయత్రి మంత్రాన్ని అందరికి చెప్పాడు. దీక్షగా చేసేది ఎవరు? నువ్వు. ఏకలవ్యుడికి దీక్ష ఎవరు ఇచ్చారు? అర్జునుడిని మించి పోయాడు. కబీరుదాసుకి దీక్ష ఎవరు ఇచ్చారు? విద్యకు దక్షిణ మాత్రమే ఇస్తాడు శిష్యుడు. దమ్ముంటే సర్వస్వము ఇస్తాడు ఆ గురువుకి. ఆయన చెప్పడం వల్ల కదా వచ్చింది లేకపోతే ఎలా ఉండేవాడినో. ఓకే. ఇవ్వగలిగినది ఏదో ఇవ్వు. ఈ మానసిక స్థితి ప్రత్యాహారము. రోగం ఉంటే ఉంటుంది. పోతే పోతుంది. ఈ మానసిక స్థితి ప్రత్యాహారము. ఒకొక్కసారి టచ్ అవుతుంది. ఒకొక్కసారి రిలీజ్ అవుతుంది. దీనిని పట్టుకోవడానికి చేసే ప్రయత్నం ధారణ. పర్ఫెక్ట్‌గా మైయిన్‌టైన్ చేయండి. వచ్చినప్పుడు పట్టుకోండి. మరల పోవచ్చు. అది అంత తేలిక కాదు. కానీ ప్రయత్నం విరమించవద్దు. సాధించేదాకా ప్రయత్నిస్తూనే ఉండండి.

**ఆహారాన్ని మార్చుకుని తద్వారా మానసిక స్థితిని మార్చుకుని అహింస, సత్యం, అస్తేయం, అపరిగ్రహము, బ్రహ్మచర్యము అనే నియమములు, శౌచము, సంతోషం, స్వాధ్యాయం, తపస్సు, ఈశ్వర ప్రణిదానము అనే మానసిక స్థితి రానంతవరకూ మనము గురువులకి ఎందుకూ పనికి రాము.**

ఆహారం మార్చుకోవల్సిందే. నెమ్మది నెమ్మదిగా మారుస్తాము. మీ ఇష్టం. ఖచ్చితముగా ఆహారం మార్చకపోతే రాబోయే రోజులలో చాలా తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది. డయాబెటిస్ ఉంది, బి.పి. ఉంది, రకరకాల బాధలు ఉన్నాయి. ఆహారం మార్చుకుంటే రోగాలు పోతాయి అంటే మెల్లిమెల్లిగా మార్చుకుంటాను అంటే ఏమనాలి? మీ ఇష్టం. ఆహారం మార్చుకోకుండా, మనసులు మారవు. మనసులు మారకుండా గురువుల కార్యక్రమానికి ఏ విధముగానూ దోహదం చేయలేరు.

**సక్రియ ఆసనాలు:-** కాళ్లకి సంబంధించిన సక్రియ ఆసనాలు కరెక్టుగా చేసుకుంటే దృష్టిదోషాలు పోతాయి. జీవితాన్ని సవ్యముగా అవగాహన చేసుకోగలుగుతారు. చెప్పినటువంటివి ఆచరణలో పెట్టే ధైర్యము, సాహసము లభిస్తాయి. తరువాత చేతులతో చేసే ఆసనాలు మీ శరీరములో ప్రవహిస్తున్నటువంటి ఐదు శక్తిధారలను గురించి తెలియచేస్తాయి. ఆహారము మార్చుకుని శరీరమును శుద్ధి (ప్యూరిఫై) చేసుకుంటే ఆ



శక్తిధారలు అనుభూతిలోకి వస్తాయి. ఆ గురువుల కరుణ ఎలా ఉంటుందంటే అలా అయినా చేసుకోండి, శరీరము ఫ్లెక్సిబుల్ (సరళత్వము) అవుతుంది. శరీరము ఆ ధారలకి అనుకూలముగా ఉంటుంది. ఈ ఆసనాలతో సహజ ప్రాణాయామము చేయాలి.

**ఆసనములో ఉన్నప్పుడు గాలి ఎలా పీల్చాలి అన్నదే ప్రాణాయామము.**

ప్రాణాయామము విడిగా చేసేది కాదు. ప్రతీ ఆసనములో చేసేదే ప్రాణాయామము. ఆ ప్రాణానికి ఒక దిశ ఇస్తుంది.. ఇక్కడ ప్రయోగించిన మిస్సైల్ ఎక్కడో పడుతుంది. అలాగే మనము చేసేటటువంటి ఆసనముతో కూడిన ప్రాణాయామము ప్రపంచములో ఎవరికో సహాయం చేస్తుంది. మనము ఆహారములో మార్పు తెచ్చుకోలేదు, నాడులు శుద్ధి కాలేదు అనుకోండి. ఏమీ పరవాలేదు. కానీ **సక్రియ ఆసనాలు సక్రమముగా చేస్తే కొన్ని వేలమందికి సహాయము చేసిన వాళ్లు అవుతాము.** పురుషసూక్తంలో ఆ రహస్యమే చెప్పబడింది.

ఓం సహస్ర శీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్,
సభూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ దశాంగుళమ్

ఈ భౌతిక శరీరములో 10 వేళ్లతో చేసే ప్రాణాయామ సాధన వెయ్యి మంది శిరస్సులకు, వెయ్యి మంది కళ్లకు, వెయ్యి మంది పాదాలకి ఉపయోగపడుతుంది. ఆలోచనలకు(శిరస్సు), చూచే విధానానికి (కళ్లు), ఆచరణకి (కాళ్లు) ఉపయోగపడుతుంది. నెక్ ఎక్సర్‌సైజ్ ప్రతిరోజు చేయాలి.

**ఉపవాసం:-**

ఫాస్టింగ్ చేస్తుంటే ఇంట్లో వాళ్లు వద్దని మీద పడుతుంటారు. ప్రేమ దేని మీద ఉందో చూడండి. వీడికి బి.పి. తగ్గిపోతుందేమో, డయాబిటీస్ తగ్గిపోతుందేమో! అది ప్రేమ కాదు. ప్రేమ రూపములో ఉన్న శత్రువులు. నీకు రోగం తగ్గకూడదు అనే వాళ్లను ఏమంటాము? శత్రువులనక. భగవంతుడి మార్గములో, ఆదర్శం యొక్క మార్గములో నువ్వు నమ్మిన సిద్ధాంతములో అడ్డువచ్చేవాళ్లను, వాళ్లు ఎవరయినా శత్రువుల వలె వదిలేయటమే. కాని వాళ్లు మన ఇంట్లో వాళ్లే. ఇంట్లో వీళ్లు సిగరెట్ తాగవద్దంటే త్రాగటం లేదా, త్రాగుడు త్రాగద్దంటే తాగటం లేదా. మీకే ఈ చెప్పేది కరెక్టు అని అనిపించటం లేదేమో, ఇక ఇంట్లో వాళ్ల మీద పడడం ఎందుకు? అందరూ చేసే తప్పేమిటంటే ఇది

ఎలాగూ చేయలేముగా ఇక వినడం ఎందుకు? వినగా వినగా, తినగా తినగా, వేపాకు తీపి అయినట్లు లైనులో పడి పోతారు.

ఇదంతా కాలప్రవాహములో నున్నది. అల్లోపతి గానీ, ఆయుర్వేదం గానీ, సర్జరీ కానీ, కొత్తవి కావు. కాలప్రవాహములో ఉన్నాయి. ఈ యుగములలో పుట్టినటువంటి వారు మళ్లీ పుడతారు. ఆ పుట్టినటువంటి వారు వారి జ్ఞాపకశక్తిని బట్టి ఆ విధానాన్ని (సిస్టమ్) పునర్జీవింపచేస్తారు. ఆయుర్వేదం తిరిగి వస్తున్నది. అంటే ఋషులు, ఋషి సంతతి మరల పుడుతున్నారు. ఋషుల సంతతి ఉద్భవిస్తున్నది. కాలప్రవాహములో రాక్షసులు పుట్టినప్పుడు రాక్షసీ గుణాలు పట్టుకుంటారు. మాంసం తినడం, వెజిటేరియన్ నుంచి నాన్ వెజిటేరియన్‌గా మారడం, ఇదంతా రాక్షసులు తిరిగి పుట్టారు కనుకనే జరుగుతున్నది. ఇది అర్థం చేసుకోవాలి. సమాజములో ఉన్నది కనుక అది కరెక్ట్ కావాల్సిన అవసరం లేదు. సమాజములో అన్నీ ఉంటాయి.  సత్య యుగములో కూడా రాక్షసులు ఉన్నారు. తేడా ఏమిటంటే అప్పుడు దేవతా ప్రవృత్తులకు గౌరవము, మర్యాదా ఉండేది. ఇప్పుడు రాక్షసీ ప్రవృత్తులకు మర్యాదా, గుర్తింపు ఉన్నది. ఆఫీసులో ఎవరయినా పని జాగ్రత్తగా చేద్దామంటే వాడిని ఎలా చూస్తాము?  నీలాంటి మూర్ఖుడు ఎవరూ లేరంటాము. కాలప్రవాహములో దైవీ గుణాలు ఉంటాయి. అసురీ గుణాలు ఉంటాయి. కానీ కాలప్రవాహములో దైవీ గుణాల ప్రభావం ఎక్కువ చేయువలసిన తరుణం ఆసన్నమయినది. శ్రీకృష్ణ నిర్యాణం 5000 సంవత్సరముల తరవాత అలాంటి ప్రభావం వస్తుంది కనుక దానిని త్వరగా పట్టుకోగలుగుతారు.

కానీ ఆహారం మారితే తప్ప ఇదంతా చేయలేరు. గురుస్థాయిలో ఉన్న వ్యక్తి 40-50 రోజులు ఫాస్టింగ్ చేయకుండా ఎవరున్నారు. ఇంక్లూడింగ్ క్రైస్ట్. మహమ్మద్ రంజాన్‌లో నెల రోజులు ఫాస్టింగ్ చేసేవాడు. ఉపవాసం చాలా ఇంపార్టెంట్. మన భారతదేశ సాంప్రదాయంలో ఏ మహత్వపూర్ణ కార్యక్రమము చేసుకున్నా, యజమాని ఫాస్టింగ్‌లో ఉండాలి. పురోహితుడు ఫాస్టింగ్‌లో ఉండాలి. పెళ్లిల్లు, ఒడుగు చేసుకుంటున్న వాళ్లు ఫాస్టింగ్‌లో ఉండాలి. కానీ ఇప్పుడు ఫాస్టింగ్ అంటే ఒప్పుకోరు. అల్లోపతి మందులు వేసుకుంటే ఫాస్టింగ్ చేయడానికి వీలు లేదు. రాక్షసులు కదా! ఈ పునాది లేకపోతే ఏ ఉపన్యాసం పని చేయలేదు. ఏ గురువు పనికిరాడు. గురువులందరూ ఏమి చేయగలిగారు? రామకృష్ణ పరమహంస ఏమి చేయగలిగాడు? రామకృష్ణ మిషన్ ఉంది కానీ, ఆయన చెప్పిన సాధకులు ఏరి? అరవిందో మిషన్ ఉంది, అది గొప్పని చెప్పే

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

వాళ్లు ఉన్నారు. కానీ "సావిత్రి" చదివిన వాళ్లను, "సావిత్రి" చెప్పగలిగే వాళ్లను చూపించండి. సీక్రెట్‌డాక్ట్రిన్ చెప్పగలిగే థియోసఫిస్టులు ఏరి? అంత ఎందుకు, భగవద్గీతను సవ్యంగా చెప్పగలిగే హిందువులు ఏరి? ఎందువల్ల ఇదంతా జరిగింది అంటే **ఆహారాన్ని సర్వనాశనం చేసారు**. ఎలా బయట పడేది? మనమే బయట పడాలి. "మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయో" **మిమ్మల్ని మీరే మార్చుకోవాలి, మిమ్మల్ని మీరే ఉద్ధరించుకోవాలి.**

## 5) పశు బంధ యజ్ఞాలు

మన పూర్వికులు, ఋషులు కనిపెట్టి మనకు వారసత్వముగా ఇచ్చిన దివ్యమైన యజ్ఞ విధానాలలో అనేక అపశృతులు మనం జ్ఞాన విహీనులమై కలిగించుకున్నాము. వాటిలో ఒకటి యజ్ఞములలో చేసే పశు హింస. వారిచే ఎంతో ఉచ్ఛ భావాలతో, నిగూఢ సంకేతాలతో, సూక్ష్మబుద్ధిచే  చెప్పబడిన ఎన్నో విషయాలను మనలో పరిపూర్ణ ఆధ్యాత్మ విద్య అవగాహన లేని కారణంగా తప్పుగా అర్థం చేసుకున్న ఫలితమే యజ్ఞాలలో జరగబడుతున్న, జరిగిన అనేక రకాల పశువధలకి కారణం.

పశు బంధ యజ్ఞాలలో జరిగేటటువంటి పశువుల వధ బాహ్య పశువుల వధ కాదు. "మన సంస్కృతిలో జీవహింస మహా పాపం" అని చెప్పారు అని మనం నిరంతరం గుర్తుంచుకోవాలి. యజ్ఞ విధానంలో చెప్పబడింది ఏమనగా, మన శరీరములో ఉన్నటువంటి అనేక పాశవీ ప్రవృత్తులను చంపేయాలని చెప్పారు.

పశువులను ఎప్పుడైతే యజ్ఞ విధానములో చంపివేయాలని చెప్పబడిందని తప్పుగా అర్థం చేసుకున్నారో, అప్పుడే "వైదికి హింసా హింసా న భవతి" అని అనడం మొదలుపెట్టారు. యజ్ఞములో హింస చేస్తే అది హింస కాదు అనేటటువంటి మూర్ఖత్వంలో పడినటువంటి మహా పండితులు ఉన్న దేశములో మనము ఉన్నాము.

అలాగే యజ్ఞములలో చెప్పబడిన "అజమేధము" అంటే ఏదైతే సంయమము లేని కామవాసన ఉన్నదో, నియంత్రణ లేని ఇంద్రియలోలుకత ఏదైతే ఉన్నదో దానిని తీసి వేయడం అని అర్థం. దానిని నియంత్రించడం అంటే దానిని చంపివేయడమే.

అనేక కర్మకాండలలో కొన్ని జంతువులను బలి ఇచ్చేటప్పుడు వాటిని నెమ్మది

నెమ్మదిగా కోస్తారు. ఒక్క వేటుతో చంపేస్తే వదిలి పోతుంది. మెల్లిమెల్లిగా కోయడంలో అంతరార్థం ఏమంటే - నీవు ఒక్క రోజులో నీ కోరికలను, నీ పాశవిక ప్రవృత్తులను వదిలించుకోలేవు, నెమ్మది నెమ్మదిగా వదల్చుకోమని చెప్తే, అది అర్థం చేసుకోకుండా నాలుక రుచి కొరకు తిండి తినే వ్యక్తులు - ధార్మికులము అని భ్రమించే స్థితిలో ఉన్నవారు దానిని వాళ్ల పాశవిక ప్రవృత్తిని మార్చుకోలేక అలా చేసుకుంటూ వచ్చారు.

మనం ముఖ్యంగా గ్రహించవలసింది విషయం ఏమంటే **ఎక్కడ ఏ విధమైన పశువుని చంపమన్నా - అది మనలోని పాశవిక ప్రవృత్తులను నెమ్మది నెమ్మదిగా దూరం చేసుకోండి** అనిఅర్థంచేసుకోవాలి. అంతే తప్ప వాళ్ల ఉద్దేశ్యం మీ రుచి కొరకు, మీ ఆహారం కొరకు పశువులను చంపడం కాదు.

గొర్రెలను బలి ఇవ్వడం అనే దానిలో అంతరార్థము ఏమంటే సూర్య మార్గమును ఛేదించు అని. మేషము అంటే గొర్రె. మేషరాశి ద్వాదశరాశులలో మొదటి రాశి. మేషరాశికి అధిపతి సూర్యుడు. దక్షిణాయణ, ఉత్తరాయణ మార్గములో సూర్యుడు సంచరిస్తున్నప్పుడు ఆ సూర్య మార్గాన్ని ఛేదించాలి. భీష్ముడు తను ఉత్తరాయణ మార్గములో ప్రవేశిస్తే తప్ప ప్రాణములను వదలను అని భీష్మించుకున్నదానిలో అంతరార్థం ఏమిటి? మోక్షము యొక్క కామన ఉన్నవారు సూర్యమార్గము ద్వారా వెళతారు అని చెప్పబడింది. ఇదంతా ఆ గొర్రె యొక్క బలిలో సంకేతముగా గోచరిస్తుంది.

ఎప్పుడైతే అధ్యాత్మవిద్య అవగాహన లేనటువంటి మనుష్యుల చేతిలో యజ్ఞవిద్య పడిందో అప్పుడు మేకలని, గొర్రెలని బలి ఇవ్వడమే యజ్ఞమనే భ్రాంతి ఏర్పడింది. మెల్లిమెల్లిగా ఆవులను, గుర్రాలను వధించడం ప్రారంభించాడు.

గోమేధ యజ్ఞము అనేది మన ఋషులు చెప్పిన యజ్ఞములలో ఒకటి. గోమేధములో 'గో' అనగా వాక్కు, వాణి. గోమేధములో చెప్పబడినది ఏమనగా వాక్కు యొక్క దురుపయోగాన్ని నివారించండి అని. వాక్‌శక్తిని దురుపయోగం చేసి మానవజాతి ప్రస్థుత స్థితికి వచ్చింది. కానీ వాక్ శక్తి కోరికలు తీర్చగలదు. నా వాక్కు ప్రపంచానికి ఔషధిగాపని చేయాలి అనేది వేదముల యొక్క వాక్కు. వేదవాణి ప్రపంచము మొత్తానికి ఔషధముగా పని చేస్తుంది. ఏదైనా పదార్థాన్ని మందుగా మార్చాలంటే ముందుగా దంచుతారు లేదా నూరుతారు, లేదా వేడి చేస్తారు, లేదా భస్మం చేస్తారు. అంతేగాక మందుగా మార్చడానికి అనేక రసముల పుతం కలుపుతారు. మరి మన వాక్కు ప్రపంచానికి



మందుగా మారాలంటే ఎన్ని సార్లు నూరాలి? ఎన్ని సార్లు దంచాలి ఎన్ని సార్లు భస్మం చేయాలి అనేది తెలియకుండా యజ్ఞాలలో పాల్గొంటున్నాము కనక యజ్ఞంలో వాడేటువంటి మంత్రాల ఉపయోగం నిర్వీర్యము అయిపోయింది.

అందుచేత వాక్కు మీద కఠోర సంయమము ఉండాలి. మౌనంగా ఉండండి అంటే ఉండలేక పోతున్నారు. అన్నీ ఆధ్యాత్మిక సంస్థలూ ఇలానే ఉన్నాయి. ఇతరులను ఏడిపించటానికి మౌనంగా ఉంటాడు. **అందముగా, మృదువుగా మాట్లాడడం గోమేధం.** వాక్కు యొక్క సంయమము. అంతకంటే ముఖ్యం విశుద్ధి చక్రముపై పరిపూర్ణ ఆధిపత్యం. అంటే 16 సంయమములు, 16 స్వరాల మీద ఆధిపత్యం. అ నుండి అః వరకు. ఈ అర్థము వదిలేసి గోమేధ యజ్ఞములో ఆవుని చంపుతామంటే ఎట్లా? స్వర్గీయ వాతావరణం కావాలనుకునే వారు ఆవులను చంపుతారా? వాక్ సవ్యంగా ఉంటే, **వాక్కు మృదుమధురంగా ఉంటే అదే స్వర్గం. వాక్కు స్వర్గీయ వాతావరణాన్ని నిర్మిస్తుంది.** గోమేధ విజేత అంటే వాక్కు మీద విజేత. యజ్ఞకర్మకాండ అంతగా తెలియకపోయినా, మాటలు తేనెల మూటలు అవ్వాలనే కోరికను ఆ వేద మంత్రాలలో పట్టుకుంటే నిజంగా ప్రపంచము స్వర్గంగా మారుతుంది.

యజ్ఞములలో హింస అసలు జరుగదు. యజ్ఞమునకు ఇంకొక పేరు అధ్వరము. అంటే హింస జరుగనటువంటి స్థలము అని. కానీ ఎక్కడో దెబ్బ తిన్నాము. గోమేధము అంటే ఆవుని చంపాలని, నరమేధం అంటే మనిషిని చంపాలని, అశ్వమేధం అంటే గుర్రాన్ని చంపాలని. . . . .

**"అశ్వమేధం అంటే బాహుబల బుద్ధిబల సమ్మిశ్రణము."** దానిని గురించి దేవీరామ్‌జీ అనే మహానుభావుడు, సాత్వీలేకర్ అనే వేదపండితుడు ఇలా చెప్పారు.

మానవ శరీరములో సత్ప్రవృత్తులు అనే దేవతలు, దుష్ప్రవృత్తులు అనే రాక్షసులు ఎప్పుడూ కలిసే ఉంటారు. మానవ శరీరములో ఈ ప్రవృత్తులు రూపరహితంగా ఉంటాయి. అవే బాహ్య జగత్తులో సాకారం అయినప్పుడు దుష్ప్రవృత్తులు రాక్షసులుగా, పశువులుగానూ; సత్ప్రవృత్తులు దేవతలుగా, దేవతాశక్తులుగా మూర్తీభవిస్తారు. ఈ దుష్ప్రవృత్తులే మనలను తిరిగి పశుయోనులలోకి తీసుకు వెళతాయి. దీనికి షిరిడి సాయి చరిత్రలో మంచి ఉదాహరణ కనిపిస్తుంది.

**ఎప్పుడెప్పుడు ఇంద్రియాలకి లొంగిపోతారో అప్పుడప్పుడు పశువులుగా జన్మించే పరిస్థితులు వస్తుంటాయి.** ఈ రోజు ఎన్ని సార్లు పశు ప్రవృత్తితో తిన్నాను, ఎన్ని సార్లు పశు ప్రవృత్తితో ఆలోచించాను, ఎన్ని సార్లు పశు ప్రవృత్తితో మాట్లాడాను? మనలో ఎన్ని పశు ప్రవృత్తులు ఉన్నాయి? ఎక్కడెక్కడ స్వలాభాపేక్ష ఉన్నదో, ఎక్కడెక్కడ మన లాభాన్ని మనసులో ఉంచుకుని ఇతరులకు సలహా ఇచ్చినా అది పశు ప్రవృత్తియే. దేవతల దగ్గరకి, గురువుల దగ్గరకి, దేవాలయాలకి వెళ్లి పెళ్లి, రోగనివారణ, ఉద్యోగాలు, తిండి గురించిన పశుమయ కోరికలతో వెళ్తూంటాము.

చదువుకోవాలని ఉన్నది, చదువుకోలేకపోతున్నాను. జపం చెయ్యాలని ఉన్నది, చేయలేకపోతున్నాను. ప్రొద్దునే లేవాలని ఉన్నది, లేవలేక పోతున్నాను. ఆహారము మార్చుకోవాలని ఉన్నది, మార్చుకోలేకపోతున్నాను. దీని అంతఃరార్థం ఏమిటని ఎవరికి వారు సీరియస్‌గా ప్రశ్నించుకుంటే, లభించే జవాబు మనల్ని సరియైన మార్గములోకి తీసుకు వెళ్తుంది. అన్ని పరిస్థితులకు నీవే కారణము. **చెడు జరిగినా, మంచి జరిగినా నీవే కారణము.** ఫలానా వాడి వల్ల ఈ కష్టాలు వచ్చాయి. ఎవరి వల్ల రావు. నీ కర్మఫలమే నీకు లభిస్తుంది. కొడుకుకి ఉద్యోగం లభించలేదు. వాడికి అదృష్టం లేదు. వీడు అదృష్టవంతుడు అయినట్టు. వీడు అదృష్టవంతుడైతే ఆ దురదృష్టవంతులు వీడికి ఎందుకు పుడతారు అనే ప్రశ్నకూడా రాదు. ఇవే దుష్ప్రవృత్తులు. దుష్ప్రవృత్తులే చాలా సరియైనవిగా కనిపిస్తాయి. అత్తగారి వల్ల బాధపడుతున్నాను. ఈ కొడుకు వల్ల బాధ పడుతున్నాను. **నీవు ఎవరి వల్ల బాధ పడడం లేదు. జీవించడం చాతకాక బాధ పడుతున్నావు.** ఎప్పుడైతే నేనే ఇదంతా చేసుకున్నానని అర్థం అవుతుందో మీరే సవ్యమైన మార్గములో పడడానికి ప్రయత్నిస్తారు. కర్మ సిద్ధాంతం ఇదే చెప్తుంది.

బాహ్య జగత్తులో కనిపించే పశువులన్నీ కూడా మన శరీరములో ఉన్న పశుప్రవృత్తులే. గ్రద్ద గర్వానికి ప్రతీక. ఇది జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. దానిని తరవాత ఆసనములలో ఉపయోగించుకుంటాము. ఎలా పశుప్రవృత్తులని దాటాలి? డేగ లోభానికి ప్రతీక. కాక కొట్టడం వలన కుక్కగా పుడతారు. అజ్ఞానములో ఉన్న వ్యక్తి మరుజన్మలో గుడ్లగూబగానో, గాడిదగానో పుడతాడు. ఎప్పుడైతే ఇలాంటి పశుప్రవృత్తులన్నీ కూడా గుర్రం వలే శక్తివంతం అవుతాయో, దానిని సవరించడానికి అశ్వమేధం చేయబడుతుంది.



**అశ్వమేధం వల్ల మానవ శరీరములోని పశుప్రవృత్తులు, సమాజములోని పశుప్రవృత్తులు క్షీణించి పోతాయి.**

మేధాః- పండిట్ సాల్వలేకర్ అనే ఆయన యజుర్వేదం గురించి చెబుతూ, మేధా అనే శబ్దానికి అనేక అర్థాలు ఇచ్చాడు. 1) కలవడం, 2) స్నేహం సంపాదించడం, 3)కలపటం, 4)ఒకరినొకరు తెలుసుకొనుట, 5)ప్రేమస్వభావముతో ఉండడం, 6)బుద్ధిబలమును, తేజస్సును పెంచుకొనుట, 7)పవిత్రతను పెంచుకొనుట, 8)సత్వబలాన్ని, ఉత్సాహాన్ని పెంచుకొనుట.

**మేధా అనే శబ్దానికి మూడు అర్థాలు ఉన్నాయని గురువుగారు చెప్తున్నారు.**

**1)ఏకతా, 2)ప్రేమను పెంపొందించడం, 3)హింస.** కానీ హింస అనే పదానికి విలువ ఇవ్వకుండా ఏకీకరణ, ప్రేమను పెంపొందించుకొనుటకు ప్రాముఖ్యతనివ్వాలి. మేధా అనే శబ్దానికి ఇన్ని అర్థాలు ఉండగా హింస అనే అర్థము తీసుకుని బుర్ర పాడు చేసుకొనటమే తప్ప మానవత్వాన్ని పెంపొందించే అర్థాలకు విలువ ఎందుకు ఇవ్వడం లేదు?

గురువుగారు ఉదాహరణ ఇచ్చారు. రాజుగారు రాజమహిషిని కలుసుకుని సభకి విచ్చేసారు. మహిషి అంటే గేదె అని అర్థం ఉన్నది, భార్య అనే అర్థమూ ఉన్నది. ఇంతకూ రాజుగారు గేదెను కలుసుకుని వచ్చారని చెప్పుకోవాలా లేక భార్యను కలుసుకుని వచ్చారని చెప్పుకోవాలా? అది మీ బుర్రకు వదలివేస్తున్నారని అంటున్నారు. అక్కడి పరిస్థతిని బట్టి అర్థాలు తీసుకోవాలి. యజ్ఞం లాంటి ప్రాణశక్తిని పెంచే కార్యక్రమములో హింస అనే పదానికి విలువ ఎందుకు ఇస్తున్నారు? హింస అనే అర్థముతో మేధా శబ్దాన్ని ముడి పెట్టకండి. అజమేధం అనగానే మేక అనే జంతువుని బలి ఇస్తున్నారు. 'అజ' అనేది ఒక విశేషమైన వనస్పతి. ఒక గడ్డి లాంటిది. దాని విత్తనములతో యజ్ఞం చేయమని చెప్తే మేకను తెచ్చి చంపుతున్నారు. సంస్కారమున్న వ్యక్తి ఏ ప్రాణికి హింస తలపెట్టడు. యజ్ఞం జరుగుతున్నప్పుడు పశువులకే కాదు, ఏ ప్రాణికి కూడా హింస జరగరాదని యజ్ఞకుండం చుట్టూ నీళ్లు పోస్తాము, ఏదైనా పురుగు పొరపాటున దీనిలోకి వస్తుందేమోనని. అంత జాగ్రత్త తీసుకునే వాళ్లు ఒక జంతువుని బాగా మేపి, తీసుకు వచ్చి చంపమని ఋషులు చెప్పారు అనే అవగాహన మన కుసంస్కారమని మహాభారతం

చెబుతుంది. అందువల్ల అశ్వమేధం అనగానే గుర్రాన్ని తెచ్చి బలి ఇచ్చే యజ్ఞముగా భావించకూడదు.

**అశ్వము :**

శతపథ బ్రాహ్మణములో అశ్వము అనే పదానికి అర్ధము ఈ విధముగా చెప్పబడింది. పరాక్రమమువే అశ్వము. రాష్ట్రవే అశ్వము. **రాష్ట్రమును పరాక్రమవంతముగా చేయుటయే అశ్వమేధము. రాష్ట్రములో శక్తిని పెంచడం అశ్వమేధం. వీర్యాన్ని పెంపొందించడం అశ్వమేధం.**

ఓ విద్యుత్ మోటారు మీద 1/2 హార్స్ పవర్ అని ఉంటుంది. అంటే సగం గుర్రం కోసి పెట్టామా? ధర్మం దగ్గరకు వచ్చేటప్పటికి మామూలు కామన్‌సెన్స్ కూడా ఉండదు. కొన్ని సంధర్భాలలో గోదానం ఇమ్మంటారు. గోదానం చెయ్యాలని ఉంది. రూపాయి పావలా ఇచ్చేసి ఆవుని దానం చేసాను అని తృప్తి చెందితే ఎలా? ఇస్తే ఆవుని కొని దానం చెయ్యి. లేకపోతే లేదు అని ఊరుకోవాలి. అంతేకానీ రూపాయి పావలాతో ఆవుని దానం ఎలా చేయగలవు? పెళ్లి జరుగుతున్న సందర్భములలో, గృహప్రవేశ సందర్భాలలో, సత్యన్నారాయణ వ్రతం చేస్తూంటారు. చాలా అద్భుతమైన కర్మకాండ. అవిచ్ఛిన్నంగా మన జీవిత విధానముతో ప్రతీ మంచి పనితో లింక్ అయిఉన్నది. ఋషుల యొక్క గొప్పతనం ఏమంటే మీకు తెలిసినా తెలియకపోయినా ఆటోమాటిగ్గా లింక్ అయిపోతుంది. పురోహితుడు మంత్రాలు చదువుకుంటూ పోతుంటాడు. వీళ్లు చీరల గురించి, రాజకీయాల గురించి మాట్లాడుకుంటుంటారు. పురోహితుడు ఎందుకంటే మనకి ఎలా చేయాలో తెలియక పోతే చెప్పడానికి. అతను దానిలో నిపుణుడు కనుక. అది పురోహితుడి పాత్ర. మరి పురోహితుడి చేత చేయిస్తారేమిటి? ఎంత సిల్లీగా(వెర్రిగా) ఆలోచిస్తున్నామని అనుకుంటే మనకే నవ్వు వస్తుంది. ఈనాటి చాలా మంది పురోహితులకి ఇది రాదు కూడా. సత్యన్నారాయణ స్వామి వ్రతం ఫలితం తెలిస్తే అన్నవరంలో రష్ పెరుగుతుంది, తిరుపతి కంటే. ఈ అవగాహన అశ్వమేధం.

ఇప్పుడు మనము ఈ యజ్ఞ ప్రక్రియలోని భాగంగా సవ్యమైన మార్పు, దిశ ఇచ్చుకోకపోతే ఇవన్నీ ఎగిరి పోతాయి. ఇప్పటికే పోతున్నాయి. చేసుకోనడం లేదు. కారణం ఏమంటే పురోహితుడు చెయ్యడం. నువ్వు చేసుకుంటే బాగానే చేసుకుంటావు. మేధా



అంటే మన పరాక్రమముతో కలిసి చేయుట.

యజ్ఞం చేస్తున్నప్పుడు హింస చేస్తున్నారు. పశువులను చంపుతున్నారు. నెత్తురు ప్రవహింపచేస్తున్నావు. వృక్షాలను పీకి అందులో వేస్తున్నావు. దీని వల్ల స్వర్గం వస్తుందని నమ్మితే నరకం దేని వల్ల వస్తుంది అని అడుగుతున్నాడు ఋషి.

నూనె, ఎండు మెరపకాయలు, చింతపండు అవి లేకపోతే ఇక బ్రతుకు ఎందుకంటున్నాము. ఇవి మంచివి కావు అని అర్ధం అయిన తరవాత మార్చుకోలేని హీన స్థితిలో ఉన్న మానవజాతి చేతనత్వాన్ని అశ్వమేధముతో మార్చగలుగుతాము అంటున్నారు గురువులు.

వేదములలో అశ్వమేధమును మహాక్రతువుగా వర్ణించారు. ఇది ఒక విరాట్ ప్రయోగము. చాలా విశాలమైన ప్రయోగము. ఇది ఏ రాష్ట్రములో జరుగుతుందో ఆ రాష్ట్రములోని సమస్త మానవులను అందులో ఏదో విధముగా పాలుపంచుకునేటట్టు చేసే ప్రయోగము. అందరూ పాలు పంచుకోవాలి.

ఈ సామూహికముగా పాల్గొన్న వ్యక్తులు ఆ రాష్ట్రానికి ఏ దైవీ శక్తుల అవతరణ జరగాలో ఆ దైవీ శక్తులను సామూహికముగా క్రిందకు దింపే ప్రయత్నం చేయాలి. దీని కొరకు గాయత్రి మంత్ర ఉపాసన చేయిస్తున్నాము. సూర్యశక్తి ఉపాసన చేయిస్తున్నాము. అశ్వమేధం పెట్టగానే ప్రతీ వ్యక్తి అశ్వమేధం చేస్తున్న వాడి దగ్గరకు వచ్చి నేను ఏమంత్రం చేయాలి అని అడిగి తెలుసుకోవాలి. ఇప్పుడు ఎమ్‌సెట్ పరీక్షలు ఎనౌన్స్ చేస్తే వాళ్లు వచ్చి చెప్పడం లేదు కదా ఈ పుస్తకం చదువు, ఆ పుస్తకం చదువు అని. మనమే వెళ్లి వాళ్లని అడుగుతాము, ఏమి చదవమంటావు? అని. అలాగే అశ్వమేధ యజ్ఞం జరుగుతున్నది కనుక అందరూ ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలి కనుక నన్ను ఏమి చేయమంటావు అని అడిగే మానసిక స్థితిని మనుష్యులలో తీసుకురావాలి. అశ్వమేధం ఎవరో చేస్తున్నారు. అక్కడ కూర్చుంటే చాలు అనే భ్రాంతి పోవాలి.

దేవుడు అంటే వెలుతురు ఇచ్చేది అని, శక్తినిచ్చేదని అర్ధంము. కానీ మనం దానికి ఐదు శిరస్సులు ఉన్నాయా, ఒక శిరస్సు ఉన్నదా, రెండు చేతులున్నాయా, పది చేతులున్నాయా అని అనుకుంటున్నాము తప్ప సరియైన అవగాహన రావడం లేదు. భగవంతుడి గురించి మట్లాడుతున్నప్పుడు గానీ, ధర్మం గురించి మాట్లాడుతున్నప్పుడు గానీ వ్యక్తులను గురించి మాట్లాడడం లేదు. ఒక విశేషమైన చేతనత్వ స్థాయి గురించి మాట్లాడుకుంటున్నాము. ఉదాహరణకి - అతను నిద్రాదేవి ఒడిలోకి జారుకున్నాడు.

అంటే బొమ్మ ఎలా వేస్తాము? ఒక అందమైన స్త్రీ బొమ్మ వేయాలి. ఆవిడ ఒడిలో వీడు శిరస్సు పెట్టి పడుకోవాలి. కానీ అదా జరిగేది. నిద్రాదేవి ఒడిలోకి వెళ్లేటప్పుడు చేతనత్వం మారుతుంది. చేతనత్వం మారేటటువంటి పదములను మేధా అంటాము.

**మేధా అంటే చేతనత్వములో మార్పు.** నరమేధము -వ్యక్తి చేతనత్వములో మార్పురావాలి. సర్వమేధము-అన్ని రకాల చేతనత్వములలో మార్పు రావాలి. గోమేధము-ఇంద్రియములు, సూర్యకిరణాలు, వాక్కుని చేతనత్వములో ఉపయోగించుకొనుట. శ్రీకృష్ణుని మొత్తం జీవితమూ గోమేధమే. దత్తాత్రేయునిది కూడా గోమేధమే. గోమేధము అంటే వాక్కు యొక్క చేతనత్వము. వాక్కు యొక్క చేతనత్వములో మనం జీవించుట లేదు. మాటలు మాట్లాడుతున్నాము కానీ మాటల ఆవిర్భావం ఎలా జరుగుతున్నది? వాక్కు యొక్క చేతనత్వ స్థాయిలు అర్థం చేసుకోవాలి. అవి 1)వైఖరి, 2)మధ్యమ, 3)పశ్యంతి, 4)పరా.

వైఖరీ వాణిలో ఈ నాలుగు చేతనత్వాల గురించి చెప్పుకుంటాము. నేను చెప్పిన వాక్కు యొక్క నాలుగు స్థితులు,నోటితో వైఖరీ వాణితో చెప్తున్నాను. మీ యొక్క భౌతికమైన కర్ణేంద్రియాలతో వింటున్నారు. మిగిలిన మూడు స్థితుల గురించి తెలుసును అనే అపోహ వస్తుంది. అవగాహన లేదు. అవగాహన ఉంటే ఉపయోగించుకోగలగాలి. అదే తప్పు మేధా శబ్దములో కూడా జరుగుతున్నది.

మేధా అంటే చేతనత్వములో మార్పు. చేంజ్ ఆఫ్ కాన్ష్యస్‌నెస్. చేతనత్వములో మార్పుని యజ్ఞ విధానం అంటున్నాము. తల్లి గర్భములో ఉన్న వ్యక్తి భౌతిక జగత్తులోకి ప్రవేశించి 60, 70 ఏళ్లు జీవించి శరీరాన్ని వదిలివేస్తాడు. కానీ శరీరము చనిపోయినా వ్యక్తి చనిపోలేదు.

**వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి**

**తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ**

**- (భ.గీ 2-22)**

అర్థము : మానవుడు జీర్ణవస్త్రములు త్యజించి నూతన వస్త్రములు ధరించినట్లు జీవాత్మ ప్రాత శరీరములను వీడి నూతన శరీరములను పొందును.

శ్లోకం చదువుతాము. కానీ శరీరము లేని చేతనత్వము గురించిన మేధ లేదు.



ధారణ లేదు, అవగాహన లేదు. మేధ అనేది శరీరము మీద ఆధారపడకుండా వుండేటటువంటి అనుభూతి. యజ్ఞప్రక్రియ ద్వారా మాత్రమే చేతనత్వములో మార్పులు వస్తాయి. వేరే విధానంలేదు. ఇప్పుడున్నటువంటి మానవజాతి చేతనత్వములో మార్పు రావడానికి కావలసిన స్థితికి వచ్చింది. కానీ నేర్చుకోవడం లేదు. ప్రమాదం అక్కడ జరుగుతున్నది. చేతనత్వం గురించి మాట్లాడుకునే స్థాయికి మనిషి వచ్చినప్పటికి జంతు స్థాయి నుండి ఎదగలేకపోతున్నాడు.

యజ్ఞం యొక్క విశేషత ఏమంటే వ్యక్తిగత చేతనత్వమే గాక సమాజము యొక్క చేతనత్వాన్ని మార్చగలమా? దిశ మార్చగలమా? అశ్వమేధ యజ్ఞ ప్రణాళిక వేసినటువంటి ఋషులు ఏమి చెప్పారంటే అశ్వమేధ యజ్ఞాన్ని మూడు స్థితులలో ఉపయోగించుకుంటే ఖచ్చితముగా ప్రపంచాన్ని మార్చి వేయవచ్చు. అవి

1) ప్రయాజ : యజ్ఞము ముందు చేయవలసిన పనులు.

2) కర్మకాండ : యజ్ఞం యొక్క కర్మకాండ ఐదు రోజుల పాటు చేసేది.

3) అనుయాజ : కర్మకాండ అయిపోయిన తరవాత చేయవలసిన పనులు.

వర్షం కురిపించడానికి యజ్ఞమే. పిల్లలు కావాలంటే యజ్ఞమే. రోగాణువులతో యుద్ధం నివారించాలంటే యజ్ఞం తప్ప ఇంకొక మార్గం లేదు. ఈ యజ్ఞ విధానానికి విస్తృతమైన ప్రచారం ఇచ్చి ఇంటింటా సంక్షిప్త గాయత్రి హవన విధిని గురుదేవులు చేయించారు. వారి మనస్తత్వం ఎలా ఉంటుందంటే, మానవజాతి ఎంత చెప్పినా ఇంత మేధతో యజ్ఞాలు చేయలేరు. కర్మకాండ ఇచ్చాము. మంత్రం ఇచ్చాము. యజ్ఞములు జరుగుతూ ఉంటాయి. ఇలా దాదాపు 200 సంవత్సరాల నుంచి జరుగుతున్నది. ఇప్పుడు కొంతమందైనా యజ్ఞములను అవగాహనతో చేయాలి అని గురువులు కోరుకుంటున్నారు. మెకానికల్‌గా చేయకండి.

చేతనత్వముల మార్పు సాధించడానికి నవరాత్రులు బాగా ఉపయోగిస్తాయి. చేతనత్వ మార్పులో ప్రాణహాని ఎప్పుడూ జరగదు. నువ్వు చంపుతానంటున్నావు అర్జునా, ఎవరిని చంపుతావు?

**నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః,**

**న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః**

**- (భ.గీ - 2 : 23)**

ఇది మేధలోకి రావాలి. ఆ భావము అర్థం కావాలి. చేతనత్వములో శరీరాలు మారతాయి తప్ప చేతనత్వం మారదు. అది నిరంతర ప్రక్రియ. ఎక్కడా బ్రేక్ లేదు. గురువుల జీవితములోనే కాదు, ఎవరి జీవితములోనూ బ్రేక్ (ఆ నిరంతర ప్రక్రియ ఆగదు ) లేదు. ఆ మేధ కావాలి. ఆ మేధ గురించి ఈ రెండు శ్లోకాలు చెబుతాయి.

గురు బ్రహ్మ, గురు విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
అఖండ మండలాకారం, వ్యాప్తం యేన చరాచరం
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

నీవు అమరుడివి. నీవు అమరత్వం పొందిన వాడివే. కానీ నీ శరీరము కాదు. శ్రీకృష్ణుని శరీరానికి అమరత్వం లేదు. శంకరాచార్యుల వారు అంతే. వాళ్ల శరీరాలు ఏవి? వాళ్ల శరీరాలు పోతూ ఉంటాయి, కొత్తవి వస్తూంటాయి. అందుచేత ప్రాణహాని అనేది చేతనత్వములో జరుగదు.

## 6) మేధా యజ్ఞాలు

యజ్ఞ సాంప్రదాయంలో మేధ యజ్ఞాలకు చాలా విశిష్టమైన స్థానమున్నది. కాలానుగుణ్యముగా వేరు వేరు కాలములలో దానిని వేరు వేరుగా వివరించారు. ధర్మం గురించిన అవగాహన లేని వారు 'మేధా' అనే పదానికి బలి ఇచ్చుట అనే అర్థము తీసుకుని తమ స్వార్థానికే ఉపయోగించుకోవడమే కాకుండా, మహత్వపూర్ణ యజ్ఞప్రక్రియపై కళంకాన్ని ఆపాదించారు. వేదవిజ్ఞానం యొక్క మర్మము తెలుసుకోలేని వ్యక్తులు ఈ తప్పుడు వ్యాఖ్యలను విని దారి తప్పారు. వివేకానికి ప్రాధాన్యత ఇచ్చే ఈ యుగములో ఈ భ్రాంతిని నిర్మూలనము చేసి మేధా యజ్ఞముల యొక్క దర్శనము, దాని స్వరూపం స్పష్టము చేయడానికి మనము ప్రయత్నించవలసి ఉన్నది. వేద వాజ్ఞయములో 4 రకాలైన యజ్ఞాలు చాలా ప్రచారంలో ఉన్నాయి. అవి సర్వమేధము, నరమేధము, గోమేధం, అశ్వమేధము.

**నరమేధముః-**

నరమేధమంటే రకరకాల సంపత్తులుంటాయి. శారీరకమైనవి, ఆధ్యాత్మికమైనవి,

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

కుటుంబ పరమైనవి. ఈ సంపత్తులన్నీ ఏ లక్ష్యం అయితే చాలా ముఖ్యం అనుకుంటారో, వాటికి వినియోగించడం నరమేధం. మహాయుద్ధం జరుగుతున్న సమయంలో (ఆఫగనిస్తాన్ యుద్ధం 2000, అక్టోబర్ - నవంబర్) ఈ మాటలు చెప్పబడుతున్నాయి. వాళ్లు నమ్మిన సిద్ధాంతానికి ప్రాణం ఇచ్చేందుకు కూడా సిద్ధమే. ప్రపంచమంతా ఏమయినా అనుకోని అనే దమ్మున్న వ్యక్తులు నరమేధంలో పాల్గొంటారు. నరమేధం అనేది స్వయముగా చేసుకునే యజ్ఞం. కుటుంబ సభ్యులకు కూడా ఏ సంబంధం లేదు. వ్యక్తి తనని తాను ఒక లక్ష్యానికి సంపూర్ణముగా సమర్పణ చేసుకుంటాడు. ఆ లక్ష్యం ఏదైనా కావచ్చు. ఒక స్మగ్లర్ ఉన్నాడు. ఎన్ని కష్టాలు వచ్చినా సరే తాను చేర్చదలచుకున్న వస్తువులు ఎక్కడికి చేర్చాలో అక్కడికి చేరుస్తాడు. ఆ మానసిక స్థితి ఉంటే రేపు ఆ స్థితే వాడిని వాల్మీకీగా మారుస్తుంది. స్మగ్లింగ్ కార్యకలాపాలకు వినియోగించే నరమేధస్సును ఆధ్యాత్మిక క్రియా కలాపాలకు ఉపయోగించుకుంటాడు. కానీ మామూలు మనిషి వాడిని దూషిస్తూ, తిరస్కరిస్తూ తాను ఒక కీటకప్రాయమైన జీవితాన్ని జీవిస్తున్నాని గమనించడు. ఇది మనము గమనించుకోవాలి. ఇతరులు గమనించేలా చేయాలి. పిల్లలకి పెళ్లి చేయాలి. ఉద్యోగం చూచుకోవడం వంటివి ఉదర పోషణార్థం సామాజిక అవసరాలు తీర్చడం కొరకే తప్ప వాటిలో ఏ ఆదర్శం లేదు. ఆదర్శం ఉంటే ఎవరినైనా త్యజించవచ్చు. శ్రీరాముడి యొక్క జీవితము అదే ఆదర్శము. సీత యొక్క జీవితము అదే ఆదర్శము. భరతుడు అదే చేసాడు. ఆదర్శం పెట్టుకున్నాడు, బాధ్యతలు వదిలేసాడు. ఇప్పుడు ఆదర్శం లేకుండా భాధ్యతలు వదిలేస్తున్నారు. ఆదర్శము లేకుండా పూజలు చేస్తున్నారు. అది వర్ణాశ్రమ సాంప్రదాయానికి, ఋషి సాంప్రదాయానికి కళంకమే. ఆదర్శం అంటే లక్ష్యం ఉండాలి. ఆ లక్ష్యాన్ని ఒక నియమిత కాలములో సాధించాలి. దానినే అనుష్ఠానం అనవచ్చు. **అనుష్ఠానం అంటే ఒక నియమిత కాలంలో శాయశక్తులు ఉపయోగించి చేసే ప్రయత్నం.** ఆదర్శం కోసం ఎప్పుడు వెళ్తామో, అప్పుడు అన్నీ బాధ్యతలు వదిలి వేయవచ్చు. కానీ మీరు వేసే ప్రతీ అడుగు ఆదర్శం వైపుకే వెళ్లాలి. వెళ్తున్నప్పుడు సమాజం ఏమంటుంది? పక్కవాడు ఏమనుకుంటాడు? ఇటువంటి ప్రశ్నలు మిమ్మల్ని ఏమీ చేయవు. కానీ అది మిమ్మల్ని ప్రభావితం చేసాయి అంటే మీకు ఆదర్శం వైపు దృష్టి లేదు. నరమేధం అనేది ఒక గాంధీ, ఒక హిట్లర్, ఒక ముస్సోలిని, ఒక కార్ల్‌మార్క్స్, అందరు గొప్ప నాయకులు, మన ఋషులు వీరందరూ మొదట నరమేధం చేసుకున్న

వారే.

**నరమేధము అంటే వ్యక్తిగత జీవనములో ఆదర్శవంతమైన జీవితము మాత్రమే జీవిస్తాను, మిగిలిన వాటికి ఏ విధమైన ప్రాముఖ్యత ఇవ్వను అనేటటువంటి నిర్ణయాన్ని ఆచరించడం .**

**నరమేధం అంటే తపస్వీ జీవనము. తపస్వీ జీవనం అంటే సమయ సంయమము, ఇంద్రియ సంయమము, వాక్ సంయమము, అర్థం సంయమము. అదీ తపస్సు అంటే. సమయాన్ని దేనికి ఖర్చు చేయాలి? ఇంద్రియాలని దేనికి వెచ్చిస్తారు? వాక్‌ని దేని కొరకు ఉపయోగిస్తారు? సంపత్తిని దేనికి ఉపయోగిస్తారు? ఈ నాలుగు ఉపయోగించుకుంటే తపస్సు అవుతుంది.** అలవాటు పడిన స్వార్థము, లోభము, మోహము మొదలైన కుసంస్కారములను వదిలి వేసి, పుత్రేషణ, విత్తేషణ, లోకేషణ అనేటటువంటి కోరికల నుంచి మనస్సును త్రిప్పుకోవాలి. మనము చేసే ప్రతీ పని ఈ నాలుగు స్థంభాల మీద అనగా సమయ సంయమము, ఇంద్రియ సంయమము, వాక్ సంయమము, అర్థ సంయమము అనే వాటిమీద ఆధారపడి ఉండాలి. **దీనికొరకు టైమ్ టేబుల్ వేసుకోవాలి.** ఉదారత్వం బాగా ప్రాక్టీసు చేయాలి. దీని వల్ల ప్రేమ, అందరూ నా వాళ్లే అనే భావన ఎంత ఎక్కువ పెంచుకుంటే అంత మంచిది. అంతరాళములో ఆదర్శం కొరకు శ్రద్ధ ఎక్కువ చేసుకోవాలి. ఇదంతా నరమేధమే.

పూర్వకాలము నుంచి మనము తెచ్చుకున్న కుసంస్కారాలు, ప్రారబ్ధకర్మలు, సంచిత కర్మలు, మనలను క్షుద్రత్వం వైపుకి తోస్తాయి. మనలను ఋషులు చెప్పిన మార్గములో వెళ్లనివ్వవు. ఇంకా స్వజనులు, ఆత్మీయులు, సమాజము ఈ మార్గములో వెళ్లడానికి ఒప్పుకోవు. **అతి తక్కువ తన కోసం ఉంచుకుని, తన సమస్త వనరులను రాష్ట్ర ప్రయోజనముల కొరకు ఉపయోగించే వ్యక్తిని అశ్వమేధం చేసాడంటాము**. ఈ మానసిక స్థితి కలిగిన వాళ్లందరూ కలసి చేసే ప్రయత్నమే ఆశ్వమేధ మహాయజ్ఞము.

**గోమేధము అంటే వాక్‌శక్తిని మందులాగా వినియోగించడం.** నిద్రపోతున్న సత్ప్రవృత్తులను జాగృతం చేసేందుకు స్వాధ్యాయం, దానికి కావలసిన శిక్షణ, కౌశలత్వాన్ని పెంచుకోవడం, ఏదో ఒక విద్యలో నిపుణత సాధించడం, ఇదంతా గోమేధ యజ్ఞాలే.



వీరందరూ అద్భుతమైన దైవీ ఆలోచనలతో జీవించవచ్చు అని సమాజానికి ఉదాహరణగా నిలుస్తారు.

యజ్ఞం అనేది ఒక కర్మకాండ మాత్రమే. స్థూలముగా కనిపించే క్రియ మాత్రమే. ఏ యజ్ఞం చేస్తున్నామో తెలియ చేయడానకి ఘోషణ చేసేవారు, నేను నరమేధం చేస్తున్నాను, నేను సర్వమేధం చేస్తున్నాను. నేను అశ్వమేధం చేస్తున్నాను అని. ఈ మానసిక స్థితిలో జీవిస్తున్నాము అని తెలుపుటకై ఈ ఘోషణ చేసేవారు. అందువల్ల అశ్వమేధం జరిగే ముందు ఆ మానసిక స్థితిలోకి వెళ్లిపోవాలి. తపశక్తి సంపన్నులయిన మహర్షులు సామూహిక ఆయోజనాలలో వ్యక్తులకు ప్రేరణ, దిశానిర్దేశం చేస్తూంటారు.

మనము చేబట్టుకున్న సాప్తాహిక కార్యక్రమము మూర్ధన్యులైనటువంటి ఋషులు చేసే కార్యక్రమమే. సాధారణ కార్యక్రమము కాదు. సర్వమేధం, నరమేధం, గోమేధం యజ్ఞాల ఫలశ్రుతిగా అశ్వమేధం చేస్తాము. ఈ యజ్ఞముల యొక్క సైకాలజీ అర్థం చేసుకోవాలి. **గోమేధం - వాక్కు యొక్క శక్తిసామర్థ్యములు, నరమేధం-ఆదర్శానికి అంకితమైన జీవనము, సర్వమేధం- ఉన్నది అంతా సమాజానికి, ఆదర్శానికి అంకితం చేయుట. ఈ మూడింటి కలయిక అశ్వమేధముగా పరిణితి చెందుతుంది.**

మేధా యజ్ఞాలు తెలియకుండా చేస్తుంటారు. కుటుంబములో కుటుంబ పెద్ద సర్వమేధానికి లోనవుతాడు. విద్యార్థులందరూ గోమేధానికి లోనవుతారు. గోమేధం అంటే విశేష ప్రతిభను తెచ్చుకొనుటయే. ఆఫీసులో బాగా పనిచేస్తున్నవాడు ఆఫీసుకు బలై పోతాడు. ఏదో పోస్ట్‌కో, లక్ష్యానికో. అదే నరమేధం. ఇంట్లో పని చేసే వాళ్లందరూ చేస్తూనే ఉంటారు నరమేధం. మేధా యజ్ఞాలు ప్రకృతిలో ఉంటాయి. యజ్ఞాలు ఏవీ క్రొత్తగా కనిపెట్టబడినవి కావు. వాటిని శాస్త్రీయ పద్ధతిలో ఋషులు అవగాహన చేసుకుని వాటి యొక్క దిశ మార్చారు.

**రాజసూయ యజ్ఞం :**

రాజసూయ యజ్ఞం అశ్వమేధ యజ్ఞం యొక్క ఒక రూపాంతరణ. రాజులందరూ ఒకే క్షేత్రములో అనేక సంవత్సరాల తరబడి రాజ్యం చేయడం వల్ల వాళ్లు నియంత్రణ నుంచి తప్పవచ్చు. **ఈ రాజసూయ యజ్ఞము రాజుల మీద నియంత్రణే.**

యు.ఎన్.ఓ. రాజుల మీద నియంత్రణ కొరకు ఋషులు సంకల్పించినది. మెల్లిమెల్లిగా యు.ఎన్.ఓ. అన్ని దేశాల పగ్గాలను తన చేతిలోకి తీసుకొనక పోతే ఈ పరిస్థితులు ఇలాగే ఉంటాయి. ఆ పగ్గాలు యు.ఎన్.ఓ. లాంటి సంస్థ తీసుకొనడానికి చేసే ప్రక్రియ అశ్వమేధయజ్ఞం, ఆధ్యాత్మికమైన ప్రక్రియ. ఎవరయినా దీనిలో పాల్గొనను అంటే బలవంతంగా ఆపేవారు. రాజసూయ యజ్ఞములో శిశుపాల వధ అలాంటి సంఘటనే.

అశ్వమేధ యజ్ఞం యొక్క ఇంకొక రూపాంతరణ వాజపేయ యజ్ఞప్రక్రియ. మనుష్యులకు ఒక ఆదర్శం వైపు ప్రేరణ ఇవ్వటానికి ఈ విధముగా జీవించమని చెప్పటానికి ఆత్మజ్ఞాన సంపన్నులైన అనేక మంది మహానుభావులు దిగ్విజయ యాత్రకి బయలుదేరేవారు. ఇప్పుడు అలాంటి దిగ్విజయ యాత్రలకి బయలుదేరవలసిన అవసరము లేదు. ఉన్నచోట నుంచే చేయవచ్చు. వెబ్‌సైట్స్ ద్వారా, రికార్డింగ్ పరికరాల ద్వారా (టేప్ రికార్డ్‌లు, వీడియోలు) ఈ విధమైన కమ్యునికేషన్స్ పూర్వ కాలములో లేవు. మనుష్యులను మార్చటానికి రకరకాలైన ప్రయత్నాలు జరుగుతుంటాయి. అది ఒక పుస్తకం కావచ్చు, ఒక స్కూలు అయిఉండవచ్చు, ఒక న్యూస్ పేపర్ అయిఉండవచ్చు, ఒక సంస్థ అయిఉండవచ్చు. ఇవన్నీ వాజపేయ యజ్ఞముల రూపాంతరణమే. యజ్ఞము ప్రకృతిలో ప్రతి చోట ఉన్నదన్నమాటను అర్థం చేసుకోవాలి. మీ యొక్క వెబ్‌సైట్ అయితే అది మీ యొక్క వాజపేయ యజ్ఞము. నా వెబ్‌సైట్ ఉంటే అది నా వాజపేయ యజ్ఞము. రెండు కుటుంబాలు పాణిగ్రహణ సంస్కారములో కలిస్తే అది ఆ రెండు కుటుంబాల వాజపేయ యజ్ఞం అవుతుంది. మీ ఆలోచనలు, మీ దిశలు, మీ కోరికలు ఏ దిశ వైపు వెళ్తున్నాయో ఆ దిశ వైపు మీ సామర్థ్యాన్ని ఉపయోగిస్తే వాజపేయ యజ్ఞం అంటారు. రాజులందరి సామర్థ్యాన్ని లేదా ప్రతిభావంతుల సామర్థ్యాన్ని ఒకే దిశలో ప్రయోగిస్తే అది రాజసూయ యజ్ఞము. **ఈ రాజసూయ యజ్ఞం చేయగలిగే రాజులందరిని కూడా ఒకే రాజ్యం, ఒకే చక్రవర్తి శాసనం క్రిందికి తీసుకువెళ్ళేది అశ్వమేధం**.

ఒకప్పుడు కమ్యునిజం ఆలోచనలు ప్రచారంలో ఉండేవి, క్యాపిటలిజమ్ ప్రచారంలో ఉండేది. ఇప్పుడు ఏ ఇజం ప్రచారంలో లేదు. కేవలం స్వలాభాపేక్ష మాత్రమే ఉన్నది. ఏ క్షణములో ఏది లాభమో ఆ పని చేస్తాము. అందుకే రాజకీయాలలో భిన్నమైన లక్ష్యములు గల వ్యక్తులు కూడా కలిసి పొగలుగుతున్నారు. కలిసిపోతే మనకి ఆశ్చర్యం

www.missionrk.com **అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము**

కూడా వెయ్యటం లేదు. ఎందుకంటే మనము అలాంటి వారిమే. యథా ప్రజా తథా రాజా. మనము మారి మన ఆలోచనలకు ఒక స్వరూపమిచ్చి దానిని ఒక దిశలో ప్రవహింప చేయలేకపోతే ప్రపంచం ఇలాగే ఉంటుంది. మన చిన్న చిన్న శక్తిధారలు ఒక మహాశక్తి ధారగా మార్చే ప్రయత్నమే అశ్వమేధ యజ్ఞము.

**మన జీవితంలో ఆదర్శం లేదు, లక్ష్యం లేదు. తినడం, పడుకోవడం మాత్రమే ఉంది.** ఎందుకు జీవిస్తున్నాము అనే ఆలోచన రాని జీవితం, నిస్సత్తువ, అందరికి నీరసాలే. సినిమాకి వెళ్లమంటే మాత్రం నీరసం రాదు. పిచ్చి పనులకు, కబుర్లు చెప్పుకోవడానికి నీరసం రాదు. క్లాసులకి రమ్మంటే నీరసం. నీరసం అంటే రుచి లేకపోవడం. అది భౌతికమైన నీరసం కాదు. రస విహీనమైన జీవితాన్ని జీవిస్తున్నాము. ఉత్సాహం లేదు. ఉత్సాహం ఉండాలంటే ఏదైనా లక్ష్యం ఉండాలి. ఏ ప్రయత్నం చేయకుండా పరీక్షలు పాస్ అవ్వాలి. ఏ ప్రయత్నం చేయకుండా ఉద్యోగాలు వచ్చేయాలి. అందుచేత **నీరసపు బ్రతుకులలో నుంచి బయట పడాలంటే మన జీవిత విధానానికి ఒక దిశ ఇచ్చుకోవాలి.** "బెటర్ లేట్ దాన్ నెవర్".

ఎవరి ఆలోచనలు బలంగా ఉన్నాయో, ఆ ఆలోచనలు దేశకాల వ్యవస్థలో రాజ్యం చేస్తూ ఉంటాయి. ఈ రోజులలో ఏ పొలిటీషియన్ ఆలోచనా రాజ్యం చేయడం లేదు. ఏ వ్యాపారవేత్త ఆలోచనలు రాజ్యం చేయడం లేదు. ఓ షిరిడి సాయి, ఓ సత్యసాయి, ఓ సి.వి.వి., ఓ శ్రీరామశర్మ ఆచార్య, వీళ్ల ఆలోచనలు ప్రపంచంలో వస్తున్నాయి అనడానికి ఋజువు వాళ్ల దేవాలయాల నిర్మాణమే. మన ఆలోచనలు వీరి ఆలోచనా ప్రవాహంలో కలిపేసుకోవాలి. ఇవన్నీ వాజపేయ యజ్ఞాలు అవుతాయి. నెమ్మది నెమ్మదిగా రాజసూయ స్థితిలో వీళ్లందరినీ, ఒకే లక్ష్యం వైపు తీసుకు వెళ్లాలి. ఈ రాజసూయ యజ్ఞ ప్రయత్నమే గురుసత్తా ఆవిర్భావము. ఇది అశ్వమేధ యజ్ఞముగా పరిణతి చెందాలి.

అందువల్ల సత్యసాయి గ్రూపు గొప్పదా? షిరిడి సాయి గ్రూప్ గొప్పదా? లేదా అరవిందో గ్రూప్ గొప్పదా? ఆ మాట అసలు మాట్లాడడం లేదు. మీ వాజపేయ యజ్ఞాలు ఆపండి. అంటే **మీ ఆలోచనా విధానమే కరెక్ట్ అనే ఆలోచన ఆపండి.** దీనికి శాస్త్రార్థము తెలియాలి. శాస్త్రర్థము తెలియాలి అంటే వాడి సబ్జక్ట్ నీకు తెలియాలి. వాడితో చర్చిస్తున్నప్పుడు నీ సబ్జెక్టే గొప్పది అంటే కుదరదు. వాడి సబ్జెక్ట్ లోకి వెళ్లి వాడి చేత

వాళ్ల సబ్జక్ట్‌లోనే నువ్వు చెప్పింది సరైనది అనిపించుకోవాలి. ఇప్పుడు అదే జరుగుతున్నది. కానీ ఈ ఆలోచనల మహాభారతం కంటికి కనిపించడం లేదు.

ఈ ఆలోచనా ప్రవాహం, ఈ ప్రాణశక్తి ప్రవాహం ఎక్కడ కురుస్తుందో తెలియదు. ఎక్కడ నీరు ఉన్నా సూర్యశక్తి మేఘముగా భాష్పీకణాలలో పైకి తీసుకువెళ్తూనే ఉంటుంది. ఈ బాష్పీకణాలు అన్నీ కలిసి ఎక్కడ కురుస్తుందో మనకి అనవసరం. మన యొక్క బాష్పీకృతమైన ప్రయోగము మనం చేస్తున్నాము. గురువులు ఎందుకు? గురుపరంపర కావాలి. ఆ గురుపరంపర ఒక స్రవంతి. ఒక దానితో ఒకటి ముడి పడి ఉన్నాయి. దేశకాల పరిస్థితులకు అనుగుణంగా ఆ గురుపరంపర ఏది చెయ్యమని నిర్దేశిస్తుందో, ఆ విధమైన జీవితము జీవిద్దామనే భావాన్ని కలుగచేయడానికి ఈ అశ్వమేధం ఉపయోగిస్తుంది.

**గురుసత్తా ఆలోచనా విధానాన్ని "ఒకే ప్రపంచము, ఒకే ధర్మము, ఒకే బాష" అనేదాన్ని పదిమంది నోళ్లలో పడనివ్వండి.** "ఒకే కరెన్సీ" (వినిమయ సాధనము) - యూరప్‌లోని దేశాల ఒకే కరెన్సీ, యూరో కరెన్సీకి మార్చే ప్రయత్నం జరుగుతున్నది. అలాగే అన్ని దేశాలలో చలామణి అయ్యే కరెన్సీ(డబ్బు) రావాలి. ప్రపంచం ఆ దిశలోనే వెళ్తున్నది. దానికి "ఒకే శక్తి" అయిన సూర్య శక్తి కలుపుకుంటే దానిని ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. ఇది వద్దనే వాళ్లు ఎవరయినా ఉంటారా? ఖచ్చితంగా ఈ కాలంలో ఉండరు.

మనం పురుగులుగా జీవిస్తే మాత్రము ఆ ప్రవాహంలో ఉండము, మహాకాలుడు ఉండనివ్వడు. రకరకాలైన బాధలు, రోగాలు రావడానికి కారణం ఇదే. అర్ధవిహీనమైన జీవితము, పురుగుల లాంటి జీవితము జీవిస్తే, పురుగులు మన మీదకి రాక ఏమి చేస్తాయి. **ఆంత్రాక్స్ అనే పశువులకి వచ్చే రోగం మనుష్యులకి వస్తున్నది.** ఎందుకు వస్తుందో సమన్వయం చేసుకోలేని మానసిక స్థితిలో ఉన్నాము. **నువ్వు పశువులాంటి జీవితం జీవించడం మానేయి. అది నీ జోలికి రాదు.** నీ ఆలోచనల వల్లే నీవు రోగగ్రస్తము అవుతున్నావు. ఆలోచనలు ఆహారం వల్ల వస్తాయి. తిరిగి తిరిగి ఆహారానికే వస్తాము.

మేధా : మేధా అంటే ధారణ చేస్తున్నాను. నా మేధస్సులో ధారణ చేస్తున్నాను. మూడు రకాల మేధస్సులు చెప్తున్నారు. 1) గోమేధము, 2) నరమేధము, 3) సర్వమేధము.ఈ



మేధా యజ్ఞాలను ఈ విధంగా కూడా చెప్పుకొనవచ్చు.

**గోమేధము :-**

"గోమేధము" అంటే సహజమైన జీవితము(నాచురల్ లైఫ్). చిన్న పిల్లవాడు మాటలు రానంతవరకూ ఇంద్రియముల మీద బతుకుతాడు. అమాయక జీవితం అది. (ఇన్నోసెంట్ లైఫ్). ఆవుని పవిత్రతకి చిహ్నంగా చెప్తారు. మోస్ట్ ఇన్నోసెంట్ లైఫ్. గోమేధము అంటే అది. 6, 7 సంవత్సరాలు వచ్చేంతవరకూ తన జ్ఞానేంద్రియాలను, కర్మేంద్రియాలను పటిష్టం చేసుకుంటాడు. (ప్రకృతిలో 7 అనే సంఖ్యకు చాలా ప్రాముఖ్యత ఉన్నది). ఇంద్రియముల ద్వారా వచ్చేదానిని, మేధలో ధారణ చేస్తాడు. బాహ్య వాతావరణానికి స్పందించడం మొదలు పెడతాడు. 7 సంవత్సరాల వరకూ ఇతర చిన్న పిల్లల వలే, ఇతర జీవజంతువులవలే ఆడుకుంటూ, పాడుకుంటూ ఉంటాడు. వాడికేమి బాధ తెలియదు. బాధ్యత తెలియదు. తల్లితండ్రులు ఎందుకు బాధపడుతున్నారో తెలియదు. తల్లితండ్రుల వద్ద సంరక్షణ ఉందని తెలుసుకానీ, ఆ కుటుంబంలో భాగముగా జీవించడు. ఇంద్రియాలు, వాక్‌శక్తి 7వ సంవత్సరం వరకూ అభివృద్ధి చెందుతాయి.

**నరమేధం :-**

అక్కడ నుంచి వ్యక్తిత్వం మొదలవుతుంది. నాకు అది నచ్చుతుంది, నాకు ఇది నచ్చదు, నేను మనిషిని, నాకీ కోరికలు ఉన్నాయి, నేను ఈ కుటుంబంలో ఉన్నాను, నేను ఈ గురువు శిష్యుడిని అని అనడం మొదలు పెడతాడు. ఇదే నరమేధము. ఒక (పర్సనాలిటి) వ్యక్తిత్వం పెంపొందుతుంది. ఇది నాది, ఇది బయటి వాళ్లది అని. ఈ విధమైన ధారణ నరమేధము. ఇది 14వ సంవత్సరం వరకూ ఉంటుంది.

**సర్వమేధము :-**

14, 15 సంవత్సరాల నుండి హార్మోన్స్ ఉత్పత్తి కావడం, ఫ్యామిలీ జీవితానికి కావలసిన పరిస్థితులు మొదలవుతాయి. ఇది సర్వమేధము. వాడి కోసం వాడు బతకడు. పిల్లల కోసం బతుకుతాడు. ఎక్కువ లాభం వచ్చే పనులు, ప్రయత్నాలు చేస్తాడు. ఇది 21వ సంవత్సరం వరకూ జరుగుతుంది. ఈ సంఖ్య చాలా ముఖ్యమైనది. దీనిని అవగాహన చేసుకోవాలి.

ఈ మూడు యజ్ఞాలు వేరు వేరుగా చేయనవసరం లేదు. సహజముగా జరిగిపోతాయి. గోమేధములో జంతు అమాయకత్వము (యానిమల్ ఇన్నోసెన్స్) నుంచి

ఇంద్రియాలకు వాక్‌శక్తిని అభివృద్ధి చేసుకుని, నరమేధములో మనిషిగా మారిన తరవాత 14వ సంవత్సరం నుంచి ప్రొక్రియేషన్ హార్మోన్స్ సెక్రిషన్స్ ఎలా మారతాయో స్టడీ చేయాలి. గోమేధము, నరమేధము, సర్వమేధము తరవాత అశ్వమేధము జరుగుతున్నది. అశ్వమేధాన్ని ఒక యూనివర్సల్ కాన్సెప్ట్‌గా అభివృద్ధి పరిచే మేధ ఇప్పుడే ఉన్నది. 5వేల సంవత్సరాల వెనుక ఈ మేధ లేదు. దాన్ని 5 వేల సంవత్సరాల క్రిందట దర్శించే పరిస్థితి లేదు.

**అశ్వమేధము అంటే బుద్ధి బల శరీరక బలముల కలయిక**

అంటే కండరాల శక్తి, మెదడు శక్తి ఇంటిగ్రేట్ అవ్వాలి అంటే **బుద్ధిబలం, శారీరక బలం కలవాలి**. గంట సేపు జపం చేయాలని ఉంటుంది. కానీ శరీరం సహకరించదు. కాళ్లు నొప్పులు, శరీరం చాల్లే అంటుంది. శరీరం లొంగేటట్టు చేసే ఇంటిగ్రేటెడ్ కాన్సెప్ట్ అశ్వమేధం. అశ్వమేధం హిందువులు మాత్రమే ఆచరించే కర్మకాండ కాదు. ప్రకృతిలో జరుగుతున్నదే. బుద్ధిబలం, శారీరక బలం యొక్క పరాకాష్టే బాహ్య జగత్తులో కనిపించే యుద్ధాలు. ముస్లీం దేశాలు, క్రిస్టియన్ దేశాలు కొట్టుకున్నట్టు కనిపిస్తాయి. దీనికి హిందువుల జ్ఞానం ఉపయోగపడుతుంది. హిందూ కాన్సెప్ట్ అంటే హిందువులు కనుగొన్న కాన్సెప్ట్. హిందువులు ప్రకృతిలో కనుగొనిన నియమాలు. న్యూటన్స్ లా అంటే బ్రిటీష్ లా అవుతుందా? ఐన్‌స్టీన్స్ లా అంటే జ్యూస్ లా అవుతుందా? ఐన్‌స్టీన్ ఒక జ్యూ. **న్యూటన్ ప్రకృతిలోని గురుత్వాకర్షణ నియమాలను కనుక్కున్నాడు. ఆ నియమాలకు న్యూటన్ పేరు పెట్టారు.** ఐన్‌స్టీన్ ప్రకృతిలోని సాపేక్ష సిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలేటివిటీ) కనుక్కున్నాడు. ప్రకృతిలో ఉన్నవే కనుగొనబడ్డాయి. ప్రకృతి నియమాలే వాళ్లు చెప్పేది. మత ప్రసక్తి ఎక్కడ ఉన్నది? అలాగే **అశ్వమేధ యజ్ఞము గురించి చెబుతున్నప్పుడు మత ప్రసక్తి లేదు.** ఇక్కడ మాట్లాడుతున్నది శారీరక శక్తి గురించి, బుద్ధిబలం (బ్రెయిన్ పవర్) గురించి. మజిల్ పవర్‌ని(కండబలం) పూర్వకాలం క్షాత్ర బలం అనేవారు. బ్రెయిన్ పవర్‌ని బ్రాహ్మణ బలం (బ్రామిన్స్) అన్నారు. మళ్లీ కులం (కాస్ట్) అనే మాట వస్తుంది అనిపిస్తుంది. కులాల ప్రసక్తి లేనే లేదు. ప్రపంచానికి గాయత్రి మంత్రాన్నిచ్చిన విశ్వామిత్రుడు బ్రాహ్మణుడా? వశిష్ఠుడు బ్రాహ్మణుడా? వేదవ్యాసుడు బ్రాహ్మణుడా? అతను ఈ కాలంలో పుట్టి ఉంటే? వీరందరిని ఋషులు అంటున్నాము



కదా! మజిల్ పవర్ (కండ బలం) మరియు బ్రెయిన్ పవర్ (బుద్ధి బలం) షుడ్ యునైట్ ఫర్ ఏ గ్రేటర్ వరల్డ్ (కలవాలి). దీని కొరకు కావలసిన వాతావరణమును తీసుకువచ్చే ప్రయత్నమే అశ్వమేధము.

యజ్ఞ విధానము ఈజ్ ఏ నాచురల్ వే ఆఫ్ లైఫ్ (ప్రకృతి సహజముగా జీవించే విధానము). భారత దేశములో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తుల సామర్థ్యం వేదాలను పోకుండా ఆపింది. ఎవరు ఎంత చెప్పినా, వేదాలు పోలేదు. కానీ ఇప్పుడు ఆ ప్రమాదం వస్తున్నది. వేదాధ్యయనం చేసేవారు ఆ వేదాలను మరచి, మిగితా చదువుల వైపు వస్తున్నారు. వేదం యొక్క పొటెన్సీ (శక్తి) పోయి కాదు. వేదవిద్యను స్వాదేంద్రియ, జననేంద్రియ తృప్తి కొరకు వినియోగించుకోలేరు. తింటానికి, సంతానోత్పత్తికి మాత్రమే జీవించదలచుకుంటే వేదవిద్య అనవసరం. వేదములు చదువుకున్న వారు కూడా వేదములను ఈ ప్రయోజనములకు ఉపయోగించుకోలేరు.

మన కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలకు సరెండర్ (లొంగి) అయిలేవు. 3 గంటలు జపం చేద్దామని కూర్చుంటాడు, 2వ నిమిషంలోనే కాళ్లు చేతులు చాల్లే బాబూ అంటాయి. కాళ్ల నొప్పులు అంటాయి. ఈ సమన్వయం అశ్వమేధం. ఇది ఎవరి ఎవరి శరీరంలో జరుగుతుందో వాళ్లు వాళ్ల శరీరాలకు చక్రవర్తులు. క్రైస్ట్‌ని "ఐ యామ్ ద కింగ్స్ ఆఫ్ ది కింగ్స్" అని చెప్పడంలో అర్థం ఇదే. షిరిడి సాయిని "యోగిరాజ రాజాధిరాజ" అని అనడంలో అర్థం ఇదే. అశ్వమేధం చేసినటువంటి వ్యక్తులు వాళ్లు. ఇప్పుడు అలాంటి ప్రయత్నం సామూహికంగా చేయగలమా? **మీ యొక్క జ్ఞానం ఏది ఉచితం అని చెప్తుందో అది మీ శరీరం తక్షణం చేయగలగాలి. అదీ అశ్వమేధం. అందరూ కలిసి జీవించడం ఉచితం. ఎవరినీ బాధించకుండా ఉండడం ఉచితం (అహింస). ఎప్పుడూ సంతోషంగా ఉండడం ఉచితం. ఎప్పుడూ శుభ్రంగా ఉండడం ఉచితం. ఎవరి వస్తువూ తీసుకోకుండా (అస్తేయం)ఉండడం ఉచితం. వీటిని యమ, నియమములు అన్నారు.** అహింస - ఎవరినీ బాధించడు. అస్తేయము-ఎవరి వస్తువులూ దొంగిలించడు, తీసుకోడు. చివరికి ఎక్కడ ఉంటాడు? బ్రహ్మచరంతి - పిండాండ బ్రహ్మాండములో అన్ని చోట్లా - అఖండ మండలాకారం, వ్యాప్తం యేన చరాచరం, యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః - ఆ పదాన్ని చూస్తూ జీవిస్తాడు.

ఎప్పుడూ సంతోషముగా ఉంటాడు. ఎప్పుడూ శుభ్రంగా ఉంటాడు. ఎప్పుడూ తపస్సు చేస్తూ ఉంటాడు. తపస్సు అంటే ఇంద్రియాలకు లొంగడు. విశ్వామిత్రుని జీవితంలో మేనక రావడం అనేది అతనికి ఇంద్రియముల మీద నిగ్రహం ఉన్నదా లేదా అన్నది పరీక్షించడమే. దానిని మనం తపస్సు అంటున్నాము. స్వాధ్యాయముతో తన జ్ఞానాన్ని పెంచుకుంటూ ఉంటాడు. తనని తాను విశ్లేషణ (ఎనలైజ్) చేసుకుంటాడు. అవసరమైన మార్పులు చేసుకుంటూ ఉంటాడు. ఇదంతా దేని మీద ఆధారపడుతుంది అంటే ఈశ్వరప్రణిధానము, సమర్పణ జీవితము. ఈ విధమైన జీవితము అశ్వమేధ యజ్ఞము.

**ఈనాడు మానవజాతి ఒక అద్భుతమైన మలుపుకి వచ్చింది. 5వేల సంవత్సరాలు సద్గురువులు అందరూ కలిసి ఆధ్యాత్మికత అనే పేరుతో అందించిన సిలబస్ చదువుకోవాలి.** ఈనాడు ఆవిర్భవిస్తున్న మానవజాతికి ఇచ్చిన ప్రణాళిక అర్థం చేసుకోవాలి. ఈ ప్రణాళిక అర్థం చేసుకొనుటకు గురుపరంపర అర్థం చేసుకోవాలి. **గురుపరంపర అంటే ఒక గురువు తరవాత ఒక గురువు తప్ప, ఒకే గురువు అని అర్థం కాదు.** బుద్ధుడు బుద్ధత్వం పొందిన తరవాత 3 సార్లు నమస్కారం పెట్టాడట. ఎవరికి నమస్కారం పెట్టావు? అని అడిగితే - మొదటిది ఇది వరకూ నా కంటే ముందు బుద్ధత్వం పొందిన వాళ్లకు నమస్కరించాను నేను అన్నాడట. రెండవది నేను బుద్ధుడిని కావడానికి కారణమైన పరిస్థితులకు నమస్కరించాను. మూడవ నమస్కారం రాబోయే బుద్ధులకు పెట్టాను అన్నాడట. అవగాహన చేసుకోవాలి. ఇట్ ఈజ్ ఏ చైన్. ధార్మిక గురువులందరూ ఈ పరంపరలోని భాగాలే. ఏ ధర్మానికి సంబంధించిన వారైనా వారు ఆనాటి దేశకాల పరిస్థితులకు అనుగుణ్యంగా దిశా నిర్దేశన చేసారు. కానీ అవి సనాతనమైనవి, శాశ్వతమైనవి, నిత్యనూతనమైనవి.

స్వార్థపూరితమైనటువంటి, సంకీర్ణమైనటువంటి ఆలోచనలు వదిలి వేయాలి. నీ గురించి నీవు ఆలోచించనక్కర లేదు. ప్రపంచానికంతటికి తిండి పెడుతున్న ప్రకృతి మాత నీకు తిండి పెట్టలేదా? నా పిల్లలకి సంపాదించుకోవాలి అంటావా, నీ మేధ మారలేదు. అవగాహన లేదు. తిండితినే యోగ్యత లేకపోతే కడుపులో ఏ పుండో ఏదో వచ్చి ఏడుస్తూ ఉండేవాడు. డయాబెటిస్ వస్తే ఏం తింటున్నాడు? డయాబెటిస్ ఈజ్ ఏ రిచ్‌మాన్స్ డిసీజ్ అంటారు. నువ్వు సవ్యముగా జీవిస్తే, నీ శరీరానికి కావలసింది ప్రకృతి



ఇస్తుంది. ఎవరూ ఇవ్వక పోతే సూర్యుడు ఇస్తాడు. సూర్యుడి నుంచి శక్తి పొందవచ్చు. గాయత్రి మంత్రార్థం అదే. అసలు అన్నీ సూర్యుని నుంచి నేరుగా పొందవచ్చు. గురువులు చెప్పేది అదే.

**పతంజలి యోగశాస్త్రం ఏమి చెబుతుందంటే సూర్యుడికి నీరు చూపించి ఆ నీరు భూమి మీద వదలగలిగితే నీకేమి కావాలో అది భూమి నుంచే వస్తుంది.**

మరి మేము వదులుతున్నాము రావడం లేదే? బుద్ధి భ్రష్టు పట్టితే అది ఏం చేస్తుంది. తుప్పు పట్టిన వైరు పెట్టి కరెంటు రాలేదంటే ఆ సైన్స్ ఏం చేస్తుంది. నరమేధం అంటే అదే. ఆ నరమేధంలో పాలుపంచుకోవాలి. ఇక నేను గురువుల యొక్క ఆచరణ యోగ్యమైన సూత్రాలను పాటిస్తాను, ఇక నాకు కుటుంబం అక్కరలేదు, ప్రపంచం అక్కర లేదు. ప్రతీ భక్తుడు చేసేది అదే. దేని మీద భక్తి ఉంటే అలా జీవించాలి. డబ్బు మీద భక్తి ఉన్నదా వాడికి, కుటుంబం పట్టదు. విజ్ఞానం (సైన్స్) మీద భక్తి ఉన్నదా? కుటుంబం పట్టదు. తాగుడు మీద భక్తి ఉన్నదా? కుటుంబం పట్టదు. మనకి దేని మీదా భక్తి లేదు. డబ్బు మీద కూడా భక్తి లేదు. ఈ విధముగా మీ మానసిక స్థితి మారితే డబ్బు వస్తుందిరా అంటే ఆ పుస్తకాలు (ఐశ్వర్యం యొక్క మానసిక స్థితి) మూల పడేసి ఉంటాయి. **మనస్సులు మారితే తప్ప జీవితాలు మారవు.** దానినే సర్వమేధము అన్నారు. **అన్నింటినీ వదిలేసుకోగల శక్తి. ఆ వదిలేసుకునే దానిని బలిగా అర్థం చేసుకోవాలి.** కానీ ఆ జంతువులని బలి చేస్తే గురువులు ఏం చేయగలరు. నీ నాలిక రుచి కొరకు, నీ రక్త దాహం కోసం చేసి గురువుల మీద పడతావేంటి? నీ తుచ్ఛమైన, సంకీర్ణమైనటువంటి "నేను నా కుటుంబము" వీళ్ల వల్లే వాళ్లు బతుకుతున్నట్టు. **మనకి తెలియదు, మనము ఇంట్లో లేకపోతే ఎంత ఆనందిస్తారో.** నేను, నా కుటుంబం అని గాభరా పడతాము. అలాంటివి వదులుకోలేవు కానీ విశ్వజనీనమైన కుటుంబములో జీవించాలి అంటే ఎలా జీవించగలవు? సర్వమేధం అంటే ముందు నీ మనస్సులో ఉన్న సంకీర్ణత వదిలేసుకో. సర్వమూ వదిలేసుకో. ఇంత ఉంచుకుంటాను. అది కాస్త పెద్దది అవుతుంది. విషవృక్షాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలి. **ఇప్పుడున్న కుటుంబ వ్యవస్థ ప్రేమ మీద ఆధారపడినది కాదు. ఋణానుబంధం మీద ఆధారపడ్డది.** ఋణము తీరిన వెంటనే పరలోక పయనము. అప్పుడు ఎవరు ఏమీ గుర్తుంచుకోరు. ఆ క్షణము ఏడుస్తారేమో. అది

ప్రేమ వల్ల కాదు. అలవాటు వల్ల. ఏడవక పోతే బాగుండదేమోనని ఏడ్చేవాళ్లు ఉన్నారు. అది మీకు అర్థం అయ్యాక సర్వమేధ యజ్ఞం చేసేసి ఎక్కడకి పారిపోవక్కరలేదు. మీరు ఈ మానసిక స్థితి తెచ్చుకుంటే మొత్తం మారిపోతుంది. కుటుంబ వ్యవస్థ. అది ప్రేమ మీద నడవడం మొదలు పెడుతుంది. కానీ పాతది వదలకుండా కొత్తది కావాలంటే ఎలా వస్తుంది? **ఈ విజ్ఞానము అర్థం అయితే, సర్వమేధం చేయగలిగితే అప్పుడు అశ్వమేధ ప్రక్రియ మిమ్మల్ని రారాజుని చేస్తుంది.**

ఇప్పుడు ప్రపంచానికి అధిపతియైన వాడి పర్సనాలిటీ మీద వాడికే నియంత్రణ లేదు. వాడు వాడినే కంట్రోల్ చేసుకోలేడు. నిద్ర మీద కంట్రోల్ లేదు. ఆహారం మీద కంట్రోల్ లేదు. వాడికి ఎప్పుడు కోపం వస్తుందో తెలియదు. ఎప్పుడు విసుగు వస్తుందో తెలియదు. వాడికి దేని మీద కంట్రోల్ లేదు. ప్రపంచాన్ని శాసిస్తాను అంటాడు. టెర్రరిజమ్‌ని అణిచేస్తాను అంటాడు. రెండూ రెండే. దొందు దొందే. భారతీయ ఆధ్యాత్మికత ఆ సత్యాన్ని అర్థం చేసుకునేటట్లు చెప్తుంది. మీ మనస్సు యొక్క ధారణ ఏది కావాలనుకుంటున్నారో దాని మీద ఉండాలి. అశ్వమేధ యజ్ఞములో జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాల మీద శాసనం చేయాలి. మనకు కర్మేంద్రియాలను శాసనం చేస్తున్నట్లు ఒక అపోహ ఉన్నది. మనము కర్మేంద్రియములు ఏది చెప్తే అది చేస్తున్నాము. ఆహారము మార్చుకోమంటే మార్చుకోలేకపోతున్నారు.

మీ శరీరము అనారోగ్యమయినప్పుడు సరియైన పద్ధతులు పాటించలేదు. తలనొప్పిగా ఉంది, సరియైన స్టెప్స్ తీసుకొంటే ఎవరూ చావరు. చావు అనేది లైఫ్ ప్రిన్సిపల్ అర్థం కాకపోవడం వల్ల జరుగుతుంది. **శరీరములో ఉన్న జలతత్వము అగ్నితత్వములను సరిగ్గా సమముగా (బాలెన్స్) చేసుకుంటే మీకు చావు రాదు.** సమత్వం యోగ ఉచ్యతే. బాలెన్స్ ఈజ్ యోగా. అది అర్థం చేసుకోవాలి తప్ప నేను యోగ చేస్తున్నాను అంటే ఎట్లా. మన దేహంలో ఒక అద్భుతమైన అంగం ఉంది. అది కర్మేంద్రియము మరియు జ్ఞానేంద్రియము కూడా. అది నాలుక. మీరు నాలుకను సరిగ్గా మార్పు చేసుకోగలిగితే మంచి ఫలితాలు సాధించగలుగుతారు.

| **చక్రం** | **జ్ఞానేంద్రియం** | **కర్మేంద్రియం** | **తన్మాత్ర** | **వర్ణము** |
|---|---|---|---|---|
| విశుద్ధి | చెవులు | వాక్కు | శబ్దం | నీలము |
| అనాహతం | చర్మము | పాణి | స్పర్శ | ఆకుపచ్చ |
| మణిపూరకం | కన్ను | పాదం | రూపము | పసుపు |
| స్వాధిష్టానం | జిహ్వ | పాయు | రసము | ఆరెంజ |
| మూలాధారం | నాశిక | ఉపస్థ | గంధం | ఎరుపు |

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఈ జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియముల సమన్వయం అర్థమయితే గురుసత్తా చెప్పినదంతా అర్థమవుతుంది.

అరవిందో జీవితము అశ్వమేధమే. ఎప్పుడయితే విదేశీయులను తరిమి కొట్టాలనుకున్నాడో, ఎప్పుడయితే వివేకానంద గొంతు కారాగారములో విన్నాడో అప్పుడు అర్థం అయ్యింది, ఇలా కాదు తరిమి కొట్టాల్సింది అని, అశ్వమేధము, చేయాలని. గురుసత్తాలో ప్రతీ గురువు అశ్వమేధం చేసాడు. కానీ ఈనాడు ప్రపంచానికి కావలసిన అశ్వమేధాల యొక్క ఎగ్జాక్ట్ రెప్లికా అరవిందో జీవితములో కనిపిస్తుంది. గురువులు ఒక్కొక్క యజ్ఞములో స్పెషలైజ్ చేసారు. కొందరు గోమేధంలో స్పెషలైజ్ చేస్తే, కొందరు నరమేధంలో స్పెషలైజేషన్ చేస్తే, అరవిందో అశ్వమేధ యజ్ఞంలో స్పెషలైజ్ చేసాడు. అందువల్లే గురువుగారు తన సూక్ష్మీకరణ సాధనకు అది నాందిగా తీసుకున్నారు.

గురువుగారు ఐదు శరీరాలను పరిపూర్ణముగా ప్రపంచ శాంతికి వినియోగించారు. అలాంటి గురువు యొక్క శిష్యులు ఏమి చెయ్యాలో అర్థం చేసుకోవాలి. ఆసన ప్రాణాయామములతోనే దానిని చెయ్యగలరు. మన చేతి ఐదువేళ్లనే ఉపయోగించుకోవాలి. ఎక్సర్‌సైజ్‌లాగా చెయ్యకూడదు. మీకు తెలియక పోయినా పరవాలేదు. గుండు కొడితే ఎక్కడ పోయి పడాలో అక్కడ పడేటట్లు గురువులు చూచుకోగలరు. సక్రియ ఆసనాలు ప్రతి మూడు గంటలకి కలిసి చేయాలి. దీని వల్ల రాజ్యాన్ని పాలించే వ్యక్తులకు సరియైన దృష్టి, సరియైన శ్వాస ఏర్పడుతుంది. కానీ అందరూ కలిసి చేయాలి.

సర్వమేధ యజ్ఞముగా గురుదేవులు జమీందారి ఆస్తినంతా, భార్య నగలు అన్నీ గాయత్రి పరివార్‌కి ఇచ్చేసారు. అరవిందో బెంగాలుని వదిలివేసి ఫ్రెంచి పాలిత ప్రాంతమైన పాండిచ్చేరికి వెళ్లాడు. దీనికి కూడా ఆధ్యాత్మిక రహస్యాలున్నాయి. ఇప్పుడు మరల ఫ్రాన్స్ ప్రముఖ పాత్ర వహించబోతోంది. అన్ని ఇంటర్‌లింక్‌డ్. అఖండమండలాకారం. . . . . .

మానవజాతి 84 లక్షల జీవరాసులలో ఒకటి. మానవజాతి అంతా నాశనం అయినా గురువులకి ఏమీ కాదు. కానీ ఎందుకు ఇంతగా పాటు పడుతున్నారు అంటే ప్రజాపతి యొక్క ప్రేమ. తను సృష్టించుకున్నటువంటి ప్రాణి అంతర్హితమైపోవాలని ఆయన కోరుకోవడం లేదు. అంతర్హితమై పోతే తిరిగి సృష్టించుకోలేడా? మనమేదో గొప్ప వాళ్లమనే భ్రమ పోతే తప్ప గాడిలోకి రాలేము. అర్థముచేసుకొని అవగాహనతో తీవ్రప్రయత్నం అందరూ కలిసి చేయాలి.

అందరూ కలిస్తే గురువు సహాయముతో పర్వతాన్ని ఎత్తేయవచ్చు. మనము ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక విజ్ఞానానికి కేంద్రమని తెలియ చేసే అవకాశము ఇప్పుడు వచ్చింది. ఇది ప్రపంచము యొక్క కోరిక. ఋషుల యొక్క కోరిక. ఈ కోరిక సఫలీకృతము చెయ్యాలి. ఏ విధమైన జ్ఞానము లేని గోపాలురు చేయగలిగారు. గోవర్ధనాన్ని నిలబెట్టగలిగారు. గో అంటే వాక్కు. కృష్ణుని యొక్క జీవితం అంతా ఒక అద్భుతమైన గోమేధమే. ఆ సైన్స్ అర్థం చేసుకోవాలి.

ఈ కార్యక్రమాలు సవ్యముగా చేసినట్లయితే ప్రపంచమంతా యుద్ధం అనే వర్షములో తడుస్తూ ఉన్నప్పటికీ మనలో ఎవరి మీద అస్త్ర ప్రభావం ఉండదు. ఇంద్రుడి అంతటి వాడు వచ్చాడు, గోపాలురిని ముంచేద్దామని. ఏమి చెయ్యగలిగాడు? ఆయనే క్రిందకి దిగి రావలసి వచ్చింది. మనము కూడా ఆ పని చేయగలము. కానీ మీరందరూ సహకరిస్తేనే. శ్రీకృష్ణుడు మాత్రం ఒంటరిగా చేయగలడనా మీ ఉద్దేశ్యం! దానిలో రహస్యం ఏమంటే కేంద్రం ఎప్పుడూ శాంతంగానే ఉంటుంది. దాని మీద బరువు పడదు. కేంద్రం చాలా సన్నగా ఉంటుంది. దాని చుట్టూ పెద్ద యంత్రం తిరుగుతూ ఉంటుంది. అలాంటి కేంద్రముగా ఆంధ్రప్రదేశ్ మారాలి.

## 7) యజ్ఞముల రాజు అశ్వమేధము

పౌర్ణమి, అమావాస్య ఇష్టి యజ్ఞములు చేసుకుంటూ ఆరు పశు బంధ యజ్ఞములు చేసుకున్న తరవాత 100 వాజపేయ యజ్ఞములు చేసుకున్న తరవాత శతక్రతు స్థితిలో రాజసూయ యజ్ఞము చేసుకున్న తరవాత చేసే యజ్ఞము అశ్వమేధ యజ్ఞము.

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఈ యజ్ఞవిద్య ఎక్కడ ఉన్నది? ప్రకృతి యొక్క ప్రతి కణములో ఈ యజ్ఞము ఉన్నది. **“యజ్ఞో భువనస్య నాభిః”** (అధర్వణ వేదం 9-10-4). యజ్ఞమే సమస్త బ్రహ్మాండాన్ని బంధించే నాభి కేంద్రం. ప్రకృతిలో మనకి కనిపించే ప్రతి కణము యొక్క విజ్ఞానము ఇదే. ఇదేమీ కొత్తది కాదు. మనకు తెలిసినా, తెలియక పోయినా. అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్, యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః అన్నా, యజ్ఞం అన్నా ఒకటే. **ఈ యజ్ఞ ప్రక్రియలన్నీ మన శరీరములోనే జరుగుతున్నాయి.**

**సహయజ్ఞాః ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్ట కామధుక్** (భ.గీ - 3 : 10)

ఇది జరుగుతున్నదని గుర్తించాలి. మన శరీరములో ఉన్న ఆ దివ్యమైన శక్తిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఈ యజ్ఞ విధానాన్ని అమావాస్యేష్టి నుండి అశ్వమేధ యజ్ఞం వరకూ జరిగే యజ్ఞ పరంపర అంతా శరీరములోనే ఉన్నది. మన శరీరములో మాత్రమే వ్యాపించి లేదు. సర్వత్రా వ్యాపించి ఉన్నది. అణువణువునా ఈ యజ్ఞ విధానాలున్నాయి. అసలు సృష్టి ఆదిలోనే యజ్ఞ పురుషార్థము మొదలైంది.

ఈ కథ అందరికి తెలిసినదే. విష్ణువు యొక్క నాభి నుంచి కమలనాడి ఆవిర్భవించింది. అది వికసించి పుష్పించింది. ఆ కమలములో నుంచి సృష్టికర్త బ్రహ్మ ఆవిర్భవించాడు. ఆ తరువాత సృష్టి మొదలైనది. ఈ కథ ప్రతిరోజు మన జీవితములో జరుగుతుంటుంది. మనము శ్వాస పీల్చుకుంటు ఉంటాము. **శ్వాస పీల్చుకుంటూ వదులుతున్నప్పుడల్లా మన బొడ్డు క్రిందకి, పైకి కదలాలి. అది సరియైన శ్వాస.** చిన్న పిల్లల శ్వాస చూడండి. ఊపిరితిత్తులు కాదు కదిలేది అక్కడ. బొడ్డు క్రిందకి పైకి కదులుతుంది. తల్లి గర్భం నుండి బయటకు వచ్చాక బొడ్డు దగ్గర కత్తిరిస్తారు. భౌతిక శరీరధారియైన తల్లి నుంచి వేరయి ప్రకృతి మాతతో సంబంధం వస్తుంది. మన బొడ్డు(నాభి) దగ్గర అనేక యజ్ఞమయ రహస్యాలు ఉన్నాయి. **ముఖ్యముగా యజ్ఞకుండమన్నా మనిషి బొడ్డు అన్నా ఒకటే.** ఆ సంబంధం - పిండాండ బ్రహ్మాండ సమన్వయాన్ని అవగాహన చేసుకోవాలి.

ఈ సృష్టి మొత్తం ఎందులో నుంచి ఆవిర్భవించిందో అదే యజ్ఞకుండము. కనుక యజ్ఞకుండాన్ని ఉపయోగించుకోగలిగితే, **నాభిని ఉపయోగించుకోగలిగితే మీ కోరికలు అన్నీ తీర్చుకోగలుగుతారు.** ఈ యజ్ఞ ప్రక్రియ కమల రూపములో ప్రస్ఫుటిస్తుంది. కమలములోని ప్రతి దళము - మూలాధారములో నాలుగు దళములు, స్వాధిష్ఠానములో ఆరు దళములు, మణిపూరకములో 10 దళములు, అనాహతములో 12 దళములు, విశుద్ధిలో 16 దళములు, ఆజ్ఞలో 2 దళములు - మొత్తం 50 దళములు. అలాగే ఆజ్ఞ నుండి మూలాధారం వరకు మరల వచ్చినప్పుడు 50 దళములు. మొత్తం 100 దళములు. వంద దళములను పట్టుకోవడమే వాజపేయ యజ్ఞం యొక్క శతక్రతువు లేదా ఇంద్ర సింహాసనం పొందడం. ఈ నాభిలోంచి కమలము యొక్క దళములు ఎప్పుడయితే కదలడం మొదలుపెట్టాయో, అవి అక్షర రూపంలో కదలుతాయి. అక్షరములు అక్కడ వ్రాసి ఉన్నాయి. అక్షర రూపములో ఉన్న కదలికే పదములను పదార్థములుగా మారుస్తుంది. పదములు అంటే మాటలు, పదార్థము అంటే అర్థమున్న పదములుగా మారతాయి. "పదము+అర్థం=పదార్థము." గురువు యొక్క ప్రతి వాక్కు పదార్థముగా మారుతుంది. వారు దానిని కంప్యూటర్ మీద టైప్ చేసినట్లు ఆ పదార్థాన్ని వాళ్లు వాళ్ల శరీరములో టైప్ చేయగలుగుతారు. దత్తాత్రేయ షట్చక్ర స్తోత్రం అలవాటు చేసుకుంటే శతక్రతు రాజసూయ యజ్ఞం ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవడానికి వీలు అవుతుంది.

సూర్యుడు, చంద్రుడు, వాయువు, అగ్ని, జలము, పృథ్వి అన్నీ యజ్ఞీయవిధానాన్ని అవలంబించాయి. మెల్లిమెల్లిగా సృష్టి క్రమం నిర్మించబడింది. సముద్రము, మేఘములు, పర్వతాలు, వనస్పతులు, వృక్షాలు అన్నీ కూడా యజ్ఞీయ అనుశాసనాన్ని పాటిస్తాయి. అందుచేత **యజ్ఞమనేది ఒక అనుశాసనము.** ఒక డిసిప్లిన్. పశువులు, పక్షులు, క్రిమికీటకములు సంగతీకరణ అనే యజ్ఞము చేస్తున్నాయి. మనిషి దేవపూజనము అనే యజ్ఞం చేయడం మొదలు పెట్టాడు. అన్ని ధర్మములు ఈ దేవపూజనం యొక్క పరిణామమే. కానీ ఈ దేవపూజనము అవగాహన లేని పరిస్థితికి దారి తీసింది. దాన్ని సవరించాలి. అందరూ **గుర్తుంచుకోవలసింది ఏమంటే ప్రకృతి గానీ, గురువు గానీ ఈ పని చెయ్యి అని బాధ్యత ఎవరికి అప్పచెప్పబడదు.** కానీ



మనము ఆ బాధ్యత తీసుకుంటే ఆ బాధ్యతకు కావలసిన పరిస్థితులు నిర్మించబడతాయి. మీరు ఏ బాధ్యత తీసుకోబోతున్నారు? దానికి ఎటువంటి కార్యక్రమములు చేయబోతున్నారు? దీనినే దేవపూజనం అంటారు. **దేవపూజనం అంటే ఒక ఆదర్శము.** శివుని యొక్క ఆదర్శము తన కొరకు కాకుండా తన దగ్గరకి వచ్చిన వారికి అంతా ఇచ్చేస్తాడు. శివుని శిరస్సు మీద చంద్రుడు ఉంటాడు. అంటే ఎలాంటి భయంకరమైన పరిస్థితులు ఉన్నా శాంతముగా ఉంటాడు. అది దేవపూజనము. ఒక ఆదర్శాన్ని పెట్టుకుని, ఆ ఆదర్శానికి తగినట్టు జీవించడం మానవునికి మాత్రమే సంభవం. మానవుడు జీవించవలసిన జీవిత విధానం ఇదే. ఆదర్శం ఏదయినా కావచ్చు. టెర్రరిజమ్ కావచ్చు. ఆ ఆదర్శానికి తగిన వనరులు వాళ్లకి లభిస్తున్నాయి. కానీ మనకి రావడం లేదే? **ఎన్ని పూజలు చేసినా, ఎంత జపం చేసినా ఆదర్శం లేదు,** లక్ష్యం లేదు. మనిషి ఆదర్శం పెట్టుకోవడమే కాకుండా ఒక జన సమూహాన్ని నిర్మించుకున్నాడు. సమాజము ద్వారా సంగతీకరణ(సహకారము) నేర్చుకున్నాడు. అంతేగాక తనలో ఆవిర్భవించిన కరుణ వల్ల దానధర్మాల ప్రక్రియ మొదలు పెట్టాడు. మనిషి యజ్ఞకర్మ యొక్క మూడు లక్షణాలు పట్టుకోగలడు. దేవపూజనము, సంగతీకరణము, దానము. కానీ ఈనాటి మానవుడు వీటిని మరచిపోయాడు. వీటిని యజ్ఞ విధానములో మరల మనిషికి చూపించాలి. మనము నేర్చుకునే ప్రాణవిద్యలో దేవపూజనము ఎలా చేస్తున్నాము? సంగతీకరణ ఎలా చేస్తున్నాము? దానం ఎలా చేస్తున్నాము? అనేది అర్థం కావాలి. ఎప్పుడైతే మనిషి ఇలాంటి జీవిత విధానం జీవించడం మొదలు పెడతాడో సత్యయుగంలాంటి స్వర్గీయ వాతావరణము నిర్మించుకోగలుగుతాడు.

మనిషిని మరల ఈ యజ్ఞీయవిధానము వైపు తీసుకురావడానికి అనేక సంస్కర్తలు, ఋషులు ఈ యజ్ఞ విధానాన్ని రకరకములుగా అందించారు. దేవప్రవృత్తులను పెంపొందించేందుకు దేవయజ్ఞం; అతిథులను, మనుష్యులను సన్మానించుటకు మృగ్ యజ్ఞాలు; భూతయజ్ఞాల పేరుతో బలివైశ్యము, పోషణ ప్రవృత్తి కొరకు విష్ణుయజ్ఞము, అనాచారం దహింపచేయుటకు చండీయజ్ఞము, పౌరుషాన్ని పెంపొందించేందుకు మన్యు యజ్ఞము, పశుసంపద కొరకు అజమేధము, గోమేధములాంటి ప్రయోగములు జరిగాయి. కానీ తరువాత తరువాత పశుసంపద పెంచేటటువంటి మేధా యజ్ఞాలు పశువులని చంపడానికి ఉపయోగించే యజ్ఞాలుగా

మార్చుకున్నటువంటి మేధ మానవుడిది. మానవుడు దారి తప్పాడు. మేధ యజ్ఞాలలో ఇంకా రాజసూయ యజ్ఞమును రాజ్యతంత్రమును పటిష్టం చేయుటకు, రాష్ట్రములో సత్ప్రవృత్తులు పెంచడానికి వాజపేయ యజ్ఞాలు, సంపూర్ణ రాష్ట్రాన్ని పటిష్టం చేసి శక్తివంతం చేయడానికి అశ్వమేధ యజ్ఞాలు పూర్వకాలంలో జరిగేవి. ఇన్ని రకాల యజ్ఞాలలో అశ్వమేధ యజ్ఞాన్ని సర్వశ్రేష్టమైనదిగా, యజ్ఞముల రాజుగా ఋషులు పేర్కొన్నారు.

ఒక రాజు ప్రపంచమంతా తన రాజ్యం కావాలనే ఆకాంక్షతో చేసే యజ్ఞం కాదు అశ్వమేధం. ఒక వ్యక్తి సంపూర్ణ పృథ్విని శాసించాలని చేసే యజ్ఞం కాదు అశ్వమేధం. అశ్వమేధ యజ్ఞంలో ఒక విచిత్రమైన విషయం చూడవచ్చు. అశ్వమేధ యజ్ఞములో యుద్ధం చేసినటువంటి ఇరువురు బ్రతుకుతారు. అర్జునుడి కొడుకు బభ్రువాహనుడు అనేవాడు అర్జునుడిని చంపేస్తాడు అశ్వమేధ యజ్ఞ పరంపరలో. తరువాత చనిపోయిన వారందరూ బతుకుతారు. రామాయణంలో లవకుశలు అశ్వాన్ని పట్టుకుంటారు. ఆ యజ్ఞంలో చనిపోయిన వారందరూ బతుకుతారు. అందువల్ల అశ్వమేధ యజ్ఞంలో యుద్ధాలు ఎలా జరిగాయి, ఇరుపక్షాలు ఎలా బతికారు? రాజ్యలిప్స కాదు. మేమే గొప్పవాళ్లము, నా శాసనమే జరగాలని కాదు. అటువంటి కోరికలతో అశ్వమేధయజ్ఞాలు జరపబడలేదని గుర్తుంచుకోవాలి.

ఈ అశ్వమేధ యజ్ఞము యొక్క విలక్షణమైన, అద్భుతమైన, విశాలమైన ఋషుల దృష్టికోణాన్ని అర్థం చేసుకుని చూస్తే తప్ప అవగాహనకి రాదు. ఋషుల దృష్టికోణంలో అశ్వమనగా నాలుగు కాళ్ల జంతువు మాత్రమే కాదు. అశ్వము అనే పదము ఎందుకు వాడబడింది? భౌతికముగా అశ్వము అంటే గుర్రమే. అందులో సందేహం లేదు. కానీ అశ్వమేధ యజ్ఞములో అశ్వము అనే పదాన్ని విశ్లేషణ చేసినప్పుడు ఆ పదము గుణప్రధానమైనది. అశ్వము అంటే తీవ్రమైన వేగము కలది. తనే మార్గము అయినటువంటిది. జీసెస్ క్రైస్ట్ ఒక చోట అంటాడు. "నేనే మార్గమును" (ఐ యామ్ ది వే). అదీ అశ్వమంటే. అశ్వమంటే మార్గమంతా వ్యాపించి ఉన్నది, అశ్వమంటే అధిక పరిణామంలో ఆహారం తీసుకునేది. ఈ మూడు లక్షణములు గుర్రమునకు ఉన్నాయి కనక దానికి అశ్వమనే పేరు ఉన్నది.

జ్వాలాకూల్ మహర్షి ఒక మాట చెప్తాడు. ప్రపంచములోని ప్రతీ కణము, ప్రతీ ప్రాణి, ప్రతీది ఒక సంకేతమే. హిందీ అక్షరాలు ఒక సంకేతముగా ఏర్పరచుకున్నాము. తెలుగు అక్షరాలు ఒక సంకేతముగా ఏర్పరచుకున్నాము. ఇంగ్లీషు అక్షరాలు ఇంకో



సంకేతముగా ఏర్పరచుకున్నాము. మనలోని భావాలు ఈ సంకేతాల ద్వారా వ్యక్తీకరణ చేస్తున్నాము. అలాగే భగవంతుడు సృష్టిలోని ప్రతీ కణము ద్వారా తాను అభివ్యక్తి చేసుకుంటున్నాడని అర్థం చేసుకోవాలి. సృష్టిలోని ప్రతీ కణము భగవంతుని సంకేతమే, భగవంతుని భాషే. అశ్వము అనే పదము---- చంచలమైనది, గతి ఉన్నది. ఎక్కువగా తినేది, తనే మార్గముగా మారేదనే భావనతో ఏర్పడింది. వేదవాఙ్మయములో జంతువుల పేర్లు ఇస్తే వాటి గుణములను బట్టి ఆ పేరు ఇస్తారే తప్ప జాతిని బట్టి వాడరు. గాడిద అనే మాట సహనాన్ని సూచిస్తుంది. లక్ష్మీ యొక్క వాహనం గుడ్లగూబ. గుడ్లగూబ రాత్రి పూట చూడగలదు, పగలు చూడలేదు. ధనానికి దానికి ఉన్న సంబంధం ఏమిటో తెలుసుకోవాలి. జంతువులు ఎప్పుడైతే దేవతల వాహనాలుగా చెప్పబడ్డాయో, అక్కడ ఆ వాహనం యొక్క గుణాన్ని అర్థం చేసుకోవాలి.

ఇంకా వేదాలలో ఈ పదాల ప్రయుక్తి అయ్యింది. "ఇంద్రోవై అశ్వః" - ఇంద్రుడే అశ్వము. ఇంద్రుడు గుర్రం అనుకుంటే ఎట్లా? ఇంద్రుడు అంటే ఇంద్రియాలే. అశ్వము అంటే ఇంద్రియాలు. అవి ఏ మార్గములో వెళితే నీవు ఆ మార్గములో వెళతావు. అశ్వము అంటే " నేనే మార్గము" అని చెప్పుకున్నాము. ఇంద్రియాలు ఏ మార్గంలో వెళితే నీవు ఆ మార్గంలో వెళతావు. అది గుణవాచకముగా అర్థం చేసుకోవాలి. "సూర్యోవై అశ్వః" - సూర్యుని తేజమే అశ్వము. సూర్యుని యొక్క 7 గుర్రాల గురించి, సూర్యుని యొక్క వ్యాపనశీలత గురించి, గతిశీలత గురించి చెబుతున్నది. ఆ కిరణాల ఆవిర్భావమే మనకు గతిని ఇస్తుంది. అంతకు ముందు నిద్ర పోతున్నటువంటి సృష్టి సూర్యుడు ఉదయించగానే గతిశీలమవుతుంది. అనేక చోట్ల యజ్ఞాగ్నిని అశ్వమని చెప్పబడింది. వసువులు అగ్ని అనే అశ్వాన్ని సూర్యుని నుంచి ఆవిర్భవింపచేశారు. ఎనర్జీ ఈస్ అశ్వా. అశ్వము అనే పదము విశేషమైన లక్షణాలను సూచిస్తున్నదే తప్ప ఒక గుర్రం గురించి మాట్లాడడం లేదు. అశ్వమేధ యజ్ఞం మనలో ఎలాంటి గుణాలను ఆవిర్భవింప చేయాలో చేప్పే యజ్ఞం తప్ప ఒక గుర్రానికి సంబంధించిన యజ్ఞం కాదు. ఈశ్వరుడే అశ్వము అని ఋగ్వేద మంత్రాలలో ఉన్నదని దయానంద సరస్వతి చెప్పారు. జగత్తు అంతా ఏ చేతనత్వము వ్యాపించి యున్నదో అదే అశ్వము. అందుచేత అశ్వము అనగా ఈశ్వరుడు అనే అర్థం వస్తుంది. అందుచేత అశ్వమేధం అనగానే మనస్సులోకి గుర్రం వచ్చింది అంటే మన అజ్ఞానమే తప్ప ఇంకేది కాదు. అశ్వమేధానికి గుర్రానికి ఏమీ సంబంధం లేదు.

అశ్వము అంటే చంచలము, శక్తి, మార్గము చివరకు ఈశ్వరుడే అశ్వము. అశ్వము అనే పదానికి ఇంకొక అర్థము ఉన్నది. 'శ్వ' అనే శబ్దానికి నిన్న అనే అర్థము ఉన్నది, రేపు అనే అర్థము ఉన్నది. నిన్న,రేపు కాని ప్రెజెంట్ టెన్స్ - ఎటర్నల్ నౌ. ఈశ్వరుని గురించి చెపుతారు ఎటర్నల్ నౌ అని పాస్ట్ (భూతకాలం) వద్దు, ఫ్యూచర్ (భవిష్యత్తు) వద్దు, ప్రెజెంట్ **ఈ క్షణం గురించి ఆలోచించే మానసిక ప్రవృత్తి కూడా అశ్వమే.**

అశ్వము అనే పదాన్ని విశ్లేషించిన తరవాత మేధా అనే శబ్దాన్ని విశ్లేషించాలి. మేధా అనే పదము, యజ్ఞము అనే పదమునకు పర్యాయ వాచకము. మేధ యన్నా, యజ్ఞము అన్నా ఒకటే. మేధా అనే పదానికి వధించుట అని అర్థం కూడా ఉన్నది. లేదని అనడంలేదు. అశ్వమేధమనే మహా అద్భుతమైన యజ్ఞం జరుగుతున్నప్పుడు మేధా అనే పదానికి ఏ అర్థం తీసుకోవాలి? శాస్త్రాలలో ద్వేషము, క్రూరత, హింసకు యజ్ఞవిధానములో తావు లేదు అని చెప్పబడింది. అందువల్ల యజ్ఞం గురించి చెబుతున్నప్పుడు యజ్ఞ విధానంలో హింస, ద్వేషం, అసూయ పనికిరాదు అని చెప్పినప్పుడు మేధా అనే పదానికి వధ అని అర్థం తీసుకోలేము. సందర్భానుసారం అర్థం తీసుకోవాలి. మేధా అంటే మేధ యొక్క వృద్ధి, జ్ఞానము యొక్క వృద్ధి అనే అర్థం తీసుకోవాలి. మేధా అనే పదానికి సంస్కృతములో బుద్ధి, శక్తి, బలము, బుద్ధిబలము, యజ్ఞము అని అర్థాలు చెప్పబడ్డాయి. వాజపేయ సంహిత 32వ అధ్యాయములో సర్వమేధమనే పదాన్ని వివరిస్తూ మేధ అనే పదానికి అర్పణ అని, రసము అని, సారము అని, పూజ్యము అని, పవిత్రము అనే అర్థాలు కూడా చెప్పబడ్డాయి.

అందువల్ల అశ్వమేధమనే యజ్ఞీయ ప్రక్రియను సంధర్భోచితంగా అర్థం చేసుకోవాలి. **అశ్వము శక్తికి ప్రతీక. మేధ బుద్ధికి ప్రతీక.** ఈ రెంటినీ కలుపుతే బుద్ధి, శక్తుల సంయోగము. **బుద్ధిబలాన్ని ఉపయోగించి శక్తిని ప్రయోగించడమే అశ్వమేధము.** క్షాత్రయోచిత ప్రవృత్తి, బ్రాహ్మణోచిత ప్రవృత్తి కలయిక అశ్వమేధము. ఒక అద్భుతమైన రాష్ట్రము నిర్మించాలంటే బుద్ధి బలముతో పాటు శక్తి కూడా కలవాలి. ఈ రెండూ కలిసేటట్టు చేసే ప్రయోగమే అశ్వమేధము. శతపథ బ్రాహ్మణములో రాష్ట్రములు సంఘటితము చేయడమే అశ్వమేధము అని చెప్పబడింది. అద్భుతమైన



రాష్ట్రం కొరకు అశ్వమేధము చేయండి అని వేదాలు చెప్తున్నాయి. సూర్యుడిని అశ్వమేధము అన్నారు. చంద్రుడిని అశ్వమేధము అన్నారు. ఈ విధముగా శరీరములో సంచరించే ఇడ, పింగళ నాడులు అశ్వమేధములే. ఇదంతా అర్థం అయినప్పుడు ఇంత గొప్పదైన అశ్వమేధము, ఇంత తక్కువ మంది మాత్రమే చేయగలిగిన యజ్ఞము ఎందుకు అయిందో అర్థం అవుతుంది.

**ప్రపంచములోని ప్రతీ వ్యక్తికి ఈ అశ్వమేధ పరంపర అందచేయాలి.** దీనికి పెద్ద నెట్‌వర్క్ కావాలి. ఆ మేధా శక్తి ఉన్న ఒక సంస్థ దానిని తీసుకున్నప్పటికి ఆ బుద్ధిబలము ఉన్న ప్రతీవారు ప్రయత్నించాలి. మీలో ఉన్న ఇడా నాడి అందరిలో ఉన్నది. మీలో ఉన్న పింగళా నాడి అందరిలోనూ ఉన్నది. భారతీయులలో మాత్రమే కాదు, ప్రపంచములో ఉన్న ప్రతీ వ్యక్తికీ ఉన్నది. అందువల్ల ఈ విషయములు ప్రతీ ఒక్కరికి అందచేయాలి. కంప్యూటర్ తయారయిన తరవాత ఇవాళ కాకపోయినా రేపయినా అందరికి ఆ కంప్యూటర్ ఎలా అందుబాటులోకి వస్తుందో అదే విధముగా ఈ అశ్వమేధ పరంపర మొదలైతే ఎప్పుడో అప్పుడు ప్రతీ మానవుడికి వాడి శరీరములో ఉన్న ఈ అశ్వమేధాన్ని గుర్తించగలుగుతాడు.

మహాకాలుడు ఈ కాలంలో అశ్వమేధ యజ్ఞాలు చేయాలని నిర్దేశించాడు. దీన్ని చేయడానికి ముందుకు వచ్చే వారు మహాకాలుడి అనుచరులు. అశ్వమేధ యజ్ఞానికి కావలసిన అన్ని రకాల బ్యాక్‌గ్రౌండ్స్ తయారు అయ్యాయి. దీన్ని మనుష్యులకు వివరించి మనుషులను అటు వైపు తిప్పాలి, నడిపించాలి. ఈ రకం కార్యక్రమాలను చేపట్టే వారు యుగసైనికులు అని పిలవబడతారు. మీరు కూడా ఈ సేనలోని భాగమే. ఎందుకంటే ఇది మీకు అర్థం అయ్యింది కనుక. కానీ యుద్ధం చేస్తారా, చేయరా? అనేది భవిష్యత్తు చెబుతుంది. మనము చేసినా చేయకపోయినా ఇది జరిగి తీరాలని మహాకాలుడు నిర్ణయించుకున్నాడు.

1875 సంవత్సరం నుండి అనేక లక్షల మంది గాయత్రి మంత్రసాధన ఫలితముగా మేధస్సు జాగరణ అయ్యింది. అంతకన్నా ఎక్కువ ఒకే ఒక వ్యక్తి **శ్రీరామశర్మ ఆచార్య రాబోయే తరాలలో పుట్టబోయే ప్రతీ వ్యక్తి బ్యాంక్‌లో 24 లక్షల గాయత్రి మంత్రాన్ని వాడికి పనికి వచ్చేటట్టు చేసి ఆయన వెళ్లి పోయారు.** ఇలాంటి అద్భుత ప్రక్రియలో

పాల్గొనే వారికి మాత్రమే ఆయన వీలునామా వర్తిస్తుంది, మిగిలిన వారికి వర్తించదు. ఒక అశ్వమేధము చేస్తే 24 లక్షల గాయత్రి ఖర్చు పెట్టగలము. చిన్న చిన్న కోరికలకు ఏమి ఖర్చు అవుతుంది? ఈ విధముగా గురుదేవుల వీలునామాని ఉపయోగించుకోవడానికి, ఈ గాయత్రి మంత్ర శక్తిని ఉపయోగించుకోవడానికి సిద్ధం కండి. మీరు గాయత్రి మంత్రం ఎక్కువ చేయనక్కరలేదు. మీ జాగృత, స్వప్న, సుషుప్తావస్థలను గాయత్రి మంత్రాత్మకముగా మార్చడానికి రోజూ మూడు మాలల గాయత్రి మంత్రము చేయాలి. మేధా శక్తి ఈ జాగృత,స్వప్న,సుషుప్తావస్థలయందు ఉన్నది. ఈ అశ్వము అంటే శక్తి పంచప్రాణాల రూపంలో ఉన్నది. దీని కొరకు చిహ్నమాత్రముగా రోజూ 5 రూపాయల అంశదానము నిర్ణయించడము జరిగింది.

యుగఋషి శ్రీరామశర్మ ఆచార్య చేయిస్తున్న ఈ అశ్వమేధములో పాల్గొనండి. దీన్ని గురించి అందరికి చెప్పాలి. ఋషుల యొక్క ప్రతిభ ఈ పని చేయడానికి సంకల్పించుకున్నది. ఈ రాష్ట్రాన్ని, పృధ్వీగ్రహాన్ని స్వర్గముగా మార్చేదిగా, మానవుడిని మహామానవుడిగా (సూపర్‌మాన్) అశ్వమేధము తీర్చిదిద్దుతుందని ఆశించవచ్చు.

## 8) యజ్ఞము - మహా యజ్ఞము - అశ్వమేధ యజ్ఞము

అశ్వమేధ యజ్ఞ పరంపరలో తెలుసుకోవలసినది ఏమంటే జీవించటమే, తెలిసి జీవించాలి. శ్వాస ఎలా వస్తుందో తెలియదు, కళ్ల రెప్పలు ఎందుకు కొట్టుకుంటున్నాయో తెలియదు. జుట్టు ఎందుకు పెరుగుతుందో తెలియదు. చెవులతో ఎలా వింటున్నామో తెలియదు. ఆహారం ఎలా జీర్ణమవుతోందో తెలియదు. ఏ ఆహారం వల్ల ఏ రోగాలు వస్తున్నాయో తెలియదు. యజ్ఞం లేదు. కానీ దాన్ని ఉపయోగించుకుంటున్నామనే భ్రమలో ఉన్నారు. ఈ శరీరాన్ని ఉపయోగించుకునే దమ్ముందా? ఆసనాలు వేస్తున్నాడు అంటే లోపల ఉన్న చేతనత్వాన్ని ఉపయోగించుకోకుండా కాళ్లని, చేతులని ఉపయోగించుకుంటున్నాడు. శ్వాస చాలా సూక్ష్మమైనది. ప్రాణాయామం నేర్చుకుంటే ఆసనాలు ఇలా వేయక్కరలేదు. తరవాత ప్రత్యాహారం నేర్చుకుంటాడు. బయట నుంచి వస్తున్న ఆహారానికి ప్రతిగా ఇంకొక ఆహారం ఇవ్వచ్చు. బాహ్యదృష్టి ఉంది. అంతర్ దృష్టి తెచ్చుకో. బాహ్య శ్రవణము ఉంది, అంతర్ శ్రవణము నేర్చుకో. బాహ్యామైన రుచి ఉన్నది. అంతర్ రుచి పట్టుకో. బాహ్య స్పర్శ ఉన్నది, అంతర్ స్పర్శ పట్టుకో. వీటినే దివ్య దృష్టి, దివ్యశ్రవణము, దివ్యమైన రుచి, దివ్య గంధము అంటారు. దివ్యం అంటే అంతర్ దృష్టి, అంతర్ యాగము. సైంటిస్టుకి ప్రకృతి బాహ్యంగా చెబుతుంది. ఎలక్ట్రిసిటీ ఉంది, నీరు ఉంది, వనౌషధులు ఉన్నాయి. ఈ జ్ఞానమంతా బయట నుంచి వస్తుంది. ఇది కాక ఇంట్యూషన్, లోపల నుంచి ప్రేరణ వస్తుంది. ఆ ప్రేరణ ఎప్పుడు వస్తుందో అప్పుడు మీ ప్రత్యాహారం ధ్యానముగా మారుతుంది. అంత వరకూ ధ్యానమేమీ ఉండదు. నటన ఉంటుంది. కానీ నటన లేకపోతే ధ్యానం చచ్చినా రాదు. నటన అన్నారు మాస్టారు, ధ్యానం మానేస్తాను. అసలుకే మోసం వస్తుంది.

సంక్షిప్త గాయత్రి హవన విధిని కొన్ని కోట్ల మంది చేత కొన్ని కోట్ల సార్లు దయానంద సరస్వతి, శ్రీరామశర్మ ఆచార్య చేయించారు కనుక అశ్వమేధ యజ్ఞం అనే ప్రణాళిక వచ్చింది. యజ్ఞం తెలిసి చేయండి. యజ్ఞము కూడా సైన్సే. సైన్సులో ఏ పని చేసినా తెలిసి చేస్తావు. ప్రయోగం-గమనిక-ఇన్‌ఫరెన్స్. ఇన్‌ఫరెన్స్ మారుతుంది తప్ప ప్రయోగము, గమనిక మారవు. ఇన్‌ఫరెన్స్ అంతర్‌దృష్టితో మారుతుంది. నీకున్న బ్యాక్‌గ్రౌండ్‌తో మారుతుంది. బొటానికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడికి ఇన్‌ఫరెన్స్ వృక్ష సంబంధమైనదిగా ఉంటుంది. జువాలజీ బ్యాక్‌గ్రౌండ్ అయితే వాడికి వచ్చే ఇన్‌ఫరెన్స్ ప్రాణుల మీద అధారపడి ఉంటుంది. వాడు ఫిజిస్ట్ అయితే వాడి ఇన్‌ఫరెన్స్ మెటీరియల్ సైన్స్ మీద ఆధారపడి ఉంటుంది. గమనిక(అబ్జర్వేషన్) కూడా అదే. ఇన్‌ఫరెన్స్ మారుతుంది. ఇది యజ్ఞం. గ్రూపుగా చేస్తే మహాయజ్ఞం. **మహాయజ్ఞం సామాజిక సమస్యలను పరిష్కరిస్తుంది.** సమాజానికి పనికి వచ్చేదయితే ఎక్కువ మంది ఉత్సాహం చూపిస్తారు. ఒకడు ఒక కంపెని పెట్టి వ్యాపారం చేసి కోటీశ్వరుడు అవ్వచ్చు. వాడు కోటీశ్వరుడు ఎందుకు అయ్యాడు అంటే దాని మీద కొన్ని వేల మంది జీవిస్తున్నారు కనుక. కొన్ని వేల మంది దాని మీద జీవించకుండా వాడు కోటీశ్వరుడు అవగలడా? ఒక్కడిని చూపించండి. అందువల్ల కోటీశ్వరుడు ఎవరు అవుతారు? వీడు ఇతరులకి ఉపయోగపడితే అవుతాడు. అది మహాయజ్ఞం. ఈ రోజున సైన్స్ మీద ఇంత యావ ఉన్నది. ఒక సైంటిస్టు ఏదైనా కనిపెడితే మొత్తం సమాజానికి ఉపయోగపడుతుంది. మొత్తం మానవజాతికి ఉపయోగపడుతుంది.

ఋషులు ఎలాంటి యజ్ఞాలను కనిపెట్టారు? నిద్రలేవగానే సంధ్యావందనం చేయమన్నారు. సంధ్యావందనం అందరూ కలిసి చేస్తే మహాయజ్ఞం. ఆహారం తీసుకోవడం యజ్ఞప్రక్రియే. అందరూ కలిసి తీసుకుంటే మహాయజ్ఞమే. మహాయజ్ఞం ఎక్కువ మందికి ఉపయోగపడుతుంది. అందువల్ల అది శ్రేష్ఠమైనది. సైంటిస్ట్ యజ్ఞం చేస్తాడు. వ్యాపారవేత్త మహాయజ్ఞం చేస్తాడు. ఒకడు ఫాన్ బ్లేడ్ ఇలా తయారు చేస్తే గాలి బాగా వస్తుంది అన్నాడు. పేటెంట్ తీసుకున్నాడు. ఇంకొకడు ఆ జ్ఞానాన్ని పదిమందికి ఉపయోగపడేటట్లు ఫ్యానులు తయారు చేసే ఫాక్టరీ పెడితే అది మహాయజ్ఞం అవుతుంది.

అందువల్ల ఋషులు అందించిన ఎన్ని రకాల యజ్ఞాలు మనము తెలియకుండా చేస్తున్నాము. తన కోసమే చేసేవి పౌర్ణిమా అమావాస్య యజ్ఞాలు, ఆరు పశుబంధ యజ్ఞాలు, అగ్నిస్తోమ యజ్ఞం, వాజపేయ యజ్ఞం, శతక్రతు తరవాత రాజసూయం అశ్వమేధంగా పరిణితి చెందాలి. కానీ లాభం రావడం లేదు మాస్తారు. తెలిసి చేస్తేగా. కానీ క్రమము(స్టెప్స్) తెలియకపోయినా, వేడి ఎన్ని డిగ్రీలు అని తెలియక పోయిన చెప్పింది చెప్పినట్లు చేస్తే అది బాగానే పనిచేస్తుంది. మహాయజ్ఞంలో స్వంత ఆలోచనలు పెట్టకూడదు. ఎవరు శాస్త్రంలో చెప్పినట్లు చేయడో వాడు ఫినిష్ అయిపోతాడు.

అన్ని కాలేజీలలో పాఠ్యాంశాలు ఒకే విధముగా ఉంటాయి. సిలబస్ ఒకటే ఉంటుంది. అలాగే అన్నీ మతాలలో చెప్పేది ఒకే విషయమని తెలియక, అర్థం కాక కొట్టుకుంటున్నారు. చెప్పేది ఒకటే, భావం ఒకటే, ఆధ్యాత్మికత ఒకటే. అందరి శరీరములు ఒకలాగే పని చేస్తాయి. గుండెకు ఆపరేషన్ చేయాలంటే క్రిస్టియన్ హార్ట్‌కి ఒక రకమైన సర్జరీ, హిందూ హార్ట్‌కి వేరొక రకం ఆపరేషన్ చేయాల్సి ఉంటుందా?బయట ఎంత గగ్గోలు పెట్టినా అన్ని గుండెలు ఒకటి గానే ఉన్నాయి. కానీ అన్ని వేరనే భావనతో కొట్టుకుంటున్నారు. ఈ మాత్రం జ్ఞానం కూడా ఉండడం లేదు. ఈ విషయాలు ఇతరులకు కూడా వెళితే మహాయజ్ఞంగా మారుతుంది. కానీ ఈ మహాయజ్ఞం శ్రద్ధ ఉన్నవాళ్ళకి మాత్రమే వెళ్తుంది. లేకపోతే విధివిధానాలు నేర్చుకున్న వాళ్ళకి ఇవ్వగలము. బయోకెమిస్ట్రీ నేర్చుకోవాలంటే, బయోకెమిస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి. ఫిజిక్స్ చెప్పాలంటే ఫిజిక్స్ బ్యాక్ గ్రౌండ్స్ ఉండాలి. మొత్తం సమాజానికి అటువంటి దృష్టి ఇవ్వగలిగే అద్భుతమైన యజ్ఞం అశ్వమేధం. అది ఒక స్టెప్ అఫ్ అన్నమాట. ఈ జ్ఞానం అందరిది. సమ్మిళితమైన జ్ఞానము. అసలు దీని గురించే మాట్లడుకోనవసరం లేదు. ఆ జ్ఞానముంది ఈ దేశములో.ఆరోజులలో



రామాయణ, మహాభారత, భాగవత పుస్తకములు లేకపోయిన, ఆడియో విజ్యువల్ టెక్నాలజీ లేకపోయిన ప్రతీ ఒక్కరికీ తెలుసు. రామాయణ కథ తెలియని వారు ఎవరున్నారు? ఎవరు చెప్పారు మన పిల్లలకి రామాయణం నేర్చుకో, మహాభారతం నేర్చుకో అని. కానీ ఇప్పుడు తయారవుతున్నారు. ఇప్పటికీ గ్రామాలకి వెళ్లండి. షట్‌చక్రాల గురించి మనకన్నా బాగా చెప్తారు. తత్వాలు పాడుతూంటారు. అందులో ఎంత అద్భుతమైన జ్ఞానం ఉంటుందో! వెంకయ్య స్వామీ చెప్పిన మాటలు ఆ గ్రామములో అడగండి చెప్తారు. మనకి అర్థం కావడం లేదు. అశ్వమేధం అంటే ఈ జ్ఞానం వీడిది, వాడిది కాదు. అందరిది. 40ఏళ్ల క్రితం టెలిఫోన్ పట్టుకుంటే అది రింగ్ అవుతుందో లేక ఎంగేజ్డ్ సౌండ్ వస్తుందో తెలియని వాళ్లు ఉండేవారు. కానీ ఈ కాలం పిల్లలకి. సెల్‌పోన్స్ వాడుతున్నారు. అశ్వమేధం అయ్యింది. అసలు మామూలు వ్యక్తుల స్థాయిని ఆ స్థాయికి తీసుకువెళ్లారు. అంతా మాయ, జగత్ మిథ్య, ఏముందిలే. ప్రారబ్ధ వశాత్తు వస్తుంది, మన పూర్వ జన్మలో చేసుకున్నది ఇప్పుడు వస్తుంది అని అనని వాడు ఎవరైనా ఉన్నరా? ఈ జ్ఞానం ఎలా వచ్చింది అందరికి. భాషలు వేరు, ఉత్తర భారత దేశములో ఇలాగే మాట్లాడుకుంటారు. తమిళనాడులో వాళ్ల భాషలో ఇలాగే మాట్లాడుకుంటారు. కానీ భావము సమన్వయముగా ఒకేలాగా వెళ్లేటట్లు చేయడం అశ్వమేధం. మనము మాట్లాడుకుంటున్నది కేవలము ఒక గురువునకు సంబంధించినది కాక ప్రతీ ప్రాణికి సంబంధించిన విద్యగా మారాలి.

అశ్వమేధయజ్ఞము మూడు రోజులు జరగవచ్చు. కానీ దాని ముందు ఏమి చేసాము. తరవాత ఏమి చేయబోతున్నాము అనేది చాలా ముఖ్యం. అశ్వమేధం ఒక ఐడియాలజీ చెప్పబోతున్నాము. ఒకప్పుడు మన ఆత్మలు అన్నీ ఒక్కటే. మన బుద్ధి ఆ సవితాశక్తి చేత ప్రచోదన చెంది సన్మార్గం వైపు వెళ్లాలి. మానవ శరీరధారులంతా ఈ విధముగా అనుకోవాలి. ఈ కాన్సెప్ట్ యూనివర్సలైజ్ చేయాలి.

అశ్వమేధం చేయించడానికి గురుదేవులు ప్రయాజ ఎన్ని జన్మల నుంచి మొదలు పెట్టారు? రామకృష్ణ పరమహంసగా సాధన చేసిన తరవాత గాయత్రీ మంత్రం సర్వజనీనం చేస్తానని చెప్పారు. అంటే వాళ్లు ఎన్ని జన్మల నుంచి ప్రణాళిక వేస్తున్నారో. అశ్వమేధయజ్ఞం మీద అవగాహన ఉంటే మీరు గర్వపడవచ్చు. ఖచ్చితముగా ఇన్ని జన్మల బట్టి మీరు సిద్ధమవుతూ ఉంటారు. లేకపోతే అశ్వమేధ యజ్ఞం మీ వరకూ రాదు. అందరికి వచ్చిందా ఈ అవకాశము. మన వరకూ ఎందుకు వచ్చింది? గురుసత్తాతో

సంబంధం కలిగి ఉన్నారు **జన్మజన్మల నుంచి, మనము జంతుస్థాయిలో ఉన్నప్పటి నుంచి, ఇంకా మానవశరీరధారి కాకముందు నుంచి, ఈనాటి గురుపరంపరతో సంబంధం ఉన్నది.**

అప్పుడు మనం జంతువులుగా ఉన్నప్పుడు ఈనాటి గురువులు సాధారణ మానవులుగా ఉండేవారు. సాధారణ మానవులు అంటే కోయజాతి వాళ్లు. ఈ స్థాయి అప్పుడు లేదు. ఈనాడు అశ్వమేధం చేయడానికి అవకాశం వచ్చిందనే భ్రమ ఉండకూడదు. మీకు ఆ హక్కు ఉన్నది. కానీ ఉపయోగించుకోలేక పోతున్నారు. అన్నీ పనులు ఆపేసి చెయ్యవలసిన పని. అమ్మాయి పెళ్లి అయితే ఏమి చేస్తాం? అది చెయ్యలేక పోతున్నాము. ఎన్ని జన్మల బట్టి రెడీ అవుతున్నాము. **అశ్వమేధ యజ్ఞములో పాలుపంచుకోవడానికే పుట్టారు**. ఖచ్చితంగా మీకో గ్రూపు ఉండే ఉంటుంది. ఆ గ్రూపుని కాంటాక్ట్ చేయడానికి ప్రారబ్ధ పురాకృత కర్మలు మన కంట్రోల్‌లో లేవు కనక వెబ్‌సైట్స్ అభివృద్ధి చేసారు గురువులు. అశ్వమేధయజ్ఞములు ఎప్పుడు పోతాయో, ఈ వెబ్‌సైట్స్ అన్నీ పోతాయి. ఎందుచేత? నువ్వు చెప్తేనే వింటాడు. ఇంకోడు చెప్తే వినడు. కర్మ సంబంధాలు అలాంటివి. అవకాశం ఉండి మీ కాంటాక్ట్‌లో ఉన్న వ్యక్తులకు కూడా మీరు చెప్పలేక పోతే కొత్త ప్రారబ్ధాన్ని సృష్టిస్తున్నారు. అసలు ఈ అశ్వమేధ యజ్ఞ ప్రక్రియ అన్నీ ఆధ్యాత్మిక సంస్థలు నిద్రలేచి ఒక తరంగంలాగా వచ్చి వుంటే భారతదేశ పరిస్థితి ఎలా ఉండేదో? అందరిని కుదపగలమా? పెళ్లిలో చివరి క్షణములో చేసిన ఏర్పాట్లు కూడా పనికి వస్తాయి. ఇక్కడా అంతే చివరి రోజయినా సరే. ప్రణాళికాబద్ధముగా వెళ్లాలి. మన పంచప్రాణాలు, పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు, ఇవన్నీ సవితా శక్తికి ధారపోస్తున్నాను అనే భావనతో ఐదు రూపాయలు ఇవ్వమని చెప్పాలి. షిరిడిసాయి రెండు రూపాయలు అడిగేవాడు. రెండు రూపాయలా అడిగేది, శ్రద్ధా, సబూరి. ఆ భావన చెప్పండి. కలసి సామూహికముగా ఐదు రూపాయలు ప్రక్కన పెట్టించాలి. గాయత్రి మంత్ర జపం చేయించాలి. పసుపు రంగు బట్టలతో సాధన చెయ్యండి. **పసుపు రంగుకి ప్రారబ్ధ సంచిత కర్మలను మార్చివేసే గుణమున్నది.** అమ్మాయికి పెళ్లి కావడం లేదు. ఇంట్లో వారందరూ పసుపు బట్టలు వేసుకుని చూడండి. దీనితో పాటు కర్మకాండ కలవాలి. కాబట్టి చేయవలసినవి ఐదు రూపాయలు పక్కన పెట్టడము, పసుపు రంగు బట్టలు



వేసుకోవాలి. గాయత్రి మంత్ర జపము చేయాలి. కొంచెం ధైర్యము చేయగలిగితే పిలక పెట్టుకోండి. మీ ఇష్టం. సమాజంలో జీవిస్తున్నారు. ఎవరి బాధలు వాళ్లకుంటాయి. కానీ శిఖ ఆధ్యాత్మిక చేతనత్వానికి ప్రతీక. దేశానికి జెండా ఎంత ముఖ్యమో సాధకునికి పిలక అంత ముఖ్యము.

రాబోయే రోజులలో గాయత్రి మంత్రము పుట్టుకతోనే వస్తుంది. ఇప్పుడు పుట్టుకతో ఫోన్ వస్తున్నట్లే గాయత్రి మంత్రం వస్తుంది. గాయత్రి మంత్రం మానవశరీరధారులందరిది. ఇదంతా అశ్వమేధ యజ్ఞానికి ప్రయాజ. అంటే యజ్ఞానికి ముందు చేసేది.

దీనితో పాటు రెండు విషయాలు చెయ్యాలి. ఉదయము లేవగానే అనుగ్రహ మాలా మంత్రం కాసెట్ వినాలి. పడుకునేటప్పుడు దత్తశరణాగతి మంత్రం వినాలి. ప్రస్తుతం అశ్వమేధ యజ్ఞంతో ఆగింది గురువుల కాన్సెప్ట్. ఈ అశ్వమేధ యజ్ఞానికి తరవాత నూతన యజ్ఞానికి బీజారోపణ జరుగుతుంది. ఈ అనుగ్రహమాలా మంత్రము, దత్తశరణాగతి మంత్రము తరవాత జరుగబోయే యజ్ఞానికి ప్రయాజ అవుతుంది. ఈ అనుగ్రహమాలా మంత్రము, దత్తశరణాగతి మంత్రము విని తీరాలని అశ్వమేధ యజ్ఞానికి కండీషన్‌గా పెట్టలేము. ఎందుకంటే అవి అశ్వమేధ యజ్ఞానికి సంబంధించినవి కావు.

అశ్వమేధ యజ్ఞము అయిపోయిన తరవాత జరిగేటటువంటి యజ్ఞములు పౌర్ణిమాస్యేష్ఠి అశ్వమేధ యజ్ఞాలు అవుతాయి. వ్యక్తిగతముగా పౌర్ణిమాస్యేష్ఠి యజ్ఞాలు చేసుకుని, వాజపేయ యజ్ఞాలు వంద పూర్తి చేసుకుని, రాజసూయ యజ్ఞం తరవాత జరిగే అశ్వమేధము, తరవాత జరిగే పౌర్ణమాస్యేష్ఠి ఎలా ఉంటుంది? సామూహిక మానవీయ చేతనత్వము జరుపుకునే పండుగలు పౌర్ణిమా, అమావాస్యలే ఉంటాయి. నిత్యపౌర్ణమిలుంటాయి. ఇదే సి.వి.వి.గారు చెప్పారు. వీరబ్రహ్మంగారు చెప్పారు. జ్వాలాకూల్ మహర్షి చెప్పారు. వ్యాసుడు చెప్పాడు. దీనికి అశ్వమేధాన్ని పునాదిగా వేసుకోవాలి.

రాబోయే రోజులలో యజ్ఞము మానవశరీరధారులందరిది. హిందువులకి, ముస్లింలకి, క్రిస్టియన్లకి కాదు. కానీ ఈ అశ్వమేధ జ్ఞానం లోపలకి వెళ్లాలి. ఈ అశ్వమేధములో కుండలిని జాగరణ, సౌరశక్తి సందోహన నేర్చుకోవాలి. సూర్యుడు సమస్త మానవులకి చెందిన వాడు. దీనికి మాండూక్యోపనిషత్ చాలా చాలా చాలా అవసరము. దీనిలో 12 శ్లోకాలే ఉన్నాయి. ఈ 12 శ్లోకాలలో మొత్తం చేతనత్వ విజ్ఞానము వివరించారు. దీనికి వివరణగా మాండూక్యకారిక అనే 250 శ్లోకాలతో శంకరాచార్యుల వారి గురువుగారు

వివరణ వ్రాసారు. ఇదంతా నేర్చుకోవాలంటే నిద్రపోయేందుకు సమయం దొరకక పోవచ్చు.

## 9) యజ్ఞము - చేతనత్వములో మార్పు

వ్యక్తిగత జీవనములో ఉన్నతి కొరకు యజ్ఞం చేస్తే, సామాజిక జీవనములో సమస్యల పరిష్కారము కొరకు మహాయజ్ఞము సంపన్నము చేయబడుతుంది. కానీ సంపూర్ణ రాష్ట్రము యొక్క ఆలోచనా విధానములో మార్పులు తేబడుతున్నప్పుడు, వాతావరణములో మార్పులు తేవాలనుకున్నప్పుడు అశ్వమేధ యజ్ఞ పరంపరే భారత దేశములో ఉండేది.

శ్రీమద్ భాగవతం అంతా యజ్ఞవిద్యయే. సృష్టి ఆరంభమే యజ్ఞముతో చేయబడ్డది. అంటే సృష్టి కన్న ముందు యజ్ఞమున్నది. అంటే మనము ఏమి చేసిన ముందు యజ్ఞముంటుంది. పురుషసూక్తములో గడ్డి దగ్గర నుంచి పశువులు, గ్రామాలు సమస్తము యజ్ఞవిధానము ద్వారానే చేయబడ్డాయి అని చెప్పబడింది. సృష్టి అంతా యజ్ఞ విధానవే. యజ్ఞము చేయడానికి ఏ ఏ పదార్థాలు కావాలో అవి అన్ని నెయ్యి,ఔషధాలు, హవన ద్రవ్యాలు, చంచాలు, ఇటుకలు, ఇటుకలలోని మట్టి అంతా యజ్ఞమే. పంకజం అంటే పద్మం అనకూడదు. మట్టిలో నుంచి పుట్టింది అని ఎలా చెప్పుకుంటామో అలాగే సృష్టి అంతా యజ్ఞ విధానమే.

సంకల్పములో విచిత్రమైన టైమ్ ఫాక్టర్ వస్తుంది. కల్పము, స్వేతవరాహకల్పే - కల్పము అంటే కల్పించబడినది. కల్పన. సృష్టికి ఆధారము ఆలోచన. ఆలోచించడమే చాతకావడం లేదు. అది చాతనయితే ఏది అనుకుంటే అది జరుగుతుంది. యజ్ఞవిధానం సవ్యముగా ఆలోచించడం నేర్పుతుంది. ఆలోచన క్రమపద్ధతిలో ఉంటే యజ్ఞము అంటాము. ప్రమోషన్ కావాలి. ఎందుకు కావాలో తెలియదు. అందువల్ల కోరికలు తీరడం లేదు. కల్పన. సైక్లిక్ ప్రాసెస్ -చక్రీయ గమనము. అది ప్రకృతి యొక్క నియమము కనుక నేర్చుకోవాల్సిందే. అభ్యాసం కావాలి. అన్నీ సాధ్యమే.

ఒక పని చెప్పినట్లు రిపీటెడ్ చేయగలగాలి. శరీరము యొక్క తమోగుణము, మెదడులోని కణాల తమోగుణము ఆ పని చేయనివ్వదు. శరీరము జడపదార్థములతో నిర్మించబడింది. కనుక అది సహజమే. కానీ దాన్ని మార్చుకోగలగాలి. ఎలా? ఖనిజ



జగత్తు నుంచి జంప్ అయ్యి వృక్ష జగత్తులోకి ఎలా వచ్చింది అన్నది తెలియాలి. పరిపూర్ణమైన అంధకారం, ఏ రకమైన అనుభూతి లేనిది ఖనిజ జగత్తు. అక్కడ నుండి వృక్ష జగత్తుకి మారావు. ఈ మారడానికి లింక్ ఏమిటి? కానీ ఆ లింక్ ప్రకృతిలో లేదు. జాగ్రదావస్థకి, స్వప్నావస్థకి ఏమి లింక్ ఉన్నది? ఒక క్షణం స్వప్నములో ఉంటాము, ఒకే ఒక సెకెండులో వేకువ స్థితికి వస్తాము. చేతనత్వములో జంప్ ఎలా జరిగింది? అది యజ్ఞ విధానము. కలకంటున్నాము. పులి ఏదో వచ్చింది, భయం వేసింది. ఆ క్షణం ఉలిక్కిపడి లేచిపోయి జాగ్రదావస్థలోకి వచ్చావు. కల ఏమయ్యింది? ఊహ కాదు కదా అది. అది ఏమిటో తెలియదు. కలలు కనే చేతనత్వము ఉన్నది కానీ కలలు ఎలా కనాలి అనే జ్ఞానం లేదు. ఈ రెండింటికి తేడా ఏమిటి? అది అదే, ఇది ఇదే. ఎట్టి పరిస్థితులలో అది ఇక్కడికి రాదు. ఇక్కడది అక్కడకు వెళ్లదు. ఈ రెండూ కలవవు. ఉంటే జాగ్రదావస్థలో ఉంటావు, లేదా స్వప్నావస్థలో ఉంటావు. కానీ ఆ మధ్య ఊగిసలాడుతూ ఉంటావు. నిద్ర పడుతూ ఉంటుంది. ఇంకా జాగ్రదావస్థలోనే ఉన్నావు. మాట్లాడుతుంటే వినిపిస్తుంది. దరికి వచ్చాము. దాటితే. . . ఈ రెండింటికి లింక్ లేదు. ఆ లింక్ లేని స్థితిని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. లింక్ ఉన్నదని సాధన చేస్తున్నాము కనుక, గంగలో దిగుతున్నాము. ఇదంతా చేసాము కదా, ఈ ఫలితం ఎందుకు రాలేదు? లింక్ లేదు. సాధనకి వచ్చే ఫలితము ఏమీ లేదు.

కలలో సింహం మీద పడి రక్కేసింది అనకుండా, ఎవరో నాకు పూలదండ వేసారు అని కల కనవచ్చు కదా. లేచాక ఏ కల అయినా ఒక్కటే అని వచ్చు మీరు. మీ ఇష్టం. మంచి కలలు కనే టెక్నిక్ నేర్చుకోండి మీరు. కానీ ఇది ఇక్కడ పని చేయదు. జాగ్రద, స్వప్న, సుషుప్తిలను దాటి తురీయ స్థితి - అది ఈ మూడింటికి కామన్. అక్కడకి వెళితే ఉపయోగించుకోవచ్చు. కానీ స్వప్న స్థితి నుండి దీనిని ఉపయోగించుకోలేరు. నిద్రాస్థితి నుంచి ఉపయోగించుకోలేరు. ఆ స్థితి ఈ మూడు స్థితులకు ఏదైతే సాక్షిగా ఉన్నదో, ఆ స్థితిలో ఉంటే మీరు ఎక్కడైనా వేలు పెట్టవచ్చు. అందువల్ల అప్రోచ్ ఈజ్ రాంగ్. మరి ఇదంతా ఎందుకు చేయిస్తున్నారు? చేయగా చేయగా అక్కడకి వెళ్లగలము. కానీ నీకు దమ్ముంటే ఒకే జంప్‌లో వెళ్లవచ్చు. వెళ్లలేవు కనకనే ఈ గందరగోళం అంతా.

నువ్వు ఆత్మవి. సృష్టి మొత్తంలో ఆత్మ కానిది ఏమీ లేదు. అర్థం అయ్యిందా? అర్థం అయితే ఇంక మాట్లాడరు. అర్థం అయ్యిందనే భ్రమ కొంప ముంచుతుంది. ఉన్నది ఆత్మ ఇంకోటి లేదు. లేని దానికి సాధన చేస్తాను అంటే ఏమనాలి? కానీ సాధన

చెయ్యి. సాధన నియమావళి ఏర్పరచిన వాళ్లు మూర్ఖులా? కానీ మీకు దేని మీద రుచి ఉంది అని చెప్తున్నారో, దాని మీద రుచి లేకపోవడం వల్లే ఈ గందరగోళం జరుగుతుంది. ఆత్మ మీద రుచి ఉంది. మిగిలినవన్నీ మర్చిపో. దీని మీద రుచి ఉన్నది. ఆత్మ గురించి మాట్లాడకు.

మీ శ్రద్ధ మీ ఆచరణలో కనిపిస్తుంది. అర్ధం అయ్యేవరకూ వెంట పడతారు. బ్రహ్మజిజ్ఞాస, అంతా బ్రహ్మమే అంటున్నాడు. ఒక సారి ఏమంటున్నాడు? "తత్వమసి", ఇంకోసారి 'అహం బ్రహ్మాస్మి" అంటాడు. ఇంకోసారి "అయం ఆత్మా బ్రహ్మ" అంటాడు. ఇంకోసారి "ప్రజ్ఞానాం బ్రహ్మ" అంటాడు. శ్లోకాలు అందరికి కంఠతా వచ్చు. ఇంతకీ నేను ఆత్మనా. అంతా గందరగోళం. నేను ఎదగలేకపోతున్నాను. ఆత్మ అయ్యాక ఎదిగేది ఏమిటి? మరి ఇదంతా ఎందుకు చదవడం? అది ఫైనల్ స్టేట్. అంతిమ స్థితి.

కలలు ఐదు రకాలుగా ఉంటాయి అంటారు. మామూలు కలలు మన సంస్కారాలను కడిగివేసే కలలు. సబ్బుతో స్నానం చేస్తే మురికి పోయి ఫ్రెష్‌గా ఉన్న భావన వస్తుంది తప్ప ఏదో కోల్పోయామనే భావన రాదు. అంటే సంస్కారాలు పోయాయి. చెడు పోయింది. 90% కలలు అలాంటివే. ప్రతీరోజు ఏదో చెత్తా చెదారం అంటుకుంటుంది. అది కడిగేసుకుంటాము. ఆ కలల విశ్లేషణ ఏమి చెయ్యాలి? చెత్త పోయింది అంతే.

ఇంకోరకం కలలు ఉన్నాయి. అవి మనకు రాబోయే అనారోగ్య పరిస్థితులను 6 నెలల ముందే తెలుపుతాయి, మనం చూడగలిగితే. ఇప్పుడు ఉన్నటువంటి అలవాటు వదుల్చుకోక పోతే ఫలానా తారీఖుకి శరీరములోని ఫలానా అంగము, రోగగ్రస్తం అవుతుంది. వీటిని డైయాగ్నస్టిక్ డ్రీమ్స్ అనవచ్చు. ఇవి సాధారణంగా చాలా మందికి వస్తాయి. కానీ పట్టించుకోడు మనిషి. ఏవి నిష్కాసన స్వప్నములు, ఏవి అనారోగ్యము సూచించే స్వప్నములో మనకి తెలియదు. ఒక సాధకుని స్వప్నము - అతను అమెరికాకు ఈ మధ్యనే వెళ్లాడు. అతనిది ఈ స్వప్నం. వాళ్లెక్కడికో పిక్‌నిక్‌కి వెళ్లారట. అక్కడ భూమిలోపల కొంత మంది వ్యక్తులు ఉన్నారట. వాళ్ల దగ్గర టార్చ్‌లైట్స్ ఉన్నాయట. ఆ టార్చ్‌లైట్ ఎటు ఫోకస్ చేస్తే అక్కడ భూమి బద్దలవుతున్నది. భూమి బద్ధలవుతే వాళ్లు బయటకి వస్తారట. వీళ్లు ఎక్కడికి వెళ్లారో, ఆ చోటకి భూమి లోపల ఉన్న వ్యక్తులు టార్చ్ చూపించారు. భూమి బద్ధలయ్యింది. ఎదురుగా వీళ్లు కనిపించారు. అమ్మో! వీళ్లు వద్దని మళ్లీ లోపలికి వెళ్లిపోయారు. ఈ స్వప్నం గురించి అతను మాస్టారుగారిని అడిగాడు.

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

నీ ఆహారములో ఏమైనా మార్పులు చేసుకున్నారా? గత వారం రోజులుగా ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారమే తింటున్నామని జవాబు. ఇది ఆరోగ్యము గురించిన స్వప్నమని తెలుసుకోవాలి. లోపల లోపల అది నీ శరీరాన్ని తిని వేస్తుంది. ప్రస్తుతం అది బయటకు రావడం లేదు. అతని ఆరోగ్య పరిస్థితి రానివ్వడం లేదు. కానీ బయటకు రావాలని ఉంది. అతన్ని చూసింది, మూసుకుపోయింది. కానీ టార్చ్ దాని దగ్గర ఉంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు టార్చ్ వేయగలదు. అలా స్వప్నములను విశ్లేషణ చేసుకోవాలి.

దీన్ని నేర్చుకోమని గత 20 సంవత్సరాలుగా అడుగుతున్నారు మాస్టారు, 6 నెలలు స్వప్నములు రికార్డ్ చేయమని. ఒక జీవిత విధానము నేర్చుకున్నాక తక్షణమే ఆచరణలో పెట్టాలి. రేపు అంటే ఎదగరు మీరు. రేపు అనేది ప్రకృతిలో లేదు. ప్రకృతిలో ఉన్నది ఎప్పుడూ, ఇప్పటి క్షణమే. చేతనత్వములో జంప్ అర్ధం చేసుకోండి. పాస్ట్, ప్రెసెంట్, ఫ్యూచర్. తమాషా ఏమిటంటే పాస్ట్, ఫ్యూచర్ లేనే లేవు. ఉన్నది ప్రెజెంట్ మాత్రమే. దానికి అందమైన ముసుగు వేసి ఇరుక్కుపోయారు. ఎన్ని సార్లు చెప్పినా అర్ధం కావడం లేదు, అర్ధం అయితే దాటేస్తారు. చెప్తున్న మాటలు ఒక్క క్షణం ముందు ఫ్యూచర్‌లో ఉన్నాయి. చెప్పేశాక పాస్ట్ అయ్యింది. చెప్తున్న ఆ క్షణం ఎంత? అంటే ప్రెజెంట్? ఇంతకీ ప్రెజెంట్ ఉన్నట్టా లేనట్టా? ఉంది అనేలోపల పాస్ట్ అయ్యింది. ఇంతకీ పాస్ట్ కరెక్టా, ప్రెజెంట్ కరెక్టా, ఫ్యూచర్ కరెక్టా? మనం ఏమి చెప్తున్నాము. పాస్ట్ అయిపోయింది. ఫ్యూచర్ రాలేదు. ప్రెజెంట్ ఎక్కడ ఉంది? లేదు. నువ్వు పట్టుకునే లోపల పాస్ట్ అయ్యింది. అసలు ఉన్నది ఏమిటి? పాస్ట్, ఫ్యూచర్. కానీ ఈ ప్రెజెంట్ ఎంత ఆకర్షనీయంగా ఉన్నదో. ఎంత బాధ పడతారో ఈ ప్రెజెంట్‌లో. చెప్పాక అర్ధం అయితే బాధ ఉండకూడదు కదా. బాధ ఉన్నది అంటే చెప్పింది అర్దం కాలేదు. మొత్తం యజ్ఞ విధానం ఇదే. వ్యక్తిగతంగా నేర్చుకుంటే యజ్ఞము అంటాము. సామూహికంగా మాట్లాడుకుంటే మహాయజ్ఞము అంటాము. మొత్తం రాష్ట్రాన్ని మార్చేయగలిగితే అశ్వమేధము అంటాము. అశ్వ-"శ్వ" అనే అక్షరానికి సంస్కృతములో నిన్న అని అర్ధము ఉన్నది, రేపు అనే అర్ధము కూడా ఉన్నది. అశ్వ అంటే ఈ రెండూ కానిది. అంటే ప్రెజెంట్. దీనిని అర్ధం చేసుకోవాలి.

## 10) యజ్ఞం వల్ల ఉపయోగాలు

యజ్ఞాగ్ని రోగ కీటాణువులను నాశనం చేస్తుంది. పంచదార ధూమములో టైఫాయిడ్ కలిగించే సూక్ష్మ క్రిములను నాశనం చేసే గుణం ఉన్నది. మానసిక వ్యాధులలో, శారీరిక వ్యాధులలో హవనము, యజ్ఞ విధానము చాలా రకాలుగా ఉపయోగపడతాయనే వివరాలు అధర్వణ వేదంలో, ఋగ్వేదంలో మనకు దొరుకుతాయి. ఈ ప్రయోగాలు, మనము తిరిగి చేసుకోగలగాలి. యజ్ఞము వాతావరణ కాలుష్యాన్ని తీసివేయగలదు, శారీరక ఆరోగ్యాన్ని ఇవ్వగలదు, మానసిక రోగాలని తీసివేయగలదు. వాతావరణములో దైవీ గుణములను పెంచగలదు. దీని వల్ల అందరూ సుఖముగా ఉండడానికి కావలసిన అదృశ్య సహాయము లభిస్తుంది. అశ్వమేధయజ్ఞము స్వర్గీయ వాతావరణము నిర్మించగలదు. వాతావరణంలో స్వర్గీయ వాతావరణం నిర్మిస్తే అది భూమిపై దిగడానికి ఎక్కువ సమయం పట్టదు. ఇట్ ఈజ్ ఇన్ ద ఎయిర్ అంటూ ఉంటారు. తెలుగుదేశం వేవ్, కాంగ్రెస్ వేవ్ అంటూ ఉంటాము. వేవ్ - వాతావరణంలో ఉన్నది. ఎవరు నిలుచున్నా గెలుస్తారు. అలాగే వాతావరణంలో స్వర్గీయ వాతావరణం ఏర్పరచగలిగితే, భూమి మీద మనుష్యులు దానికి అనుగుణ్యముగా ప్రయత్నం చేస్తారు అనేటటువంటి విజ్ఞానమే సూక్ష్మవిజ్ఞానము.

పవిత్రమైన వేద మంత్రముల సుస్వర ఉచ్ఛారణలు వాతావరణంలో అద్భుత వాతావరణాన్ని నిర్మిస్తాయి. మామూలు అగ్ని యజ్ఞాగ్నిగా మారుతుంది. దేవతలకు ఉపయోగపడే అగ్నిగా మారుతుంది. పవిత్రమైన పదార్ధములు, వనమూలికలు, యజ్ఞంలో వేయడం వల్ల వాతావరణంలో, సూక్ష్మజగత్తులో కావలసిన మార్పులు వస్తాయి. యజ్ఞం జరిగిన తరవాత పర్జన్యము అనే శక్తి వర్షముతో కలిసి క్రిందకి వస్తుంది. పర్జన్యము అంటే మేఘము అని సామాన్య అర్ధము. కానీ దాని లోతు పాతులలోకి వెళితే పర్జన్యము అంటే ప్రాణశక్తి. మామూలు వర్షములో ప్రాణశక్తి కలిస్తే పర్జన్యము అంటారు. యజ్ఞము చేస్తే మామూలు వర్షము పడినా పడకపోయినా, ప్రాణశక్తి వర్షము గ్యారెంటీగా కురుస్తుంది. ప్రాచీనకాలములో యజ్ఞకర్మల వల్ల వర్షాలు సకాలంలో కురిసేవి. అందుచేత యజ్ఞం చేస్తే వర్షం పడుతుందనే అవగాహన వచ్చింది. అకాలం వచ్చినప్పుడు అకాలంలో



చేయవలసిన యజ్ఞాలు, చెప్పబడిన రీతిలో చేస్తే వర్షాలు కురిసేవి. కానీ యజ్ఞం ద్వారా కురవవలసినది మామూలు వర్షం కాదు, ప్రాణవర్షం. ఈ ప్రాణశక్తి మేఘాల ద్వారానే కురుస్తుంది.

ఈ ప్రాణవర్షము వల్ల ఈ పర్జన్య వర్షం వల్ల సమస్త సృష్టిలో జడచేతనత్వాలన్నింటికీ నూతన ప్రాణం లభిస్తుంది. చెట్లు, వనౌషధులు, అన్నం, నీరు. . . . . ప్రాణశక్తి వర్షం వల్ల ప్రోధి చెందుతాయి. వీటి సామర్ధ్యం పెరుగుతుంది. మనం తినే పప్పు మొదలైన ఆహారపదార్ధాలలో చాలా మార్పు ఉంది. 30, 40 సంవత్సరాల కిందట తిన్న పప్పు రుచి వేరుగా ఉండి బాగుండేది. ఇప్పుడు తింటున్న పప్పులో రుచి లేదు. ఎందువల్లంటే వాతావరణంలో పర్జన్యం లేదు. పప్పు అదే. పప్పులోని మూలకణములు అవే. కానీ కంటికి కనిపించనటువంటి ఆ ప్రాణశక్తిలో తేడా ఉంది. యజ్ఞములు నిర్వహించడం వల్ల జరిగే పర్జన్య వర్షముతో ఆహార పదార్ధములలో యజ్ఞ ప్రభావం కనిపించగలదు. మానవజాతికి, యజ్ఞానికి ఉన్న సంబంధం స్పష్టంగా తెలియచేస్తూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ఇలా చెప్తాడు.

**సహాయజ్ఞాః ప్రజా సృష్ట్వా పూరోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వ మేషవో స్త్విష్టకామధుక్ - (భ.గీ- 3-10)**
**దేవన్భావాయ తానేన తేదేవా భావ యంతు వః**
**పరస్పరం భావయంతః శ్రేయః పరమ వాప్స్యథ(భ.గీ-3-11)**

"కల్పారంభంలో ప్రజాపతి బ్రహ్మ ప్రజలను యజ్ఞసహితముగా సృష్టించి వారితో మీరు యజ్ఞంద్వారా పురోభివృద్ధి పొందండి. ఇది మీరు కోరిన కోరికలు ప్రదానము చేయును అని పలికెను. మీరు యజ్ఞం ద్వారా దేవతలను ఉన్నతులను కావింపుడు. ఆ దేవతలు మిమ్ములను ఉన్నతులనుచేయుదురు గాక." "ఈ విధముగా నిస్వార్థ బుద్ధితో ఒకరినొకరు మేలు చేసుకొనుచు మీరు ఉభయులు పరమకల్యాణమును పొందగలరు."

యజ్ఞీయ కర్మ వల్ల మనుష్యులు దేవతలు పరస్పరం సంబంధం ఉంచుకుని, మనిషి దేవతలకు పుష్ఠినిస్తే, దేవతలు మనిషికి పుష్ఠి ఇస్తూ ఉంటారు. దేవతా శక్తులకు మనము ఆధారము ఇవ్వకపోతే అవి ప్రోధి చెందవు. దేవతా శక్తులకు ప్రోధిని ఇవ్వకపోతే

మనం తినే అన్నంలో బలం ఉండదు. అందువల్ల ఎన్ని రకాల ఆహారాలు తిన్నా, ఎన్ని టానిక్కులుతాగినా శరీరానికి బలం రాదు. ప్రాణశక్తి శరీరంలోనికి రాదు. అందువల్ల యజ్ఞీయకర్మలు చేయాలి. ఏ దేశములోని, ఏ నగరములోని ప్రజలు ధర్మాన్ని పాలన చేస్తూ యజ్ఞపురుషుడిని ప్రసన్నం చేసుకుంటారో, అక్కడ గాయత్రి మాత అనుగ్రహం వర్షిస్తుంది. సుఖము, శాంతి లభిస్తాయి.

యజ్ఞప్రక్రియ యొక్క సత్పరిమాణములు బహు వ్యాపకము, విపులము. అశ్వమేధ యజ్ఞ ఉచ్ఛస్థరీయ ప్రయత్నాలు స్థూల సూక్ష్మ స్థాయిలలో జనమానసమును, మనుష్యుల ఆలోచనా విధానాన్ని, వాతావరణాన్ని పరిష్కృతము చేసి ఉజ్వల భవిష్యత్తు వైపు తీసుకుని వెళ్లగలవు.

కోరికలను వదలమనడం లేదు. కానీ మనము కోరే కోరికలు మనకు, ఇతరులకు ఉపయోగపడాలి. యజ్ఞము మనిషి యొక్క అనేక కోరికలను తీర్చడానికి ఉపయోగపడుతుంది. యజ్ఞము మనం ఏ కోరిక కోరుకుంటున్నామో, ఆ కోరిక తీరడానికి కావలసిన వాతావరణమును సూక్ష్మజగత్తులో నిర్మిస్తుంది. పూర్వకాలములో యజ్ఞముల ద్వారా ఫలితాలు తక్షణమే వచ్చేవి. మహాభారతములో ఒక సంఘటన వస్తుంది. ద్రోణాచార్యుడు చేసిన అవమానముతో ద్రోణాచార్యుల వారిని ఓడించగలిగే పిల్లల కొరకు ద్రుపదుడు యజ్ఞం చేస్తాడు. యజ్ఞకుండములోనుంచే 16 ఏళ్ల వయస్సు గల దుష్టద్యుమ్నుడు, ద్రౌపది బయటకి వస్తారు. పుట్టడం, పెరగడం జరగలేదు. పూర్వకాలంలో అగ్నిహోత్రము ద్వారా ఏ విధమైన కోరిక తీరడానికి ఏ విధమైన కర్మకాండ ఉపయోగించుకోవాలో తెలుసు. వశిష్ఠుడు లాంటి వారికి పుత్రకామేష్టి యజ్ఞం ఎలా చేయాలో తెలుసు. మనకి అలాంటి పద్ధతులలో నైపుణ్యం రావాలి. ఈనాడు కోరికలతో చేసే యజ్ఞవిధానాలు మరచిపోయాము. లుప్తమైనటువంటి కామ్యవిధివిధానాలను మనము తిరిగి వెతుక్కోవాలి. కామ్యకర్మలు ఎలా చేసే వారో వాటి సంకేతాలు మాత్రం అక్కడక్కడా దొరుకుతాయి.

ఈ కామ్య యజ్ఞములు ఎలా చేయాలి అనేటటువంటిది ఇక్కడ చెప్పబడడం లేదు. రహస్యాలు వెతికి బయట పెట్టిన వారిని దీనిని ఇప్పుడే మానవజాతికి అందించవద్దు అన్నారు. అందువల్ల సంకేతాలు మాత్రమే ఇవ్వబడుతున్నాయి. జిజ్ఞాసువులకి కొంచెమైన అందించగలిగితే, వారు కాస్తయినా ఆలోచించగలిగితే దీనిని వారు ఉపయోగించుకోగలుగుతారు. తమాషా ఏమిటంటే గురువులు చెప్పమూ అంటూ చెప్పేస్తుంటారు. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. కామ్యవిధానము తెలిసినా మనిషి అంత సులభముగా ఆచరించలేడు. 40 రోజులపాటు ఆ ప్రక్రియను కోరిక తీరేవరకు చేయాలి. ఏ 40 రోజులలో చేయాలి అన్నది జ్యోతిష్య శాస్త్రపరంగా లెక్కించుకోవాలి. అసంభవం కాదు.

రెగ్యులర్‌గా ఏది చేసినా, విపరీత మార్గములో చేసినా సరిగ్గానే వెళతాడు. తూర్పువైపుకి వెళ్లాలి. రెగ్యులర్‌గా పశ్చిమం వైపుకి వెళితే ఖచ్చితంగా తూర్పుకే చేరుకుంటారు. ప్రకృతి అంతా చక్రీయగమనమే. ఇటునుంచి ఒక అడుగులో వస్తే అటునుంచి 360 అడుగులలో వస్తావు. కొన్ని ఉదాహరణలు : 1) అమావాస్య రోజున సర్పలత కొమ్మను, హవనం చేస్తే క్షయ రోగం శాంతిస్తుంది. క్షయరోగం అంటే ఋషుల ఉద్దేశ్యం ఏమిటో మరి? 2) అపామార్గం యొక్క బీజముతో హవనం చేస్తే మూర్ఛవ్యాధి నయమవుతుంది. 3)ఎర్రచందనం, తెల్లచందనం, కర్పూరము, తందులము(?), యవనము(?), లవంగము, కొబ్బరి, నెయ్యి, పటికబెల్లము, మామిడిసమిధలు, గాయత్రి తత్వమునకు ప్రీతి చెందిస్తాయి. గాయత్రి మంత్రసిద్ధి కలగడానికి ఉపయోగిస్తాయి. 4) ప్రణవముతో కలిసినటువంటి గాయత్రి మంత్ర జపము చేసిన తరవాత పాలు, అన్నము, నువ్వులు, దూర్వ, రావి, అశ్వర్థ, ఇలా పాలుకారే చెట్లతో మూడు వేల ఆహుతులు వేస్తే 24 లక్షల గాయత్రి మంత్రము యొక్క సమృద్ధి లభిస్తుంది. 5)పలాస సమిధలతో హవనం చేస్తే ఆయుఃప్రమాణం పెరుగుతుంది. 6)క్షీరవృక్ష సమిధలతో హవనం చేస్తే పుత్రప్రాప్తి కలుగుతుంది. 7)యవములతో రోజూ 100 ఆహుతులు వేస్తే దీర్ఘజీవనము లభ్యం అవుతుంది. యవములు అనగా అవి ఒక రకమైన ధాన్యములు. 8)దూర్వతోనూ, పాలతోనూ, తేనెతోనూ అప్పుడప్పుడు 100 ఆహుతులు వేస్తుంటే అకాల మృత్యువు ఉండదు. 9)రాజ్యప్రాప్తి కొరకు బిల్వఫలములతో హవనం చేయాలి. 10)భక్ష్య, భోజ్య, సంపత్తి, రాజ్యం కొరకు కమలపుష్పములతో హవనం చేయాలి. 11) వ్యాధి నాశనం కొరకు దూర్వాదళములతోనూ, జ్వరందూరం చేయుటకు మామిడి ఆకులతోనూ, అకాల మృత్యువు నుంచి రక్షించబడుటకు మృత్యుంజయ మంత్రముతో హవనము చేయాలి. 12) లక్ష్మీ మందిరములో కానీ, విష్ణుమందిరములో కాని లక్ష్మీ యజ్ఞము చేస్తే ధనం పొందవచ్చు. 13) నెయ్యి కలిపిన బియ్యం, ఖీర్ (పాయసం), అగ్నిలో ఒక లక్ష హవనం చేస్తే రాజుకూడా వశము అవుతాడు. ఉత్తరోత్తర సంపద కూడా పెరుగుతుంది. 14)శాంతి

కోరేవాడు గడ్డితో హవనం చేయాలి. 15) పలాశ పుష్పములతో హవనం చేస్తే పుష్టి లభిస్తుంది. 16) కాక భక్ష్యములతో, కాకి ఈకలతో హవనము వల్ల అన్ని రకముల దోషములు అంతము అవుతాయి. క్షుద్రగ్రహములు, భయాలు, ఆపత్తులు దూరం అవుతాయి.

శాస్త్రములలో ఇలాంటి వర్ణన ఇవ్వబడినది. ఇవన్నీ ఒకచోట చేర్చి, పరిశీలిస్తే వాటిలోని కామన్ పాయింట్స్ మనకి లభిస్తాయి. దానిని బట్టి ప్రయోగాలు చేసుకోవచ్చు. కానీ ఇవన్నీ ఎన్ని రకాలుగా చెప్పినా వ్యక్తిగతముగా మాత్రమే లాభం పొందుతాము.

కానీ సమస్త మానవజాతిని ఆరోగ్యవంతముగా, సమృద్ధివంతముగా, ఆనందముగా జీవింపచేసే యజ్ఞప్రక్రియ ఉన్నప్పుడు మొత్తం మానవజాతికే స్వర్గీయ వాతావరణాన్ని మనము యజ్ఞము ద్వారా ఇవ్వగలిగినప్పుడు, ఒంటరిగా చిన్న చిన్న లాభాలకు ప్రయత్నించకుండా అందరి లాభం కొరకు ప్రయత్నించడం నిజమైన యజ్ఞకర్మ. అశ్వమేధములో ప్రసన్నులైన దేవతలు మనుష్యులపై కళ్యాణమును వర్షిస్తారు. అశ్వమేధం వల్ల సమస్త మానవజాతి కాకుండా రాబోయే తరాలు కూడా ఆనందంగా బతుకుతాయి. కలియుగ ప్రభావాన్ని తల్లకిందులు చేసి మరల స్వర్ణిమ సత్యయుగాన్ని స్థాపించటానికే ఈ యజ్ఞ విధానము బాగా ఉపయోగపడుతుంది.

చాలా యుగాల కిందట పృథు, అంబరీషుడు అనే లోకనాయకులు, వశిష్ఠుడు, పురోధ అనే ఋషులు అద్భుతమైన అశ్వమేధ ప్రయోగాలు చేసి మానవులకి కళ్యాణకరమైన పరిస్థితులను కల్పించారు. ఈనాడు అదే అశ్వమేధ ప్రయోగము యుగాంతాన్ని మార్చడానికి అనేక సద్గురువుల ద్వారా జరపబడుతుంది. ఈ యజ్ఞములో పాలుపంచుకొనుట వల్ల కలిగే లాభాలు జీవితాంతం ఆనందాన్ని, ఉల్లాసాన్ని ఇస్తాయి.



## 11) అశ్వమేధ యజ్ఞము ఒక అద్భుత విజ్ఞానము

అశ్వమేధ యజ్ఞము ఒక శ్రద్ధ మాత్రమే కాక ఒక అద్భుత విజ్ఞానము కూడా. ఒక అద్భుతమైన సైన్స్. భౌతిక శక్తి, ప్రాణశక్తి - ఈ రెండింటి సమన్వయముతో ఆవిర్భవించిన ఒక అద్భుతమైన శక్తికి యజ్ఞాగ్ని అని మన ఋషులు పేరు పెట్టారు. దీనిలోని సైన్సును అర్థం చేసుకొనుటకు 5 పాయింట్స్(విషయాలు) గుర్తుంచుకోవాలి.

**1) యజ్ఞ కుండముల ఆకృతి - వాటిలో తేడాలు**

**2) ఏ ఏ సమిధలు వాడాలి. వాటిని ఏ విధముగ మండించాలి. ముందు ఏ సమిధ వేయాలి, తరువాత ఏ సమిధ వేయాలి. ఏ పరిమాణములో సమిధ వెయ్యాలి అనేది కూడా ముఖ్యమే.**

**3) మంత్రమును శుద్ధముగా ఉచ్చరించాలి.**

**4) యజ్ఞం ఏ సమయములో చేస్తున్నారు - రాత్రా, పగలా లేదా మధ్యాహ్నము చేస్తున్నారా?**

**5) హవనం కొరకు ఏ సామగ్రి ఉపయోగిస్తున్నారు? వాటి గుణాలను జాగ్రత్తగా విశ్లేషణ చెయ్యాలి.**

ఈ 5 విషయాలు కలుపుకుంటే యజ్ఞం యొక్క విజ్ఞానము అవుతుంది. యజ్ఞములో వేడి, వెలుతురు ఉత్పన్నమవుతాయి. యజ్ఞకుండము యొక్క లోతు, ఆకృతి యజ్ఞములో ఉద్భవించిన వేడిని, కాంతిని నియంత్రిస్తాయి. మనము ఎన్నుకున్నటువంటి సమిధలు కూడా వచ్చేటటువంటి వేడిలో మార్పు తీసుకువస్తాయి. మామూలు కర్రపొట్టు భగ్గుమని మండిపోతుంది. వేడి ఏమీ రాదు. అదే చింత దుంగలు వేస్తే చాలా సేపు నిలబడి కాలుతుంది. వేడి ఎక్కువ ఇస్తుంది. అందువల్ల మనము చేస్తున్న యజ్ఞ ప్రయోగ లక్ష్యము గుర్తుంచుకొని తగిన సమిధలను వాడాలి.

వేడి రసాయన చర్యలన్నింటికి ఆధారము మన శరీరములో జరిగే రసాయన చర్యలన్నింటికి కూడా ఒక నిర్దిష్ఠమైన వేడి ముఖ్యము. $98.4^0$ ఎఫ్ లేదా $37^0$ సి అంతకంటే ఎక్కువ టెంపరేచర్ రావడం మొదలు పెడితే జ్వరం అంటాము. అంతకన్న తక్కువ టెంపరేచర్ రావడం మొదలు పెడితే టిక్కెట్టు పుచ్చుకున్నాడు అంటాము.

అందుచేత ఉష్ణోగ్రత చాలా ముఖ్యము. యజ్ఞం చేస్తున్నప్పుడు ఆ యజ్ఞం యొక్క ఉష్ణోగ్రత ఎంత ఉండాలో చూచుకోకుండా చేస్తే అది తప్పవుతుంది.

వేడి వల్ల కొన్ని పదార్థాలు కలిస్తే కొత్త పదార్థము ఏర్పడుతుంది. యజ్ఞకుండము యొక్క వేడి వలన, యజ్ఞములో ఉత్పన్నమయ్యే వెలుతురు వల్ల కూడా యజ్ఞములో వేస్తున్న పదార్థములు రకరకాల పదార్థాలుగా మారతాయి. హవన సామాగ్రిలో రెండు రకాలైన ద్రవ్యాలుంటాయి.

1) వేడి ఎంత ఎక్కువ ఉన్నా ఆ పదార్థములో ప్రభావం చూపించే అంశము నాశనం అవదు.

2) పదార్థముల యొక్క రసాయనక ధర్మాలు అవి భౌతికముగా ఏ స్థితిలో ఉన్నాయో అనే దాని మీద ఆధారపడి ఉంటాయి.

ఐస్ చల్లగా ఉంటుంది. ఆవిరి వేడిగా ఉంటుంది. ఐస్ ఒక చోట ఉంటుంది. ఆవిరి సర్వత్రా వ్యాపిస్తుంది. అందువల్ల పదార్థము యొక్క లక్షణాలు వేడి మీద ఆధారపడి ఉంటాయి. కొన్ని రసాయనిక పదార్థములను ఇంకొక రసాయనిక పదార్థముగా మారుస్తుంటారు. ఒక పదార్థము ఏర్పడాలంటే ఆ పదార్థములోని మూలకములు ఒక ఖచ్చితమైన నిష్పత్తిలో ఉండాలి. నీరు ఏర్పడాలంటే హైడ్రోజన్ రెండు అణువులు, ఆక్సిజన్ అణువు ఒకటి ఉండాలి. ఈ నిష్పత్తి మారితే నీరు ఏర్పడదు. ఘనంగా ఉన్న పదార్థము కంటే సూక్ష్మీకృతమైన పదార్థము తేలికగా రసాయనిక చర్య జరుపుకుంటుంది. కొత్త పదార్థం ఏర్పడాలంటే ఘనస్థితిలా కన్న, ద్రవస్థితి కన్న వాయు స్థితిలో రసాయనిక చర్యలు వేగముగా జరుగుతాయి. పదార్థములు భాష్పీకృతము అయినప్పుడు వాటి మధ్య చర్య జరపడం సులభమవుతుంది. ఘనస్థితిలో ఉన్న పదార్థము కంటే వాయు స్థితిలో ఉన్న పదార్థము చాలా ఎక్కువగా వాయువులో కలువగలదు. వాయువులో కలసిన పదార్థము మన శరీరములోనికి సులభముగా ప్రవేశించగలదు.

హవనము చేసినప్పుడు పదార్థము చాలా సూక్ష్మీకృతము అవుతుంది, వ్యాపకమవుతుంది. ఒక చుక్క నూనె హవనం చేస్తే దాని వాసన చాలా దూరం వెళ్తుంది. దాని ప్రభావం ఎన్నో రెట్లు పెరుగుతుంది. ఎంతో మందికి ఉపయోగపడుతుంది. హవనం చేస్తున్నప్పుడు ఉప్పు ఉన్న పదార్థాలు వేయకూడదు. ఉప్పు అంటే రసాయనిక శాస్త్రంలో సోడియం క్లోరైడ్ అంటారు. హవనంలో ఉప్పు వేసినట్లయితే క్లోరిన్ గాస్ ఉత్పత్తి అయి రోగకీటాణువులను నాశనం చేస్తుంది. కానీ మనుష్యులకు కూడా ప్రమాదము. కనుక ఉప్పు వేసిన పదార్థములను హవనం చెయ్యము. హవనంలో నేతిని ఎక్కువగా వాడతాము. ఇక్కడ రెండు విషయములు గుర్తుంచుకోవాలి.



1) నెయ్యి వేసిన పరిమాణమును బట్టి అగ్ని యొక్క వేడి 3 శ్రేణులలో ఉంటుంది. 120 డిగ్రీలు, 200 డిగ్రీలు, 300 డిగ్రీలు. అందువల్ల నెయ్యి ఎంత వెయ్యాలనేది కూడా చూచుకోవాలి. ఏ ఉద్దేశ్యముతో హవన ద్రవ్యాలు హవనంలో వేస్తున్నామో, దానికి ఎంత వేడి కావాలో అది ముఖ్యం. 120 డిగ్రీలు కావలసిన దానికి 300 డిగ్రీలు ఉంటే మాడి పోతుంది. 300 డిగ్రీలు వేడి కావలసిన దానికి 120 డిగ్రీలుంటే ఫలితం ఉండదు. అందువల్ల ప్రతీదానికి కొలత పెట్టారు. యజ్ఞాగ్నిని నియంత్రణలో ఉంచుకోవాలి.

2) గది యొక్క వాతావరణములో నెగెటివ్ అయాన్స్ ఉంటే రోగనివారణ తక్షణమే జరుగుతుంది. ఆ గదిలో ఉన్నంత వరకూ రోగం బాధించదు. యజ్ఞములో వేసిన నెయ్యి ఆ పని చేస్తుంది. యజ్ఞములో వేసిన పదార్థము సూక్ష్మీకృతము అవుతుంది. సూక్ష్మీకృతము అయినప్పుడు దాని మీద ధనావేశమయినా ఉంటుంది లేదా ఋణావేశమైనా ఉంటుంది. నెయ్యి యొక్క కణాలు ఋణావేశ కణాల చుట్టూ ఒక పొరలాగా ఏర్పడతాయి. అందుచేత వాతావరణములో ఋణావేశకణాలు ఎక్కువ అవుతాయి. ఋణావేశం అంటే స్వీకరించే గుణము. ఋణావేశ కణాలు ఎక్కువగా ఉంటే దైవీ అనుగ్రహము తీసుకోగలుగుతాము. అందువల్ల నెయ్యి వెయ్యాలా? వద్దా? ఎంత వెయ్యాలి? నెయ్యి వృధా చేస్తున్నామా? రకరకాల చాదస్తాలు ఉన్నాయి. ఎందుకు వేస్తున్నామో తెలుస్తే ఇటువంటి ప్రశ్నలు రావు.

యజ్ఞం చేయడం వల్ల వాయవు వేడెక్కి పైకి లేస్తుంది. అది పైకి లేవగానే చుట్టూ పక్కల వాయువు లోపలికి వస్తుంది. అది మరల వేడెక్కుతుంది. గాలిలోని కీటాణువులు(బాక్టీరియా) ఆ వేడి వల్ల చనిపోతాయి. గాలి పరిశుద్ధమవుతుంది. ఇక్కడ ఒక వాయు చక్రం తయారవుతుంది. యజ్ఞంలో నెగటివ్ ఐయాన్స్ తయారు చేస్తున్నారు. దీని వలన శుభ్రమైన వాతావరణము ఏర్పడుతుంది. ఆరోగ్యము మెరుగుపరిచే పరిస్థితులు తయారవుతాయి. కానీ పొగరాకుండా శుభ్రంగా మండే యజ్ఞాగ్ని ఉంచగలగాలి. యజ్ఞములో హవన సామాగ్రి ఎక్కువ వేస్తే లాభం కన్నా నష్టాలు ఎక్కువ.

సూర్య కణాలలో ప్రకాశిని అనే రస్మి కిరణాలు ఉన్నాయి. సముద్రము యొక్క తలము మీద సూర్యుని యొక్క ప్రకాశిని అనే వెలుతురు ఇచ్చే కిరణము వేవ్‌లెంగ్త్ 2960 ఆర్మ్‌స్ట్రాంగ్ యూనిట్స్. సైన్సు చదువుకున్న వారికి తెలుసు అది ఏమి రంగో. సముద్ర తలము నుండి 800 గజాల పైకి వెళితే సూర్యకిరణాల వేవ్‌లెంగ్త్ 10 యూనిట్స్ తగ్గుతుంది. అంటే 2950 అవుతుంది. ఇంకో 800గజాలు పైకి వెళితే 2940 అవుతుంది.

హిమాలయాల మీద ఇది ఎంత ఉంటుందో లెక్కించుకోవచ్చు. అక్కడ తక్కువ వేవ్‌లెంగ్త్ ఉన్న కిరణాలు వస్తాయి. తక్కువ వేవ్‌లెంగ్త్ ఉన్న కిరణాలలో ఎక్కువ శక్తి ఉంటుందని సైన్సు చెప్తున్నది. శక్తికి వేవ్‌లెంగ్త్‌కి ఇన్‌వర్స్ రిలేషన్ ఉన్నది. వేవ్‌లెంగ్త్ పెరుగుతే శక్తి తగ్గుతుంది. సైన్సు తెలిసినా తెలియక పోయినా ఎంత ఎత్తుకి వెళ్తే సూర్యకిరణాల ప్రఖరత అంత ఎక్కువ అవుతుంది.

2960 కంటే తక్కువ తరంగదైర్ఘ్యం ఉన్న సూర్యకిరణాలు రోగ కీటాణువులను నాశనం చేస్తాయి. యజ్ఞం చేయడంలో వేడిని పెంచడం వల్ల వాయువు పైకి వెళితే 800 గజాల కన్న ఎత్తున ఉన్న వాయువు క్రిందకి దిగుతుంది. ఆ వాయువులో రోగకీటాణువులను నాశనం చేసే లక్షణాలు ఉన్నాయి. మనకి తెలిసినా తెలియక పోయినా ఆ వాయువు రోగకీటాణువులను నాశనం చేస్తుంది. అందుకే తెలిసినా, తెలియకపోయినా యజ్ఞవిధి చేయాలి అనేది అందుకే. సముద్రతలము పైన 2,400 అడుగుల ఎత్తున్న ఏ పర్వతము పైనయినా నెగెటివ్ ఐయాన్స్ ఉన్న వాతావరణము సహజముగానే లభిస్తుంది.

మనము శ్వాస పీల్చుకునేటప్పుడు పాజిటివ్ కంటే నెగెటివ్ ఐయాన్సు లోపలకి వెళ్లేటట్లు చూసుకోవాలి. ప్రాణాయామం అంటే అది. నెగెటివ్ ఐయాన్సు లోపలకి వెళ్లాలి. పాజిటివ్ ఐయాన్స్ లోనికి వెళ్లకూడదు. దానిని నియంత్రించడానికే **నీలిరంగు లేదా ఆకుపచ్చ - ఇవి తక్కువ వేవ్‌లెంగ్త్ కిరణాలు. అది మనము ముక్కు దగ్గర పెట్టుకోవడం వల్ల ఖచ్చితంగా అలాంటి రంగుగల శ్వాసే లోనికి వెళ్తుంది. దీని వల్ల జీవితములో ఆరోగ్యకరమైన, శక్తినిచ్చేటటువంటి జీవితాన్ని పెంచేటటువంటి తత్వాలు ఏర్పడుతాయి.**

సూర్యరశ్మిలో 7 రంగులుంటాయి. వయెలెట్, ఇండిగో, బ్లూ, గ్రీన్, ఎల్లో, ఆరెంజ్, రెడ్. సూర్యరశ్మిలోని 7 రంగుల ప్రభావము ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయోగాలు జరిగాయి. టిన్ (రేకు) డబ్బాలు తీసుకుని వాటి లోపల ఏడు రంగులతో పెయింట్ చేసి చాలా ఎక్కువ దోమలున్న చోట పెట్టారు. సూర్యోదయ సమయంలో అన్ని డబ్బాలకు మూత వేసారు. పరిశీలిస్తే నారింజ రంగు డబ్బాలో చాలా తక్కువ దోమలు ప్రవేశించాయి. మిగిలన రంగు డబ్బాలలో ఎక్కువ దోమలు ప్రవేశించాయని నిరూపణ అయ్యింది. అగ్ని రంగు కూడా ఆరెంజే. దీనిని బట్టి అగ్ని ఎలా



ఉపయోగపడుతుందో ఆలోచించుకోవాలి. కానీ దోమల గురించే ప్రస్థావన ఎందుకు? **ఇతరులను రకరకాల మాటలతో గుచ్చుతూ ఉంటాము. మాటలతో బాధించుతూంటాము. ఆ మాటలే దోమలుగా రూపాంతరం చెంది తిరిగి మననే బాధిస్తూంటాయి. అని జ్వాలా కూల్ మహర్షి అంటారు.** అందుకే మౌనముగా ఉండమనేది. యజ్ఞవిద్య అద్భుతమైన భారతీయ ఋషి పరంపర యొక్క సారము. యజ్ఞవిద్యను మించిన భౌతిక విద్యను ఎవరూ కనిపెట్టలేరు. పశ్చిమ వైజ్ఞానికులు రోగ కీటాణువులను నాశనం చేయడానికి రెండు రకాల పదార్థాలను తెలుసుకున్నారు. యాంటీసెప్టిక్, డిసిన్‌ఫెక్టంట్. ఈ డిసిన్‌ఫెక్టంట్స్ వ్యాధి రాకుండా కాపాడుతాయి. ఫినాయిల్ లాంటివి ఈ కోవలోకి వస్తాయి. యాంటిసెప్టిక్స్ మనిషి మీద విషప్రభావం రాకుండా ఆపుతాయి. అమెరికాలో డాక్టర్లు ఇచ్చిన మందుల వలన వచ్చిన రోగాలు నూటికి 55 శాతం ఉన్నాయని అమెరికన్ డాక్టర్లు చెప్తున్నారు. ఎందుకంటే డాక్టర్లకు కూడా ఏది ఎంత పరిమాణములో ఇవ్వాలో తెలియడం లేదు. మందు ఎక్కువ అయిపోతున్నది.

కానీ హవనములో ఇలాంటి ప్రమాదములు జరగవు. అగ్నిలోఎక్కువ ఆహుతులు వేసేసాము. ఎక్కువ వేస్తే లాభం ఎక్కువ ఉంటుంది తప్ప నష్టాలు రావు. ఒకవేళ ఎదైనా విషయుక్తమైన ప్రభావం ఏదైనా ఉంటే హవనంలో వేసే నెయ్యి ఆ విషాన్ని తీసేస్తుంది. యజ్ఞీయ వాతావరణము డిసిన్‌ఫెక్టంట్‌గా పనిచేస్తుంది. ఎక్కడయితే యజ్ఞం చేస్తామో అక్కడి వాయువు గాక నీరు, భూమి కూడా పరిశుద్ధము అవుతాయి. ఇవి పరిశుభ్రము అవడం వల్ల ఏర్పడినటువంటి పర్జన్యం వల్ల అన్నము కూడా శుద్ధి అవుతుంది. ఆ అన్నం తిన్న మనుష్యుల మనస్సులు కూడా శుద్ధి అవుతాయి. యజ్ఞం చేయడం వల్ల మానవ శరీరములోనికి డిసిన్‌ఫెక్టంట్స్, యాంటీసెప్టిక్స్ యజ్ఞధూమము ద్వారా వెళ్తాయి. అందువల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అయినప్పటికీ ఏదైనా రోగం వస్తే ఆ రోగం నుండి తొందరగా బయట పడుటకు దోహదం చేస్తాయి. కుందేళ్ల మీద, ఎలుకల మీద ఈ ప్రభావము నిజమేనని చూడగలిగారు. రోగాన్ని ఇచ్చేటటువంటి కీటాణువుల ద్రవాన్ని తయారు చేసారు. ఈ రోగ కీటాణువులున్న ద్రవము ఆరోగ్యంగా ఉన్న జంతువుకి ఇంజక్షన్ ద్వారా ఇస్తే ఆ జంతువు రోగగ్రస్థము అవుతుంది. ఇంకొక ప్రయోగములో రోగకీటాణువులున్న ద్రవము లోనికి యజ్ఞం నుంచి వచ్చే వాయువుని (యజ్ఞధూమమును) ప్రవేశపెట్టారు. దాన్ని ఆరోగ్యంగా ఉన్న జంతువుకి ఇంతకు ముందు

మాదిరే ఇంజక్షన్ ద్వారా ఇస్తే రోగం రాలేదు. అందువల్ల హవనము నుంచి వచ్చే ధూమము రోగకీటాణువులను నాశనం చేసిందని నిరూపించబడినది. అనేకసార్లు ఈ ప్రయోగం మరల మరల జరపబడింది. అవే ఫలితాలు మరల మరల లభించాయి.

వ్యవసాయములో కూడా యజ్ఞప్రక్రియ లాభదాయకమైనది. మట్టిలో రెండు రకాల కీటాణువులు ఉంటాయి. ఒకటి భూమి యొక్క సారాన్ని పెంచేవి. రెండవది భూమి యొక్క సారాన్ని తగ్గించేవి. శాస్త్రజ్ఞులు తయారు చేసిన ఎరువులు భూమి యొక్క సారాన్ని నాశనం చేసే క్రిములను నాశనం చేస్తుంది. దాని వల్ల భూమి యొక్క సారం పెరిగి పంటలు ఎక్కువగా పండటం జరుగుతుంది. కానీ దీంట్లో ఒక దోషమున్నది. పంట పండిన తరవాత ఈ ఎరువులను భూమి నుంచి తీసి వేయకపోతే సారమును పెంచే కీటాణువులను నాశనం చేస్తుంది. క్రమక్రమంగా భూమి యొక్క సారం నాశనం అయిపోతుంది. ఏ స్థలములో అయితే యజ్ఞము చేస్తామో ఆ స్థలము యొక్క ఊర్వరా శక్తిని (సారమును) పెంచుతుంది. పోషక పదార్థాలను కూడా ఆకర్షించే శక్తి కూడా ఆ భూమికి పెరుగుతుంది. అందువల్ల **యజ్ఞప్రక్రియను వ్యవసాయములో కూడా లాభదాయకంగా ఉపయోగించుకోవచ్చు.** ఏ దేశములో యజ్ఞాగ్ని నిరంతరం ప్రజ్వలిస్తూందో ఆ దేశము యొక్క వాయుమండలములో ఉన్నటువంటి అన్నము, ఔషధులు, వనమూలికలు అన్ని బాగా పని చేస్తాయి. ఇప్పుడూ అవే వనమూలికలున్నాయి. కానీ యజ్ఞాలు లేకపోవడం వల్ల అవి పని చేయడం లేదు. వనమూలికలకు కావలసిన శక్తి లేదు.

ఆకాశ మండలములో వాయువు రెండు పొరలుగా ఉంటుంది. ఒకటి 6 మైళ్ల ఎత్తు వరకూ, ఇంకొకటి 6 మైళ్ల నుంచి 625 మైళ్ల వరకూ. వర్షమునకు కేవలం 6 మైళ్ల ఎత్తు వరకూ ఉన్న వాయు మండలముతో సంబంధమున్నది. వాయువులో మేఘాలు ఏర్పడడానికి కావలసిన పరిస్థితులు 5 ఉన్నాయి.

**1) వాయువులో నీటి బాష్పము వుండుట,**

**2) వేడి**

**3) వాయువు ఎంత వరకూ విస్తరించి ఉన్నది.**

**4) వాయువులో ధూళికణాల సంఖ్య, ఆకృతి, నీటి కణాల నిష్పత్తి,**

**5) పొగ యొక్క కణాలు. పొగ అంటే యజ్ఞం ద్వారా ఆహారం యొక్క కణాలను, ధూళి**



**కణాలను, ప్లస్ పొగ పంపుతున్నాము.**

మేఘములలో నిర్మలమైనటువంటి వాతావరణము తీసుకురావాలంటే యజ్ఞధూమము యొక్క ప్రవేశము చాలా అవసరము. పూర్వకాలములో యజ్ఞములు నిరంతరం ఎక్కడోక్కడ జరుగుతూ ఉండడం వల్ల వాతావరణములో యజ్ఞధూమం ఉండడం వల్ల, కురిసినటువంటి వర్షములో యజ్ఞం ద్వారా ఏర్పడినటువంటి సత్వగుణములు ఎక్కువగా ఉండేవి. ఆ సత్వగుణాలు వర్షము ద్వారా ఆహారంలో ప్రవేశించి మనిషి యొక్క మనస్సుని సాత్వికముగా మార్చేవి. అన్నం యొక్క సూక్ష్మ అంశమే మనస్సుగా మారుతుంది. అందువల్ల పూర్వకాలములో యజ్ఞీయ సంస్కృతిలో జీవిస్తున్న మనుష్యుల యొక్క మనస్సు సాత్విక గుణాలతో నిండి ఉండడంలో ఆశ్చర్యం ఏముంది? ఇలాంటి అద్భుతమైన ఋషుల వారసత్వం యజ్ఞవిద్య అనే రూపములో మనకి అందుబాటులో ఉన్నది.

ప్రదూషణ (పోల్యూషన్) ఎక్కువ అయినప్పుడు ఈ యజ్ఞవిద్యను ఇంటింటికీ అందచేయవలసిన అవసరము ఎంతైనా ఉంది. మనుష్యుల మీద విషాక్తమైన ఆహారము తన ప్రభావాన్ని చూపిస్తుంది. అందువల్ల ప్రతీ చోట అశాంతి ఉన్నది. దెబ్బలాటలు ఉన్నాయి. రోగాలున్నాయి, బాధలున్నాయి. ఇండియాలో పారాసెట్‌మాల్ అనే మందు టన్నులు, టన్నులు వాడతారు. కానీ ఆ మందును అమెరికాలో నిషేధించారు. ప్రతీరోజు ఇంట్లో యజ్ఞం చేసుకుంటే పారాసిట్‌మాల్ అవసరం ఉండదు.

సమాజంలో ఉన్న దెబ్బలాటలు, రోగాలు, బాధలు అన్నింటిని నివారించాలంటే అశ్వమేధ యజ్ఞం చేయాలి. అంటే ముందు ఇంటింటా గాయత్రి యజ్ఞం చేయగలిగేవారి సంఖ్యను పెంచాలి. వాళ్లద్వారా అశ్వమేధ యజ్ఞం సామూహికంగా చేయించగలగాలి. గాయత్రి అంటే మంత్రం మాత్రమే కాదు. హ్రీం, శ్రీం, క్లీం,సమయాన్ని సద్వినియోగము చేసుకొనుట; వనరులను సదుపయోగము చేసుకునుట; వనరులను, సమయాన్ని సృష్టించేటటువంటి శక్తిని సంపాదించడం అనే అద్భుత ప్రక్రియ. ఆ ప్రక్రియనే ఓం (ఆ, ఉ, మ) అంటాము.ప్రొద్దున, సాయంత్రం, ఓంకార సాధన సామూహికంగా చేసుకోవాలి.

ప్రాణము, పదార్ధము యొక్క కలయిక వల్ల తయారయిన యజ్ఞాగ్ని ఒక ధార్మిక కృత్యమనిపిస్తుంది. కానీ దీని ప్రభావం అనంతం.పృథ్వి అంతా ఆవరించి ఉన్నటువంటి విషాన్నంతా కూడా హరించి వేస్తుంది. ఇదంతా హరిద్వార్‌లో ఉన్నటువంటి బ్రహ్మవర్చస్‌శోధ్ సంస్థాన్‌లోని వైజ్ఞానికులు చేసినటువంటి అనేక ప్రయోగాల ఫలితము.

పూర్వం కూడా ఇలాంటి ప్రమాదకరమైన పరిస్థితులు వచ్చినప్పుడు రాజసూయ యజ్ఞాలు, అశ్వమేధ యజ్ఞాలు చేయబడుతూ ఉండేవి. ఈనాడు చేయబడుతున్న అశ్వమేధ యజ్ఞాల పరంపర ప్రాచీన విజ్ఞానము యొక్క నూతన స్వరూపము. అశ్వమేధ యజ్ఞాల పుణ్యకర్మ నిరంతరం జరుగుతూ ఉంటే మెల్లిమెల్లిగా వాతావరణంలో ఉన్నటువంటి రజో, తమో గుణాలు పోతాయి. నిజముగా ఈ ప్రపంచాన్ని స్వర్గముగా మార్చాలనే దీక్ష ఉన్నటువంటి వారు ఈ అశ్వమేధ యజ్ఞ పరంపరలను ఎంతగా కొనసాగించగలరో అనే దాని మీద అధారపడి ఉన్నది.

హిందూత్వానికి అశ్వమేధ యజ్ఞానికి లింక్ పెడుతున్నారు. లేదు లింకు. యజ్ఞము అనేది ఒక సైన్స్ అని చెప్తున్నాము కదా. కానీ మానవజాతి విషం ఎలా ఉన్నది అంటే మంచి పని హిందువులది అయితే చెయ్యము. కానీ ఇవి జరిగితీరాలి. ఇవి జరుగకపోతే మానవజాతి అంతరించిపోతుంది. ఇలాంటి ప్రణాళికలు ఎక్కడ నుండి ఆవిర్భవిస్తున్నాయో, ఏ శక్తితో పనిచేస్తున్నాయో గుర్తించాలి. అలాంటి కార్యక్రమాలలో మనము సహకరించి మానవజాతిలో పుట్టినందుకు మన కర్తవ్యాన్ని నెరవేర్చుకోవాలి. చరిత్రలో ఇలాంటి అశ్వమేధ యజ్ఞ పరంపరలు జరగలేదు. రాముడు, కృష్ణుడు మూడో, నాలుగో చేసారు. దశ అశ్వమేధఘాట్ అని కాశీలో గంగానది ఒడ్డున పది అశ్వమేధాలు చేసారు. ఇప్పుడు ఈ పరంపరలో జరుగుతున్నది 28వ అశ్వమేధయజ్ఞము. ఇలాంటివి 108 జరగాలని గురువుల లక్ష్యము.

ఇది నిజముగా కష్టమైన పని కాదు. కొంచెం ప్రణాళిక వేసుకుంటే తేలికగా చేయవచ్చు. పది 108 కుండాలు పట్టే షామియానాలు తయారు చేసుకోవాలి. ఒక చోట స్థలము లేకపోతే ఒక ఊరిలో 10 చోట్ల వేయవచ్చు. మనిషి తలచుకుంటే చెయ్యలేనిది లేదు. ఇలా 108 కుండీల యజ్ఞాలు చేస్తే సహస్రకుండీ యజ్ఞం అయినట్లే. 12 నెలలలో 12 ఊళ్లలో చేయలేమా? ప్లాన్ వేసుకోవాలి. ప్లాన్‌కి తగ్గట్టు కార్యక్రమాలు వేసుకోవాలి. మొట్టమొదట రోజుకి 3 మాలలు గాయత్రి చేసే కుటుంబాలు కావాలి. 108 కుటుంబాలు అవగానే 108 కుండీల యజ్ఞం చేసుకోగలగాలి.

యజ్ఞప్రక్రియ మన భావాలను ఇతరులలో సులభముగా ప్రవేశపెట్టగలదు. ఈ విజ్ఞానము నేర్చుకోవాలి. యజ్ఞం అయితే చేసేస్తున్నారు కానీ గాయత్రి మంత్ర ఆహుతులు వేస్తే అందరికి సద్బుద్ధి రావడంలేదు. ఏం చేస్తే వస్తుంది? ఆ ప్రబలమైనటువంటి ప్రయత్నమే అశ్వమేధ యజ్ఞము. గురుసత్తా అంతా, గురువులందరూ



కలిసి పని చేస్తున్నారు. అందువల్ల మనం ఎవరి శిష్యులము అనేది ముఖ్యం కాదు. **చేయవలసింది మంచి ఆలోచనలను, సద్బుద్ధిని వాతావరణములో నాటాలి.** ఈ పని అందరూ చేయవచ్చు. హిందువులే నాటాలా, ముస్లిములే నాటాలా? క్రిస్టియన్లు నాటాలా? భగవంతుని మీద నమ్మకము లేని వాడు కూడా సద్బుద్ధిని నాటవచ్చు. ఇది ఒక వైజ్ఞానిక ప్రయోగమే తప్ప ఆధ్యాత్మికతకు, హిందూత్వానికి ఏమీ సంబంధం లేదు. ఎండు మెరపకాయలు నిప్పులో వేస్తే అందరికి దగ్గు వచ్చినట్లే, మంచి ఆలోచనలు నిప్పులో వేస్తే మంచి ఆలోచనలే వస్తాయి. అది ఊహించగలము. ఇది తక్షణము కనిపించక పోవచ్చు. కానీ శాస్త్రీయముగా సంభవమేనని అర్థం కావాలి.

సూక్ష్మకణాలలో వక్రత ఉంటుంది. బూమరాంగ్ అని ఆస్ట్రేలియాలో ఉన్నదంటారు. దానిని ఎవరు విసురుతారో అది తిరిగి వాడి దగ్గరకే వస్తుంది. అలాగే వక్రత గల సూక్ష్మకణాలను ఎవరు ప్రయోగిస్తారో అవి తిరిగి వాడి దగ్గరకే వస్తాయి. అందువల్ల సద్బుద్ధిదయాకమైన ప్రయత్నాలు చేస్తుంటే మిగితా వాళ్లకి వచ్చినా, రాకపోయినా మనకి వస్తుంది. అందుచేత ఖచ్చితంగా సద్బుద్ధి వస్తుంది. ఇతరులకు ఇది చేస్తే తప్ప అది మన వరకూ రాదు. భూమిలో విత్తనాలు నాటితే తప్ప ఆహారం మనవరకు రాదు. వాతావరణములో నువ్వు సద్బుద్ధి నాటితే తప్ప సద్బుద్ధి నీ వరకూ రాదు. ముళ్లచెట్లు నాటితే చుట్టూ ముళ్లచెట్లే ఉంటాయి. మంచి పూల చెట్లు నాటితే చుట్టూ పూలచెట్లే ఉంటాయి. కానీ అనుకున్న పని తక్షణం చేయాలి. **తక్షణం చేయడమనేది అద్భుత ప్రక్రియ. తక్షణము చేసేటటువంటి వారి పనులు తక్షణమే జరుగుతూంటాయి.**

పదార్థములోని కణము వక్రీకరించి ఉంటుంది. వేడి చేస్తే ప్రతి కణము తన వక్రత్వాన్ని కోల్పోయి అది ఇంకో చోటకి వెళ్లడానికి తగిన పరిస్థితులు ఏర్పడతాయి. నీరు ఐస్ రూపములో ఉంటే మోయగలిగినంత దూరం తీసుకుని వెళ్లగలరు. కానీ ఆ ఐస్ భాష్పీకరణతో అన్ని చోట్లకి వెళ్లిపోతుంది. పదార్థాలను సూక్ష్మీకరించడానికి జామఫల్, జాపత్రి, పెద్ద యాలక్కాయలు ఉపయోగపడతాయి. ఈ పదార్థాలు ఆలోచనలకు వాహకముగా పని చేస్తాయి. ఇవన్నీసువాసన ద్రవ్యములు. వీటిని ఆహారంలో వాడుకుంటారు రుచి కొరకు. కానీ వీటిని ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవాలి. వీటిని కొంతమంది తాంబూలములో వాడుతూంటారు. మనము యజ్ఞములో వేసే అనేక పదార్థాలలో ఎసెన్షియల్ ఆయిల్స్ ఉంటాయి. ఈ నూనె పదార్థాలకు విశేషమైన

ఆలోచనలను ప్రపంచానికి అందచేసే శక్తి ఉంటుంది. ఏది ఏ రకమైన ఆలోచనలు తీసుకుని వెళ్తుంది అనేది రీసెర్చ్ వర్క్. యూకలిప్టస్ ఆయిల్ వళ్లు నెప్పులకు వాడతారు. యూకలిప్టస్, వేపాకు కలిపి జలుబుకు వాడతారు. జలుబు అంటే అవరోధము. ప్రాణశక్తికి అవరోధము. వీటిని హవనములో వేస్తే ప్రాణశక్తి పెరుగుతుందేమో. ఇక్కడ సూత్రం ఏమంటే - ఏ పదార్థాన్ని మీరు భౌతిక జగత్తులో వ్యక్తిగత ఉపయోగం కొరకు వాడతారో అదే పదార్థాన్ని హవనం చేస్తే సామూహికమైన ఫలితాలు వస్తాయి. ఒకటి వ్యక్తిగత ఫలితము, రెండవది సామూహిక ఫలితము. అందువలన ఆహారము కూడా యజ్ఞముగా తీసుకునే విధానము సి.వి.వి. ప్రేయర్స్‌గా అంటే సి.వి.వి. ప్రార్ధనగా అభివృద్ధి చేసారు. అది కనిపెట్టిన రోజుల్లో గుజరాత్‌లో భూకంపం వచ్చింది. అక్కడ అనేకమంది భూకంప బాధితులు అనుకునే వారట, మాకు తెలియకుండా కడుపులు నిండేవని.

**యజ్ఞము ఒక సైన్సు - మతాతీతమైనది.** ఈ యజ్ఞము అనే పదము సర్వజనీనమైనది. మతాతీతమైనది. యజ్ఞము అనేది ఒక సైన్సు. అగ్నికి, నీరుకి, వేడికి, చల్లదనానికి ఉన్న సంబంధం. వేడి, చల్లదనం నిష్పత్తి సక్రమంగా ఎక్కడ ఉంటుందో అక్కడ జీవము ఉంటుంది. ఋషుల యొక్క బయోకెమిస్ట్రీ, ఆధ్యాత్మిక విజ్ఞానం ఏమీ చెప్తుంది అంటే నీరు, అగ్ని సమతుల్యముగా ఉంటే జీవముంటుంది. నీరు ఎక్కువ అయినా చచ్చిపోతావు, అగ్ని ఎక్కువయితే మాడిపోతావు. నీరు మాత్రమే ఉండాలి అంటే కుదరదు. అగ్ని మాత్రమే ఉండాలి అంటే కుదరదు. అందుకే చర్చికి వెళ్లినా, కొవ్వొత్తి వెలిగిస్తాము. బాప్టిజమ్ పేరుతో నీటిని ఉపయోగిస్తారు. నమాజ్ చెయ్యడానికి వెళ్లినా మోకాళ్లు, మోచేతులు కడుక్కుంటారు. జలతత్వాన్ని ఉపయోగించుకుంటారు. రకరకాల పేర్లతో అగ్నిని ఉపయోగిస్తారు. ధుని, సాంబ్రాణి పొగ వేయడం. ఈ సాంబ్రాణి పొగ నెగిటివ్ వైబ్రేషన్స్‌ని తీసివేస్తుంది. వెంకయ్య స్వామి చెప్పేవాడు - ఎవరు ఏమి చేసినా చేయకపోయినా **సూర్యోదయ, సూర్యాస్తమయ సమయములో సాంబ్రాణి పొగ ప్రతీ గదిలో పెడితే భూతప్రేత పిశాచములు ఏమీ చెయ్యలేవు. అంత శక్తి ఉన్నది దానికి. వాటిని మంత్రతంత్రాలు ఏమీ చెయ్యలేవు. మీ శారీరక శక్తి ఏమీ చేయలేదు. కానీ సూక్ష్మజగత్తులో ఉన్న ఆ ఎంటిటీస్ (భూతాలు, దయ్యాలు) పొగవాసనకి పోతాయి.**

మన హారతి విజ్ఞానము అదే. దేవాలయాలలో సామూహికముగా మనుష్యులు వస్తూంటారు. సామూహికమైన నెగిటివ్ వైబ్రేషన్స్, కుళ్లు అక్కడ చేరుతుంటాయి. హారతి ఇచ్చే సమయములో అవి చెల్లాచెదురు అవుతాయి. సవ్యమైన మార్గములోనికి మారతాయి.

అగ్ని, జలము, అగ్ని-జలముల సమన్వయం అర్థం చేసుకోవాలి. వాడు ఏ మతానికి చెందిన వాడు అనేది వదిలివేసి ఇది అర్థం చేసుకుందాము. ఆధ్యాత్మికత అంటే పంచ తత్వాలను అర్థం చేసుకొనుటయే. పంచతత్వాలలో అగ్ని, నీరు ముఖ్యమైనవి. మిగిలినవి వీటి వల్ల ఉపయోగపడతాయి. అగ్ని యొక్క వాహనము, అగ్ని యొక్క సంకేతము అజ. అజ అంటే మేక అని అర్థం కూడా ఉంది. దానిని ధారణ చేసినప్పుడు అజమేధ యజ్ఞం అవుతుంది. దానిని అర్థం చేసుకుని జీవించడం మొదలు పెట్టాలి. మన జీవితము ఇతరులకు ఉదాహరణగా ఉండాలి.

## 12) సంచిత - ఆగామి- ప్రారబ్ధ కర్మలు

యజ్ఞ కుండమునకు మూడు మెట్లుంటాయి. వాటిని మేఖలలు అంటారు. అవి సంచిత కర్మ, ఆగామి కర్మ, ప్రారబ్ధ కర్మలకి ప్రతీకలు. సంచిత కర్మ - మొత్తం స్టోర్ అయిన కర్మ - ఆధారము, లేకపోతే మానవ జన్మ రాదు మనకి. ఆగామి కర్మ మధ్యన ఉంటుంది. ప్రారబ్ధ కర్మ పైన ఉంటుంది. దీని వల్ల జీవిస్తాము. ప్రారబ్ధ కర్మ వల్ల ఈ శరీరము వచ్చింది. ప్రారబ్ధ కర్మ వల్ల వచ్చిన ఈ శరీరము ఆగామి కర్మ వైపు తీసుకెళ్తుంది అంటే రాబోయే కర్మ వైపు తీసుకెళ్తుంది. మిమ్మల్ని తోస్తూ ఉంటుంది. కాని తోయబడేది సంచిత కర్మ ఆధారముగా ఉంటుంది. ఉదాహరణ : మీరు ఎమ్‌సెట్ పరీక్ష వ్రాసారు. ఇది సంచిత కర్మ. మీరు ఇంజనీరు అవుతారు. ఇది ఆగామి కర్మ. ప్రారబ్ధ కర్మ - మీరు స్టూడెంట్ అవుతారు. ఆగామి కర్మ మీ ప్రారబ్ధాన్ని నిర్దేశిస్తుంది. నీవు స్టూడెంట్‌ని 10వ తరగతి స్టూడెంట్‌వి. రాబోయేది 10వ తరగతి సర్టిఫికెట్. ప్రారబ్ధ కర్మ స్టూడెంట్‌వి. వస్తుంటాము, చదువుతూంటాము. ప్రారబ్ధ కర్మగా మారుతుంది. ప్రారబ్ధ కర్మ నుంచి సంచిత కర్మలోకి వెళ్లిపోతుంది. ఈ సైకిల్ (చక్రం) చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

మీరు ఏమి చేసినా, ఈ సైకిల్ ఉంటుంది. ఆగామి కర్మ, ప్రారబ్ధకర్మకి బీజము. ఈ రెండింటికి ఆధారము సంచితకర్మ.

" క్లేశ కర్మ విపాకాశయై రపరామృష్టః పురుషవిశేషః ఈశ్వరః "

--- (పతంజలి యోగసూత్రాలు)

క్లేశకర్మ - ప్రారబ్ధకర్మ క్లేశాన్ని కలుగ చేస్తుంది. అందరూ ఆడుకుంటుంటే మనము చదువుకోవాలి. పిల్లలు హాయిగా టి.వి చూస్తుంటే ఇంటి యజమాని ఉద్యోగం చేస్తుండాలి. పిల్లలందరూ ఆడుకుంటూ ఉంటే ఆవిడ వంట చేయాలి. క్లేశమేగా. ప్రారబ్ధకర్మ కష్టాలనిస్తుంది, క్లేశాన్ని ఇస్తుంది. కర్మ అనేటటువంటి పదము ఇక్కడ ఆగామి కర్మ. పిల్లలు సుఖముగా తినాలి అని, జీవించాలని అంటే రాబోయే దాన్ని మనస్సులో ఉంచుకుని చేస్తున్నాడు. అది కర్మ.

విపాక - సంచయం పరిపక్వానికి వస్తుంది. సంవత్సరమైన తరవాత పరీక్షలు వస్తాయి. నెల అయినతరవాత జీతం చేతిలోకి వస్తుంది. వంట అయిన తరవాత దాన్ని తినాలి. తింటున్నప్పుడు ఉడికిందంటాడో, ఉడకలేదంటాడో, రోజూ ఇదే తిండి పెడతావంటాడో - ఏమి విపాకము వస్తుందో దేవుడికి తెలియాలి. ఇది సంచిత కర్మ.

ఈ మూడింటిని దాటి ఉన్నటువంటి శక్తిని ఈశ్వరుని శక్తి అని పతంజలి యోగసూత్రాలు చెప్తున్నాయి.

**యజ్ఞవిధానము - అగ్ని :-**

ప్రతీ వ్యక్తికి మూడు మేఖలాలు ఉంటాయి. సంచిత, ఆగామి, ప్రారబ్ధము. దానిని బట్టి ఆలోచనలు వస్తాయి. సామూహికముగా ఆలోచనలు ఎలా మార్చుకోవాలి అనేది యజ్ఞవిధానము. అగ్ని అంటే ఆలోచనలు. అగ్నిదేవత వల్ల ఈ ప్రపంచానికి రూపము ఉన్నది, దర్శనము ఉన్నది, ప్రకాశం ఉన్నది. అగ్నికి సప్తజిహ్వ అనే పేరు ఉన్నది. అందువల్ల ఏడు ముఖములున్న రూపాన్ని పట్టుకోవాలి. సప్తవర్ణములకు అగ్ని యొక్క 7 నాలుకలకు, మహాయోగేశ్వరి దేవి 7 ముఖములకు గల సంబంధాన్ని దర్శించాలి. దర్శనము అంటే ఫిలాసఫి. ఒక జీవిత విధానము. తిరుపతి దర్శనానికి వెళితే తిరుపతి యొక్క జీవిత విధానం తెలియాలి. అదేదో సుదర్శనం కట్టుకుని, 24 గంటలు లైనులో నుంచుని, అక్కడకి వెళితే నెట్టేసారండి. అది కాదు దర్శనం అంటే. తిరుపతి యొక్క జీవిత దర్శనం. పద్మావతి, వకుళాదేవి, వాటి అంతరార్థాలు ఏమిటి? పుట్టమీద కపిల



గోవు పాలు ఇవ్వడం ఏమిటి? వెంకట రమణ మూర్తికి దెబ్బ తగలడం ఏమిటి? అదీ దర్శనము. దర్శనం అంటే చూడడం కాదు. దర్శనం అంటే ఫిలాసఫి. రూపం వెనకాతల ఉన్న దర్శనం. రాముడు అనగానే బాణం గుర్తుకు వస్తుంది. కృష్ణుడు అనగానే మురళి గుర్తుకువస్తుంది. శివుడు అనగానే త్రిశూలం గుర్తుకు వస్తుంది. యముడు అనగానే పాశం గుర్తుకువస్తుంది. పాశం ఒక అద్భుతమైన దర్శనాన్ని ఇస్తుంది. అగ్ని ముందు రూపము, రూపం తరవాత దర్శనము, దర్శనం తరవాత ప్రకాశం. ప్రకాశం అంటే వెలుగు, ఇతరులకు దారి చూపించడం.

ఋగ్వేదము యొక్క మొదటి సూక్తములో అగ్ని యొక్క అద్భుతమైన పురోహిత రూపం వర్ణిస్తుంది.

**అగ్నిమీళే పురోహితం**

**యజ్ఞస్య దేవ ఋత్విజం**

**హోతారం రత్నధాతమం**

మామూలు దృష్టితో అగ్నిని చూచిన దానిలో ఉన్నటువంటి వెలుతురు, శక్తి, నిరంతరం పైకి వెళ్లే లక్షణము చూస్తాము.

ఈ మూడింటితో విధిపూర్వకముగా చేసిన పనిని యజ్ఞము అంటాము. అగ్నిలో పదార్థము వేసి దానిని ఊర్ధ్వగమనము చేయుటకు వీలుగా మారుస్తాము. సూక్ష్మీకృతము చేస్తాము. సృష్టిలో ఉన్న పదార్థములను పొందటకు మాత్రమే ఈ కర్మకాండ చేస్తే దీనిని ద్రవ్య యజ్ఞము అని పిలుస్తాము. అంటే భౌతికమైన ఉన్నతి. కానీ భౌతికమైన ఉన్నతి కొరకు ప్రయత్నిస్తున్నప్పుడు కర్మతో పాటు, యజ్ఞము యొక్క లక్ష్యము సంకల్పములో స్పష్టముగా చెప్పుకోవాలి. ఉద్దేశ్యరహితమైన పనులకు యజ్ఞములో స్థానం లేదు. అంటే మనము ఏ పని చేసినా ఒక లక్ష్యముండాలి.

**సంకల్పము - అవగాహన కావాలి**

మనము యజ్ఞము చేసేటప్పుడు సంకల్పము చెబుతూ ఉంటాము. కానీ ఆ సంకల్పము అర్థరహితముగా మారింది. సంకల్పములో కలియుగే అని మొదలుపెడతాము. అసలు కలియుగములో ఏ పని చేయవచ్చు? కలిప్రథమ చరణములో ఏ పని చేయవచ్చు? శ్వేతవరాహ కల్పే - కల్పము అంటే ఏమిటో తెలియాలి? శ్వేతవరాహమంటే ఏమిటో తెలియాలి? - వైవస్వత మన్వంతరే- ఎంతమంది మనువులు

ఉన్నారు? వైవస్వత మన్వంతరం గొప్పతనము ఏమిటి? వైవస్వత మనువుకి మనకి ఉన్న సంబంధం తెలియాలి. కృష్ణకావేరి మధ్య నున్నప్పుడు ఏమి చేయాలి? గంగా, యమున మధ్యనున్నప్పుడు ఏమి చేయాలి? ఎంత నిర్వీర్యమైనటువంటి, అర్ధరహితమైనటువంటి జీవిత విధానము. సంకల్పములో ఏ దేవత? సమస్త దేవతా అంటే గొడవ వదిలి పోయింది. తరవాత ఎందుకైనా మంచిదని గోవుని, బ్రాహ్మణుని తీసుకుని వస్తాము. ఇంతకీ వాళ్లు అక్కడ ఉన్నారో లేదో తెలియదు. నోటితో అనేయడమే. ఎంత లక్ష్యహీనమైన సంకల్పము. కానీ అది ఎంత అద్భుతమైన సంకల్పము అంటే కాలాన్ని యుగయుగాలని దాటి వేసేటటువంటి సంకల్పము. ఆఖరికి శుభతిథౌ, శుభయోగే, శుభకరణే - అవి ఏమిటో కూడా తెలియనటువంటి దుస్థితిలో ఉన్నటువంటి యజ్ఞం ఫలితం ఇవ్వలేదంటే, ఎలా ఇస్తుంది?

ఏ కాలములో జరగవలసిన పనులు ఆ కాలములో జరుగుతాయి తప్ప దాన్ని దాటి ఇంకొకటి చేయలేము. రావణాసురుని చంపాలంటే సమయం ఇంకా ఆసన్నం అవలేదు అన్నాడు. విష్ణువు కూడా ఆ సమయానికి కంటే ముందు చంపలేడు రావణాసురుడిని. అప్పుడు నారదుడు లాంటి వాళ్లు ఆ సమయాన్ని ఎలా తొందరగా తీసుకురాగలమో ప్రయత్నం చేసారు. అంటే టైమ్‌ని ముందుకీ వెనుకకి జరపవచ్చు. మనిషికి ఆ సామర్థ్యం ఉన్నది. ఈ మహాయజ్ఞము ద్వారా మహాకుండలినీ ఎలా కదపగలము? మహాప్రాణము అంటే ఏమిటి? కుండలిని అంటే ఏమిటి? దానిని ఎలా కదుపుతాము అనేది సైన్స్. మాస్టారుగారి దగ్గరకి చాలా మంది వచ్చి- మాస్టారూ నా కుండలిని రైజ్ అయ్యింది. నాకు ఏ సందేహంలేదు కానీ, నేను ఇప్పుడు ఏమి చెయ్యాలి? అని అడుగుతూ ఉంటారు. నీ కుండలినీ రైజ్ అయిపోతే నీవు ఎవరిని ఏమీ అడగక్కరలేదు. నేనే నీ దగ్గరకి వస్తా బాబూ అంటారు మాస్టరు. కుండలినీ రైజ్ అయ్యిందనే భ్రమలో ఉన్నాడు. ఈ మహాప్రాణము, మహాయజ్ఞము, కుండలినీ ఏమిటో తెలిస్తే ఆచరణలో పెట్టడానికి వీలవుతుంది. సంపూర్ణమైన విజ్ఞానాన్ని ఇస్తుంది. విజ్ఞానాన్ని పుచ్చుకునే ముందు కొన్ని మాటలకు అర్ధం స్పష్టంగా తెలియాలి. "ఆద్యబ్రాహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేతవరాహ కల్పే" - ఈ.కె.గారు రాసిన భాగవత ప్రకాశం 13, 14 భాగాలలో ఈ వివరాలు దొరుకుతాయి.

అసంగతమైన పనులకు యజ్ఞములో స్థానం లేదు. కలశస్థాపన చేస్తున్నప్పుడు గంగ అంటాము. ఆ నీరు అక్కడ పెట్టుకోవాలి. లేదా షిరిడి సాయి లాగా నీ కాలి రెండు



బొటనవేళ్లలోనుంచి గంగ, యమునలను ప్రవహింపచేయగలగాలి. అప్పుడు గంగను బయట నుంచి తెచ్చుకోనవసరం లేదు, శరీరంలోనుంచే తెచ్చుకోవచ్చు. ఆ స్థితికి వెళ్లాలని యజ్ఞవిధానము చెప్తుంది.

**ప్రాణవిద్య :**

పూర్వకాలంలో శారీరకమైన, సామాజికమైన ఉన్నతి కొరకు రకరకాలయిన యజ్ఞాలు ఉండేవి. భౌతికముగా అగ్ని ఆయుఃప్రమాణాన్ని పెంచి, భౌతిక జీవితాన్ని మార్చడానికి చాలా ఉపయోగపడతాయి. దీనిన మనం అర్థం చేసుకుని ఉపయోగించుకోగలగాలి. భౌతిక జగత్తులో మనం ప్రజ్వలించేటటువంటి అగ్ని ఆయువుని పెంచితే ఆత్మకి సంబంధించిన యజ్ఞములో ప్రాణరూపి అగ్ని అనేక విభూతులను దగ్గరకు తీసుకుని వస్తుంది. అందువల్లనే మన ఋషులు ప్రాణవిద్యను తెలుసుకుని, యజ్ఞం చేయమని తెలిపారు.

**అపానే జుహ్వతి ప్రాణం ప్రాణే2పానం తథాపరే**
**ప్రాణాపానగ తీ రుద్ధ్వా ప్రాణయామ, పరాయణః**
**అపరే నియతా హారః ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి**
**సర్వే2ప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపిత కల్మషాః -- (భ.గీ - 4-29, 30)**

తాత్పర్యము : ఎందరో యోగులు అపాన వాయువులో ప్రాణవాయువును హోమము గావించుచున్నారు. ఇంకెందరో యోగులు ప్రాణవాయువు నందు అపాన వాయువుని ప్రేల్చుచున్నారు. కాగా నియమిత ఆహారము తీసుకొనునట్టి ప్రాణాయామ పరాయణులు ప్రాణ ఆపాన గతిని నిరోధించి ప్రాణములను, ప్రాణములందు ప్రేల్చుచున్నారు. ఈ సాధకులందరూ యజ్ఞం ద్వారా పాపములను నాశనమొనరించు వారలును, యజ్ఞమును ఎరిగిన వారును అగుదురు.

ఈ శ్లోకాలు చదువుకోవాలి. ద్వాపర యుగములో వారందరికి ఈ జ్ఞానముండేది. ఇప్పుడు ప్రాణం అంటే తెలియదు. అపానం అంటే తెలియదు. లోపలికి పీల్చుకునేటటువంటి శ్వాస అపానం. బయటకి వస్తున్నటువంటి శ్వాస ప్రాణము. ఎందువల్లనంటే ఆపాన వాయువు లక్షణము క్రిందవైపుకి వెళ్లడం. శ్వాస పీల్చుకున్నప్పుడు కింద వైపుకి దిగుతుంది. ఈ ప్రాణవిద్యను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

### ప్రాణవిద్య - నాలుగు యుగాలు :-

ప్రాణవిద్య తెలుసుకోవాలంటే మొట్టమొదట నాసిక ద్వారా లోపలికి వెళ్లేటటువంటి వాయువు యొక్క జ్ఞానము, నాసిక ద్వారా బయటకి వచ్చేటటువంటి వాయు యొక్క జ్ఞానము పరిపూర్ణముగా తెలియాలి. మనకి అసలు శ్వాస ఆడుతుందో లేదో కూడా తెలియదు. జలుబు చేస్తే తప్ప. అన్‌కాన్షస్‌గా (ఎరుక లేకుండా) శ్వాస తీసుకుంటూ ఉంటాము. లోపలికి వెళ్లే శ్వాస జ్ఞానము, బయటకి వచ్చే శ్వాస వైరాగ్యము. దీనిని యుగము అన్నారు. దీంట్లో మరల నాలుగు యుగాలు ఉన్నాయి. సత్యయుగము, త్రేతాయుగము, ద్వాపరయుగము, కలియుగము. శ్వాస కూడా నాలుగు స్థితులలో ఉంటుంది. లోపలికి వెళ్లే శ్వాస, లోపలికి వెళ్లి కుంభించబడిన శ్వాస, బయటకు వస్తున్న శ్వాస, బయట కుంభించబడిన శ్వాస. వీటినే పూరకము, అంతఃకుంభకము, రేచకము, బాహ్యకుంభకము అంటారు. ఇవి నాలుగు యుగాలు. ఈ నాలుగు శ్వాసలు గమనములోనే ఉన్నాయి. పట్టుకోవాలి వాటిని. దీనిలో థియరీ ఏమీ లేదు. అంతా ప్రాక్టికల్సే. ఈ నాలుగు శ్వాసలు తెలిసిన వాడు నాలుగు యుగములు, నాలుగు వేదాలు తెలుసుకున్నవాడు అవుతాడు. శ్వాస ఎలా వెళ్తుందో తెలియాలి. ఎక్కడెక్కడికి వెళుతుందో తెలియాలి. నాశిక యొక్క నిర్మాణము ఎలా ఉన్నది. రెండు నాశికల మధ్య సెప్టెమ్, దాని పక్కనున్న ఎముకలు, ఇవన్నీ తెలియాలి. అందుకే పుర్రెలు అవీ పట్టుకుంటూ ఉంటారు మాంత్రికులు. సింబాలిజమ్. ఎక్కువ వోల్టేజి అనగానే ఒక పుర్రె, రెండు ఎముకలు పెడతారు. మన డాక్టర్లు (+) ఎర్ర ప్లస్ పెట్టుకుంటారు. ఇవి యూనివర్సల్ సింబల్స్. అశ్వమేధము చేసినా, చేయకపోయినా ఇది పట్టుకోవాలి. క్లాసుకి 10 నిమిషాలు ముందు వచ్చి శ్వాసను గమనించుకుని తరవాత సామూహికముగా ఓంకారము చేసుకుని, దీని గురించి చదువుకుంటే ఈ మహాయజ్ఞములో ఉన్నటువంటి మహాప్రాణముతో కుండలిని ఆలోడనము ఎలా జరుగుతుందో తెలుస్తుంది. కానీ మనము పక్కవాళ్ల వల్ల డిస్టబ్ అవుతే ఎలా? ఇంకేం నేర్చుకుంటాము. నాశిక ద్వారా లోపలికి వెళ్లే శ్వాస, లోపలికి వెళ్లిన తరవాత అది ఎక్కడెక్కడో తిరిగి బయటకు రావడం మొదలు పెడుతుంది. బయటకు వచ్చేసిన తరవాత అది రివర్స్ గేర్‌లో పడి మరల లోపలికి వెళుతుంది. ఎంత తెలియకుండా (ఎరుక లేకుండా) జీవిస్తున్నామో! **"కలియుగమంటే శ్వాస గురించి ఏ విధమైన అవగాహన లేకపోవడమే."** కలియుగ ప్రథమ చరణములో ఉన్నాము. అంటే



జీవించి ఉన్నామని తెలుస్తుంది. చతుర్థ చరణములో నాలుగు శ్వాసలు అర్థం అవుతాయి. ఈ కలియుగములో ప్రాణవిద్య నేర్చుకోవచ్చు :

ఓ పిచ్చి ప్రశ్న వేస్తుంటారు. ఎప్పుడు అర్థంఅవుతుంది? ఎప్పుడు అర్థం చేసుకుంటే అప్పుడు. భారతదేశంలో అక్షరాలు రాయడం వస్తే అక్షరాస్యులే. అది 30%, 40% ఉన్నది. కానీ ఇప్పుడు పి.హెచ్.డి. కూడా చేయవచ్చు. అలాగే ఈ కలియుగములో అంధకారయుగములో ప్రాణవిద్య నేర్చుకోవచ్చు. ఇప్పుడే నేర్చుకోవచ్చు. లోపలికి, లోపల ఆగేటటువంటి శ్వాస, బయటకి వచ్చినటువంటి శ్వాస, బయట ఆగిపోయిన శ్వాస, మరల లోపలికి వెళ్లే శ్వాస - దీన్ని పట్టుకోమంటున్నారు గురువుగారు.

కుడివైపునుంచి వచ్చే శ్వాస పింగళ నాడి ద్వారా వస్తుంది. ఎడమ వైపు నుంచి ఇడా నాడి ద్వారా వస్తుంది. ఈ ఇడా, పింగళ నాడులు బాహ్యప్రపంచములో చంద్రుడు, సూర్యుడు ద్వారా నియంత్రించబడతాయి. అవి కుడి కన్ను, ఎడమ కన్ను ద్వారా కంట్రోల్ అవుతాయి. ఎడమ వైపునున్న ఎడమ కన్ను, కుడివైపునున్న కుడికన్ను అటుసూర్యుడికి ఇటు చంద్రుడికి ఎలా లింకు ఉన్నదో తెలుసుకునే విద్య నేర్చుకోవాలి. అగ్నితో పింగళనాడికి, సోమతత్వముతో ఇడానాడికి సంబంధం ఉన్నది.

### సోముడు - చంద్రుడు - ఇడా

### అగ్ని - సూర్యుడు - పింగళా

చంద్రుడు, ఇడానాడి ఏ తత్వముతో ఏర్పడతాయో అది సోమతత్వము. సూర్యుడు, పింగళానాడి ఏ తత్వముతో ఏర్పడతాయో అది అగ్ని తత్వము. సూర్యుడు బాహ్య జగత్తులో ఉన్న పింగళానాడి. చంద్రుడు బాహ్య జగత్తులోని ఇడా నాడి. ఈ రెండింటికీ లింక్ అగ్ని. అగ్ని కుడివైపునున్న తత్వము. సోమ ఎడమవైపునున్న తత్వము. సూర్యుడు చంద్రుడు బయట, ఇడా పింగళా లోపలా. పింగళ అగ్ని తత్వము, ఇడా సోమతత్వము. అగ్నితత్వమునకు ప్రతినిధి సూర్యుడు. సోమతత్వానికి ప్రతినిధి చంద్రుడు. దీనిని అవగాహన చేసుకునేందుకే పౌర్ణిమాస్యేష్టి, అమావాస్యేష్టి అనే రెండు రకాల యజ్ఞాలున్నాయి. పౌర్ణిమ నాడు చేసే యజ్ఞము, అమావాస్య నాడు చేసే యజ్ఞము. అశ్వమేధ యజ్ఞము చేయాలనుకునేవాళ్లకి ఈ రెండూ తెలియాలి. సూర్యుడు, చంద్రుడు ఎదురెదురుగా ఉంటే పౌర్ణిమ అంటాము. సూర్యుడు చంద్రుడు కలిసి పోతే అమావాస్య అంటాము. ఇంతకీ మన శరీరములో సూర్య చంద్రులు ఎక్కడ కలుస్తున్నారు? ఎక్కడెక్కడ

చక్రాలు ఉన్నాయో, అక్కడక్కడ సూర్యచంద్రులు కలుస్తున్నారు. చక్రానికి చక్రానికి మధ్య జాగాలో ఎదురెదురు అవుతున్నారు. ఈ కాంబినేషన్ తెలిస్తే తప్ప మిగితా యజ్ఞాలు ఎలా చేయగలవు? అని అంటున్నారు గురువుగారు.

దీనిని తెలుసుకోవడానికే ఓంకారము (అ,ఉ,మ) చేస్తున్నాము. కళ్లు మూసుకుని ఆఆఆ.... ఉచ్చరిస్తే స్వాధిష్ఠాన చక్రము దాటడం లేదు. చేతనత్వం అక్కడే ఉంటుంది. ఉఉఉ...... విశుద్ధి దాటడం లేదు. మ్మ్మ్. . . . . . . . . ఎవరూ చెప్పనవసరం లేదు. అంతా ప్రాక్టికల్. నీ స్వరమే మిమ్మల్ని అక్కడికి తీసుకుని వెళ్తుంది. అక్కడ ఋతువులు ఎలా ఏర్పడతాయో, ఋతువులకి మనిషికి గల సంబంధం పురుష సూక్తంలో చెప్తాడు. అందువల్ల పౌర్ణిమస్యేష్ఠి యజ్ఞం తెలియని వారు మిగితా యజ్ఞాలు ఎలా చేస్తారని గురువుగారు ప్రశ్నిస్తున్నారు. మానవ శరీరములో యజ్ఞమును స్థాపించడానికి, రక్షణ చేయడానికి, అభివర్ధన చేయడానికి ఈ పౌర్ణిమాస్యేష్ఠి చేయడం చాలా అవసరము. ఇక్కడే మొత్తం జ్ఞానముంది. జ్ఞానం కొరకు మానవుడు ఎక్కడికి వెళ్లనవసరము లేదు. అందువల్ల మీ శరీరములో పౌర్ణిమాస్యేష్ఠి, అమావాస్యేష్ఠి యజ్ఞాలు జరుగుతున్నప్పుడు మీరు తిథి, వార, నక్షత్రాలు చూచుకోనక్కరలేదు. అదే చెప్తుంది. ప్రకృతిలో జరుగుతున్నది మీ శరీరములో ప్రతిబింబిస్తుంది. బయట జరిగినది లోపల ప్రతిబింబిస్తే ఏమి లాభం? ఇక్కడ మీరు మీ శరీరములో చేసేది బయట ప్రతిబింబించగలుగుతే జరగబోయేది ఆపగలవు. కానీ తక్షణం చేయాలి. తక్షణం చేయకపోతే జరుగదు.

పౌర్ణిమాస్యేష్ఠి, అమావాస్యేష్ఠి యజ్ఞాల అవగాహన ఏమిటంటే ప్రాణవిద్యలో, శ్వాస మన శరీరములో షట్ చక్రాలలో ఎలా తిరుగుతుందో తెలుసుకొనుటయే.

ఇది లేకుండా మిగితాది చేస్తామంటే కుదరదు. మరి ఎందుకు అశ్వమేధయజ్ఞంలో పాల్గొనమని అంటున్నారు మాస్టారు, ముందు ఇది తెలియాలి కదా! సామూహికముగా చేసే దాంట్లో అన్నీ తెలియాల్సిన పని లేదు. ఇంజనీరుకు తెలిస్తే చాలు ఇల్లు ఎలా కట్టాలో, పని వాడికి తెలియాల్సిన పనిలేదు. పనివాడికి తెలిస్తే ప్రమాదం కూడా. ఇంజనీరుకు సలహా ఇవ్వడం మొదలు పెడతాడు. అందుచేత అశ్వమేధయజ్ఞములో ఇది మీకు తెలియాల్సిన పని లేదు. యజ్ఞం తలపెట్టిన వ్యక్తిత్వానికి తెలిసి ఉంటే చాలు. అందరూ పాల్గొనవచ్చు. మెల్లిమెల్లిగా మేస్త్రీ నుంచి సూపర్‌వైజర్, సూపర్‌వైజర్ నుంచి ఇంకాపైకి ప్రమోషన్ కొరకు ప్రయత్నించాలి. ప్రాక్టీస్ చేసుకుంటూ.

ఈ ప్రాణవిద్యలో వేడి, సీతలత్వాన్ని ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవాలి.



వేడి, సీతలత్వం అంటే చంద్రుడిని, సూర్యుడిని లేకపోతే సోముడిని, అగ్నిని. ఈ జంటలు గుర్తుండాలి. సోముడు-అగ్ని; చంద్రుడు-సూర్యుడు; చల్లదనం-వేడి. ఈ వేడిని, చల్లదనాన్ని బాలెన్స్ చేసుకోవడమే యోగము. సమత్వం యోగ ఉచ్యతే. ఎలా బాలెన్స్ చేసుకోవాలి? శరీరం ఉష్ణోగ్రత 98.4$^0$ ఎఫ్ లేదా 37$^0$సి మైయిన్‌టైన్ అవుతూ ఉంటుంది. హిమాలయాలకి వెళ్లినా, ఎడారి ప్రదేశాలకి వెళ్లినా శరీరతాపం అలాగే ఉంటుంది. మనం పీల్చుకునేటువంటి శ్వాస మన శరీరంలోని ఉష్ణాన్ని ఎలా అంత ఖచ్చితంగా నియంత్రిస్తుంది అనేది ఒక అద్భుతమైన విద్య - ప్రాణాగ్ని విద్య.

పౌర్ణిమాస్యేష్ఠి యజ్ఞాలు, అమావాస్యేష్ఠి యజ్ఞాలు అంటే - మన శరీరములో ఇడ, పింగళ నాడులు ఎదురెదురు ఎప్పుడవుతాయి, ఎప్పుడు కలుస్తాయి? ఈ కలవడం, ఎదురెదురు అవడం ఎప్పుడు అర్థం అవుతుందో శరీరములో ఉండేటటువంటి అనేక ప్రాణశక్తులపై నియంత్రణ వస్తుంది.

ఇదే ఇంకా జాగ్రత్తగా వ్యక్తిగతంగా సాధనా దృష్టిలోనికి వెళ్లినప్పుడు, మీ యొక్క జాతక చక్రములో సూర్యుడు, చంద్రుడు ఎక్కడ ఉన్నారు, ఎప్పుడెప్పుడు ఎదురుగా ఉంటారు, ఎప్పుడు కలుస్తారు. దీన్ని మీరు ఉపయోగించుకోగలిగితే జాతకచక్రం అద్భుతంగా పనిచేస్తుంది. కానీ అంత లోతైన జీవితం జీవించాలంటే తిథి, వార, నక్షత్రాలు తెలియాలి. తిథి అంటే అర్థము సూర్యుడికి చంద్రుడికి మధ్యనున్న కోణము. పౌర్ణమి అంటే 180 డిగ్రీలు - ఎదురెదురు. అమావాస్య అంటే 0 డిగ్రీలు. ఒకేరాశిలో చంద్రుడు, సూర్యుడు ఉంటారు. సూర్యుడికి, చంద్రుడికి మధ్యనున్నటువంటి కోణములు 14 తిథులు. అందువల్ల ప్రతీరోజు తిథి చెప్పుకుంటాము. కానీ తిథి ప్రాముఖ్యత వ్యక్తి, వ్యక్తికి మారుతుంది. సూర్యుని యొక్క, చంద్రుని యొక్క కోణాలు మారవు. కానీ ద్వాదశినాడు పుట్టిన వాడికి రిలెటివ్‌గా సూర్యుడి, చంద్రుడి తిథి మారిపోతుంది. ఇదంతా అమావాస్యేష్ఠి, పౌర్ణిమాస్యేష్ఠి యజ్ఞాల యొక్క ప్రాణవిద్య తెలిసినటువంటి మానవజాతి ఆవిర్భవించినప్పుడు ఉపయోగపడే విద్య. ఆ జాతి ఎప్పుడు ఆవిర్భవిస్తుంది? మీరే ఆవిర్భవింపచేయాలి. దీనికి ఎక్కిరాల కృష్ణమాచార్యులు గారు వ్రాసిన "స్పిరిట్యువల్ ఆస్ట్రాలజీ", జ్వాలాకూల్ మహర్షి రాసిన "ఈసోటరిక్ ఆస్ట్రాలజీ" ఉపయోగపడతాయి.

అమావాస్యేష్ఠి, పౌర్ణిమాస్యేష్ఠి ఎలా జరుగుతాయో చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. రేచక, కుంభక, పూరక, కుంభక, రేచక . . . . ఇక్కడ కుంభకాలు ఒక చోట, పౌర్ణిమాస్యేష్ఠి అయితే, ఇంకోచోట అమావాస్య అవుతుంది. ఏది అమావాస్య

అవుతుంది, ఏది పౌర్ణమి అవుతుంది అనేది సాధకుని మనోప్రవృత్తి మీద ఆధారపడి ఉంటుంది. అంతర్యాగం చేస్తున్నప్పుడు ఒకలాగా ఉంటుంది. బాహిర్యాగం చేస్తున్నప్పుడు ఒకలాగా ఉంటుంది. ఇదంతా లలితా సహస్రనామాలలో రకరకాలుగా చెప్పబడింది.

''అంతర్ముఖసమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా'' - లలితా సహస్రనామ పారాయణలే ఇంత అద్భుతమైన విద్యను అక్షరం పొల్లుపోకుండా రక్షించాయి. ఈ పారాయణలే లేకుంటే ఈ విద్యను ఎలా కనిపెట్టడం సాధ్యమయ్యేది? రకరకాల స్తోత్రాలు ఉన్నాయి. ఒక అక్షరం పొల్లుపోకుండా కాపాడేటటువంటి మేధాశక్తి ఋషులది. ఈ కలియుగంలో మనలాంటి వాళ్ల చేత నాశనం అవకుండా రక్షించబడ్డాయి. ఇప్పుడు దీనిని వైజ్ఞానికముగా తీసుకురావాలి.

**పశుబంధ యజ్ఞాలు :**

పౌర్ణిమాస్యేష్ఠి యజ్ఞాల తరవాత చెప్పబోయే యజ్ఞాలకు పశుబంధ యజ్ఞాలని పేరు పెట్టారు. పశుబంధ యజ్ఞాలే కొంపముంచాయి. మేకను ఆహుతి చేయాలా? అశ్వాన్ని ఆహుతి చేయాలా? ఆవుని నరకాలా? ఎవరిని చంపాలి అనే గందరగోళం అంతా ఈ ప్రాణవిద్య తెలియనటువంటి వారు, యజ్ఞము గురించి అవగాహన లేకుండా వ్రాయడం వలన జరిగింది. పశుప్రవృత్తులపై నియంత్రణ కొరకు పశుబంధ యజ్ఞాలు చేయాలి. పశుప్రవృత్తుల మీద అంకుశం లేకపోతే ధర్మం పేరిట టెర్రరిజం ఇలాగే ఉంటుంది. మనిషి యొక్క పాశవిక ప్రవృత్తులపై అంకుశం లేనప్పుడు ధర్మం పేరిట మారణకాండ ఈనాడు జరుగుతున్నట్టుగానే ఉంటుంది. అది చాలా గొప్ప అనే భ్రమలో ప్రతీ ధర్మ అనుయాయులంతా ఇలాగే జీవిస్తూ తమ ఆత్మాహుతి దళములో ప్రాణాలను ఇచ్చేస్తుంటాడు. ఎవరిచ్చినా దండగే. అహింసా మార్గమే ఉండాలి. హింసాత్మకమైన ప్రవృత్తిలో అహింసను ఎలా ప్రోధి చేయగలవు? ఏ మతములోనైనా హింసకు తావులేదు. కానీ హింసకు తావు ఎలా వచ్చింది? పశుప్రవృత్తులపై బంధం పడలేదు.

ఈ పశుబంధ యజ్ఞాలన్నీ మనలోని ఆసురీ ప్రవృత్తులను కట్టడి చేయడానికి వచ్చేటటువంటి చిహ్నాత్మకమైన పద్ధతులు. తండ్రి కారు కొని కొడుకుకి కారు తాళం చెవులుఇస్తాడు. కారు తాళం చెవులు ఇస్తే, కారు ఇచ్చినట్లేగా. తాళం చెవులు ఇస్తే కారు ఏది అన్నాడనుకోండి. అంటే వాడికి కారు అంటే ఏమిటో తెలియదనే అర్థం వస్తుంది. అలాగే పశుబంధ యజ్ఞాలలో ఏ పశువును వధ చేస్తున్నామో తెలియక పోతే, ఇలాంటి గందరగోళములే అవుతాయి. సంకేతాత్మకమైనటువంటి విధివిధానాలను సవ్యముగా అర్థం చేసుకోవాలి.

మన పంచజ్ఞానేంద్రియములు, మనస్సు, ఇవి పశుప్రవృత్తులే. పశుప్రవృత్తులు అంటే కట్టడి చేయకపోతే అదుపు తప్పుతాయి అని అర్థము. పశు అంటే పాశముతో కట్టేది అని అర్థము.

పంచజ్ఞానేంద్రియాలను, మనస్సును ఎప్పటి వరకు కట్టడి చేయవో, అప్పటి వరకూ ఊర్ధ్వ రేతస్సు అవడం గానీ, అమృతత్వాన్ని గానీ మనిషి పొందలేడు.

ఆ పశువులను కట్టడి చేసేటువంటి యజ్ఞాలు పశుబంధ యజ్ఞాలుగా ప్రసిద్ధికెక్కాయి. వీటిలో అజమేధము, నరమేధము, గోమేధము, సర్వమేధములనే రకరకాల యజ్ఞాలున్నాయి. ఈ పశుబంధ యజ్ఞాలు పూర్తి చేసుకున్నాక అగ్ని+సోమ =అగ్నిస్సోమ యజ్ఞానికి తయారవుతాడు. ఈ అగ్నిస్సోమ యజ్ఞం సూర్యచంద్రనాడులపై పరిపూర్ణమైనటువంటి అధిపత్యాన్ని కలుగచేస్తుంది. బయట నుండి ఇంద్రియాలపైకి వచ్చే పశుప్రవృత్తులను ఆపాము. కానీ లోపల ఉన్న పశుప్రవృత్తులను ఆపడానికి కావలసినటువంటి యజ్ఞవిధానమే అగ్నిస్సోమ యజ్ఞము. భారతీయులమైన మనము మన సంస్కృతిని పునః జీవింపచేయుటకు వ్యక్తులకు కనీసము ఈ యజ్ఞాల పేర్లయినా తెలిసి ఉండాలి.

ఆంతరికముగా చేసే యజ్ఞము అగ్నిస్సోమ యజ్ఞం. ప్రాణఅపానాలను కలిపి చేసేటటువంటి యజ్ఞము. దీనికే భగవద్గీత 4వ ఆధ్యాయములో హింట్ ఉన్నది.

**అపానే జుహ్వతి ప్రాణం ప్రాణే2పానం తథాపరే**

**ప్రాణాపానగ తీరుద్ధ్వా ప్రాణాయామ పరాయణాః**

ఒకడు ప్రాణములో అపానాన్ని ఆహుతి వేస్తాడు. ఇంకొకడు అపానమును ప్రాణములో ఆహుతి వేస్తాడు. దీనికే ఓంకార సాధన చేయిస్తున్నది. చెయ్యమనేది. శ్వాస లోపలికి వెళ్లింది. క్రిందకు వెళ్లే శ్వాసను అపానము అంటాము. మీ శరీరములో ఉన్న డయాఫ్రమ్ క్రిందకి వెళుతుంది. ఆ...ఆ...ఆ.. . . . .ఉ..ఉ..ఉ.. . . . .మ్..మ్.. . . . . . అంటుంటే మన ఊపిరితిత్తులు సంకుచతము అవుతాయి. శ్వాస వదిలినప్పుడు డయాఫ్రమ్ పైకి వెళ్తుంది. ఈ కదలిక మనకు తెలియకుండానే అగ్నిస్సోమ యజ్ఞాన్ని చేయిస్తుంది. చెప్పలేదు అది అది అని. కానీ జరిగేది అగ్నిస్సోమ యజ్ఞమే.

“ప్రాణాన్ని, అపానాన్ని సమానము చేయగలుగుతే శ్వాస ఆగిపోతుంది. చిరంజీవులయి పోతారు. ఆ...ఆ...ఆ.. . . . .ఉ..ఉ..ఉ.. . . . .మ్..మ్.. . . . . అంటుంటే ఆటోమాటిగ్గా చిరంజీవులు అయిపోతారు. అందువల్లనే మీ కోరికలు అన్నీ తీరిపోతాయి.

ఈ ప్రాణాయామములో ఎప్పుడయితే సంతులన వస్తుందో ప్రాణము ఇడ-పింగళలో కాకుండా సుషుమ్నలో సంచరించడం మొదలు పెడ్తుంది. సుషుమ్నలో ప్రాణసంచారం జరుగుతే తెలుస్తుంది. తెలియలేదంటే జరగలేదని అర్ధము. సుషుమ్న అంటే అందముగా ఉన్నదని అర్ధము. ఎవరి యొక్క సుషుమ్న సంచాలితమవుతుందో వారిలో ఆకర్షణ శక్తి ఆటోమేటిగ్గా పెరుగుతుంది. ముఖ్యముగా అధినేతలు - వేవ్ వస్తుంది. ఏ పూర్వజన్మ సుకృతం వల్లనో వారిలో సుషుమ్న నాడి ఆడుతున్నంతవరకూ వారికి అందరూ ఫాన్సే. ఏదో కారణము వల్ల, ఆహంకారం వల్లనో వారి సుషుమ్న సంచారం ఆగిపోతుంది. వాడు ఇంక హీరోలాగా ఉండలేడు. ఒకొక్కసారి 60 ఏళ్ల తరవాత సుషుమ్న నాడి ఆడడం మొదలు పెట్టవచ్చు. పెద్ద హీరో అయిపోతాడు. సూపర్‌హిట్ మీద సూపర్ హిట్ ఎవరి గురించి చెప్పబడుతుంది? అతడు యోగసాధకుడే. క్లిక్ అయ్యింది. ఆంధ్రాలో ఉన్న వారికి ఆరాధ్య దైవముగా మారిపోయాడు. సుషుమ్న సంచారమే అది. కానీ ఎక్కడో దెబ్బ కొట్టింది.  సాధారణముగా ఓకసారి సుషుమ్నలోకి వెళ్లిన తరవాత క్రిందపడడం ఉండదు. ఏదో మనకి తెలియనిది మూడవది ప్రవేశించింది. ఏమి జరిగిందో మరి . సుషుమ్న ఎవరిలోనైనా ఆడుతుంటే వారి వాక్కులు ఉత్సాహాన్ని కలిగిస్తాయి. ఆ వాక్కు ఉన్నంతవరకూ వేడి ఉంటుంది. అతని సన్నిధిలో అంతా మరచిపోతారు. ఈ సుషుమ్న నాడిలో ప్రాణసంచారం అయినటువంటి వారు మాత్రమే సోమయాగం, వాజపేయ యజ్ఞం చేయగలరు.

- - - - - - - - - - - - - - - - -





# 13) యజ్ఞమంటే శ్వాస విజ్ఞానమే

యజ్ఞమంటే శ్వాస విజ్ఞానమే. శ్వాస నాలుగు రకాలుగా ఉంటుంది. పూరక, అంతఃకుంభక, రేచక, బాహ్యకుంభక. శ్వాస విజ్ఞానాన్నే

**సహయజ్ఞా ప్రజాఃసృష్ట్వా పురోవాచః ప్రజాపతిః**

**అనేనప్రశవిష్యధ్వమేషవో2స్త్విష్టకామధుక్ -- భ.గీ 3-10**

మన కోరికలన్నీ శ్వాస విజ్ఞానము ద్వారా తీర్చుకోవచ్చు. పౌర్ణిమాస్యేష్టి యజ్ఞము, దర్శియైష్టి యజ్ఞం ద్వారా శరీరములో ఉన్నటువంటి అగ్ని సోమాత్మకమైనటువంటి సూర్యచంద్రాక్తమైనటువంటి, ఇడ పింగళాత్మక మైనటువంటి యజ్ఞవిద్యను ముందు తెలుసుకోవాలి. దీని తరవాత 6 పశుబంధ యజ్ఞములు తెలుసుకోవాలి. తరవాత అగ్నిస్థోమయజ్ఞము చేయగలము. అగ్నిస్తోమ యజ్ఞమన్నా, అగ్ని+సోమాత్మకమైన యజ్ఞమన్న వాతావరణములో ఉన్న వేడిని చల్లదనాన్ని కలిపి శరీరమును 37డిగ్రీస్ సెంటీగ్రేడ్ (లేక 98.4 డిగ్రీలు ఫారిన్‌హీట్‌గా) ఉంచడమన్నా, ప్రాణఅపానాల యజ్ఞాత్మకమైన సమత్వం అన్నా ఒక్కటే.

ఇడా,పింగళలు ప్రవహించేటటువంటి శక్తి ఎప్పుడైతే సుషుమ్నలో ప్రవహించడం మొదలు పెడుతుందో, అప్పుడే సోమయాగం మరియు వాజ్‌పేయ యజ్ఞం చేయగలము. అంతకు ముందు చేయలేము. మనము చేసే సంక్షిప్త గాయత్రి హవన విధి, ఆ వాజ్‌పేయ యజ్ఞము యొక్క సూక్ష్మీకృత రూపమే.  అందువల్ల సంక్షిప్తగాయత్రి హవన విధి చేసే ముందు పౌర్ణిమాస్యేష్టి, అమావాస్యేష్టి యజ్ఞములు, 6 రకాలైన పశుబంధ యజ్ఞములు, అగ్నిస్థోమయజ్ఞం పూర్తిచేసి, శరీరములో ప్రాణవాయువును సుషుమ్న నాడి ద్వారా పంపించాలి. సుషుమ్న మార్గములో ప్రాణసంచారం జరిగినప్పుడు అద్భుతమైన ఫలితాలు వస్తాయి. వాజ్‌పేయ యజ్ఞములో ప్రాణములను సుషుమ్న ద్వారా ఊర్ధ్వగామి చేయాలి. సుషుమ్న మార్గములో 3 రకాలైన ఓజస్, తేజస్, వర్చస్ అనే సూక్ష్మీకృత స్వరూపాలు వస్తాయి. స్థూలద్రవ్యాత్మకమైనటువంటి ఓజస్ (భూర్) ప్రాణాత్మకమైనది, శక్త్యాత్మకమైనది తేజస్(భువః), ప్రజ్ఞాత్మకమైనది వర్చస్ (స్వః).

గురుదేవులు స్థాపించినటువంటి అనేకానేక సంస్థలలో ఈ ఓజస్,తేజస్, వర్చస్

లేనటువంటి వ్యక్తుల సముదాయము, ఆ అద్భుతమైన సంస్థలను ఎలా నవ్వుల పాలు చేస్తున్నారయో అవగాహన చేసుకోవాలి. అందుచేత ప్రాణములను సుషుమ్న మార్గము ద్వారా ఊర్ధ్వగమనము చేసినప్పుడు దానితో పాటు శరీరములోని బలము, ఓజస్ పెంచేటటువంటి వీర్యమును, ప్రాణముల యొక్క వేడి ద్వారా సోమరూపమైనటువంటి దానిని అదృశ్యము చేసి దానిని పైకి తీసుకుని వెళ్లడము. దానిని శరీరములో ఉన్నటువంటి ద్యుస్థానము అంటే మూర్ధ్వ స్థానమునకు తీసుకుని వెళ్లి, ఆ స్థానములో ఉన్నటువంటి దేవతలకు, ఇంద్రియాలకు సోమపానం చేయించుట, వాటిని బలవర్ధకము చేయడమే వాజ్‌పేయ యజ్ఞము. మొదట చెప్పినటువంటి యజ్ఞ విధానాలు చెయ్యకుండా మనము వాజ్‌పేయ యజ్ఞం చేస్తే ఏమీ ఫలితం ఉండదు. మరి ఇవన్నీ చేయకుండా వాజ్‌పేయ యజ్ఞాలు (సంక్షిప్త గాయత్రి హవన విధి) చేసుకొమ్మని, తరవాత అశ్వమేధ యజ్ఞం చేసుకొమ్మని ఎందుకు చెప్తున్నారంటే - ఇంజనీరుకు తెలిస్తే చాలు ప్లాను ఏమిటో, కూలీ వాళ్లకు తెలియనవసరం లేదు. మనము కూలీ వాళ్లము కంటే ఎక్కువ స్థానంలో లేము అన్నది అర్థం కావాలి. దేవసంస్కృతి అనే వ్యవస్థను ప్రపంచములోని అన్ని ధర్మాలు గంగలో దింపాయి. క్రిష్టియన్స్ కావచ్చు, ముస్లీములు కావచ్చు, జైనులు కావచ్చు, ఆఖరికి మనమైనా కావచ్చు. మనము మాట్లాడుకుంటున్నాము తప్ప అసలు ఏమి జరుగుతుందో తెలియని స్థితిలో ఉన్నాము. సంక్షిప్త గాయత్రి హవన విధి నిర్వహిస్తున్నప్పుడు కనీసం ఇది బ్యాక్‌గ్రౌండ్ అని చెప్పే స్థితిలో లేని జ్ఞానము. ఎంత అజ్ఞానంలో జీవిస్తున్నామో తెలిస్తే తప్ప అశ్వమేధ యజ్ఞ స్థాయికి రాలేము. మరి ఎందుకు అశ్వమేధ యజ్ఞములో పాలుపంచుకోగలుగుతున్నాము అంటే ఓ అద్భుతమైన వ్యక్తిత్వముతో కలిసాము కనక.

వాజము అంటే బలము, ఓజస్సు; పేయము అంటే పానీయము. బలాన్ని, ఓజస్సుని మన మెదడుకు తాగించగలమా? ఆ మూర్ధనా స్థితికి శక్తిని ఎలా ఇవ్వగలము? ఆ శక్తిని శరీరములో ఎలా సంచారము చేయించగలము అనేటటువంటి విద్య ప్రఖర ప్రజ్ఞా అగ్న్యాత్మకమైనది. సజల శ్రద్ధ సోమాత్మకమైనది. ఈ అగ్నిస్తోమ యజ్ఞము జరుగుతున్నప్పుడు గరుత్మంతుడు తన తల్లి యొక్క బానిసత్వాన్ని పోగొట్టటానికి అమృతత్వాన్ని తీసుకు రాగలిగాడు. వాజపేయ యజ్ఞము అంటే అది. వినతకద్రువల కథ మన శరీరములో చూడగలగాలి, చేసుకోవాలి. మన శరీరములో ఈ కథలు జరుగుతూ ఉంటాయి. పురాణాలు అంటే కథలు కావు. శరీరములో జరిగే సంఘటనలు. ఆధ్యాత్మిక



జగత్తులో ఈ సంఘటనలు ఒకదాని తరవాత ఒకటి కనిపిస్తూంటాయి. వాజ్‌పేయ యజ్ఞము ఒకసారి చేస్తే సరిపోదు. 100సార్లు చేయాలి. 100సార్లు వాజ్‌పేయ యజ్ఞము చేసినచో 'శతక్రతు' అనే బిరుదు లభిస్తుంది. శతక్రతు అనే బిరుదు లభించిన వారు ఇంద్రత్వాన్ని పొందుతారు. ఆ ఇంద్రపదవి పొందినటువంటి వ్యక్తి ఆధీనములోకి దేవతా శక్తులన్నీ వస్తాయి. వాజ్‌పేయ యజ్ఞములో అతను ఇంద్రియాలకు సోమరస పానము ద్వారా తృప్తి కలిగించాడు. కనుక ఆ శక్తులన్నీ అతని ఆధీనంలోకి వస్తాయి.

ఇలా 100సార్లు చేసిన వాజపేయ యజ్ఞములు రాజసూయ యజ్ఞములుగా పరిణితి చెందుతాయి. ఆ రాజసూయ యజ్ఞములో అగ్రపూజనందుకొన్న వ్యక్తి శ్రీకృష్ణుడు. ఆ అగ్రపూజ అందడానికి ముందు శిశుపాల వధ చాలా అవసరం. ఈ విధముగా రాజసూయ యజ్ఞమును సాధించినటువంటి వ్యక్తి తన శరీరంలో ఉన్నటువంటి దేవతా స్వరూపమైన ఇంద్రియాలను పూర్తిగా లొంగదీసుకున్న వ్యక్తి, తన శరీరము అనే రాష్ట్రము మీద ఆత్మరాజ్య స్థాపన చేసినటువంటి వ్యక్తి, విశ్వసమృద్ధి కొరకు అశ్వమేధ యజ్ఞము చేయగలుగుతాడు.

ఆధ్యాత్మికత యొక్క ప్రాణవిద్యా స్వరూపమైన యజ్ఞాలన్నీ ఆలంకారికమైనవే. అంటే సింబాలిక్ (చిహ్నము) మాత్రమే. ప్రతీ సింబల్‌కు ఒక అర్థం ఉంటుంది. పుస్తకంలో రాయబడిన అక్షరాలన్నీ చిహ్నాలే. ఆ సంకేతాలు అర్థం అయితే ఆ లిపి అర్థం అవుతుంది. ఆ లిపి అర్థం కాకపోతే అది ఎంత గొప్పపుస్తకమైనా మనకి అర్థం కాదు. అలాగే యజ్ఞప్రక్రియ అంతా శ్వాస విజ్ఞానమే, ప్రాణవిద్యే. ప్రాణము అంటే శ్వాస కాదు. కానీ మన శరీరంలో ప్రాణం ఉన్నదానికి నిదర్శనము. శ్వాస ప్రాణానికి సంకేతము, ప్రాణము యొక్క లిపి. శ్వాస కాదు ముఖ్యము, ప్రాణము ముఖ్యము. లిపి హిందీలో ఉన్నదా, ఇంగ్లీషులో ఉన్నదా అన్నది ముఖ్యం కాదు, భావనలు ముఖ్యం. అది అర్థం కావాలి. యజ్ఞపరంపర ఏమిటో, ప్రాణవిద్య ఏమిటో మనకి ఏమి తెలుసు? కానీ సంకేతాన్ని పట్టుకోవడం వల్ల కొంత అవగాహన వస్తుంది. యజ్ఞమనే ప్రక్రియ పుట్టుకతో ప్రారంభం అవుతుంది. చావుతో ముగుస్తుంది. పుట్టడానికి ముందు నుంచి కూడా యజ్ఞముతో మొదలు పెట్టి (పుంసవన సంస్కారం) అంత్యేష్టి అనే యజ్ఞముతో సంవత్సరం, సంవత్సరం చేసేటటువంటి శ్రాద్ధకర్మలు అన్నీ కూడా అగ్నివిద్యతో, ప్రాణవిద్యతో జోడించబడ్డాయి. కానీ సంస్కారాలు చేసేస్తాము, షోడశకర్మలు జరిపిస్తామని ప్రాణవిద్య తెలియని వారు అందరూ కలిసి ప్రాణవిద్యను సంబంధించిన సంస్కారాలు కేవలం అతి నీచమైన

కర్మకాండగా మార్చారు. చివరకు ఆ నీచమైన కర్మకాండ వల్ల మనుష్యులకు దాని మీద నమ్మకం పోవడమే కాక, మనకు కూడా దాని మీద నమ్మకం పోయే స్థితికి వచ్చాము. దానికి కారణం లిపి తెలియకపోవడమే. లిపి శరీరంలో ఉన్నది. ''శరీరమాద్యం ఖలుధర్మసాధనం'' అనేటటువంటి మాటను నోటితో అనకుండా అసలు శరీరములో ఆ యజ్ఞప్రక్రియ ఎలా జరుగుతుందో తెలుసుకోమని చెప్తూ దాన్ని అంతర్యాగం అని చెప్పారు గురువుగారు. అందుచేత ఆధ్యాత్మిక ప్రాణవిద్యకి ఈ యజ్ఞములు అలంకారికమైనటువంటి రూపములో ఉన్నాయి. చెప్పింది అర్థం చేసుకుని దానిని తక్షణమే ఆచరణలో పెట్టగలిగితే అద్భుతమైన వ్యక్తులుగా మారతారు.

ఏ కర్మకాండ వెనుక ఆధ్యాత్మిక ఉన్నతికి ప్రేరణ ఉండదో, దాని వల్ల ఏమి లాభము? **గాయత్రి మంత్రం చేస్తూ, మమ్మల్ని సన్మార్గం వైపు ప్రేరేపించు అని అడుగుతూ, కలిసి జీవించలేని వారు, మేము గాయత్రి చేస్తున్నాము అంటే ఏమనాలి?** గురువుగారు ఏమంటారు? నేను చెప్పిన మంత్రం వీళ్లకు అసలు అర్థం అయ్యిందా అని బాధపడుతూంటారు. శరీరాన్ని వదిలి వేస్తారు. కానీ ఖచ్చితంగా వదలరు గురువులు. రకరకాలైన ప్రయోగాలు చేస్తూ ఉంటారు. ఇలా చెప్తే వింటారా? అలా చెప్తే వింటారా? అందుచేత ఆధ్యాత్మిక ఉన్నతికి ప్రేరణ ఉంటే ఆచరణలోకి రావాలి. ప్రతీరోజు జపం చేస్తున్నాను, ప్రతీరోజు ఆసనాలు వేస్తున్నాను, ప్రతీరోజు ప్రాణాయామం చేస్తున్నాను కానీ పక్కవారికంటే రోగాలు ఎక్కువ ఉన్నాయి. పక్కవాడికంటే నీకు మనశ్శాంతి లేదు. కనీసం పక్కవాడికి జీవించడంలో ఒక తృప్తి ఉంది. ఇక్కడ తృప్తి లేదు. అంటే ప్రేరణ లేదు, ఆచరణ లేదు. జపం ప్రేరణ ఇవ్వాలి, కానీ ఇవ్వడంలేదు. ఎందుకు? నటన అయ్యింది. యజ్ఞం ప్రేరణ ఇవ్వడం లేదు. నటన అయ్యింది. భగవంతుని ముందు కూర్చుని, భగవంతుని మీద మనస్సు లగ్నమవడం లేదు. నటనే అయ్యింది. **కర్మకాండ నుంచి వచ్చే ప్రేరణ, ఆచరణగా మారుతుందా లేదా చూసుకోవాలి.** ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉంటే ఎలా? ఎదగలేకపోతున్నారు. ఒకొక్క మెట్టూ జారుతున్నారు. అవగాహన లేదు. ఏమి చేయాలో తెలియదు.

**మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే,**

**యతాతమపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్వతః - (భ.గీ 7-3)**

www.missionrk.com **అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము**

తాత్పర్యము : వేలాది మనుష్యులలో ఎవడో ఒకడు మాత్రమే నన్ను చేరుటకు ప్రయత్నింతును. అలా ప్రయత్నించు యోగులలో కూడా ఎవడో ఒకడు నన్ను ఆశ్రయించి మత్పారాయణుడై ఆత్మదృష్టిలో యదార్థమగు నా రూపము తెలుసుకొనుచున్నాడు.

శ్రీకృష్ణుడి మాట ఎలా అసత్యం అవుతుంది? వెయ్యి మంది ఉంటే వారిలో ఒకడు ప్రయత్నం చేస్తాడు. ఇప్పుడున్న విద్యా విధానములో సైన్సు ఇన్ని లక్షల మందికి చెప్తుంటే ఒక సైంటిస్టు రావడం లేదు. మరి విద్యా ప్రణాళిక ఆపలేదు కదా. ఎంత నిర్వీర్యమైన, నిష్ప్రాణమైన జీవితం జీవిస్తూ పురుగుల కన్నా హీనంగా జీవిస్తూ, ఇతరులకన్నా గొప్ప వాళ్లమని భావించడం ప్రమాదకరం. మరుజన్మలో పాములు, కప్పలు అవుతారు. సాయి చరిత్ర చదవమనేది అందుకు.

ఇప్పుడు ప్రశ్న ఏమంటే నీవు ఎంత తొందరగా మారగలవు? నీవు ఎప్పుడు ఓపిక తెచ్చుకోగలవు? ప్రాణవంతుడు కావాలంటే చెప్పింది విని ఆచరిస్తే ప్రాణవంతులు అవుతారు తప్ప, మీరు అనుకున్నట్టు జీవించడానికి సంస్థలు అక్కరలేదు, గురువులు అక్కరలేదు. మనము ఆస్తికులము అనే ముసుగులో ఉన్న నాస్తికులము.

యజ్ఞముల పరంపర ఆధ్యాత్మిక ఉన్నతికి అద్భుతమైన మెట్లు. అమావాస్య, పౌర్ణమా యజ్ఞం, పశుబంధ యజ్ఞములు, అగ్నిష్ఠోమ యజ్ఞములు, వాజ్‌పేయ యజ్ఞాల శతక్రతువు, రాజసూయ యజ్ఞము, అప్పుడు అశ్వమేధములు. కాలాంతరములో ఈ ప్రాణవిద్య యజ్ఞము నుంచి మాయము అయ్యింది. అందువల్ల యజ్ఞముల వల్ల వచ్చే ఉన్నతిక్రమము మాయంఅయ్యింది. జ్ఞానవిహీనమైన కర్మకాండ వ్యర్థము. డాక్టర్ యొక్క కొడుకు చిన్నపిల్లవాడు తండ్రిలాగే స్టెతస్కోప్ వేసుకుని పేషెంట్లని చూస్తూంటాడు. కర్మకాండ అదే కానీ జ్ఞానం లేదు, జ్ఞానం యొక్క స్వాధ్యాయం లేదు. యజ్ఞముల కర్మకాండల వెనకాతల ఉన్న ప్రాణవిద్య గురించి ఆలోచన రావడం మొదలు పెడితే యజ్ఞాల స్వరూపం మారిపోతుంది.

యజ్ఞములో కనిపించే కర్మకాండ ఆ యజ్ఞము చేస్తున్న వ్యక్తి యొక్క మానసిక స్థితిని తెలుపుతాయి. ఇందులో ప్రయోగము చేయబడే అనేక శబ్దములు, కర్మకాండ అనేక గూఢరహస్యాలను దాచి ఉంచుకుంటాయి. ఈ కర్మకాండలలో కొన్ని ఆధారభూతమైన (బేసిక్) కర్మకాండలు ఉంటాయి. ఇంగ్లీషు భాషలోని 26 అక్షరములను ఇంగ్లీషు వ్యాకరణము తెలిసిన వ్యక్తి, ఫిజిక్స్ చెప్పినా, కెమిస్ట్రీ చెప్పినా, ఏ సబ్జక్ట్ చెప్పినా దేనికైనా ఉపయోగించుకోవచ్చు. అదేవిధముగా ప్రతీ యజ్ఞానికి కొన్ని ఆధారభూతమైన

కర్మకాండలు ఉన్నాయి. మన శరీరంలో నాలుగు రకాల అగ్నులు ఉన్నాయి. దక్షిణాగ్ని, గార్హ్యప్రత్యాగ్ని, ఆవరణీయాగ్ని, ఉత్తరాగ్ని అని అంటారు వాటిని. అగ్నివిద్య అన్నా, ప్రాణవిద్య అన్నా, పింగళానాడి అన్నా, సూర్యుడు అన్నా ఒక్కటే. శ్వాసకి దానికి సంబంధం పెట్టుకోవాలి. ఏ శ్వాస ఉత్తరాగ్ని, ఏ శ్వాస దక్షిణాగ్ని, ఏ శ్వాస ఆవరణీయాగ్ని, ఏ శ్వాస గ్రార్హ్యప్రత్యాగ్ని. దీనికి శ్వాసకి సంబంధం తెలుసుకుని అగ్ని ప్రజ్వలనం చేస్తున్నప్పుడు ఆ ఆగ్నికి ఆ పేరు పెట్టుకుంటే బాగుంటుంది. అగ్నివిద్య అంటే శ్వాస విద్యే. శ్వాసకి ప్రాణానికి సంబంధం ఉంది కానీ రెండూ ఒక్కటీ కాదు. శ్వాస మన శరీరములో ప్రాణమున్నది అనేదానికి నిదర్శనం మాత్రమే. శరీరములో ఉన్న ప్రాణమును ఉపయోగించుకోవాలంటే అగ్ని మాత్రమే ఉపయోగపడుతుంది. అగ్ని అంటే ఆలోచనలే. అవి ఆగ్నేయ దిశ నుంచి వస్తాయి. ఈ భావ పరంపర ఒకసారి చదివినా, ఒకసారి విన్నా ఏమీ అర్థం కావు. వినగా వినగా అర్థం కావచ్చు. కానీ పుస్తకాలు ఎప్పుడు వచ్చాయో, అప్పుడు వినికిడి తగ్గిపోయింది. టేప్‌రికార్డర్ వచ్చాక వినికిడి ఇంకా తగ్గిపోయింది. రికార్డ్ చేసి పెట్టుకుంటారు. ప్రాణవిద్యలో మరల మరల వినడం, చదవడం చాలా ముఖ్యము. అభ్యాసమన్నా, ప్రయత్నించడంఅన్నా రిపిటీషన్ మాత్రమే. దక్షిణాగ్ని, గార్హ్యప్రత్యాగ్ని, అవరణీయాగ్ని, ఉత్తరాగ్ని.  రేచక, పూరక, అంతఃకుంభక, బాహ్యకుంభకములలో ప్రాణవిద్యకు సంబంధించిన సూచన అర్థం చేసుకోగలగాలి.

ఆహుతి, ఆజ్యము - ఆహుతి అగ్నిని ప్రజ్వలింపచేస్తుంది. అందుచేత అగ్నిలో ఆజ్యం ఆహుతి చేస్తుంటే మనలో ప్రాణశక్తి ప్రజ్వలనం చెందకపోతే అది కర్మకాండ మాత్రమే అయ్యింది. అవగాహన కాలేదు. అవగాహన కావడం లేదని వదిలి వేస్తే అది ఎప్పటికీ రాదు. ప్రయత్నిస్తూనే ఉండాలి. యజ్ఞం ఎక్కడ జరిగినా కూడా ఒక స్థంభం ఉంటుంది. దానిని యూపము అనేవారు. దీక్ష తీసుకున్న వారు ఆ యూపానికి కట్టి వేయబడి పశుబంధ యజ్ఞాలు మొదలు పెట్టేవారు. పశుబంధ యజ్ఞాలకు ముందు పౌర్ణిమా యజ్ఞాలు చేసి ఉన్నాడు. అంటే మన శరీరములో ప్రాణశక్తి ఇడాపింగళలలో ఎదురెదురుగా ఎప్పుడెప్పుడు ఉంటాయో, ఎప్పుడు ప్రాణశక్తి కలిసిపోతుందో తెలియాలి. ఈ కర్మకాండలన్నీ మనిషి యొక్క ఆధ్యాత్మిక ఉన్నతికి ఉపయోగపడతాయి. భార్య లేకుండా యజ్ఞము చేయకూడదు అనే దానిలో ఉద్దేశ్యం ఏమంటే శ్రద్ధ లేకుండా యజ్ఞం చేయకూడదు. అతని శ్రద్ధే అతని భార్య. అందుచేత మనువు యొక్క భార్యకు శ్రద్ధ అని పేరు ఇవ్వబడింది. శ్రద్ద లేకుండా యజ్ఞం చేయకూడదనే సూత్రం చెబితే ఎంత వరకూ



వెళ్లిపోయారంటే రాముడు బంగారు సీత లేకుండా యజ్ఞం చేయలేకపోయాడు అనేటటువంటి అజ్ఞానకరమైన చిత్రీకరణ జరిగిపోయింది.

యజ్ఞం చేస్తున్న వాడు ఏ ఉద్దేశ్యముతో చేస్తున్నాడో ఆ యూపస్థంభం చెప్పేది. యజమాని భార్యను యూప స్థంభంకు కట్టడంలో ఆంతర్యం ఏమంటే, నీ శ్రద్ధ, నీ లక్ష్యం వైపు ఉండాలి. యజ్ఞకర్మకాండ పూర్తిగా శ్రద్ధతో లక్ష్యం వైపు సంబంధించి ఉండాలి. మామూలు వ్యక్తులకు చెప్పేది ఏమంటే నీ శ్రద్ధ లక్ష్యంతో కలిపి ఉంచుకో. ఏ పని చేస్తున్నా నీ మనస్సుని లక్ష్యం వైపు నుంచి పోనివ్వకు. **సాధకుడికి ఏమి చెప్తారంటే నీ ఇడ, పింగళా శ్వాసలు మేరు దండంపై తిరగాలి. దానికి కట్టివేసుకో. మేరుదండం నుంచి పక్కకి వెళ్లకు**. ఒకే ఒక సందేశముతో అనేకానేక రహస్యాలను చెప్పగలిగే అద్భుతమైన విద్య దేవసంస్కృతి. దేవాలయములో ధ్వజస్థంభానికి మనలో ఉన్న వెన్నుపూసకి;ప్రకృతిలో ఉన్న సూర్యచంద్రులకు మనలో ఉన్న శ్వాసకి సంబంధం తెలుసుకోవడానికి; శరీరంలోని చేతనత్వాన్ని బ్రహ్మాండములోని చేతనత్వాన్ని ఎలా ఏకీకరణ చేయగలము అనేదాన్ని తెలుసుకొనడమే ఈ కర్మకాండ యొక్క ఉద్దేశ్యము.

సుషుమ్న నాడి క్రిందన మూడున్నర చుట్టలు చుట్టుకున్నటువంటి కుండలిని శక్తి యొక్క ఉపయోగమే యజమాని యొక్క భార్యను యూపస్థంభానికి కట్టివేయుట. మన శరీరములో ఒక వ్యవస్థ ఉన్నది. అది మేరుదండం చుట్టూ చుట్టుకుని ఉన్నది. గురుముఖతా నేర్చుకోవాలి. ఎందుకంటే వేరుగా చెప్పేస్తే దురుపయోగం అయ్యే ప్రమాదం ఉన్నది. మెయిన్ స్విచ్ నొక్కితే ప్రమాదం. మన టెలిఫోన్ దురుపయోగం కాకుండా తాళం వేసినట్లే కుండలినీ శక్తికి తాళం వేయబడి ఉన్నది. మొత్తం యజ్ఞప్రక్రియలో దేవాత్మకమైనటువంటి కర్మకాండలు కొన్ని కీలితం చేసారు ఋషులు. నీ అంతట నీకు బోధ పడదు. దాన్ని ఆచరించి, దాన్ని విప్పి చూపించే గురువు ఎక్కడైనా లభిస్తే ఆయన మాత్రమే సవ్యముగా చెప్పగలడు. అలాంటి గురువు దొరకడం దుర్లభం. కానీ మనకి ఆ విధమైన ఆసక్తి ఉంటే రాబోయే 200 సంవత్సరాల వరకూ సశరీరంగా వచ్చి ఈ రహస్యాలు చెప్తాను అనేటటువంటి ఆశ్వాసన ఇచ్చినటువంటి ఆదద్భుతమైన గురువు శ్రీరామశర్మఆచార్య.

**పురుష సూక్తము :**

పురుషసూక్తములో యజ్ఞవిధానం అంటే ఒక జీవిత విధానం అంటాడు. నీ శ్వాసే నీ యజ్ఞం. నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలే యజ్ఞము. దాని యొక్క సైంటిఫిక్ యాస్పెక్ట్ ఈ యజ్ఞాలు. డాక్టర్లలో ఎన్నో రకాలుగా స్పెషలైజ్ చేసినవాళ్లుంటారు. వీళ్లందరూ చేసేదేమంటే నీ శరీరములో నీ శ్వాస ఉండేటట్లు చేయడమే. దానితో పాటు నీ శ్వాస సుఖముగా ఉండేటట్లు చేయడం. రోగం అంటే బాధ పడుతూ శ్వాస పీల్చుకుంటావు. బాధ పడకుండా శ్వాస పీల్చుకుంటూ సుఖముగా జీవించు. అదే యజ్ఞమంటే. అందువల్ల డాక్టర్లందరూ ఋషులే. ఎంత భ్రాంతిలో ఉన్నారో. మా శాస్త్రీయ పరిభాషలో ఋషి అనే మాట లేదు అని అనచ్చు డాక్టర్లు. లేదంటే సైన్సుని మార్చగలమా? దాని పరిబాషను మార్చలేము. టెర్మినాలజీ యొక్క అవగాహన మార్చాలి.

**నమో భగవతే వాసుదేవాయ అంటే సూర్యుడే, ఓం నమో నారాయణాయ అంటే నీరే.** ఆ రూపంలో ఎందుకు పెట్టారనేది సైన్సుకి అర్థం అయితే దానిని మార్చరు. మార్చలేరు. ఇ=ఎమ్.సి$^2$ అనేది అణుశక్తి సూత్రం.అటామిక్ ఎనర్జీ ఫార్ములా అది. దానిని మార్చగలరా? మారిస్తే ఫార్ములా ఉండదు. ఈ మాట వాడితే హిందువులు అని అనుకుంటారాండి అవే మాటలు వినబడుతూ ఉంటాయి. సైన్సు చెబుతుంటే హిందువేమిటి? జీవిత విధానం గురించి చెబుతున్నప్పుడు హిందూ లైఫ్, ముస్లీం లైఫ్, క్రిస్టియన్ లైఫ్ - ఇన్ని రకాలు ఎక్కడ ఉంటాయి. ఇది అవగాహన చేసుకోవాలి. ఏ గురువయినా ఇదే చెప్తాడు.

- - - - - - - - - - - - - - - - -



## 14) "మేధా" అంటే చేతనత్వములో మార్పు

ప్రకృతి యొక్క అవగాహన, చేతనత్వము యొక్క అవగాహన యజ్ఞ విధానము అన్నది మనకు గుర్తుండాలి. కుక్క కుక్కగానే ప్రవర్తిస్తుంది. ఆవు ఆవుగానే ప్రవర్తిస్తుంది. ఏదైనా ఒక వృక్షం తీసుకుంటే అది ఆ వృక్షంలాగానే ఉంటుంది. కానీ మనిషి యొక్క చేతనత్వ విజ్ఞానం ఏమంటే జంతువులకన్నా హీనమైన స్థితిలోకి దిగజారగలడు, దేవతలకి కూడా మార్గదర్శనము చేసే చేతనత్వములో కూడా ఉండగలడు. చేతనత్వము యొక్క అన్ని అవధులను స్పృశించగలడు. స్పృశిస్తూ దానికి అతీతముగా ఉండగలడు. దీనిని "మేధా" అని పిలిచారు.

మేధా అంటే చేతనత్వములోని మార్పు. కానీ చేతనత్వములోని మార్పు వచ్చిందంటేనే అర్థము మిగితా చేతనత్వ స్థితులు లేవు అని. తండ్రిగా మాట్లాడుతున్నప్పుడు కొడుకువి కావు. కొడుకువి అయినప్పుడు అన్నవి కాదు. అన్న అయినప్పుడు స్నేహితుడివి కావు. ఇన్ని మేధలు ఉన్నాయి. మనలో మేధా అన్నది నిరంతరం జరుగుతు ఉంటుంది. తండ్రిగా మేధ, తల్లిగా మేధా, అన్నగానో, శత్రువుగానో, మిత్రుడు గానో ఇన్ని మేధా యజ్ఞాలలో రెండు మేధా యజ్ఞాలకి ఉపనిషత్తులలో ప్రాముఖ్యతనిచ్చారు. 1)గోమేధము, 2) అశ్వమేధము.

సృష్ఠి ఆరంభములో దేవతలకి ఆవు శరీరము, అశ్వము యొక్క శరీరము చూపించాడట సృష్ఠికర్త. మాకు నచ్చలేదన్నాయిట. మానవ శరీరము చూపిస్తే దూరిపోయాయట తక్షణము. తైత్తరీయ ఉపనిషత్తులో వస్తుంది ఈ కథ. గో అనేటువంటిది వాక్కును ఉపయోగించుకునే చేతనత్వము. సూర్యకిరణాలని 'గో' అంటారు.

**'సూర్యకిరణాల ఉపస్థితి జలముతో కలిసినప్పుడు వాక్కు ఏర్పడుతుంది అన్నది ఒక విజ్ఞానము".**

సూర్యకిరణాలు నీటితో కలిసినప్పుడు వాక్కు ఏర్పడుతుంది. కేంద్రీకృతమైన సూర్యకిరణాలు అగ్ని. దూది ఎండాకాలములో ఎండలో పెడితే వేడెక్కుతుంది కానీ మండదు. కానీ ఆ ఎండాకాలములోనే ఒక భూతఅద్దాన్ని ఉపయోగించి ఆ సూర్యకిరణాలను ఏకత్రించి ఆ దూది మీద పడేటట్లు చేస్తే అగ్ని తయారయి ఆ దూది మండి పోతుంది. సూర్యకిరణాలలోని అగ్ని ఏకత్రితము అవుతుంటే జరుగుతుంది,

సహకరించుకుంటే జరుగుతుంది. (సంగతీకరణ). అందువల్ల దీనిని అగ్నివిద్య అన్నారు. మంత్రవిద్య అన్నారు. అగ్ని అనే మాటను వాక్కుకి కూడా ఉపయోగించుకుంటాము. వాక్కునే అగ్నిగా ఉపయోగించుకుంటారు.

**ఆసనము - వాక్‌శక్తి**

మనకు ఎంత శక్తి ఉందంటే, మన వాక్కుకి ఎంత శక్తి ఉంది అని. కానీ ఈ వాక్‌శక్తి నీవు కూర్చున్న కుర్చీ మీద (ఆసనం) కూడా ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వాడి మాటలు ఎవరూ వినరు. కానీ మిలటరీ జనరల్. అక్కడ వాడి మాటకి తిరుగులేదు. వాడికి ఆ శక్తి ఆసనం వల్ల, కూర్చున్న కుర్చీ వల్ల వచ్చింది. అలా రకరకాల ఆసనాలు ఉన్నాయి. ఇవన్నీ మేధాయజ్ఞాలే. ఆసనాలు చేతనత్వాన్ని మారుస్తాయి. కానీ ఆసనాలను వ్యాయామముగా మార్చుకునే దుస్థితికి వచ్చాము.

ఆసనంలో కూర్చోవాలి అంటేనే సంగతీకరణ చేయాలి. మినిస్టర్ అయితే ఆ మంత్రిత్వ శాఖను సంగతీకరణ చేసుకోవాలి. దేనికి యజమాని అయితే దానిని సంగతీకరణము చేసుకోవాలి. ఈ సంగతీకరణము చేసుకునేటటువంటి ప్రక్రియను ఆసనము అని మరచిపోయారు. ఆసనాలు వేసేస్తూంటాము. కానీ ఆసనాల వల్ల ప్రకృతిలో జరిగే ప్రాణశక్తి సంగతీకరణ అర్థం కాకపోవడం వల్ల నవ్యముగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఆసనాల వల్ల భౌతిక లాభాలు ఎలాగూ వస్తాయి. దాని కొరకైనా చేసుకోవచ్చు. ఋషులు కేవలము రోగ నివారణ కొరకు ఆసనాలను ప్రకటీకరించలేదు.

ఆసనాలు యోగవిద్యలోని 3వస్థాయి. యమనియమాల తరవాత ఆసనాలు. యమనియమాలు ఆసనాలు, మానసిక స్థితి గురించి చెప్తున్నాయని, భౌతికమైనవి కావు అవి అని గుర్తించాలి. ఆసనము వల్ల మేధ మారాలి. ఎలా మారుతుంది అని చేస్తున్నప్పుడు ఆసనము యోగవిద్య అవుతుంది. లేకపోతే వ్యాయామం అవుతుంది.

అసలు మానవజన్మ ఎందుకు వచ్చిందో తెలియదు. తండ్రిగా బ్రతకగలరు, తల్లిగా బ్రతకగలరు, రాజనీతిజ్ఞుడుగా బ్రతకగలరు, ఒక సూపర్ పవర్ ప్రెసిడెంట్‌గా బ్రతకగలరు. కానీ ఏ మేధలో ఉన్నా కూడా అసలు మానవ శరీరధారిగా ఎందుకు వున్నావు అనేటటువంటి మేధ లేదు. ఈ మేధా యజ్ఞాలన్నీ మిమ్మల్ని అటువైపు తీసుకువెళ్తాయి. తీసుకెళ్లక పోతే అవి కర్మకాండ మాత్రమే. నువ్వు ఎంత గొప్పగా ఆర్గనైజ్ చేసినా, ఈనాడు సమాజములోని 800 కోట్ల మంది చేత గాయత్రి మంత్రం చేయించినా, అవగాహన లేకపోతే అంటే మేధ లేకపోతే అది యజ్ఞప్రక్రియ కాజాలదు. నటన మాత్రమే అవుతుంది. కానీ అది అవసరమే. ఎందుకు అవసరము? జీవితము అన్నది ఒక ప్రాక్టికల్ విధానము తప్ప థియరీ చెప్పేది కాదు. జీవించడం అంటే జీవించాలి. ఇక్కడ థియరీ చెప్పేది ఏమీ లేదు.

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఒకడు కార్ డ్రైవర్ అవ్వాలి. నీ మేధ ఎలా మారాలి. కార్‌ని నడపడం, డ్రైవింగ్ చేయడం అవగాహనకి రావాలి. ఎన్ని పుస్తకాలు చదివితే వస్తుంది. పుస్తకాలు చదివితే రాదు. పుస్తకాలు చదివితే నేర్చుకోవాలి అనే తపన పెరగవచ్చు. అధ్యయనం మిమ్మల్ని ఆ స్థితికి తీసుకుని వెళ్లదు. కానీ మీరు ఏమీ చదవలేదు. కార్ స్టీరింగ్ ముందు కూర్చున్నారు. డ్రైవింగ్ వచ్చిన వాడు ఏమి చేస్తాడో అది చేయాలి. యజ్ఞవిద్యలో, ఆధ్యాత్మిక విద్యలో ఇంత సింపుల్ థింగ్ మరచి పోయాము. సాధన చేసుకుని ఆ స్థితికి వెళ్లాక పని చేస్తానంటాడు. అంటే అవగాహన కాలేదని అర్థము. నేను కారు డ్రైవింగ్‌లో ఎక్స్‌పర్ట్ అయ్యాక డ్రైవింగ్ చేస్తానంటే రాదు. కారు డ్రైవర్ అనే ఆసనములో కూర్చోవలసినదే. తరువాత వాడి మేధ మారాలి. తెలియాలి ఏమి చేయాలో. తెలిసాక అభ్యాసం చేయాలి. అప్పుడు వాడు కారు డ్రైవింగ్‌లో నైపుణ్యం సంపాదించగలడు. యోగవిద్య యొక్క సూత్రం కూడా ఇదే. మంత్రాలు ఎందుకు? తంత్రాలు ఎందుకు? ఏమీ అక్కరలేదు. ఒక కార్ డ్రైవింగ్ నేర్చుకుంటున్నప్పుడు, ఒకడు కంప్యూటర్ నేర్చుకుంటున్నప్పుడు ఏమి చేస్తారో ఇక్కడ అదే చెయ్యాలి. ఆసనం అంటే అది. ఆసనము మేధను తెలుపుతుంది. అవగాహన లేని జీవితము మేధలేని జీవితము. మేధా యజ్ఞాలు చేయదలచుకున్నప్పుడు ఆసనాలు చాలా అవసరము.

ఈ ఆసనాలు దేవత్వ స్థితి పొందేందుకు ఎలా వీలు పడతాయో తెలిపేవి. దేవతల యొక్క ఆసనాలు. సాధారణముగా దేవతలు పద్మాసనంలోనే కనిపిస్తారు. కనీసము చేతిలో పద్మం కనిపిస్తుంది. పద్మము యొక్క లక్షణము ఏమంటే సూర్యకిరణాలుంటే తప్ప వికసించదు. బురదలో ఉన్నా దానికి బురద అంటదు. ఎందులో నిష్ణాతులు అవాలన్నా, ఆ ఆసనం ఉండాలి. దైవీ గుణాలకే కాదు. దైవీ శక్తులకే కాదు. భౌతిక జగత్తులో ఏది పొందాలన్నా చేతనత్వములో మార్పు రావాలి. ప్రాణాయామం చేసేటప్పుడు, **ధ్యానం చేసేటప్పుడు పద్మాసనంలో కూర్చుంటే సహజముగా ఆ**

**మానసిక స్థితి వస్తుంది.** కానీ మనము గమనించము. వస్తుంది గ్యారెంటీగా. అందుకే ఋషులు, యోగులు ఆ ఆసనము వెయ్యమంటారు. వస్తుంది అని తెలిసి చేస్తే సులభంగా వస్తుంది. వస్తుంది అని తెలిసి చేసే ప్రక్రియ మేధా యజ్ఞము. మేధా యజ్ఞము అంటే దాని అర్థము తెలిసి చేస్తున్నాము.

గోమేధము, అశ్వమేధము గురించి వివరిస్తూ, ఆసనప్రక్రియ ప్రస్థావన ఎందుకు వచ్చిందంటే, ఆవులు లేని కృష్ణున్ని మనము ఊహించలేము. ఆవులంటే వాక్కు - అగ్ని విద్య - కేంద్రీకృతమైన సూర్యకిరణములు. సూర్యకిరణములు ఎంత మలినమైన నీరునయినా పవిత్రంగా మారుస్తాయి. జలతత్వ స్వభావం ఎప్పుడూ క్రిందకి వెళ్లడం, పైకి వెళ్లదు. దానిని కూడా సూర్యకిరణాలు నీటి ఆవిరిగా పైకి వెళ్లేటట్లు చేసి పవిత్రంగా మారుస్తాయి. మాలిన్యాలు పోతాయి. ఎంత మురికి నీరయినా అది ఆవిరిగా మారినప్పుడు అందులో మాలిన్యం ఉండదు. గోముఖాసనం అటువంటి పవిత్రతనిస్తుంది.

**ఆవు యొక్క శరీరములో సూర్యకిరణాలను ఏకత్రీకరణ చేసి, వాక్కుగా మార్చే శక్తి ఉన్నది. కనుక యజ్ఞం చేస్తున్నప్పుడు ఆవుని ప్రక్కన ఉంచుకోవాలి. ఇంకా సత్యకాముడి కథలో అద్భుతమైన వివరణ ఉన్నది. 1000 ఆవులున్న చోట నీవు జీవించగలిగితే ఆత్మజ్ఞానం దానంతట అదే వస్తుంది.** ఏ సాధనలు చేయనక్కరలేదు. ఏ గురువు అఖ్కరలేదు. దీనికి వేదాలే ప్రమాణాలు. అవి చెప్తే అది కరెక్ట్. సందేహించనవసరం లేదు. చేయగలగాలి.

ఈ రోజులలో ఆవు యొక్క ఉనికి భరించలేకుండా ఉన్నాము. గేదెలను భరించగలము. ఆసనం మారింది. మేధ మారింది. ఈ మేధ వస్తే గేదెలను భరించలేము. ఆవులు కావాలంటాము. గోమేధము అంటే ఈ విధమైన మేధ ఉన్నటువంటి మానవ శరీరము.

సామూహికత కావాలి. ఆధ్యాత్మిక విద్యే కాదు, ఏ విద్య అయినా వంటరిగా నేర్చుకుందామనకుంటే రాదు. ఈ స్కూల్స్, కాలేజీలలో సామూహికముగానే చదువుకుంటున్నాము. ఎవరి ఇంట్లో వారు చదువుకోవచ్చుగా. సామూహికత చాలా అవసరము. కానీ ఆధ్యాత్మిక జగత్తులో ఎన్ని రకాలుగా చెప్తున్నా, సామూహికత రావడం లేదు. కానీ ఏ దేవాలయమైనా, చర్చి అయినా, మసీదు అయినా ఈ సామూహికత



కొరకే. సూర్యకిరణములు ఏకత్రితమై వాక్కుగా రూపొంది, సామూహికమైన జీవిత విధానాన్ని చేయించగలిగినప్పుడు అది గోమేధమవుతుంది.

ఆధ్యాత్మిక జగత్తులో నగరములన్నీ గోమేధములే. ఒక నగరములో ఉన్నామంటే సామూహికముగానే జీవిస్తున్నాము. పక్కింటి వాడి పేరు తెలియక పోవచ్చు, అది వేరే విషయము. కానీ ఒక సామూహికత అంటూ ఉన్నది. గోమేధ యజ్ఞం అటే సామూహిక జీవనం, వాక్ శక్తిని ఉపయోగించుకుంటూ జీవించడము. కానీ వాక్‌శక్తి సూర్యకిరణాల వల్ల, నీటి వల్ల వస్తుందని తెలియాలి. అందువల్ల కలశస్థాపన, అగ్ని స్థాపనలేని యజ్ఞమే లేదు. **అగ్ని అంటే కేంద్రీకృతమైన సూర్యకిరణాలు.** అది మరువకండి. ఇంకాస్త ముందుకు వస్తే ప్రకృతిలోని ప్రతీ కణము కూడా కేంద్రీకృతమైన సూర్యశక్తి మాత్రమే. హైడ్రోజన్ పరమాణువు దగ్గర నుంచి, ప్రతీది, మానవ శరీరం నిర్మాణము కూడా సూర్యకిరణముల వల్ల ఏర్పడినదే. అందుకే "ఇమం వివస్వతే యోగం" - ఈ విద్య మొట్టమొదట సూర్య కిరణాలకి చెప్పానంటాడు భగవద్గీతలో జగద్గురువు. సూర్యకిరణాల నుంచి సూర్యుడు ఏర్పడతాడు. మనకంతా తల్లక్రిందులు. సూర్యుడి నుంచి సూర్యకిరణాలు రావు. మన శరీరాలు ఆవిర్భవించడానికి ముందు మన ప్రాణమయకోశం ఆవిర్భవించి ఉంటుంది. అది మానవ శరీరముగా బయటకు వస్తుంది. ఈ ప్రక్రియ యొక్క అవగాహన గోమేధము. గోమేధం అనే పదములో ఇంత విజ్ఞానం అమర్చారు. కానీ వాళ్లు చెప్పేది ఏమిటంటే, గోమేధం చేసినా కూడా ఆత్మజ్ఞానం రాదు. ఉపనిషత్‌లో ఏమి చెప్తాడంటే ఆవు శరీరము చూపించి అందులో ప్రవేశించుతారా అంటే దేవతలు ప్రవేశించము అన్నాయట. ఎందువల్ల? బంగారము ఘనీభవించిన సూర్యకిరణమే, వెండి ఘనీభవించిన సూర్యకిరణమే. ఇనుము ఘనీభవించిన సూర్యకిరణమే. తోటకూర కానీ, మన జుట్టు ఇవన్నీ కూడా ఘనీభవించిన సూర్యకిరణములే. ఇవన్నీ కూడా గోవులే. గోవు అనే పదాన్ని ఇలా అర్థం చేసుకోవాలి.

ఘనీభవించిన నీటిని ఐస్ లేక మంచు అంటాము. అలాగే ఘనీభవించిన సూర్యకిరణములను అగ్ని అంటాము. అన్నీ రూపాలు అగ్నివే. అంటే రూపం ఉంటే అగ్ని ఉన్నట్టు. మన కంటి ముందు ఉన్న ప్రతీ వస్తువు ఘనీభవించిన సూర్యకిరణమే. కానీ వీటి మేధలు వేరు. ఇనుముకి ఇనుము యొక్క మేధ ఉంటుంది. ఆకుకూరకి ఆకుకూర మేధ ఉంటుంది. ఈ మేధలన్నీ గోమేధములే. అదీ గోమేధ యజ్ఞమంటే. ఈ

అవగాహన, దాన్ని ఉపయోగించుకునే దాన్ని గోమేధ యజ్ఞము అంటారు.

బాహ్యాంతర పరిణామః - పతంజలి యోగసూత్రములో సూర్యకిరణాలను ఉపయోగించి రాళ్లను రత్నములుగా మార్చవచ్చు. అక్కడికక్కడే. అదే నిజమైన గోమేధ యజ్ఞము. ఇది విశుద్ధానంద చేసి చూపించాడు. ఆయన పండిట్ గోపీనాధ్ కవిరాజ్ యొక్క గురువు.

గో అనగానే ఆవు గుర్తుకు వస్తే ప్రమాదమే. పుస్తకాలు అన్నీ వాక్కులే. అవి కూడా గోవులే. ఈ స్వీపింగ్ డెఫినేషన్ గుర్తుండాలి. గురుదేవులు ఇచ్చిన ఉదాహరణ ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. పంకజము అంటే బురదలో పుట్టినది అని అర్థము.కానీ ఎన్ని సార్లు చెప్పుకున్నా, పద్మమే గుర్తుకు వస్తుంది. అది మన బలహీనత. గోమేధం అంటే ఎక్కడెక్కడ వాక్కు ఉన్నదో అక్కడక్కడ అగ్ని ఉన్నది. ఆ అగ్ని సూర్య కిరణముల కేంద్రీకృతమైన స్వరూపమే. అది అవగాహన అవడమే గోమేధము. దీనిని ఉపయోగించుకునే విద్య గోమేధ యజ్ఞము. యజ్ఞం అంటే సైన్స్. అప్పుడు ఈ "జాత్యంతర పరిణామః" మనము కూడా చేయగలుగుతాము. కానీ కొంతమంది చేస్తున్నారు. పనికి రాని ఇనుప పదార్థాలను కరిగించి మూసలో పోసి అప్పటికప్పుడే దేవతా విగ్రహాలుగా మార్చి ఇచ్చే వాళ్లు ఉన్నారు. గోమేధమే అది. మీరు చేయవచ్చు ఈ గోమేధ యజ్ఞం అర్థం అయితే.

సూర్యకిరణములు కేంద్రీకృతమై విభిన్న రూపములలో మనకి దర్శనం ఇస్తున్నాయని తెలియడమే గోమేధము.

ప్రపంచములో రకరకాల పదార్థాలు ఉన్నాయి. అణువు నుంచి సృష్టి అంతా. విశాలమైన ఆలోచన తీసుకోండి. అవి మీ కర్మేంద్రియాల మీద, జ్ఞానేంద్రియాల మీద ఎలా ప్రభావం చూపిస్తాయన్నది అశ్వమేధం.

గోమేధం అంటే సూర్యుని యొక్క కిరణాలు విభిన్న రూపములుగా ఎలా మారతాయి, సృష్టి ఎలా ఆవిర్భవించింది అనేది తెలుస్తుంది. అందువల్ల గోవుల చుట్టూ ఉన్న కృష్ణుడు ఈ సృష్టినంతా నేను సృష్టించాను అంటాడు. నేనే యజ్ఞమును, నేనుహోతను, నేనే బ్రహ్మను, నేనే నెయ్యి. అన్నీ పదార్థములు సూర్యకిరణాలే. ఆ అవగాహనతో అంటాడు.

కానీ అవే పదార్థములు మన జ్ఞానేంద్రియ, కర్మేంద్రియ తారతమ్యం వల్ల



వేరు వేరు ప్రభావాన్ని చూపిస్తాయి. ఆ ప్రభావాలను అర్థము చేసుకుని అందరికి ఒకే ప్రభావం చూపించగలిగేటటువంటి శక్తిని తెచ్చుకొనుట, ఒక అద్భుతమైన రాష్ట్రనిర్మాణం అశ్వమేధం. చక్రవర్తులు అందరిని కలిపేసుకోవడం కొరకు అశ్వమేధం చేసేవారు. ఆ గుర్రం ఎక్కెడెక్కడికి పోతుందో, అక్కడి వారంతా ఆ ఆలోచనా విధానానికి అనుగుణ్యంగా మారిపోతారు. అలాంటి ప్రక్రియ ఎక్కడ జరిగినా దిగ్విజయ యాత్ర అంటాము. శంకరాచార్యుల వారిది ఒక దిగ్విజయ యాత్ర. ఈనాడు సైన్సు దిగ్విజయ యాత్ర చేస్తున్నది. నువ్వు సైన్స్ అనే పేరుతో ఏమి చెప్పినా ఒప్పుకుంటాడు. ఎంత నమ్మశక్యం కానిది అయినా. మన జ్ఞానేంద్రియములు ఎలా మలచబడుతున్నాయో అర్థం అవుతోందా? ఒప్పేసుకుంటావు దాన్ని. అది సంభవమా, అసంభవమా అని ఆలోచించము. అది అశ్వమేధమంటే.

మన కోరిక ఏమిటి? భారతీయ సంస్కృతికి వెన్నెముక అయిన వేదముల యొక్క ఆలోచనా సరళికి అనుగుణ్యమైన ప్రకృతిని నిర్మిస్తే అది అశ్వమేధం. అందువల్ల అశ్వమేధానికి మించిన యజ్ఞము ఉండదు. యజ్ఞముల రారాజు అని అన్నారు. దానికి మీరు పేరు మార్చుకోవచ్చు. అదివేరే విషయం. అశ్వమేధం యొక్క మొదటి యజ్ఞం ప్రజాపతి బ్రహ్మ చేసాడు. సంపూర్ణ మానవజాతి యొక్క ఆలోచనా విధానాన్ని నియంత్రించేటటువంటి శక్తి అశ్వమేధానికి ఉన్నది. ఈ రోజులలో సైంటిస్ట్లు అశ్వమేధం చేస్తున్నారు. వాళ్లు ఏమి చెప్పినా ఓకే. మన మేధ పనిచెయ్యదు. సంభవమా, అసంభవమా, ఉచితమా, అనుచితమా కూడా ఆలోచించము. ఇంకాస్త జాగ్రత్తగా చూస్తే దాదాలు అనే కొందరు వ్యక్తులుంటారు. వీళ్లే ఆ సైంటిస్టులను కంట్రోల్ చేస్తున్నారు. వీళ్లే నిజమైన అశ్వమేధం చేస్తున్నారు. మీకు నచ్చినా, నచ్చకపోయినా అలా ప్రవర్తించాల్సిందే. మీరు అలా ప్రవర్తించేటట్లు చేయగలిగే విజ్ఞానమే అశ్వమేధం.

వేద విజ్ఞానమును ప్రమాణముగా స్వీకరించి జీవించే మానవ సముదాయం విశ్వమంతా ఏర్పడాలని, అలా ప్రవర్తించాలనే కోరికతో అశ్వమేధ పరంపర మొదలు పెట్టాము. సైంటిస్టుల అశ్వమేధం వారి కొరకే పరిమితము కాలేదు. ప్రతీవాడికి వర్తిస్తుంది. అందువల్ల ఈ అశ్వమేధ యజ్ఞం ఎవరు చేసినా దాని లక్ష్యం ఏమంటే పృధ్విపై స్వర్గావతరణ. వేదవిజ్ఞానమునకు అనుగుణ్యముగా జీవిస్తే స్వర్గావతరణ జరుగుతుంది.

అశ్వమేధమంటే సవితా సాధన మరియు గాయత్రి సాధన. దీన్ని మొట్టమొదట ప్రజాపతి బ్రహ్మ చేసాడు. ఈ సంపూర్ణ సృష్టి అంతా అశ్వమేధ యజ్ఞప్రక్రియ అనేటువంటి

ఒక వైజ్ఞానిక ప్రయోగము మీద ఆధారపడి ఉన్నది. సృష్టి వెనకాతల ఉన్న విజ్ఞానమే అశ్వమేధ యజ్ఞము. అందుచేత అశ్వమేధ యజ్ఞమంటే మనము చేస్తున్నటువంటి ప్రక్రియ కాదు. దాని ఇమిటేషన్, దాని అనుకరణ మాత్రమే. అసలు అశ్వమేధ యజ్ఞం అంటే సృష్టి రచనే.

భగవద్గీత, దుర్గాసప్తశతి మన చేతులలో ఉండాలి. అంటే ఆ జ్ఞానము రావాలి. దుర్గా సప్తశతి జ్ఞానము, భగవద్గీత జ్ఞానము అనేవి అశ్వమేధ యజ్ఞం సృష్టి వెనకాతల ఉన్న విజ్ఞానము. ఇది అవగాహన చేసుకోవాలి.

అశ్వమేధ యజ్ఞమంటే తిరుపతిలో జరిగే 5 రోజుల కర్మకాండ కాదు. మరి ఈ 5 రోజుల కర్మకాండ యజ్ఞం కాదా? బి.ఎస్.సిలో చేరిన వాడు 3 సంవత్సరాల తరవాత 3 గంటల పాటు ఒక రోజున పరీక్ష ఇవ్వబడుతుంది. ఆ పరీక్ష వ్రాసి పాసు అయిన వాడికి బి.ఎస్.సి. డిగ్రీ ఇస్తారు. ఆ పరీక్ష 3 గంటలలోనే రాయాలి. నేను ఇష్టం వచ్చినప్పుడు, మా ఇంట్లో రాస్తానంటే కుదరదు. సామూహికత. ఏ ఒక్కరి కొరకు ఎప్పుడూ ఏ పరీక్షా పెట్టబడదు ప్రకృతిలో. ఉద్యోగం కొరకు ఇంటర్వ్యూ కావచ్చు, రిటన్ ఎగ్జామ్ కావచ్చు. అక్కడ సామూహికముగానే జరుగుతాయి. కానీ సామూహికముగా జరిగే కొద్ది రోజులో, కొద్దిగంటల ప్రయత్నం వెనకాతల కొన్ని సంవత్సరాల కృషి ఉండాలి. కొన్ని సంవత్సరాల సాధన ఉండాలి. లేకపోతే అది వృధా, నిర్వీర్యం.

"అశ్వమేధ యజ్ఞము సృష్టి యొక్క విజ్ఞానము. అందుచేత అశ్వమేధ యజ్ఞమునకు వెళ్లబోయే ముందు సృష్టి యొక్క మొత్తం విజ్ఞానాన్ని నేర్చుకోవాలి".

వేదములలో సృష్టి నిర్మాణానికి ఆధారభూతమైనటువంటి ఈ అశ్వమేధయజ్ఞం యొక్క వర్ణన ఋగ్వేదం యొక్క 90వ సూక్తములోనూ, యజుర్వేదం యొక్క 31వ సూక్తములోనూ దొరుకుతుంది. అదే పురుష సూక్తం. అది తెలియని భారతీయులు ఉండరు. అంటే అశ్వమేధ యజ్ఞము గురించి తెలియని భారతీయుడు ఉండడు. మన మేధ ఎలా ఉన్నదంటే అది ఎదురుగా ఉన్నది, అది అశ్వమేధమని తెలియదు. పురుష సూక్తం అర్థం అయితే మొత్తం సృష్టి రహస్యం మీ చేతిలో ఉంటుంది. ఈ క్లోనింగ్‌లు అవీ అప్పుడే చేసేసారు రక్తబీజుని వధ అనే పేరుతో. రక్తం బొట్టు పడగానే, ఆ జీన్స్ - క్లోనింగ్ అంటే అదేగా. దుర్గాసప్తశతిలో ఆ రహస్యాలున్నాయి. కానీ పురుషసూక్తం రాకుండా ఏమీ చేయలేరు. దానిలో 18 శ్లోకాలున్నాయి. ఎన్ని సంవత్సరాల బట్టి చదవాలని ప్రయత్నం చేస్తున్నాము? ఆ ప్రజాపతి చేసినటువంటి అశ్వమేధ విజ్ఞానమే అనగా ఈ సృష్టే అశ్వమేధము. మీ కంటి ముందు ఉన్న సృష్టి అశ్వమేధ యజ్ఞ ఫలితమే.

"పురుషార్థములు" అనే మాట వాడతాము. పురుషార్థములు అంటే గోమేధ, అశ్వమేధ యజ్ఞముల అవగాహనున్నటువంటి వ్యక్తుల ప్రచండమైన ప్రయత్నములు. పురుషార్థములు అంటే ఈ జ్ఞానం ఉండాలి. ఆ జ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి ప్రచండమైన ప్రయత్నం చేయాలి. చాలా ప్రబలమైన ప్రయత్నం ఉండాలి. వేద సంస్కృతిలో ఈ ప్రచండమైనటువంటి పురుషార్థములు నాలుగుగా వివరిస్తారు. ధర్మ, అర్థ, కామ, మోక్షములు అని. మనది చాలా సంకుచితమైన వివరణ. ధర్మం అంటే ఏమిటి? అర్థం అంటే ఏమిటి? కామము అంటే ఏమిటి? మోక్షం అంటే ఏమిటి? ఇలాంటి వివరణ ఇక్కడ సరిపోదు. ఈ ధర్మ, అర్థ, కామ, మోక్షములనే పురుషార్థాలకి చాలా విస్తృతమైన అవగాహన చేసుకోవాడానికి పురుష సూక్తం అనే పేరు వచ్చింది.

ఈ పురుషసూక్తంలో యజ్ఞకర్త, యజ్ఞాగ్ని, యజ్ఞములో ఉపయోగించే హవిస్సు కూడా ఆ యజ్ఞపురుషరూప పరమాత్మయేనని తెలుపబడినది. అందువల్ల యజుర్వేదములోని "యజ్ఞేన యజ్ఞమయ జంత దేవాః" అనగా దేవతలు యజ్ఞముతోనే యజ్ఞమును పూజించినారు అని చెప్పారు. ఇక్కడ యజ్ఞము అనే పదము జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. యజ్ఞం అంటే సైన్స్. తెలిసి చేసే ఏ విధానమైనా యజ్ఞమే. జపము ఎందుకు చేస్తున్నామో తెలిసి చేస్తే జపయజ్ఞము అవుతుంది. ఎందుకు చేస్తున్నామో తెలియకుండా చేస్తే జపముఅవుతుంది. తెలిసి చేసే ఏ పని అయినా యజ్ఞమే. అగ్నితో చేసేది కాదు. భగవద్గీత 4వ అధ్యాయములో రకరకాల యజ్ఞాల ప్రసక్తి వస్తుంది.

పురుష సూక్తములో చెప్పబడిన యజ్ఞాల ద్వారా దేవతలను పూజించే యజ్ఞవిధానము నేర్చుకోవాలి. ఈ యజ్ఞవిధానములో అగ్నిని ఉపయోగిస్తాము కనుక సూర్యకిరణ విజ్ఞానము తెలియాలి. పదార్థాలు సూర్యకిరణముల యొక్క సమీకృతమైన ఆకారాలు అని గుర్తుంచుకోవాలి. అంటే ఆహారము తీసుకుంటుంటే సూర్యకిరణములను తీసుకుంటున్నామన్న మాట. మనకు ఆహారము బయట కనిపించేది కాప్సూల్. లోపల సూర్యకిరణాలు ఉన్నాయి. ఆ అగ్ని మనకు కనిపించడం లేదు. పదార్థములో ఉన్న సూర్యకిరణాలు ఏకత్రితమైన రూపముతో మన కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాలపై విశేషమైన ప్రభావాన్ని చూపిస్తాయి.

# 15) ఆదిశక్తి - ఫండమెంటల్ ఎనర్జీ

ఆధ్యాత్మిక మనోవైజ్ఞానిక ప్రక్రియలో, చేతనత్వ విజ్ఞానములో సర్వోత్కృష్టమైనటువంటి ప్రక్రియ అశ్వమేధం. ఈ అశ్వమేధములో ప్రకృతిలో ఆదిలో ఉన్న శక్తిని ఉపయోగించుకుంటారు. అదే ఈ నాటి సైంటిస్ట్‌లు వెతుకుతున్న "వన్ ఫండమెంటల్ ఎనర్జీ" దీనినే "యూనిఫైడ్ థియరీ" గా ఫిజిస్ట్‌లు వెతుకుతున్నారు. ఆ మూల శక్తిని ఉపయోగించుకునే ప్రక్రియ అశ్వమేధ యజ్ఞము.

మీకు ఒక కంప్యూటర్ ఫుల్ వర్కింగ్ కండీషన్‌లో దొరికింది. కాని దానిని గురించి మీకు తెలియదు. అది, అది అని తెలియదు. అప్పుడు కంప్యూటర్‌ని ఉపయోగించుకోలేరు. అశ్వమేధ యజ్ఞం అటువంటి పరిస్థితికే లోనవుతుంది. అశ్వమేధ యజ్ఞానికి కావలసిన మానసిక స్థితిలో వెళ్లకపోతే ఈనాటి పెళ్లిళ్లకు వెళ్లినట్లే అవుతుంది. పెళ్లిళ్లకు ఎందుకు వెళ్తుంటాము? భోజనం చేయటానికేనా? అంతకన్నా మన ప్రమేయం ఏమైనా ఉందా?

**పెళ్లిళ్లు ఎందుకు కావటం లేదు ?**

చాలా మంది ఇళ్లలో పెళ్లిళ్లు కాకపోవటానికి కారణం ఏమంటే వాళ్లు వాళ్లకి వచ్చిన పెళ్లి శుభలేఖలను పట్టించుకుని ఉండరు. తరచి తరచి చూచుకోండి. పెళ్లి సంబంధాలు చూస్తున్నామండి. పెళ్లి అవటం లేదండి. నీవు ఏది నాటుకుంటావో అదే వస్తుంది. నువ్వు ఎన్ని పెళ్లిళ్లకు వెళ్లావు? దానిలో నీ ప్రమేయము ఎంత? కనీసం భోజనాల సమయం అప్పుడు మంచి నీళ్లు పోయచ్చు కదా! పెళ్లిళ్లకి వెళితే, యాక్టివ్‌గా పాల్గొంటే అనేక లింక్స్ ఏర్పడతాయి. అందుకొరకు పెళ్లిళ్లకు వెళ్లాలి. వీలయినంత ఎక్కువ సహకారం ఇవ్వాలి. 25- 40 సంవత్సరాల క్రిందట కూడా పెళ్లిళ్లు జరుగుతుంటే బంధువులు ముందే వచ్చి అప్పడాలు, వడియాలు పెట్టడం నుంచి అనేక పనులు చేసేవారు. ఈ రోజు ఎవరు రావటం లేదు. వచ్చినా ఏమీ చేయరు. అందుకే ఈ కేటరింగ్ సిస్టమ్ వచ్చింది. ప్లేటుకి 60 రూపాయలయిందా? 100 రూపాయలయిందా అని తప్ప అసలు ఏమి వండబడుతోందో కూడా తెలియనటువంటి స్థితిలో ఉన్నాము. ఆ రోజులలో పెళ్లి సమయంలో ఉన్న గ్రహ పరిస్థితిని బట్టి ఆహార పదార్థాలు వండేవారు. ఈ రోజున చెప్పేవారు ఎక్కడో ఉన్నారు. కాని వినే వారు కనిపించటం లేదు. చెప్పినా వంట వాళ్లు

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఒప్పుకోరు కుదరదండి. గుండెకి ఆపరేషను చేస్తూ వాల్వు పెట్టాలి అంటే వాల్వు దొరకదండి, ఇంకేమయినా పెట్టండి అంటే ఎంత మూర్ఖత్వమో ఇది అంతే. సంస్కృతి గురించి అవగాహన లేని పరిస్థితిలో ఉన్నాము. అందుకే పెళ్లిళ్లు ఇలా ఉన్నాయి. ఆ సమయములో పెట్టే ఆహారానికి చాలా మహత్తు ఉంటుంది. ఏ బంధువులు ఏది వండాలి? మేనమామ తీసుకురావలసిన కూరలు ఉంటాయి. తాత తీసుకురావలసిన కూరలుంటాయి. ఇవి వినే వారు లేరు. ఇప్పటికి మేనమామ లేకుండా అమ్మాయిని పెళ్లిపీటల మీదకు తీసుకురాలేరు. దీని వెనకాతల ఉన్న రహస్యం ఏమిటి? ఎందుకు అది చేసి తీరాలి అన్నది తెలుసుకోవాలి.

స్నేహితుడి కూతురి పెళ్లికి వెళ్లాలి. అలాగే ఇంకొక స్నేహితుడి కొడుకు పెళ్లికి వెళ్లాలి. వెళ్లేటప్పుడు మీరు తీసుకుని వెళ్లే విషయము వేరుగా ఉంటాయి. అబ్బాయి పెళ్లికి మీరు వెళ్లేటప్పుడు తీసుకుని వెళ్లే కో-ఆపరేషన్ వేరుగా ఉంటుంది.

ఒక ఇంట్లో పెళ్లి జరుగుతుంది. అర్ధరాత్రి 1 గంటకి ముహూర్తము. చాలా మంది 8 గంటలకి భోజనం చేసేసి వెళ్లిపోతారు. ఏదో పని ఉందనో, ఇల్లు దూరమనో, లేదా టి.విలో ఏదో ముఖ్యమైన సీరియల్ చూడాలనో, అందరూ వెళ్లిపోతారు. ముహూర్త సమయంలో ఎవరు ఉండరు. ఇంత భ్రష్టుపట్టిన జీవితం జీవిస్తూ, మనము చదువుకున్న మేధావులమని అనుకుంటూంటారు. మన సంస్కారాలు మారాలి. పెళ్లిళ్లు ఇలా జరుగుతూ ఉంటే బాధ వేస్తుంది. చివరకి రిజిస్టర్ మ్యారేజ్ చాలదా? అసలు అది కూడా ఎందుకు అంటాము. ఆ కర్మకాండ (రిచ్యువల్) వెనకాతల ఉన్న ప్రాణము లేకపోతే అనవసరం అనిపిస్తుంది. కానీ అది అనవసరం కాదు. దానిని అర్థం చేసుకోగలగాలి. సుసంస్కారాలే భారత దేశాన్ని రత్నగర్భ స్థితికి తీసుకువెళ్లాయి. ఇప్పుడు మరల అలాంటి స్థితి రావాలి.

**పురుష సూక్తం - అశ్వమేధ యజ్ఞం :**

మొట్టమొదట సృష్టికి ముందు పురుషసూక్తంతో చేయబడిన యజ్ఞము అశ్వమేధమే. ఆధారభూతమైనది. బైబిల్‌లో ఇలా ఉంది. "ఇన్ ద బిగినింగ్, దేర్ వాస్ వర్డ్ అండ్ ద వర్డ్ వాజ్ విత్ గాడ్" - "మొట్టమొదట మంత్రములున్నవి. మంత్రములు భగవంతుని హృదయములో ఉన్నవి."

మనం వాటిని అపౌర్షియములు అంటాము. అవి ఉచ్ఛరించబడ్డాయి చెప్తారు. బైబిల్‌లోని వాక్యానికి ఈ వాక్యానికి తేడా ఏమిటి? బైబిల్‌ను చూచి ఎందుకు గాభరా

పడతారు? నీకు అర్థం అయ్యింది. బైబిల్ చదువుకోవచ్చా, చదవకూడదా? బహూశ బైబిల్ చదివితే హిందూ పురాణాలు అర్థమవుతాయేమో? ఎందుకంటే అపౌర్శియములు అంటే అర్థం కాకపోవచ్చు. కానీ "ఇన్ ద బిగినింగ్, దేర్ వాస్ వర్డ్ అండ్ ద వర్డ్ వాజ్ విత్ గాడ్" అంటే అర్థం అవుతుంది కదా! అదే కదా! ఏమి తప్పు చెప్పాడు? ఎందుకీ దెబ్బలాటలు?

యూనిఫైడ్ ఫీల్డ్ థియరీలో శాస్త్రజ్ఞులు వెతుకుతున్న మూలశక్తి యజ్ఞ విధానములో ఉపయోగపడుతున్నది. అది తెలియకపోతే ఎవరు ఏం చేయగలరు?

**ఋచో అక్షరే పరమేవ్యోమన్, యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః**

**యస్తన్న వేద కిం ఋచా కరిష్యతి, యఇత్తద్విదుస్తఇమే సమాసతే**

**- (ఋగ్వేదం ప్రథమ మండలం 158 సూక్తం)**

ఋచో అక్షరే పరమేవ్యోమన్ - ఆ అక్షరం మొదట ఆబ్సల్యూట్ స్పేస్ (ఆకాశము)లో ఉన్నది. యస్మిన్ దేవా అధి విశ్వే నిషేధుః - ఈ శక్తులను మనవాళ్లు దేవతలు అన్నారు. శక్తులు అనలేదు, ఎనర్జీలు అనలేదు. ఈనాటి ఆధునిక శాస్త్రజ్ఞులు అనబడే వారు శక్తికి ఇంటలిజెన్స్ (తెలివితేటలు) ఉందంటే నవ్వుతారు. విద్యుత్ శక్తికి బుద్ధి ఉందంటే మీరు నవ్వకుండా ఉండగలరా? ఏ దేవతా విగ్రహమూ సీరియస్ ఫోజులో కనిపించదు. నవ్వడానికి సిగ్గుపడేవారు దేవతలను ఏమి ఉపాసన చేయగలరు?

## నవ్వుతూ ఉండేవారికి రోగాలు రావు :

లాఫ్టర్ ఈజ్ ద బెస్ట్ మెడిసిన్ - అమెరికాలో 5 యూనివర్శిటీలలో వివిధ మానసిక స్థితులలో పిల్లలు, అంటే ఎలిమెంటరీ స్కూల్లో ఉన్న పిల్లలు, డిగ్రీ చదువుకుంటున్న పిల్లలతో రెండు రకాల ప్రయోగాలు చేసారు. 1) టీచర్ మామూలుగా పాఠాలు చెప్తాడు. మధ్యమధ్యలో తిడుతూ ఉంటాడు. మీకు చాతకాదు దద్దమ్మలు. నా ఖర్మ కాలింది మీకు పాఠం చెప్పడానికి. నేను ఎక్కడో ఉండవలసిన వాడిని, మిమ్మల్ని భరించవలసి వచ్చింది. ఇలా చెప్పమన్నారు. ఉత్సాహం రానివ్వడు వారికి. ఇటు చెప్పేవాడిలో ఉత్సాహం లేదు, వినేవాళ్లని తిడుతున్నాడు, బాధ పెడుతున్నాడు. 2) ఇంకో అదే స్థాయి విద్యార్థులు, అదే పాఠం మధ్యమధ్య జోకులు వేస్తూ, నవ్విస్తూ పాఠం చెప్పమన్నారు. క్లాసు అయిపోగానే రక్తపరీక్ష జరిపారు. నవ్వని వారికంటే నవ్విన వారి

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

రక్తంలో 90% రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) ఎక్కువగా ఉన్నది. ఇటీజ్ సైంటిఫిక్ రీసెర్చ్ పేపర్ కండెక్టడ్ ఇన్ 5 డిఫరెంట్ యూనివర్సిటీస్. నవ్వుతూ ఉంటే చాలు. ఆరోగ్యంగా ఉంటారు.

## ఎనర్జీస్ ఆర్ ఫుల్ ఆఫ్ ఇంటలిజెన్స్:

దేవతలు ప్రాకృతిక శక్తుల చైతన్యములు. శాస్త్రజ్ఞులు శక్తిని ఉపయోగించుకుంటున్నారు కానీ దానికి చేతనత్వము ఉందని గుర్తించడం లేదు. మనమూ అంతే. విద్యుత్ శక్తికి, వెలుగుకి, గురుత్వాకర్షణ శక్తికి, వేడికి, చేతనత్వము ఉన్నది అంటే ఒప్పుకోము. వాటిని జీవము లేని శక్తులుగా పరిగణిస్తాము. ఆధ్యాత్మికత అన్ని శక్తులకు తెలివితేటలు ఉన్నాయి అని చెప్తుంది. మన దృష్టికోణములో మార్పు రావాలి. అప్పుడే యోగులు చేసే ఆశ్చర్యకరమైన అద్భుతమైన మిరకిల్స్ యొక్క బ్యాక్‌గ్రౌండ్ ఏర్పడుతుంది. ఆ బ్యాక్‌గ్రౌండ్ యజ్ఞప్రక్రియలో ఉన్నది.

శక్తి వెనకాతల చైతన్యం ఉంటుందని మరిచి పోయాము. ఎక్కడెక్కడ చైతన్యం (ఇంటెలిజెన్స్) ఉంటుందో, అక్కడక్కడ నియమాలు ఉంటాయి. నియమాలు లేకుండా చేతనత్వము ఉండదు. విద్యుత్ శక్తికి నియమాలు ఉన్నాయి కదా. నియమాలు ఉన్నట్లయితే చేతనత్వము ఉంటుంది. 'ఇట్ విల్ నాట్ డీవియేట్ ఫ్రమ్ ద లా'

ప్రాకృతిక శక్తులన్నీ ఆకాశంలో ఉన్నాయి. విద్యుత్, లైట్, హీట్, స్పెక్ట్రమ్ ఆఫ్ ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్స్, ఇన్‌ఫ్రారెడ్ రేడియేషన్, అల్ట్రావైలెట్ రేడియేషన్, ఇంకా మానవజాతి పట్టుకోని ఏ రేడియేషన్స్ ఉన్నా అవన్నీ ఆకాశంలో ఉన్నాయి.

ఎక్కడ ఉన్నాయి? ఋచో అక్షరే పరమేవ్యోమన్ - అక్షర రూపంలో ఉన్నాయి. ఇన్ ద ఫామ్ ఆఫ్ వర్డ్. "ఇన్ ద బిగినింగ్, దేర్ వాస్ వర్డ్ అండ్ ద వర్డ్ వాజ్ విత్ గాడ్". సంస్కృతములో ఉన్నదే ఇంగ్లీషులో ఉన్నది. ఇది తెలియక బైబిల్ వద్దంటున్నాడు. అది తెలియక వాడు వేదాలు వద్దంటున్నాడు. మరి బైబిల్ కావాలా? వేదాలు కావాలా? రెండూ అఖ్కర లేదు. ఋచో అక్షరే పరమే వ్యోమన్ కావాలి. పుస్తకాలు అవసరం లేదు. ప్రకృతిలోని నియమాలు తెలియాలి.

కానీ మన చదువులు ఎలా ఉన్నాయి? విద్యుత్ శక్తి గురించి చదువుతాడు. లైట్ వెలగక పోతే ఎలక్ట్రీషియన్ కావాలి. అక్షరము అంటే క్షరము లేనిది, నాశనము లేనిది. దానిని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలి. యస్తన్న వేదా కిం

ఋచాకరిష్యతి - నీకు తెలియక పోతే ఆ మంత్రం ఏం చేస్తుంది? ఈ వర్డ్ ఎవరికయితే తెలుస్తుందో, వాడు దానిని ఉపయోగించుకోగలుగుతాడు. ఎలక్ట్రికల్ ఇంజనీర్ బికమ్స్ ఎలక్ట్రిసిటి. సౌండ్ ఇంజనీర్ బికమ్స్ సౌండ్. యూ బికమ్ ఆల్. ఈ యజ్ఞ విద్యకి ఏం చదువుకోవాలి? చూడాలి? శాస్త్రజ్ఞులు దర్శిస్తారు. దర్శించడం రావాలి. స్పష్టంగా చూడాలి.సీస్ - సీర్ - సీర్ ఈజ్ వన్ హూ సీస్. మంత్రాన్ని దర్శించిన మంత్రద్రష్ఠ.

ఈ దేవతా శక్తులకు, ఈ ఎనర్జీలకు వాటి ఇంటెలిజెన్స్ ఉన్నది. వాటికి కూడా చేతనత్వము ఉన్నది. దీనిని పట్టుకోగలుగుతే ఫండమెంటల్ ఎనర్జీ వస్తుంది. అదే యజ్ఞప్రక్రియ. "దేవాయ యజ్ఞం తన్వానాః అబద్నన్ పురుషం పశుమ్ - పురుషసూక్తం. ఈ దేవతా శక్తులు అన్నీ మనకంటి ముందర ఉన్న ఆకాశంలో ఉన్నాయి. హిమాలయాలకి వెళ్లి వీటి కొరకు తపస్సు చేయనక్కరలేదు. అక్కడ ఉన్న ఆకాశమే ఇక్కడా ఉన్నది. ఇదంతా పురుష సూక్తములో ఉన్నది. దానిలోని 18 శ్లోకాలు కంఠస్తం రావాలి. తన్వానాం- అంటే విస్తరింప చేయడం - ఎక్సెటెన్షన్. యజ్ఞప్రక్రియను విస్తరింప చేయడానికి అబద్నన్ పురుషం పశుమ్ - పురుషుని పశువు వలే కట్టేసారు. మీ కోరిక ఏదైనా తీరాలి అంటే మీరు దానికి కట్టివేయబడి ఉండాలి. నీ చేతనత్వాన్ని విస్తరింప చేసుకోవాలంటే మీరు ఒక చోట స్థిరంగా ఉండాలి. "రోలింగ్ స్టోన్ గాదర్స్ నో మాస్." **నువ్వు ఒకచోట స్థిరంగా కూర్చుంటే ఆలోచనలు కూడా క్రమక్రమంగా స్థిరంగా అవుతాయి. సంవత్సరాలు సంవత్సరాలు ఒకేచోట ఋషులు స్థిరంగా కూర్చుంటారు. మనము ఆ ప్రయత్నం చేయాలి.** ఇఫ్ యూ వాంట్ టు ఎక్స్‌పాండ్ యువర్ కాన్షస్‌నెస్ యూ హావ్ టు బి సెంటర్డ్. దీనిని కొంచెం లోతుగా అర్థం చేసుకోవాలి. అర్థం అయినా కాకపోయినా చెప్పినవి చేస్తే ఫలితాలు వస్తాయి.

పశువు అంటే పశువే కాదు. చూచేవాడు అని అర్థం ఉన్నది. ఈ మూలభూతమైన శక్తిని మనము భగవంతుడు అంటాము. భగవంతుడిని సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు అని అంటారు. మనకి శక్తికి చేతనత్వము ఉందని తెలుసు. ఆయనకు ఆ శక్తి గురించి తెలుసు. ఆ ట్రినిటీ ఆఫ్ ఎనర్జీ. "సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు" ఒకే ఒక చేతనత్వము ఉన్నది. అలాంటి ఒకే ఒక చేతనత్వములోకి ప్రతీరోజు రాత్రి వెళుతున్నావు. అదే నిద్ర. ఇటీజ్ ఏ యూనివర్సల్ కాన్షస్‌నెస్, హోమోజీనియస్ కాన్షస్‌నెస్. ఏక సూత్రత



కలిగినటువంటి చేతనత్వము. నువ్వు నేను అనే బేధం లేదు. అన్నీ ఒకేలాగా ఉన్నాయి. అదే అద్వైతము, అదే నిద్రా స్థితి. గాఢనిద్రలో నువ్వు లేవు, ప్రపంచము లేదు, ఏమీ లేదు. ఒక కాన్సర్ పేషెంట్ అయినా, మంచి ఆరోగ్యముతో ఉన్నవాడయినా, నిద్రాస్థితి ఇద్దరిదీ ఒక్కటే. నిద్రా స్థితిలో తేడాలు ఉండవు. నీ శత్రువు నీ దగ్గరకి వచ్చినా ఏమీ కాదు. పాము నీ పక్కనుంచి వెళ్లినా భయము వేయదు. ఎందువల్లనంటే తేడా లేదు. నో డిఫరెన్షియేషన్. ఆ స్థితిని నీవు చూడగలవు. "నేను" నిద్రపోయాను అని అనుభవం ఉన్నది. ఆ స్థితిలో చూడగలిగితే? పశువు అంటే ఆ స్థితి. ఆ స్థితిలో ఉండేవాడిని పురుషుడు అంటారు. ఆ స్థితిని తెలిపేది పురుష సూక్తం. దానిని ఏకైక అఖండ గురుసత్తా అన్నాము. ఇక అక్కడ చెప్పేది ఏమీ ఉండదు. అన్నీ ప్రాక్టికల్సే (ప్రయోగాలే).

నీవు గాఢనిద్రా స్థితిలో ఉన్నప్పుడు సర్వేశ్వరుడవే. స ఈశః సర్వేశ్వరః మాండ్యూకోపనిషత్తు యొక్క 12 శ్లోకాలు కంఠతా పట్టాలి. నిద్రా స్థితి యొక్క అనుభూతి అంతా ఒక్కటే. హిందూ నిద్రా, ముస్లీమ్ నిద్రా, ఆడనిద్రా, మగ నిద్రా, అలాంటివి ఏమీ లేవు. అన్ని శక్తులకు మూలము ఇదే. అందుకే దీనిని కారణ జగత్తు అంటాము. నిద్రాస్థితిలో రోజూ కరుగుతున్నాము. ప్రతీరోజు ఉపయోగించుకోవడం చాతకావడం లేదు. అదేదో పనికి రానిదని అనుకుంటున్నారు. ఆ నిద్రాస్థితికి ఎప్పుడు కావాలంటే అప్పుడు వెళ్లి కావల్సిన ఎనర్జీని తీసుకుని వచ్చేయవచ్చు. యజ్ఞం అనేది ఈ విధానమే. హోమోజీనియస్ కాన్షస్‌నెస్. నో డ్యూయాలిటి. ధ్వందము లేదు. ఈ పదములను తెలుసుకున్న వాడు ఉపయోగించుకోగలడు. టైమ్ పడుతుంది.

గమనించడానికి లైట్ (కాంతి) కావాలి. అందుకే భగవంతుడు ఏమన్నాడట? - లెట్ దేర్ బి లైట్. క్రిస్టియన్ దేవుడు అనచ్చా? హిందూ దేవుడు అనకూడదా? అన్నా అనకపోయినా అదే పని చేయాలి. మనకి భగవద్గీత మీద ఉన్న భక్తి బైబిల్ మీద రాదు. కానీ రెండూ ఒక్కటే.

**సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ**

**ఐ యామ్ ద వే - నేనే మార్గమును**

**అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాసుచః**

**నేను మిమ్మల్ని రక్షించడానికి చెప్పున్నాను**

ఏం తేడా ఉంది ఈ వాక్యాలలో ? మనకి తెలియదు, వాళ్లకీ తెలియదు. కొట్టేసుకుంటున్నారు. ఎందుకు కొట్టుకోవడం. నేనే హిందువని మీసాలు తిప్పడం. మా మతమే గొప్పదని వాళ్లు. చేతనత్వము వ్యాపకము అవ్వాలంటే డీప్ స్లీప్ స్టేట్ (గాఢ నిద్రా స్థితిలో) మీద కట్టివేయబడి ఉండాలి. మీరుచేసే పనులన్నీ ఈ గాఢ నిద్రాస్థితిలోనుండి బయటకు వచ్చి చేసి లోపలికి వెళ్తుంటే గొడవలు ఏమి వుండవు. ఈ చిన్న సిద్ధాంతమే యజ్ఞ విధానము. ఆ స్థితికి పోవడానికే ఓంకార సాధన చేయమనేది.

రోజూ నిద్రాస్థితిలోనికి జ్ఞానము లేకుండా వెళుతున్నాము. ప్రతీరోజు ఆ అద్వైత స్థితికే వెళుతున్నాము. ఋషి ఎప్పుడూ ఆ స్థితిలోనే ఉంటాడు. ఎన్ని పనులు చేస్తున్నా అక్కడ నుంచి కదలడు. దానికి నీవు కట్టి వేయబడి ఉండాలి. కట్టివేయబడిన తరవాత జరిగే ప్రక్రియలన్నీ యజ్ఞప్రక్రియలే. ప్రతీ రోజూ ఆ అద్వైత స్థితికి వెళ్లి తిరిగి ఇదే భౌతిక శరీరంలోకి వస్తూంటాము.

చావు అంటే ఏమిటి ? నిజంగా ఇదే భౌతిక శరీరంలోనికి వస్తున్నామా? చిన్నప్పుడు 5 ఏళ్ల శరీరం. ఇప్పుడు 60 ఏళ్ల శరీరం. అదే శరీరము అంటూ ఉంటాము. ఎలా అవుతుంది? రోజు రోజు మారుతూనే ఉంటుంది. ఒకొక్కసారి ఈ ముసలి శరీరములో నిద్రలేవకుండా చిన్న శరీరములో నిద్ర లేస్తే చావు అంటూ ఉంటాము.



## 16) అశ్వమేధ యజ్ఞ విజ్ఞానము

విజ్ఞానం అంటే ప్రకృతిలోని శక్తులను క్రమబద్ధముగా అధ్యయనం చేసి వాటిని అనుగుణ్యంగా ఉపయోగించడమే. ప్రకృతిలో విద్యుత్ శక్తి, మాగ్నటిజమ్(అయస్కాంత శక్తి), వెలుతురు (లైట్), వేడి(హీట్) మొదలైన శక్తులున్నాయి. ఈ రోజులలో హీట్, లైట్ ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాము. వీటితో పాటు ప్రకృతిలో ఉన్న ఇంకొక శక్తి జలము. త్రిగుణాత్మకమైన ఈ శక్తులను యజ్ఞవిద్యలో పరిపూర్ణముగా ఉపయోగించుకోబడతాయి. ఈ మూడు శక్తులు లేకపోతే జీవితము లేదు. ఈ మూడు శక్తులను క్రమబద్ధముగా, శాస్త్రీయముగా ఉపయోగించుకోవాలి.

శాస్త్రీయ విధానమంటే అంటే చెప్పిన ఫలితాలు రావాలి. స్విచ్ వేస్తే బల్బు వెలుగుతుంది. వెలగక పోతే లూజ్ కాంటాక్ట్ అంటాము. కానీ బల్బు వెలగక పోతే మనం సైన్సుని తప్పు పట్టము. కానీ యజ్ఞవిద్య తెలియని వారు యజ్ఞవిద్యను నిందిస్తారు. అర్ధమయినవారు తమని తాము సంస్కరించుకుంటారు. ఆ విజ్ఞానం తెలియాలి. ఆ నియమాలు తెలియాలి. ఆ నియమాలు ఉపయోగించుకుని అనుకున్న ఫలితాలు ఖచ్చితంగా సాధించగలము. మనము ఇష్టం వచ్చినట్లు చేసి ఫలితాలు రావడం లేదంటే ఎట్లా? అశ్వమేధము యొక్క ఉద్దేశ్యము వేడి, వెలుతురు, జలము అందరికి అందాలి. దానిని గురించిన అవగాహన లేకపోవడం వల్లే దానిని ఉపయోగించుకోలేక పోతున్నాము.

**జలము :-** అంటే నీరని అర్ధం మాత్రమే కాదు. ప్రకృతిలో హైయ్యర్ లెవల్ నుండి లోయర్ లెవల్‌కి వెళ్లే గుణమును జలము అంటారు. దీనినే రసమని, జలతత్వమని అంటారు. ఆ జలానికి ఒక దిశ మనము ఇవ్వాలి. కానీ మనిషిలో జలతత్వం లోపించింది. సామరస్యం (హార్మొనీ) తగ్గింది. బలవంత సామరస్యం మాత్రమే మిగిలింది. ఆఫీసులో ఆఫీసర్‌తో ఫోర్స్‌డ్ హార్మొని. ఆయన చెప్పేది నచ్చదు. వాడితోనే పని చేయాలి. కుటుంబాలలో అంతే. తల్లితండ్రుల మధ్య సామరస్యం ఉండదు. జలతత్వం లోపించింది. ఆ శక్తిని తీసుకు వస్తుంది అశ్వమేధ యజ్ఞము. మనకి మాత్రమే కాదు, ఒక దేశానికి. కావలసిన నీరు కాదు. విశాల హృదయము. శక్తి ప్రవహించకపోతే స్టాగ్నెట్ అవుతుంది. వృధా అవుతుంది. మన పూజలన్నీ వృధా అవడానికి కారణం ఇదే. ఈ రోజు చేసిన

పూజకి కానీ, మంత్రజపమునకు కానీ, ఇష్టదేవతా ప్రార్ధనకు కానీ, ఏ దిశను (డైరెక్షన్) ఇచ్చారు? అది జలతత్వము. మీరు చేసిన కర్మకాండ ఎక్కడో ఫలితం ఇస్తుంది. ఎందువల్లనంటే మీరు స్విచ్ వేశారు, కానీ లైట్ ఎక్కడ వెలగాలో చెప్పడం ఎలాగో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఆ శక్తి ప్రవాహం అర్థం చేసుకోలేక పోతున్నారు. వాలు తెలియాలి మీకు.

**వెలుగు :** రెండవది కాంతి లేదా వెలుగు. లైట్ అంటే ఇల్యుమినేషన్ లేదా జ్ఞానము, ప్రజ్ఞ (విజ్డమ్). ఏమయినా కొంచెం ఆలస్యంగా అర్థమయితే ట్యూబ్‌లైట్ వెలిగింది అంటాము మామూలు విషయాలలో కూడా. శక్తి ప్రవాహమును ఏ దిశలో పంపాలి అనే జ్ఞానము ఉండాలి. ఈ పుస్తకమంతా అశ్వమేధం యొక్క కాంతి అనే విషయాన్ని స్పృశిస్తున్నాము.

**వేడి :** తరువాత వేడి. వేడి అంటే ఉత్సాహము. అసలు మనము ఎప్పుడయినా ఉత్సాహంగా ఉన్నామా? ఉత్సాహపూరిత వాతావరణాన్నే పండగ అంటాము. ఆ పండుగలే భారతదేశము యొక్క ప్రత్యేకత. ఏ దిశలో ఉత్సాహం ఉంటుందో, ఆ పని పూర్తి అయ్యేవరకూ ఉత్సాహం తగ్గదు. పిల్లవాడు బి.ఎస్సి. లో జాయన్ అయ్యాడు. ఎందుకు దానిలో చేరావు అంటే ఇంజనీరింగులో సీట్ రాలేదు కనుక అంటాడు. నాకు బి.ఎస్సి. చదవాలని ఉంది కనుక చేరాను అనే వాళ్లు కనపడరు. కానీ ఇంజనీరింగులో సీటు వస్తే ఉత్సాహంగా ఉంటాడా? అదీలేదు. మరి తల్లితండ్రుల పరిస్థితి ఇంతే. ఈ చదువుకు డబ్బు ఎలా సమకూర్చాలి. పిల్లల పుట్టినప్పుడు గానీ, ప్రమోషన్ వచ్చినప్పుడు గానీ, కొత్త ఇల్లు కట్టుకున్నప్పుడు కూడా ఉత్సాహం కనిపించదు. పెళ్లి మొదలైనవి జరుగుతున్నప్పుడు శుభలేఖలు పంచుతాము. కానీ ఉత్సాహం ఉండదు. అన్ని రోజులు ఎలా తెల్లారుతాయో, ఆ రోజు అలాగే ఉంటుంది. ఇంకాస్త బరువుగా ఉంటుందేమో ఆ రోజు. అశ్వమేధ యజ్ఞం ఈ మూడు రకాల లోపాలను సరిచేస్తుంది. మానవుడు ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండాలి. అవగాహనతో పని చేయాలి. సామరస్యంగా పని చేయాలి.

**మనిషి ఆనందంగా ఎందుకు లేడు? :**

జీవితములో అసంపూర్ణత ఉన్నది కనుక ఆనందంగా ఉండలేవు అంటున్నారు. తృప్తి ఎందుకు లేదు? శాంతి ఎందుకు లేదు? బికాజ్ యూ ఆర్ ఇన్‌కంప్లీట్. అసంపూర్ణమైన



జీవితాన్ని జీవిస్తున్నాము. ఎందుకంటే మనిషి చేతనత్వములో జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ అనే మూడు స్థితులు ఉన్నాయి. వీటిలో జాగ్రదావస్థ (వేకువ స్థితి) కూడా పూర్తిగా తెలియదు. ప్రపంచములో ఎన్ని దేశాలున్నాయి, ఇండియాలో ఎన్ని రాష్ట్రాలున్నాయి. మన రాష్ట్రంలో ఎన్ని ఊళ్లున్నాయి. మనము ఉన్న ఊరిలో మనకెంత తెలుసు. అసలు భూమిలోపల ఎన్ని పొరలు ఉన్నాయి. ఇది కాక సౌరకుటుంబంలో (సోలార్ సిస్టమ్‌లో) లెక్కకు మించిన పాల పుంతలు ఉన్నాయి. వీటిని గురించిన అవగాహన ఏమి ఉంది? ఇక ఆనందముగా జీవించమంటే ఎలా జీవిస్తావు. ఇది అర్థం కావడం లేదు. వెలుతురు లేదు, అవగాహన లేదు. ఇది కాక ఇంకా రెండు చేతనత్వ స్థితులు ఉన్నాయి. వీటినే స్వప్నస్థితి (డ్రీమ్ స్టేట్), నిద్రాస్థితి (స్లీప్ స్టేట్) అంటాము. ఈ రెండు స్థితులు జాగ్రదావస్థ కంటే చాలా ముఖ్యమైనవని ఈ రోజులలోని ఆధునిక సైకాలజిస్టులు కూడా చెప్తున్నారు. ఈ విద్య చాలా విశాలమైనది.

ఈ విద్య నేర్చుకోవాలి. ఋషులందరూ ఈ విద్య నేర్చుకున్నవారే. దీనికి సమయాన్ని కేటాయించాలి. మీకున్న చాలా చాలా చాలా చిన్న విషయపరిజ్ఞానంతో, లిమిటెడ్ కాన్సెప్ట్‌తో జీవిస్తూ, చిన్న చిన్న సంఘటనలకే ఆనందిస్తూ లేక ఏడుస్తుంటే ఆ జీవితానికి విలువ లేదు. కానీ మీకు అవగాహన అయితే జీవితం ఎంత విశాలమైనదో, ఆ విశాలత్వం వైపు దృష్టి పెట్టకుండా, నీకు వ్యక్తిగత జీవనంలో ఎప్పటికీ ఆనందం రాదు. ఎవరికీ రాదు. వాడు అమెరికా ప్రెసిడెంట్ అయినా సరే. ఎందుకంటే జాగ్రదావస్థలో వాడు లిమిట్ అయిపోయి ఉన్నాడు. ఈ మూడు స్థితులను అర్థం చేసుకునేందుకే ఓంకారం చేయమనేది. ఓంకారముతో మూడు చేతనత్వ స్థితులను పట్టుకోవచ్చు. మీరేమి చెయ్యనక్కరలేదు. ఓంకారం వాటిని జాగృతం చేస్తుంది. ఇప్పుడు కంప్యూటర్స్‌లో వాయస్ డామినేటెడ్ సిస్టమ్స్ వస్తున్నాయి. వాయస్‌తో, సౌండ్‌తో వాటిని ఓపెన్ చేయవచ్చు. మానవ మెదడును చూచే కంప్యూటర్‌ని డెవలెప్ చేసారని చెప్తారు. మన మెదడు ఒక సూపర్ కంప్యూటర్. కానీ మన మెదడు ఒక శబ్దం ద్వారా యాక్టివేట్ (జాగృతం) అవుతుందంటే నమ్మరు. మంత్రాలు అవే. మంత్రములలో ఈ జాగృత, స్వప్న, సుషుప్తి స్థితులను, ఈ మూడు స్థాయిలను జాగృతం చేసే మంత్రరాజముగా గాయత్రి మంత్రాన్ని వర్ణిస్తారు. "తత్ సవితుర్ వరేణ్యం - మొత్తం భౌతిక జగత్తుని ప్రకాశవంతం చేస్తుంది. భర్గోదేవస్య ధీమహి - స్వప్న స్థితి జాగృతం అవుతుంది. ధియోయోనః ప్రచోదయాత్ - నిద్రాస్థితి ప్రకాశవంతమవుతుంది. ఇల్యుమినేట్ అవుతుంది. కానీ మనము గాయత్రి

జపము చేస్తున్నాము. ఇల్యుమినేట్ కావడం లేదే? ఎందుకంటే కనెక్షన్ లేదు. కంప్యూటర్ తెచ్చారు. ఎవరో చెబితే టక టకా కొట్టేశావు. కానీ ప్లగ్ పెట్టలేదు. గాయత్రి మంత్ర పరిస్థితి కూడా అదే. ఓంకారంతో ప్లగ్ పెట్టుకోవాలి. మూడు పిన్నుల ప్లగ్ ఓంకారము. అ,ఉ,మ. అది ప్రాక్టీస్ చేసుకుంటూ ఉంటే చెప్పేది, చదివేది, అర్థం అవుతాయి. లైఫ్ ప్రాబ్లమ్స్ ఎలా సాల్వ్ చేయాలో తెలుస్తుంది. అది పవర్ కార్డ్. ఓంకారం యొక్క శక్తిని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వాళ్లు కన్‌ఫామ్ చేసారు. 1995 సంవత్సరములో హిందూ పేపర్‌లో పడింది.

పిల్లలు పుట్టని వాళ్లని 1000 మందిని సెలెక్ట్ చేసుకున్నారు. ఎలాంటి వాళ్లు అంటే మెడికల్లీ అన్‌ఫిట్ టు గెట్ చిల్డ్రన్. ఏదో హార్మోన్ లోపం ఉన్నవాళ్లని, లేదా శారీరకంగా లోపం ఉన్నవాళ్లని తీసుకున్నారు. అందరూ 40 ఏళ్ల పైబడ్డ వాళ్లే. లేట్ కన్‌సెప్షన్ కష్టము అంటారు. అలాంటి వాళ్ల చేత 6 నెలలు ఓంకార సాధన చేయించారు. మంచి ఫలితాలు వచ్చాయి. ఈ ఓంకారమే. ఆ ప్రాసెస్ అర్థం చేసుకోవాలి. ఉచ్ఛారణ చేస్తే స్విచ్ ఆన్ అవుతుంది. నొక్కే దాన్ని బట్టి డెప్త్ మారుతుంది. ఆఆఆ. . . . ,ఉఉ ఉ ఉ. . . . ,మ్ మ్ మ్. . . . అనుకుంటూ ఉండడమే. విద్యుత్ శక్తి వస్తుంది. వచ్చిందో, రాలేదో ఎలా తెలుస్తుంది. మామూలు మిషిన్ అయితే ఒక ఆకుపచ్చ బల్బు లేక ఎరుపు బల్బు వెలుగుతుంది. **"కానీ ఓంకార ఉచ్ఛారణతో ఉత్సాహం, వెలుతురు, సామరస్యం లభించితే పవర్ ఆన్ అయినట్లే.'** లేకపోతే ఓంకారం అన్నావు కానీ పవర్ రాలేదు.

**ప్రేమ :** రజనీష్ కథ ఒకటి ఉంది. ఒక పశువుల కాపరి తప్పిపోయిన ఆవును వెతుక్కుంటూ దారిలో ఒక చెట్టు పైకెక్కి ఆవు కోసం వెతుకుతున్నాడు. ఇంతలో ఆ చెట్టుకిందకి ఇద్దరు ప్రేమికులు వచ్చారు. మాట్లాడుకుంటున్నారట. వీళ్లకి తెలియదు వాడు చెట్టు మీద ఉన్నాడని. - నీ కళ్లలో నాకు ప్రపంచమంతా కనిపిస్తుంది- అయితే నా ఆవు ఎక్కడ ఉందో చెప్పు నాయనా అన్నాడట. అన్నీ ఎమోషనల్ డైలాగ్స్ తప్ప ప్రేమ ఉండదు. ప్రేమికుల మాటలు అలాగే ఉంటాయి. తల్లితండ్రుల మాటలు అలానే ఉంటాయి. నో పవర్ ఈజ్ దేర్. కానీ నిజంగా ప్రేమిస్తే ప్రపంచమంతా కనిపిస్తుంది. అది అసత్యం కాదు. "నిజంగా పవర్ కావాలి అంటే ఈ మూడూ ఉండాలి. సామరస్యము, వెలుతురు, ఉత్సాహం ఉండాలి. నువ్వు నన్ను ప్రేమిస్తే ఇది చెయ్యి అంటాడు. ఆమె ఏమంటుంది? నువ్వు నన్ను ప్రేమిస్తే ఇది చెయ్యి అంటుంది. అంటే వాళ్లు ఇద్దరు వాళ్ల



పనులు చేయించుకునేందుకే ఈ పదాన్ని వాడుతున్నారు తప్ప నిజంగా సామరస్యం ఉంటే ఏమి చేస్తారు? నన్ను ప్రేమిస్తే ఈ పని చెయ్యి అని వాడిని లొంగదీస్తావా? లేకపోతే నువ్వు వాడికి లొంగిపోతావా? మన ప్రేమలు ఇలా ఉంటాయి. దానికి ప్రేమ అని పేరు పెట్టకండి. ఇది అర్థం అయితే అనేక గందరగోళాలు మన జీవితాలలో ఉండవు. ఆ దైవీ శక్తి నీలో ప్రవహించాక, నువ్వు ఎవరినీ అసహ్యించుకోవు. అసహ్యించుకున్నావు అంటే ఆ దైవీశక్తి నీలోకి ఇంకా రాలేదు. ఓ గాంధీ, ఓ క్రైస్ట్, ఓ బుద్ధుడు వీరు ఎవరినీ ద్వేషించరు. ద్వేషించే పరిస్థితి కూడా రాదు. ఎప్పుడైతే పవర్ అన్ అయ్యిందో నిరాశ ఉండదు. ఇంకా ఎన్నాళ్లు అనే మాట రాదు. జీవితములో నిరంతరమైన ఉత్సాహం. ఎన్నాళ్లండి ఈ పూజలు చేసేది అన్నారంటే పవర్ అన్ కాలేదు అనే అర్థం.

**విద్యావ్యవస్థ :**

ఇలాంటి మాటలన్నింటికీ కారణం ఈనాటి విద్యా వ్యవస్థ. ఒక సైన్స్ లెక్చరర్ ఉన్నాడు. ఎమ్.ఎస్.సి., పి.హెచ్.డి. ఒక కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు. 20 సంవత్సరాలు గడిచాయి. ఈ 20 సంవత్సరాల అనుభవంతో ఆ జ్ఞానం పెరగాలి. కానీ పెరుగుతున్నదా? వాడు నేర్చుకున్నది కూడా వాడి బుర్రలో ఉండదు. ఇంకా నూటికి 80 శాతం చదివిన చదువుకు చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. ఇదేమి విద్య? పరిస్థితుల వల్ల చదువుకోవలసి వస్తుంది. చదువుకోక పోతే తిండి ఉండదు. కానీ ఇదేమి విద్యావ్యవస్థ? నువ్వు చదువుకున్న చదువు నిన్ను బెగ్గర్‌గా మారుస్తోంది. కొంచెం స్టాండర్డ్ బెగ్గర్. వాడు వీధిలో అడుక్కుంటే, నీవు ఆఫీసులో అడుక్కుంటున్నావు. ఇంజనీరింగ్ చదువుకున్న వాడు ఇంజనీరింగ్ లైనులో అడుక్కోవాలి. ఇంకో చోట అడుక్కుంటే ఉద్యోగం ఇవ్వరు. కెమిస్ట్రీ చదివిన వాడు కెమిస్ట్రీ భాషలో అడుక్కోవాలి. ఇది విద్య అని చలామణి అయ్యే పరిస్థితి ఎన్నాళ్లు కొనసాగుతుంది? ఇవాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే ఇంకో రెండు తరాలకి పోవలసిందే, ఈ విద్యా విధానం పోవలసినదే. కానీ దీనికి బదులు ఏమి రావాలి? జీవిత విధానంలో వేడి లేదు. జీవచ్ఛవాలుగా బతుకుతున్నాము అవగాహన లేదు. లేకపోతే మన దేశానికిస్వాతంత్ర్యంరాగానే ఈ విద్యావిధానము పోయి వుండవలసింది.

**పురాతన భారతీయ విశ్వవిద్యాలయాల ఖ్యాతి :** ఒకప్పుడు ఈ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, టెలీకమ్యూనికేషన్స్ లేని రోజులలో కూడా భారతదేశపు విశ్వవిద్యాలయముల యొక్క ఖ్యాతి ఖండఖండాంతరముల వరకూ వెళ్లింది. కుమారజీవుడు మొదలైన వారు

ప్రపంచమంతా తిరిగారు. ఇండియా గొప్పదనం విన్న ఒక వ్యక్తి ఇండియాని వెతుక్కుంటూ సముద్రయానం చేస్తూ బయలు దేరాడు. ఎక్కడో ఒక చోట దిగి ఇండియా అనుకున్నాడు. అది ఇండియా అంత పేరు తెచ్చుకుంది. అసలు ఇండియా ఎంత గొప్పది? అది నకిలీది. కానీ మనము భారతీయులమేనా? హిందూయిజం గురించి మనకి ఏమి తెలుసు?

**ఆనందంగా జీవించాలి :** ఎంత బరువుగా జీవిస్తామో. ప్రతీదానికి టెన్షన్, ఉద్యోగం రాకపోతే టెన్షన్, పెళ్లి అవకపోతే టెన్షన్, ఉద్యోగం వస్తే టెన్షన్, పెళ్లి అయితే టెన్షన్. ఆఖరికి క్రికెట్ మ్యాచ్‌లో వాడు అవుటయితే టెన్షన్. ఆధ్యాత్మికత టెన్షన్ రాహిత్యాన్ని నేర్పుతుంది. అసలు టెన్షన్ ఉండదు. అది ఒక కంటిన్యుయస్ ఫెస్టివల్. ప్రతీ క్షణమూ పండగే.

పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. అందులో ఒకడు పోలీస్, ఒకడు స్మగ్లర్. సినిమాలో చూచారు. ఆడుకుంటున్నారు. పోలీసు స్మగ్లర్ వెనకాతల పరిగెడుతున్నాడు హోరాహోరీగా. ఈ లోపల అమ్మ పిలిచింది. అంతే అక్కడ స్మగ్లర్ లేడు, పోలీస్ లేడు. కానీ వాళ్ల ఉత్సాహం? అదీ మనం నేర్చుకోవాలి. ఏ పని చేస్తుంటే ఆ పని ఉత్సాహంగా చేయాలి. అశ్వమేధ ప్రక్రియ ఇది నేర్పేటటువంటి ప్రక్రియ. మన జీవిత విధానాన్ని ఇప్పటికైనా మార్చుకుని ఆనందంగా జీవించాలి. **బాధ్యత లేని జీవితములో ఆనందం ఉండదు.** బాధ్యత లేని వారికి పొందే హక్కు ఉండదు.

అశ్వమేధ యజ్ఞములో ఎవరూ ఎవరికీ బాధ్యత అప్పజెప్పరు. ఎవరికి వారే స్వయంగా తీసుకుంటారు. అక్కడ జీతాలకి పని చేసేవారు ఎవరూ ఉండరు. ఇష్టంగా, స్వయంగా బాధ్యత తీసుకుంటారు. అలాగ స్వయంగా బాధ్యత తీసుకున్న వారికి పేరు, ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారం చేసే వాడికి వ్యాపారం చేయమని ఎవరు చెప్పారు? వాడి కింద నువ్వు పని చేస్తున్నావు. బిజినెస్ మాన్ టైమ్ చూసుకోడు, పని చూసుకుంటాడు. నువ్వు జీతం తీసుకుంటుంటే టైమ్‌కి వెళ్లిపోతావు. హీ ఈజ్ ఏ సక్సెస్‌ఫుల్ బిజినెస్ మాన్. వాడికి తృప్తి ఉంటుంది. సి.ఎస్.ఐ.ఆర్‌లో అందరూ టైమ్ చూసుకునే సైంటిస్టులే. ప్రాజెక్టు మీద శ్రద్ధ లేదు. కానీ ఫారడే, ఐన్‌స్టీన్? వాళ్లకి ఎవరు చెప్పారు, ఇది కనిపెట్టమని? ఇలా చేయమని? ఎవరూ చెప్పలేదు. ఇంతే కాదు, వాళ్లకి ఈనాటి సైంటిఫిక్ ఎడ్యుకేషన్ లేదు. ఐన్‌స్టీన్ ఒకప్పుడు మామూలు గుమాస్తా. పేటెంట్స్ ఆఫీసులో డిస్పాచ్ క్లర్క్‌గా



పనిచేస్తూ ఉండేవాడు. నోబుల్ ప్రైజ్ వచ్చాక ప్రొఫెసర్‌ని చేసారు. ఫారడే ఒక బుక్‌బైండిగ్ షాపులో పని చేసేవాడు. మనము ఏమంటుంటాము? అవకాశాలు రావడం లేదని, వీలు దొరకడం లేదని. ఎవరూ అవకాశాలు ఇవ్వరు. ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలి. మానసికస్థితి అవగాహన చేసుకోండి. అది పోగొట్టుకుంటే గానీ జీవితంలో ఆనందం రాదు. జీవచ్ఛవాలుగా బతుకుతున్నాము. **ఈ ఉత్సాహం, అవగాహన, సామరస్యం తెచ్చుకునే సౌండ్ టెక్నాలజీ ఓం. ఈ ఓంకారం తరవాత దానిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పేది గాయత్రిమంత్రము.**

మనము ఉత్సాహం తెచ్చుకోవడానికి ప్రయత్నించాలి. మనము జీవితములో సక్సెస్‌ఫుల్ అయిన వాళ్లకింద పని చేయడానికి ప్రయత్నిస్తూంటాము తప్ప, సక్సెస్‌ఫుల్ పీపుల్ అవడానికి ప్రయత్నించడం లేదు. దీనికి అడ్డు మన విద్యావిధానమే. నీ తప్పు కాదు, నీ తల్లితండ్రుల తప్పు కాదు. మనము మారాలి. నిరంతరం ఉత్సాహం ఉండాలి. గురువులను చూచి ఉత్సాహం తెచ్చుకోండి. నాకిన్ని బాధలు వచ్చాయి. అనేక సార్లు రాని బాధలని ఊహించుకుని బాధ పడుతూ ఉంటాము. ఉత్సాహంగా జీవించడం ఒక ఆర్ట్ (కళ). **ఎంత నీరసంగా ఉన్నా, జీవితములో ఎంత నిరాశ ఉన్నా గురువుల సమక్షం ఆశ కల్పించగలదు. వారి ఉనికే చాలు, కష్టాలను మటుమాయం చేయగలదు. ఉత్సాహం తెచ్చుకోవాలి. దానికి ఒక దిశ ఇచ్చుకోవాలి.**

# 17) మానవజాతి - ఆధ్యాత్మిక వికాస క్రమము

మానవజాతి వికాస క్రమములో 2000 సంవత్సరం తరవాత చిత్ర విచిత్రమైన మార్పులు ఏర్పడుతున్నాయి. మానవ చేతనత్వ వికాసము కొన్ని విశేష కారణాల వల్ల శ్రీ కృష్ణ నిర్యాణం తరువాత కీలితము చేయబడింది. అంటే ఒక బ్రేక్ ఇచ్చారు. ఆ బ్రేక్ 2000ల సంవత్సరాల వరకే ఇచ్చారు. చాల స్పీడ్‌గా వెళ్లే బండికి బ్రేక్ వేస్తే వెంటనే ఆగదు. కొంచెము ముందుకి వెళ్లి ఆగుతుంది. అలాగే 2000 సంవత్సరాల వరకు వేసిన బ్రేక్ ఇప్పుడు లేకపోయిన మరల స్పీడ్ అందుకునేందుకు కొంచము సమయం పడుతుంది. ఆ బ్రేక్‌లో మానవ చేతనత్వ వికాసానికి ఈ కాలములో ఆవిర్భవించిన గురుసత్తా యొక్క ప్రతిరూపాల రచనలు చదువుకుని, ఇది వరకే చెప్పిన పుస్తకాలు చదువుకుంటే మనము ఈ మధ్యకాలములో ఏమి మిస్ అయ్యామో తెలుస్తుంది. ఏమి చెయ్యాలో బోధపడుతుంది.

మానవజాతి ఆధ్యాత్మిక వికాస క్రమము కర్మకాండ వరకే ఆగిపోయింది. మతములన్నీ నీవు ఆచరించే కర్మకాండ మీద ఆధారపడ్డాయి. మసీదుకి వెళితే ముస్లిం, చర్చికి వెళితే క్రిస్టియన్, దేవాలయానికి వెళితే హిందూ. బైబిల్ చదువుతే క్రిస్టియన్, ఖురాన్ చదువుతే ముస్లిం, భగవద్గీత చదువుతే హిందూ. ప్రశ్న ఏమంటే నువ్వు ఎక్కడికి వెళుతున్నావు, ఏమి చదువుతున్నావు కాదు, నువ్వు ఏమి ఆచరించావు.

విద్యాలయాలు లేని పల్లెటూళ్లు ఉండవచ్చు కాని, దేవాలయము లేని పల్లెటూళ్లు ఉండవు. 40-50 సంవత్సరాల క్రితం ఎన్ని స్కూళ్లు ఉన్నాయి, ఎన్ని కాలేజీలున్నాయి. ఈ దేవాలయాల యొక్క బ్యాక్‌గ్రౌండ్ ఎంత పురాతనమైనది. ఎలిమెంటరీ స్కూలుకి, హైస్కూలికి, కాలేజీకి తేడాలు మనకి తెలుసు. కాని దేవాలయానికి వెళ్లిన వ్యక్తికి, చర్చికి వెళ్తున్న వ్యక్తికి, మసీదుకి వెళ్తున్న వ్యక్తికి అనుభూతులలో ఏమైనా తేడా ఉన్నదా? భగవంతుని ఆరాధనా, దేవతారాధన అన్నది మానవశరీరధారి ఏ మానసిక స్థితిలో ఉన్నా కామన్. చదువుకున్న వాడు కావచ్చు, చదువుకోని వాడు కావచ్చు, సైంటిస్ట్ కావచ్చు, అడవిలో ఉండే వ్యక్తి కావచ్చు. వాళ్లకి దేవతలున్నారు. వాళ్లకి ఉపాసనలు, పూజలు ఉన్నాయి. కాని భగవంతుని గురించి సర్వజనీనమైన విశ్వాసము వెనుకనున్నటువంటి దేవాలయాలకి వెళ్లి ఏమి నేర్చుకుంటున్నారు. మసీదుకి వెళ్లి ఏమి నేర్చుకుంటున్నారు?

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

కృష్ణాలయానికి వెళ్లి ఏమి నేర్చుకుంటున్నారు? రామాలయానికి వెళ్లి ఏమి నేర్చుకుంటున్నారు? గాయత్రి ఆలయానికి వెళ్లి ఏమి నేర్చుకోవాలి?

ఒక కామర్స్ కాలేజీకి వెళ్లి అక్కడ కెమిస్ట్రీ తెలిసిన వాళ్లు ఉన్నారా అని అడుగుతామా? మెడికల్ కాలేజీకి వెళ్లి ఇంజనీరింగ్ ప్రాబ్లమ్ గురించి అడుగుతామా? కాని దేవాలయములలో తేడా ఎందుకు అర్థం కావడం లేదు. కృష్ణుడి ఆలయం ఖచ్చితంగా వేరే. రామాలయం ఖచ్చితంగా వేరే. దుర్గా ఆలయం ఖచ్చితంగా వేరే. ఎందుకు అవగాహన రావటం లేదు. రాముడితో ఏమి సాధించుకోవాలి? కృష్ణుడితో ఏమి సాధించుకోవాలి? గాయత్రిని మీరు ఉపాసన చేస్తుంటే ఖచ్చితంగా రాముడిని, కృష్ణుడిని ఉపాసన చెయ్యటం లేదు. దేవాలయానికి ఎందుకు వెళ్తున్నారు? కొంత మందికి కోరికలు తీరుతాయి, కొంత మంది కోరికలు తీరవు. ఎందుకు తీరటం లేదు? జవాబు లేదు మన దగ్గర.

ఒక డాక్టరు దగ్గరకి వెళ్లండి. వాడు వేసిన పారాసిటమాల్ ఎందుకు పని చెయ్యలేదో చెప్తాడు. మందు వేసినప్పటికి రోగి ఎందుకు చనిపోయాడో చెప్తాడు. లేకపోతే ఖంగారు పడకండి రోగి కోలుకుంటాడు, కొంత టైం పడుతుంది అంటాడు. అంతా తెలుసునని అనడు కాని ఖచ్చితంగా చెప్పేయగలడు. 90% కరెక్టుగా. కాని దేవాలయాలలో అసంభవమైన కోరికలు తీరిన సంఘటనలు ఉన్నాయి. మ్యాజిక్ జరిగిన సంఘటనలు ఉన్నాయి. అతి సహజమైన కోరికలు తీరనివి ఉన్నాయి. కారణం ఏం అంటాము. నీ చాతకానితనం, నీకు శ్రద్ధ లేదు లేదా నీ దురదృష్టం - ఈ మాటలేగా మనకి వినిపించేవి. కానీ సైన్స్‌లో, విజ్ఞానంలో శ్రద్ధ లేదు కనుక మందు పని చేయలేదు అని అనడు. నమ్మకం ఉన్నా లేకపోయినా మందు వేసుకుంటే పని చేస్తుంది. ఒకడు పొరపాటున నొప్పిమాత్ర అనుకుని బి.పి. మాత్ర వేసుకుంటే ఖచ్చితంగా బి.పి. తగ్గుతుంది. దేవాలయాలలో ఈ లోపాలను తొలగించాలి. క్రొత్తదయినా దేవత్వము-క్రొత్తదయిన మానవత్వం రావాలి. ఎంతమంది దేవతలు ఉన్నారు. శక్తి కావాలంటే దుర్గను ఉపాసన చేయాలి. డబ్బు కావాలి అంటే లక్ష్మిని మాత్రమే ఉపాసన చేయాలి. విద్య కావాలంటే సరస్వతిని ఉపాసన చేయాలి.

దేవాలయాల నిర్మాణంలో దానికి కావలసిన నియమములు పెడుతున్నారా శాస్త్ర ప్రకారము? మనకి తెలియదు. ఎవరైనా చెప్తే వినము. దేవాలయములోని గర్భగుడిలో

ఉన్న మూలవిరాట్టు చీకటిలోనే ఉండాలి. అక్కడ వెలుతురు ఉండదు. కిటికీలు ఉండవు. తిరుపతి వెళ్ళి చూడండి. కిటికీలు ఉన్నాయా. కర్పూరం వెలిగించినప్పుడే ఆ మంట వెలుగులో మూలవిరాట్టును చూడాలి. అది మొదటి కండీషన్. ఆ కండీషన్ ఉన్న దేవాలయాలు ఎన్ని ఉన్నాయి. అసలు ఎన్ని ఉండనిస్తున్నాము. ఏం అంటాము, అపరిశుభ్రత అంటాము. కానీ న్యూక్లియర్ రియాక్టర్‌ని మాత్రము చాలా చీకటిలో ఉంచుతాము. పూర్తిగా కప్పేసి, ఎక్కడ ఏదీ పోనీయము. కిటికీలు పెడితే చస్తాం అంటాము. అది తెలివైన పని. అపరిశుభ్రత గురించి మాట్లాడరు. ఈ భావన అర్ధం చేసుకోండి.

స్మశానంలో ఉండేవాడు శివుడు. కళ్యాణకరమైన, ఆనందకరమైన పరిస్థితులలో ఉండేవాడు విష్ణువు. తెలిసి ఏమి ఉపయోగించుకుంటున్నారు. దేవతా శక్తులను ఉపయోగించే విద్యను భ్రష్టు పట్టించారు పండితులందరూ కలసి. బెంగుళూరులో ఒక యజ్ఞం జరిగింది. దానిని శ్రీమాలి అని గొప్ప తాంత్రికుడు, ఆయన శిష్యులతో వెళ్లడం జరిగింది. తంత్రమును సైన్స్ అంటాడు ఆయన. శ్రీమాలి చాలా మందికి ఈ విద్య నేర్పాడు. యజ్ఞం అంటే కర్మకాండేగా తెలిసింది. మొదలు పెట్టారు. ఒకడు సూర్యమంత్రం చదువుతే ఇంకొకడు చంద్రమంత్రం చదువుతున్నారు. వీళ్ల అన్నారు - మీరు మంత్రం తప్పు చదువుతున్నారు. ఉత్తర భారతదేశంలోని మంత్రోచ్ఛారణ, దక్షిణ భారతదేశంలోని మంత్రోచ్ఛారణలలో చాలా తేడా ఉంటుంది. వీళ్ల మమ్మల్ని తప్పు పడతారా? మేము కరెక్ట్ అన్నారు. శ్రీమాలి ఏమీ మాట్లాడలేదు. ఆయన శిష్యులకి వచ్చింది గొడవ. వాళ్ల ఉచ్ఛారణ కరెక్టా, మన ఉచ్ఛారణ తప్పా? కాదు మీరు చేస్తున్నది రైటే అన్నాడు. ఇప్పుడేమి చేద్దాం - ఏం చేద్దాం వచ్చాము. మన ఉచ్ఛారణ బాగా లేదన్నారు. పోనీలే జరగని. శిష్యులు ఒప్పుకోరుగా. గురువుగారి ఉచ్ఛారణ తప్పని నిరూపించండి మీరు. అసలు మీ గురువుగారి ఉచ్ఛారణ కరెక్ట్ అని నిరూపించండి అన్నారు వాళ్లు. ఇది నిజంగా జరిగిన సంఘటన.

గురువుని ఏమన్నా ఆయన ఏమీ అనుకోడు. కానీ శిష్యులని అంటే వళ్లు మండిపోతుంది. గురుశిష్య సంబంధం అద్భుతమైనది. గురువుండగా శిష్యునిపై ఈగవాలనివ్వడు. గురువు లేని క్షణము ఎప్పుడయినా ఉంటుందా. అందువల్ల శిష్యునిపై ఈగ ఎప్పుడూ వాలదు.

సరే మంత్రాలు చదవండి అన్నారు శ్రీమాలి. సరే వాళ్లు సూర్యుని ఆవాహన



చేసారు. ఆవాహయామి, స్థాపయామి, అన్నారు. పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి. సూర్యునికి ఇచ్చేసాము. ఏమీ జరగదు. చంద్రుడిని ఆవాహన చేసారు . మీరు ఆగండి. నేను మంత్రం చదువుతాను అన్నారు శ్రీమాలి గారు. సూర్య ఆవాహన మంత్రం చదివాడు. మంట అంటుకుంది అక్కడ. చంద్రమంత్రం చదివాడు, మంట చల్లారి పోయింది. అందువల్ల కేవలం కర్మకాండతో పని కాదు. కర్మకాండను ప్రాణవిద్యతో లింక్ అప్ చేసుకునే విద్య కావాలి. దీని కొరకు రోజు 2 గంటలు కష్టపడేందుకు సిద్ధం కావాలి. 5, 6 నెలలలో నేర్చుకోవచ్చు.

దేవతను ఆహ్వానించాక దేవత రాకపోతే అదేమి మంత్రం. దేవతలు మంత్రానికి కట్టుబడి ఉంటాయి. అసంభవం అన్నమాట మంత్రం చదివాక దేవత రాలేదు అంటే ఇప్పుడు ఎవరి ఉచ్ఛారణ కరెక్ట్? ప్రశ్న ఉచ్ఛారణ కాదు. ఇంకో లాజిక్ కూడా ఉన్నది. మనం ఇంగ్లీషు మాట్లాడుతాము. నేను మాట్లాడిన ఇంగ్లీషు మీకు అర్ధం అవుతుంది. బ్రిటీష్ వాడు ఒకడు వచ్చాడు. వాడు ఇంగ్లీషు మాట్లాడితే అర్ధమవుతుందా మనకి. కానీ ఎవరి ఉచ్ఛారణ సరియైనది? ఇంగ్లీషు ఉచ్ఛారణ తెలుగు వాడు చేసింది కరెక్టా, లేక ఇంగ్లీషు వాడు చేసింది కరెక్టా? వేదాలు ఎక్కడ ఆవిర్భవించాయి. ఉత్తర భారతదేశంలో. మరి ఉచ్ఛారణ ఎవరిది కరెక్ట్ అయి ఉండాలి. మనకెందుకు, మనది కరెక్ట్ అనిపిస్తుంది అంటే అలవాటు పడ్డాం కనక. కొందరు వచ్చి మేము వేదపాఠశాల నుండి వచ్చామండి, శ్రీసూక్తం సస్వరముగా చదువుతామండి అని చదువుతారు. అద్భుతంగా చదువుతారు. చదివిన తరవాత చేయి జాపుతారు. వేదాలు నేర్చుకున్నవాడికి, నేను వేదం చదివానే నాకు ఫలితం ఎందుకు రావడం లేదని అడగడేమి. రావాలి కదా. చెప్తుంది వేదాలు, అన్నీ కోరికలు తీరుస్తాయి అనే కదా. తప్పు తెలుస్తూనే ఉంది కదా.

సైన్స్ ప్రయోగాలలో రిజల్ట్ రాకపోతే మరల మరల రిపీట్ చేస్తాము. జపం అంటే అది. ఏ మంత్రోచ్ఛారణ చేస్తే ఏ దేవత కట్టుబడుతుందో మీకే తెలుస్తుంది, ప్రాక్టీస్ చేస్తే. అరగంట జపం చేయమంటే బాధ వస్తుంది. పోనీ ఇంకేమయినా పని ఉందా? ఏమీ లేదు. మంత్రజపము ఉత్సాహంతో చేయాలి. శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు ప్రతీరోజు 8 గంటల జపం చేసేవారు. జపము ఎప్పుడు పూర్తి అయ్యేదో తెలిసేది కాదు. అందుకు ఆయన అలారం పెట్టుకునే వాడు. మనం అలారం పెట్టుకుంటాము, కానీ ఎందుకు అంటే ఎప్పుడు లేస్తామా అని. ఆయన అలారం పెట్టుకోకపోతే తెలిసేది కాదు ఎప్పుడు 8 గంటలు అయి పోయిందని. ఆ చేతనత్వం

రావాలి. అలా చేసేవాడికి దేవతలే కాదు, ఎవరయినా పలుకుతారు. కావలసినది అభ్యాసము. మంత్రజపము తెలియకుండా చేస్తాము. యజ్ఞము తెలియకుండా చేస్తాము. ఆహారం తెలియకుండా తింటాము. శ్వాస తెలియకుండా పీల్చుకుంటాము. ప్రతీదీ తెలియకుండా చేస్తున్నాము. **యజ్ఞమంటే తెలిసి చేయడం**. ఇది వ్యక్తిగత యజ్ఞము. ఇది సామూహిక యజ్ఞముగా మారాలి. వ్యక్తిగత యజ్ఞము వల్ల ఏదీ సాధించలేరు. ఫారడే ఎలక్ట్రిసిటీ కనుక్కున్నాడు. ఇంతమంది ఎలక్ట్రికల్ నియమాలు నేర్చుకోవడం వల్ల కరెంటు అందరికి వెళ్తోంది. సామూహికత రావాలి. సమాజములో చదువు చెప్పే వాళ్లు చదువు చెప్తున్నారు. బిజినెస్ చేసే వాళ్లు బిజినెస్ చేస్తున్నారు. ఇళ్లు కట్టే వాళ్లు ఇళ్లు కడుతున్నారు. ఎవరి పనులు వాళ్లు చేసుకుంటున్నారు. అందరూ అన్నీ పనులు చేద్దామంటే కుదరదు. నేను నా కూరగాయలు పండించుకుంటాను. పండించుకో. ఉద్యోగం చేయడానికి వీలవుతుందా?

పసుపు బట్టలు వేసుకోండి. **పసుపు రంగు సంచిత,ప్రారబ్ధ కర్మలను నాశనం చేస్తుంది.** ఆగామి కర్మను ఏమీ చేయదు. పసుపు రంగు గొప్పదనం అది. తెలిసి చేస్తే బాగుంటుంది. ఏ సంచిత కర్మ పోయిందో, ఏ ప్రారబ్ధ కర్మ పోయిందో తెలుస్తుంది. సామూహికతలో ఇంకొక మాజిక్ జరుగుతుంది. మీ మంత్రజపము, మీ మనస్సు కరెక్టుగా లేకపోయినా, ఏ ఒక్కడి మంత్రజపము, మనస్సు కరెక్టుగా ఉన్నా అందరివి కరెక్ట్ అయిపోతాయి. సామూహికతలో ఏ ఒక్కడికి క్లిక్ అయినా ఆ లాభం అందరికి వస్తుంది. సామూహికత రానంతవరకూ ఏ గురువు ఎవరినీ ఉద్ధరించలేడు.

ప్రతీ వ్యక్తికీ బుద్ధిబలం ఉంటుంది. బాహుబలం ఉంటుంది. వ్యక్తి, వ్యక్తికీ తేడా ఉండవచ్చు. అశ్వము అనేది బాహుబలము. మేధా అనేది బుద్ధిబలము. సాధారణముగా బుద్ధిబలము, బాహుబలం కలిసి ఉండవు. బాహుబలము అంటే ఆచరణ. బుద్ధిబలము+బాహుబలము=అశ్వమేధము.

బుద్ధిబలాన్ని అనుసరించి బాహుబలం పని చేయడంలేదు. ఆహారం గురించి చెప్పుకున్నాము. ఆసనాల గురించి చెప్పుకున్నాం. ప్రాణాయామం గురించి చెప్పుకున్నాము. రెగ్యులర్ చదువుకోకపోతే మార్కులు సరిగ్గా రావని ప్రతీ విధ్యార్థికీ తెలుసు. కానీ ఏమి జరుగుతున్నది. మీ బుద్ధిబలము మీ ఆచరణ కావడం లేదు. బుద్ధిబలము వశములోనికి బాహుబలం రావాలి. అశ్వమేధం ఏమి చేస్తుందంటే సంపూర్ణ మానవజాతి యొక్క



బాహుబలం, బుద్ధిబల వశం అయ్యేటట్టు చేస్తుంది. అది అంత గొప్పది. మీరేమీ చేయక్కర్లేదు. యజ్ఞం యొక్క ప్రభావం ప్రతీ వ్యక్తికీ వెళుతుంది.

అశ్వమేధ యజ్ఞ పరంపర మొదలైనప్పటి నుంచి గమనిస్తే హెర్బల్ లైఫ్ (వనములలో జీవితము-ఫామ్‌హౌజెస్ పేరుతో), వనౌషధులు, ఆయుర్వేదిక్ ప్రోడక్ట్స్, నేచురోపతి, ఇవన్నీ ఈ మధ్యే ఎక్కువగా వినిపిస్తున్నాయి. మనిషి మనస్సులు మారడం లేదని ఇంకా సందేహమా? అది అశ్వమేధ యజ్ఞాల ప్రభావము. నేచర్ క్యూర్ (ప్రకృతివైద్యం), ఆసనాలు, మెడిటేషన్ మనం చిన్నప్పటి నుంచి విన్నవే అయినా ఇప్పుడు విశాలమైన ప్రచారంలోనికి వచ్చాయి. అశ్వమేధాల వల్ల ఈ ఆలోడన - కదిపేటటువంటి శక్తిని ఒక గీత ఆపేస్తుంది. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. లక్ష్మణరేఖ - ఆ రేఖ మనమే గీసుకుంటాము. నేను నమ్మను. నేను ఇది ఆచరించను అని మనం అనుకుంటే అదే లక్ష్మణ రేఖ మనకు మనమే గీసుకుంటాము.

మీరు చదవితీరాలి. మీరు చదవకుండా ఏ విద్యా రాదు. ఆధ్యాత్మిక విద్య అసలే రాదు. ఉపనిషత్తులలో ఐదు శాంతి మంత్రాలున్నాయి, కంఠతా పట్టేయండి.

**ఎప్పుడైనా ఒక పుస్తకము చదివితే ఆ పుస్తకము మీ జీవితము మార్చివేస్తే అది అశ్వమేధము. అంటే మీ ఆచరణ మీ బుద్ధి మీద ఆధారపడాలి.**

స్వాతంత్ర్య సంగ్రామము ఒక అశ్వమేధమే. ఏ విధముగా? నాకు స్వాతంత్ర్యం కావాలి అని గాంధీ అనుకున్నాడు. అది ఇంకొంతమందికి అంటించాడు. ఇలా కొన్ని వందల మంది అనుకుని ఉంటారు సీరియస్‌గా. అంటే వాళ్లు ప్రాణాలు ఇచ్చేయడానికి కూడా సిద్ధమే. వాళ్లు కూడా అంత సీరియస్‌గా కొన్ని వేలమందికి అంటించారు. అందరూ స్వాతంత్ర్యం కావాలని కోరుకున్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందా లేదా? అలాగే కొంతమంది అశ్వమేధాన్ని సక్రమముగా చేస్తే ప్రపంచము ఎందుకు మారదు? అందరూ అలా ఆలోచించాల్సిన పని లేదు. కొంత మందికి తెలిస్తే చాలు. వాళ్లు పూర్తిగా డెడికేట్ అయితే చాలు. ఒక నెహ్రూ ఫ్యామిలి. ఎలాంటి ఫ్యామిలీ. వారికున్న ధనాన్ని ఊహించగలరా? బట్టలు ఇస్త్రీ చేయడానికి పారిస్ వెళ్లేవిట. ఎంత త్యాగం చేసింది ఆ కుటుంబం. కాకపోతే వారు ఇష్టపడి చేసారు. ఆ ఫ్యామిలీ తరతరాలుగా భారతదేశాన్ని ఏలుతుంది. అలా జరగక ఇంకేమి జరుగుతుంది.

మీ సమయాన్ని ఎక్కువ అశ్వమేధానికి ఇవ్వండి. ఇక్కడకి వచ్చి ఊరికే కూర్చుంటే

ఉపయోగం లేదు. మామూలు వ్యక్తులకు నాలుగు పనులు చెప్తున్నాను. అవి మీరు కూడా చెయ్యాల్సిందే.

1) సాధ్యమైనంత వరకూ పసుపు బట్టలతో ఉండండి. బయట వాళ్లకి జపం చేస్తున్నప్పుడు పసుపుబట్టలు వేసుకోండి అని చెప్తాం.

2) 3 మాలలు గాయత్రి జపం చెయ్యాలి. సామూహికంగా గాయత్రి జపం అరగంట చేస్తున్నప్పుడు, 3 పది నిమిషాలుగా విభజించుకోండి. పది నిమిషాల పాటు జాగ్రదావస్థ, పది నిమిషాల పాటు స్వప్నావస్థ, 10 నిమిషాల పాటు సుషుప్తావస్థ గురించి ఆలోచించాలి. ఎలా ఆలోచించాలి? చేయగా చేయగా మీకే తెలుస్తుంది. ఈ ట్రిక్స్ ఎలా ఉంటాయి అంటే, సైకిల్ ఎలా బాలెన్స్ చేయాలి. చెయ్యి నీకే తెలుస్తుంది. చేయరు, ఈ జన్మలో బాలెన్సింగ్ రాదు. గాంధీ స్వాతంత్ర్యం కొరకు ఎంత సమయం ఇచ్చాడు. రోజుకి గంట, రెండు గంటలా. జీవితం ఇచ్చేసాడు. మీరు జీవితాన్ని ఇచ్చేయగలగాలి.

3) మాండ్యూకోపనిషత్ బాగా చదవాలి. దీనిలో 12 శ్లోకాలు ఉన్నాయి. శ్రద్ధ ఉన్నవాడు ఒక రోజులో కంఠతా పట్టేస్తాడు. మాండ్యూకోపనిషత్ సమస్త సృష్టికి ఆధారము. మొత్తం సృష్టి ఉన్నది అక్కడ. సమస్త సృష్టిని తెలుపగలిగే విద్య ఆ 12 శ్లోకాలలో ఉంది.

4) వెంకటేశ్వర వైభవం - పూర్తి చదివి. అర్థం చేసుకోండి. భారతదేశము మీద ముస్లిముల, క్రైస్తవుల ఆక్రమణ అనేది గురువుల కోరిక పైననే జరిగింది. గురువులు ఇష్టపడక పోతే భారతదేశము వైపు ఎవరూ కన్నెత్తి చూడలేరనే నమ్మకం ఉండాలి. అంత అద్భుతమైన దేశం మనది.

షిరిడి సాయి, తన దగ్గర ఉపాసిని బాబాని 4 సంవత్సరములు ఉండమన్నాడు. మూడున్నర సంవత్సరాలు అయ్యాక పారిపోయాడు. ఆయన కూడా బాబా అయ్యాడు. ఒక సారి ఆయన భజన ఏదో చేయిస్తున్నాడు. గబుక్కున భజన ఆపాడు. ఎవరూ కదలకండి. మౌనంగా కూర్చోమన్నాడు. గాజుల చప్పుడు కూడా చేయద్దన్నాడు. ఆయనను చంపడానికి కత్తులు పుచ్చుకుని కొంతమంది వచ్చారు. అటు చూచారు, ఇటు చూచారు. ఎవరూ లేరని వెళ్లిపోయారు. ఇంతమంది వ్యక్తులను వాళ్లకి కనిపించకుండా చేసాడు. ఇది చాలా సహజము. పతంజలి యోగ సూత్రాలలో విభూతి పాదములో ఆ రహస్యాలు ఉన్నాయి. గాలిలో చేసే ఆకాశగమన రహస్యాలు ఉన్నాయి. అందువల్ల పతంజలి యోగ సూత్రాలు చదవాలి. సిలబస్ పెరిగి పోతూంటుంది. ఎమ్.ఎస్.సి చదవాలని వచ్చినవాడు



ఎలిమెంటరీ స్కూలులో చదివినట్టు రెండు పుస్తకాలు చదివితే ఎలా? ఈ విద్య మీ జీవితాలనే కాదు, ప్రపంచాన్నే మార్చేస్తుంది. మీ కష్టాలు ఎలాగూ పోతాయి. కష్టాలు పోకుండా ఎలా ఉంటాయి. ఈ విద్య అలాంటి విద్య. మీరు ఎంత తొందరగా నేర్చుకుంటే అంత మంచిది.

మీ సామర్థ్యం వల్ల, మీరు కోరుకున్నారు కాబట్టి ఈ మాటలు వింటున్నామనే భ్రమలో ఉండకండి. ఎప్పుడో పురాకృతము అయినటువంటి ప్రారబ్ధకర్మ, సంచితకర్మ, ఆగామి కర్మకి జంపింగ్ బోర్డులాగా దీన్ని ఉపయోగించుకుంటారా? ఉపయోగించుకోరా? ఎట్టి పరిస్థితులలలో కాలానికి, బాహ్యమైన పరిస్థితులకి లొంగకండి. లొంగారో ప్రకృతి మీ మీద పడుతుంది. మిమ్మల్ని చేయనివ్వదు. ఇదే అశ్వమేధమంటే. ఈ ఒక్కటి మీ చెవిలో బడిన అది ఈ జన్మలో కాకపోతే 100 జన్మలలో మారుస్తుంది. గురుశిష్య సంబంధములో నిజమైన శిష్యుడికి మంట అంటుకున్న తరవాత గురువు అక్కరలేదు. నీకు జీవించడం అర్థం అయిపోతే ఒక్కసారి ఈ రహస్యం అర్థమయితే, ఇక గురువు అవసరం లేదు.

మీ ఆచరణ బుద్ధిబలం కంట్రోల్‌లో ఉండాలి. పతంజలి యోగ సూత్రాలు ఇంత గొప్పవని తెలిసాక, మండ్యూకోపనిషత్ ఇంత గొప్పదని తెలిసాక, వెంకటేశ్వర వైభవం ఇంత గొప్పదని తెలిసాక, షిరిడిసాయి చరిత్ర ఇంత గొప్పదని తెలిసాక - చదువుకోండి, నేర్చుకోండి.

## 18. చేతనత్వ విజ్ఞానము

మానవ జీవితము యొక్క వికాస క్రమములో ఈనాడు అద్భుతమైన

మలుపులోకి వచ్చాము. అది ఏమిటంటే ఇప్పుడున్న స్కూళ్లు, కాలేజీలు, ఇవాళ కాకపోతే రేపు, లేకపోతే 500 సంవత్సరముల తరవాత మూతబడి పోతాయి. ఎందుకంటే ఇక్కడ నేర్చుకోవలసినది ఏమీ లేదు. **ఇప్పుడు మానవజాతి నేర్చుకోవలసినది చేతనత్వ విజ్ఞానము.**

చేతనత్వ విజ్ఞానములో జాగ్రదావస్థలో తింటం, పడుకోవటం, పెళ్లి చేసుకోవటం, ఉద్యోగం చెయ్యటం - అంతవరకే మన జీవితము సీమితమయి ఉంది. జాగ్రదావస్థలో ప్రెసిడెంట్ అయినా, అడుక్కునే వాడయినా, పెద్ద సినిమా యాక్టర్ అయినా వాడి జీవితము మూడవ వంతు మాత్రమే. అది కూడా పరిపూర్ణముగా జీవించగలిగితే. మూడవ వంతు అంటే 33 మార్కులు. చాలా యూనివర్సిటీస్‌లో అది పాస్ మార్కు కూడా కాదు. 35% రావాలి. ఓ బుష్, ఓ వాజ్‌పేయి, ఓ అమితాబ్‌బచ్చన్‌లాంటి వాళ్లు 3వ వంతు జీవితం జీవిస్తున్నారు. మనము అసలు జీవించడం లేదు. మన బుర్ర ఎంతవరకూ వెళ్తుందంటే ఉద్యోగం చేసుకుంటున్నాము. పిల్లలకి పెళ్లిళ్లు చేయగలిగాము. పిల్లవాడికి ఉద్యోగం చూపించగలిగాము. అంతే తప్ప మనము జీవించడం లేదు. అర్థవిహీనమైన బ్రతుకులు బ్రతుకుతున్నాము.

అమెరికాలాంటి చోటకి వెళ్లి, తిరిగి వచ్చినప్పుడు చెప్పేదేమిటంటే ఆ వేగము అందుకోలేమని. మనకు ఆ స్పీడ్ రావాలి. తక్షణము చేయగలిగే పనులు ఎట్టి పరిస్థితులలో వాయిదా వెయ్యకూడదు. తినాలనుకున్నప్పుడు, తక్షణమే తిన్నాను. సిగరెట్ తాగాలనుకున్నాను, తక్షణము ఆ పని చేసాను. ఆ స్పీడ్ గురించి మాట్లాడడము లేదు. జీవితాన్ని మీ చేతులలోకి తీసుకోగలుగుతున్నారా? ఎలా తెలుస్తుంది? **మీ ఆనందం ఇతరుల మీద ఆధారపడితే మీరు పరాన్నభుక్కులే.** మీరు మీ మీద ఆధారపడడం లేదు. ఆ విద్య మనము నేర్చుకోవాలి. ఇతరులకి నేర్పాలి. "స్వ-అధ్యాయం" "తత్ స్వరూపే అవస్థానము" అన్నాడు పతంజలి. ఇంకెవడో ఉపయోగపడితే ఆనందం, ఇంకెవడో స్వీట్స్ ఇస్తే ఆనందం, ఇంకెవడో నీ మొహం బాగాలేదు అంటే ఆ రోజు భోజనం సహించదు. ఎవరో నిన్ను చూచి నవ్వాడు - ఆ రోజు అన్నం అరగదు. మనము జీవించటం లేదు. మన ద్వారా జీవితము ప్రవహిస్తున్నది. ఎప్పుడో ఠప్ అంటుంది. చచ్చిపోతాము. ప్రెసిడెంట్‌కి అదే జరుగుతుంది. డాక్టరుకి అదే జరుగుతుంది. అందరికి అదే జరుగుతున్నది.

www.missionrk.com **అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము**

ఉద్యోగంలో బాధలు ఉన్నాయి. బాధలు ఉన్నా జీవించటంలేదు. బాధలు లేకపోయినా జీవించటం లేదు. ధర్మామీటర్ లాగా జీవిస్తున్నావు. ఎండాకాలం 45 డిగ్రీలకి వెళ్లిపోయింది. చలికాలం జీరో డిగ్రీకి వెళ్లిపోయింది. నువ్వు రికార్డ్ చేస్తున్నావు. చేయగలిగినది ఏమీ లేదు. నాకు సుఖముగా ఉంది. నాకు దుఃఖముగా ఉంది. నాకు ఆకలిగా ఉంది. నాకు దాహముగా ఉంది. ఇదంతా రికార్డింగ్స్. భావం అర్థం చేసుకోవాలి. భౌతిక జీవితములో కష్టాలున్నాయి. భౌతిక జీవితములో కోరికలు తీరటం లేదు. అది అసలు అనవసరం అంటున్నారు గురువులు.

జాగ్రదావస్థ కంటే ఇంకా లోతైనవంటి, చాలా దివ్యమైనటువంటి, అనంతమైన ఆనందాన్ని ఇవ్వగలిగే చేతనత్వ స్థాయిలు మనలో ఉన్నాయి. స్వప్న, నిద్రాస్థితులే కాదు, ఇంకా లోతులున్నాయి. జాగ్రదావస్థలో అమ్మగా జీవించగలరు. నాన్నగా జీవించగలరు, శత్రువుగా జీవించగలవు, మిత్రుడిగా జీవించగలవు. కొందరితో దూరంగా ఉంటావు, కొంతమందితో ముఖ పరిచయం మాత్రమే ఉంటుంది. రకరకాల బంధుత్వాలు ఉన్నాయి. కానీ ఈనాటి జీవిత విధానములో ఏ సంబంధం కూడా సవ్యముగా లేదు. తల్లితండ్రుల మధ్య రిలేషన్ సవ్యముగా లేదు. పిల్లల మధ్య సంబంధం సవ్యముగా లేదు. భార్యాభర్తల మధ్య రిలేషన్ కరెక్ట్‌గా లేదు. గురుశిష్యుల మధ్య సంబంధం కరెక్ట్‌గా లేదు. ఆ కరెక్ట్‌గా లేని సంబంధం మీద వెంపర్లాడడం పెద్ద దౌర్భాగ్యం. కరెక్టుగా లేదని తెలిసి కూడా అదే కావాలి. ఇది ప్రతీఒక్కరూ నేర్చుకోవలసింది, ఆచరించవలసింది. జాగ్రదావస్థలో ఉన్నదానిని కోరుకోవద్దు, పట్టించుకోవద్దు. మీరు లోతులలోకి వెళ్లాలంటే, క్రింద మెట్టు మీద నుండి పై మెట్టుకి వెళ్లాలంటే, క్రింద మెట్టు వదులుకోవలిసిందే. ఎందుకు వదులుకోవాలి? దీనికంటే దివ్యమైనది, దీనికంటే అద్భుతమైనది కనుక.

మీరు ఉద్యోగం చేసుకుంటున్నారు. ఉన్న సోది సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాలకి ఏ విలువ లేదు. అన్నం తింటున్నప్పుడు చంచాకి ఎంత విలువ ఉందో అంత విలువ ఉంది. చంచా లేకపోతే అన్నం తినలేరా? ఏ సంబంధం అయినా అంత కంటే విలువ లేదని తెలుసుకోవాలి. దానికి ప్రాణాలు ఇచ్చే స్థితి తెచ్చుకుని, వాళ్లు లేకపోతే బ్రతుకలేము. వాడు లేకపోతే ఎట్లా? మా ఆయన లేకపోతే ఎట్లా? మా ఆవిడ లేకపోతే ఎలా? ఎవరితో పాటు ఎవరూ చావటంలేదు. అయినా బుద్ధి రావడం లేదు. సంబంధం వద్దనడం లేదు. స్పూన్ కావాలి, గరిటెలు కావాలి. ఇది అర్థం అయితే మీ జీవితాలు మిమ్మల్ని బాధించకూడదు. బాధించింది అంటే అర్థం కాలేదు అన్నమాట.

ఇందులో గురుఅనుగ్రహము అక్కరలేదు. సాధనలు చెయ్యనక్కరలేదు. అర్థం అయ్యింది బాధే లేదు. అర్థం కాలేదు, ఏ గురువు చెప్పినా ఒక్కటే. ఇది ఒక్కటి నేర్చుకుంటే కష్టాలుండవు. కానీ ఇది రుచించక పోవచ్చు. అది వేరే విషయము. ప్రకృతి నిన్ను ప్రతీరోజు నిద్రలోకి పంపించి, నీవు ఒంటరి వాడివే, నీకు ఎవరూ లేరని చెప్తుంది. నిద్రలేకుండా జీవించగలమా? నిద్ర వస్తుంటే నిన్ను ప్రేమించే వారు ప్రక్కన ఉన్నప్పటికీ కొంచెం సేపు ప్రయత్నిస్తాం నిద్రపోకుండా, కానీ చివరకి ప్రకృతికి వశమై నిద్రపోతావు. నిద్రలో అన్నీ సంబంధాలు పోతాయి. నీవు ఇండియన్ కాదు, ముస్లీం కాదు, తల్లివి కావు, అన్నవి కాదు. మరి ఎవరు నువ్వు? రిలేషన్‌షిప్స్ సరిచేసుకోవాలి.

బుద్ధుడి జీవితము అదే. బుద్ధుని చేతనత్వములో అద్భుతం అదే. చక్రవర్తిత్వం పొందగలిగే పరిస్థితులలో ఉండి, జాతకంఉంది, యోగం ఉంది, కొంచెం ప్రయత్నిస్తే జరిగిపోతుంది. కానీ మూడు చూచాడు. మొదట రోగిష్టి వాడిని చూసాడు. ప్రశ్న వేసాడు. నాకు రోగం వస్తుందా? వస్తుంది. తరువాత ముసలి వాడిని చూసాడు. నేను ముసలి వాడిని అవుతానా? నిర్వీర్యుడను అవుతానా? అవుతావు. తరువాత శవాన్ని చూసాడు. నేను కూడా చచ్చిపోతానా? చచ్చిపోతావు.

మనము ఆ మూడూ చూస్తాము. కానీ ఎవరూ బుద్ధుడవడం లేదు. మనము రోగులను చూస్తాము, మన అలవాట్లు ఆరోగ్యకరమైనవి కావు. మన దగ్గర ఏమి ఆరోగ్యకరమైన అలవాటు ఉన్నది? రెగ్యులర్‌గా చేస్తూండాలి. మనకి గుర్తుండదు రోగగ్రస్తులము అవుతున్నామని. చాలా స్పష్టంగా ఆహార నియమాలు చెప్పుకుంటున్నాము. మరి ఆహారనియమాలు మార్చుకోకపోతే ఈ బుధ్ధుని కథ చదువుకుని ఏమి లాభం? 'సిగరెట్ త్రాగడం ఆరోగ్యానికి హానికరం.' అయినా కాల్చేస్తున్నారు. శరీరం బుద్ధి నియంత్రణలో లేదు. ఆరోగ్య నియమాలు అందరికి తెలిసినవే. ఆచరణలోనికి రావాలి.

మనము ముసలి వాళ్లను చూస్తాము. మనము కూడా రోజురోజుకి ముసలి వాళ్లము అవుతున్నామని తెలియదు. చివరికి నీ శరీరాన్ని నీవు మోసుకోలేని పరిస్థితిలోకి వెళ్తావు. గ్యారెంటీగా ముసలివాళ్లము అవుతున్నప్పుడు, దాని బాధ కళ్లారా చూస్తున్నప్పుడు, దాని నివారణకు ఏ ప్రయత్నం చేయకపోతే ఏమి ప్రయోజనము. అది బుద్ధుడి కథ మాత్రమే కాదు, ప్రతీవాడి కథ అదే.

మనము శవాన్ని చూస్తాము. చచ్చిపోతామని తెలిసి కూడా ఈ బ్రతుకు మీద ఇంత ప్రేమ ఉందే. మూడునాళ్ల ముచ్చటేగా. జ్ఞానం ఉన్నదిగా. భ్రాంతి దర్శనము

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

చేయాలి. 70 ఏళ్లు వచ్చినా ఇప్పుడైనా స్వంత ఇల్లు కట్టుకోబోతే ఎలా? ఎందుకో ఆ ఇల్లు, మృత్యుముఖములోనికి పోతున్న వాడికి?

ఈ మూడు సంఘటనలు ఎవరి జీవితమును మార్చగలవో వాడే బుద్ధుడు. బుద్ధుడు అనేది వ్యక్తి కాదు. చేతనత్వము. ఈ మూడు విషయాలు ఎవరికి అర్థం అవుతాయో వాడు ఇక బాధపడడు. జరిగిందా? ఓకె. ఎండగా ఉందా? చెట్టు నీడన కూర్చోవచ్చు. ఎండలో నుంచోవాలా? అలాంటి వాడికి ఆటోమాటిగ్గా ప్రకృతిలో చెట్టు నీడ లభిస్తుందేమో? ఎందుకంటే ప్రకృతిలో నేర్చుకోవలసిన పాఠం నేర్చుకున్న తరువాత అదే స్కూలులో టీచర్‌గా వస్తాడు. అందరూ రాకపోవచ్చు. ఈ గురుపరంపర కూడా అంతే. కొంతమంది టీచర్లుగా రావచ్చు.

ఇవన్నీ మాకు తెలుసండి. తెలిస్తే ఇలా జీవించవు. బుద్ధుడిలాగా జీవిస్తావు. తక్షణము మారిపోతావు. బుద్ధుడేమన్న ముహూర్తం చూసుకున్నాడా? తక్షణం, తక్షణం అనేది అందుకే. మీరేమీ ఎక్కడకి పారిపోవక్కర లేదు. ఎక్కడకి పారిపోయినా ఇదే ఉంటుంది.

కానీ స్థలమహత్యము అనేది ఉంటుంది. తిరుపతి క్షేత్ర మహిమ తెలుసుకోవాలి. అనేక ఊళ్లలో వెంకటేశ్వర స్వామి దేవాలయాలు కట్టారు. కానీ తిరుపతి తిరుపతే. తిరుపతిలోని ఫలితాలు ఇంకెక్కడయినా వస్తుందా? చేతనత్వములో మార్పు స్థలము వల్ల వస్తుంది. మీరు ఎక్కడ ఉన్నారో అక్కడ సులభముగా చేతనత్వములో మార్పు రాదు. ఇంజనీర్ అవ్వాలంటే ఇంజనీరింగ్ కాలేజీ అనే స్థలానికి వెళ్లాలి. డాక్టరు కావాలంటే మెడికల్ కాలేజి అనే స్థలానికి వెళ్లాలి. వెళ్లకుండా డాక్టర్ అవమనండి చూద్దాం. ఒకడు ఇంటి దగ్గర నేర్చుకుని బోర్డు పెడితే, రిజిస్ట్రేషన్ ఏది అంటాము. తీర్థక్షేత్రాలు భారతదేశములో ఉన్నన్ని ఎక్కడా లేవు. తీర్థక్షేత్రాల మహిమ ఏమిటి? చేతనత్వములో మార్పులు తీసుకువస్తాయి. మరి మేము అనేక తీర్థక్షేత్రాలకి వెళ్లాము. ఏమీ మార్పురాలేదు మాస్టారు. కాలేజికి వెళ్లాము. బుర్రకేమీ ఎక్కలేదు మాస్టారు. బాక్‌గ్రౌండ్ కావాలి. తయారు కావాలి. అప్పుడు తీర్థక్షేత్రాల లాభం పొందగలుగుతాము.

చేతనత్వములో మార్పు కొరకు ప్రయత్నం చేయాలి. జాగ్రదావస్థలో మానవజాతి ఏమి చేయాలో అది చేసేసింది. ఇంకా ఏమి చేయగలదు. కొట్టుకుంటున్నారు. జాగ్రదావస్థలో ప్రతీ ఇంట్లో అదే జరుగుతోంది. అది చిన్నది కావచ్చు. పెద్దది కావచ్చు.

ప్రపంచమంతా ఇలాగే ఉన్నది. జాగ్రదావస్థలో మాత్రమే జీవిస్తూ మేము కొట్టుకోకుండా ఉండగలము అనే భ్రమ నుండి మనము బయట పడాలి. మహా భారతం అంటే అదే. జాగ్రదావస్థలో ఉండి, ద్వందములో జీవిస్తూ మేము ఆనందముగా జీవించగలము అనే భ్రమ పోతే ఇక ఆనందం కొరకు అక్కడ వెతకరు.

తీర్థస్థలాల ప్రాముఖ్యత తెలుసుకోవాలి. అక్కడకి వెళ్లి ఉండడం నేర్చుకోవాలి. "తీర్థే కుర్వంతి తీర్థాని" - గురువులు ఉన్నటువంటి స్థలము, ముఖ్యముగా గురువుల సమాధి ఉన్న స్థలము కల్పవృక్షమే. మంత్రాలయం గొప్ప ఏమిటి? అక్కడ రాఘవేంద్ర స్వామి సమాధి ఉన్నది. షిరిడిలో ఏముంది? ఈ గురువుల సమాధులు ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిని రివైవ్ చెయ్యడానికి ప్రయత్నించాలి. ముస్లీమ్స్‌ది దర్గా అంటాము. దర్గా అన్నా సమాధి అన్నా ఒక్కటే. గుంటూరు మస్తాన్ దర్గా. అద్భుతమైన దర్గా. అది ముస్లీములది, మేము అక్కడకి వెళ్లము. మీ ఇష్టం. కావలసినది ఏమంటే దానిని ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. మౌనంగా ఉంటూ ఆనందంగా ఉండడం నేర్చుకోవాలి. అప్పుడు గురువుల సమాధులు మెల్లిమెల్లిగా పలకడం మొదలు పెడతాయి. దగ్గరలో అలాంటి స్థలముంటే అక్కడ ఒక పూటయినా వెళ్లి, వీలయితే ఒక రాత్రి అక్కడ ఉండడానికి ప్రయత్నించాలి.

ఇప్పుడు అందరికి చెప్పవలసింది పూజలు చెయ్యండి, యజ్ఞం చెయ్యండి అని కాదు. చేతనత్వములో మార్పు గురించి చెప్పాలి. ద బెస్ట్ వే టు లెర్న్ ఈజ్ టు టీచ్. చెప్తూ ఉంటే ఇది వరకు అవగాహన లేని విషయాలు మీద అవగాహన వస్తుంది. మానవీయ చేతనత్వము ఉన్న వారు ఎవరయినా నేర్చుకోవచ్చు. అందరూ అర్హులే.

చివటం అమ్మ కూరగాయలు అమ్ముకుని జీవించేది. అరవిందో ఇంగ్లాడులో ఉన్నత విద్యాభ్యాసం చేసిన వాడు. ఇద్దరూ ఒకే పరాకాష్ఠకి వెళ్లారు. అందువల్ల ఈ విద్య నేర్చుకునేందుకు తపన కావాలి తప్ప ఇంకేమీ అక్కరలేదు.గురువుల జీవితాలు వారి జీవితాలు కావు. మన జీవితాలే. మనము వాళ్లలాగా జీవించగలిగితే మనము వాళ్ల స్థితికి వెళ్తాము. అలా జీవించాలి. పారాయణ చేస్తే లాభం లేదు. కానీ పారాయణ చేయగా చేయగా రుచి కలుగుతుంది. మనము మారగలుగుతాము.



## 19. త్రిరాత్రి వ్రతం - జాగ్రద, స్వప్న సుషుప్తి - ఓంకారం

అశ్వమేధమునకు ఓంకారమునకు చాలా దగ్గర సంబంధం ఉన్నది. త్రిరాత్రి వ్రతం అంటే మూడు ఖాళీలు అ అ అ.....ఉ ఉ ఉ....మ్ మ్ మ్.... 'అ' నుండి 'ఉ' కు మధ్య ఖాళీ. 'ఉ' నుండి 'మ' కు మధ్య ఒక ఖాళీ. 'మ' నుండి 'అ' మధ్య ఒక ఖాళీ. అంటే చీకటి అనుభూతి లేదు. రాత్రి అంటే చీకటి అని అర్థము. మనము మెలకువగా ఉన్న చీకట్లోనే జీవిస్తున్నాము. అనుభూతి లేదు. ఆకలి - మన అనుభూతి కాదు. శరీరము యొక్క అనుభూతి. దాహం- అది కూడా శరీరము యొక్క అనుభూతే. కోరికలు ఏమి ఉన్నాయి? సమాజము యొక్క అనుభూతికి నీ కోరిక అనే ముసుగు వేసుకుని బాధపడుతున్నాము. ఆడవాళ్లు చదువుకోవాలి. 30 ఏళ్ల క్రితం ఇది లేదు. ఆడవాళ్లు పోలీసు డిపార్ట్‌మెంటులో చేరవచ్చా? చేరకూడదా? ఒకప్పుడు చేరకూడదు. ఇప్పుడు ఎందుకు చేరకూడదు? సంఘ సంస్కర్తలు అనే చేతనత్వానికి అనిపించింది ఆడవాళ్లను కూడా చదివించాలని. వాళ్లు మిమ్మల్ని తోస్తే, చదవక పోతే ఎట్లా అంటున్నారు. ఇంతకీ అది ఎవరి కోరిక. అసలు మనకంటూ ఏమైనా కోరికలు ఉన్నాయా? గాఢమైన అంధకారంలో జీవిస్తున్నాము. కానీ గొప్పగా జీవిస్తున్నామనే భ్రమలో ఉన్నాము. అది త్రిరాత్రి వ్రతం.

జాగ్రదావస్థ బాహ్యాప్రవృత్తిని తెలుపుతుంది. అంతర్గత ప్రవృత్తి నేర్చుకోవాలి. దీనికి ఓంకార సాధన ఉపయోగపడుతుంది.

అ అ అ - అంతర్గతమైన జాగరూకత

ఉ ఉ ఉ- అంతర్గతమైన స్వప్నస్థితి

మ్ మ్ మ్ - అంతర్గతమైన సుషుప్తి స్థితి

మూలాధార చక్రం, స్వాధిష్ఠాన చక్రం జాగ్రదావస్థకి సంబంధించినవి. అందుకే స్వాదేంద్రియము జననేంద్రియము జాగ్రదావస్థలో ఆకర్షిస్తాయి. అక్కడ ఎవరూ ఏమీ చేయలేరు. బాహ్యజగత్తులో జీవిస్తు స్వాదేంద్రియ జననేంద్రియములకు లోనుగాము అనేది శుద్ధ అబద్ధము.

మణిపూరకము, అనాహతము స్వప్నస్థితికి సంబంధించినవి. ఒక సఫలమైన

వ్యాపారవేత్త, సఫలమైన శాస్త్రజ్ఞుడు, సఫలమైన రాజనీతిజ్ఞుడు, సఫలమైన సాహిత్యవేత్త - ఎవరయితే ప్రపంచఖ్యాతి గాంచుతారో వారికి మణిపూరక, అనాహతములు సక్రియముగా (యాక్టివ్) ఉంటాయి. స్వాదేంద్రియము, జననేంద్రియములు వారిని బాధించవు. వాళ్ల గొడవలో వాళ్లుంటారు తప్ప వాళ్లకి ఇవేమి పట్టవు. ఒక బిజినెస్ మాన్‌కి వాడేం తింటున్నాడో, తినే టైమ్ అయిందనే గొడవ ఉండదు. వాడికి ఏదైనా ఐడియా వస్తే రేపు చూద్దాం అనుకోడు, లేచి తక్షణం చేసేస్తాడు. అంటే మణిపూరకం, అనాహతం పని చేస్తున్నాయి.

మాండ్యూకోపనిషత్తును సప్తాహ కార్యక్రమములో చదువుకోవాలి. మధించాలి. ఈ ఉపనిషత్తు మూడు చేతనత్వాల గురించి చెప్తుంది. **జాగ్రద, స్వప్న, సుషుప్తి - ఈ మూడు చేతనత్వాల కలయికే సమాధి.** అంటే సమాధి స్థితిలో ఉన్న వ్యక్తి జాగ్రదావస్థలో పని చేయగలడు, స్వప్న స్థితిలో పని చేయగలడు, సుషుప్తావస్థలో పని చేయగలడు. ఈ మూడు స్థితులను దాటినటువంటి స్థితిలోనూ పనిచేయగలడు.

గురుపరంపర మానవజాతికి ఏమి చెప్పదలచుకున్నది? మానవజాతికి ఇవ్వబడిన సిలబస్ ఏమిటి? ఈ సిలబస్ అందించడానికి 5 వేల సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు ఆ సిలబస్ ఆచరించే వ్యక్తులు కావాలి. ఒకే ఒక వ్యక్తి గురుసత్తా అనే మాటను వాడాడు. గురుసత్తా అంటే ఎసెన్స్ ఆఫ్ గురు, గురువుల సారం. గురువుల వెనకాతల ఉన్న బాక్‌గ్రౌండ్.

"సహపూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్" - (పతంజలి యోగసూత్రాలు)

అర్థము : కాలముచే విభజింప సాధ్యము కాని ఈశ్వరుడే మన పూర్వులకు కూడా గురువు.

గురువులకి గురువు ఓంకారము. ఓంకారము వెనకాతల ఉన్న చేతనత్వము. ఈ ఓంకారము ఎక్కడకి తీసుకువెళ్తుందో ఆ చేతనత్వాన్ని పట్టుకోవాలి. ఓంకారం ఉచ్ఛరిస్తే ఏమీ అవదు. ఏ మహామంత్రము ఏ గురువు ఇచ్చినా ఓంకారం లేకుండా ఉండదు. ఓం నమో భవగతే వాసుదేవాయ, ఓం నమో నారాయణాయ, ఓం భూర్భువఃస్వః తత్స్వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్, ఓం నమఃశివాయ . ఓంకారం ఒక చేతనత్వ స్థాయి తెలుపుతుంది తప్ప అది ఒక శబ్దం కాదు. నేను ఎమ్.ఏ అంటాడు. నేను ఎమ్.ఎస్‌సి అంటాడు. నేను పి.హెచ్.డి అంటాడు. ఏమి చెప్తున్నాయి



ఈ శబ్దాలు. మీ యొక్క జ్ఞానస్థాయిని తెలుపుతున్నాయి. బిఎస్.సి అనే శబ్దం వెనుక ఉన్న స్థాయి కంటే ఎమ్.ఎస్.సి వెనుక ఉన్న స్థాయి పెద్దది. బిఎస్.సి వాడి కంటే ఎమ్.ఎస్.సి వాడు ఎక్కువ చదువుకోవాలి. ఎక్కువ జ్ఞానాన్ని సముపార్జన చేసుకోవాలి. ఓంకారం ఉత్తినే ఉచ్ఛారణ చేస్తే ఏమీ ప్రయోజనం ఉండదు.

"తత్ జపః తతర్థ భావనమ్" అంటాడు పతంజలి యోగసూత్రాలలో. జపం అంటే రిపిటీషన్. రిపిటీషన్‌తో పాటు అసలు దాని ద్వారా నువ్వు ఏ స్థితికి వెళ్లదలచుకున్నావు? జాగృత ,స్వప్న, సుషుప్తి స్థాయిలన్నింటికి కామన్‌గా ఉన్న చేతనత్వం ఒకటి మనలో ఉన్నది. అది 4వ చేతనత్వం కాదు. జాగ్రద, స్వప్న, సుషుప్తి స్థితులకు కామన్‌గా, ద్రష్టగా ఉన్న చేతనత్వము.

తత్ సర్వేశ్వరః తత్ సర్వజ్ఞః సహ సర్వసమర్థః - ఆ స్థితి. ఈ మూడు చేతనత్వములలో నువ్వు ఏది కావాలంటే అది జరిగే స్థితిని ప్రసాదిస్తుంది.

ఈ సద్గురు స్థితి వెనకాతల ఉన్నటువంటి చేతనత్వాన్ని అవగాహన చేసుకోగల స్థితిలో ఈనాటి మానవజాతిలో ఐదుగురిలో ముగ్గురున్నారని ఋషులు చెప్తున్నారు. కానీ మనుష్యులు దానిని గురించి పట్టించుకోవడం లేదు. దానిని గురించిన అవగాహన లేదు. అర్జునుడికి అదే సమస్య వచ్చింది. చెప్పినదంతా విని నాకు గుర్తుకు వచ్చింది అన్నాడు. నష్టోమోహః స్మృతిలబ్ధ్వా. ప్రతి గురువు యొక్క ప్రయత్నం ఆ జ్ఞానాన్ని కలుగచేయడమే. ఆ స్మృతిని కలుగచేయడం. అందుకే శాస్త్రాలలో 24 స్మృతులు ఉన్నాయి. సద్గురువుల వెనకాతల ఉన్న చేతనత్వమే, సంఘసంస్కర్తల వెనకాతల ఉన్న చేతనత్వమే, మహాత్ముల వెనకాతల ఉన్న చేతనత్వమే జాగ్రద,స్వప్న,సుషుప్తావస్థలలో ప్రతిబింబిస్తుంది. ఓంకారం ఉచ్ఛారణ చేస్తున్నప్పుడు దానిని పట్టుకునే ప్రయత్నం చేయాలి. దానిని గురించి భావన చేయాలి. ఉత్తినే ఓం అంటే జ్ఞానం లేని కర్మకాండ అవుతుంది. కానీ ఈనాడు పుట్టిన పిల్లలు కూడా దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారు. కుదపాలివాళ్లను, నిద్ర లేపాలి వాళ్లను.

పుట్టినప్పుడు ఈ జన్మలో గురువుల పని చేస్తామని పుట్టాము. కానీ ఏమయ్యింది. మరచిపోయాము. సంబంధబాంధవ్యాలనే మాయలో, బాధ్యతలనే భ్రమలో ఇరుక్కుపోయాము. చేయవలసిన పనిని పట్టించుకోవడం లేదు. వీటికి ఎటువంటి విలువ లేదంటున్నారు గురువులు. దీనికి ఎవరూ ఏమీ చేయలేరు. మిమ్మల్ని మీరే మార్చుకోవాలి.

ఈ కాలములో ఐదుగురిలో ముగ్గురు ఈ జ్ఞానాన్ని అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారు. ఊహించుకోండి. ఎంత పెద్ద సంఖ్యో. అందువల్ల ఈ జ్ఞానాన్ని సర్వజనీనము చేస్తున్నారు. ఎవరయినా నిద్ర లేస్తారేమోనని. పతంజలి యోగ సూత్రాలలో నిద్ర కూడా చిత్తము యొక్క విక్షేపమే అని చెప్పబడింది. చిత్తము యొక్క వృత్తులలో నిద్ర చాలా బలవంతరమైన విక్షేపము. మనము మెలకువుగా ఉన్నామనే భ్రమలో ఉన్నాము. ఆత్మజ్ఞానము లేదు. ఆ స్మృతి కూడా లేదు. ఆత్మజ్ఞానము పొందిన వాడే మెలకువగా ఉన్నవాడని శాస్త్రాలు చెప్తున్నాయి. మూడు స్థితులకు అంటే జాగ్రద,స్వప్న,సుషుప్తి స్థితులకు అతీతముగా ఉన్నవాడే ఆత్మజ్ఞానము పొందిన వాడు. మూడు కాలాలకి అంటే భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకి అతీతుడై ఉండాలి. ఈ మూడూ తెలిసి ఉండాలి. దీనిని సర్వజ్ఞత్వం అంటారు. అది చాలా విచిత్రమైన స్థితి. ఋషులు చెప్తున్నది ఏమంటే ఈ స్థితి మీకు సహజంగా లభించినదే. మీరున్నది ఆ స్థితిలోనే. కానీ దేశకాల పరిస్థితులకు అనుగుణ్యముగా మీరు ఎక్కడ పుట్టారో అక్కడ సద్గురువులు చెప్పినది ఆచరించకపోవడం వల్ల మీకు ఆ స్థితి గుర్తుకు రావడం లేదు. కానీ సద్గురువుల కరుణ ఎంత విపరీతముగా ఉంటుందంటే మీరు ఆచరించకపోతే వారేమీ తిట్టరు. మీరు ఆచరించగల పద్ధతికి స్టెప్ డౌన్ చేశారు సాధనను. సమయదానము, అంశదానముగా. మీరు పూర్తిగా ఆచరించలేక పోతే, మీకున్న వనరులలో కొంత ఈ పనికి రెగ్యులర్‌గా ఇవ్వండి. ప్రతీరోజు ఇవ్వాలి. మీరు ఏ పని అయినా చేసుకోండి. కానీ ప్రతీ రోజు నియమిత పరిమాణములో, వనరులను, సమయాన్ని ఖచ్ఛితముగా ఈ పనులకు కేటాయించాలి.

ఈ విషయం పది మందికి తెలియాలి. అందరికి ఆత్మజ్ఞానం పొందే అర్హత ఉన్నది. అందుకే ఈ కాలంలో పుట్టారు. ప్రకృతిలో నవరాత్రుల సమయములోనే నిద్ర లేవగలుగుతారు. అందువల్ల నవరాత్రి సాధనను ఎటువంటి పరిస్థితులలోనూ మిస్ అవకూడదు.

త్రిరాత్రి వ్రతం అంటారు. మొదటి మూడు రాత్రులు, తరవాత మూడు రాత్రులు, ఆ తరవాత మూడు రాత్రులు - మొత్తం 9 రాత్రులు. ఈ నవరాత్రులలో జాగ్రదావస్థ నుండి స్వప్నావస్థకి, స్వప్నస్థితి నుండి సుషుప్తికి, సుషుప్తిని అధిగమించి ప్రతీరోజు దాని వెనుక ఉన్న చేతనత్వాన్ని దర్శించాలి. అంతకన్న చేసేదేమీ లేదు. "తత్ర స్థితౌ యత్నం అభ్యాసః" - ఆ స్థితిలో ఉండడానికి నిరంతరం ప్రయత్నించాలి. ఆ ప్రయత్నంలో ఓంకారం ఉచ్చారణ చేస్తే మీకే తెలుస్తుంది. ఈ కాలములో సద్గురువుల ఉపస్థితిలో జరిగేటటువంటి మన సాధనలో అనేక రకములుగా సహాయసహకారములు లభిస్తాయి. ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. ఇంకో 500 సంవత్సరాలు తరువాత మనము పుడితే ఇది అంత తేలికగా లభ్యంకాదు. ఎందుకంటే మళ్లీ 5000 సంవత్సరాల ప్రణాళిక సిద్ధం చేసుకుని ఉంటారు గురువులు. ఆ ప్రణాళికకు అనుగుణ్యముగా జీవితాలు మారిపోతూ ఉంటాయి. పరిణామక్రమము చాలా వేగముగా మారిపోతూంటుంది. పరిణామక్రమము ఎవరి కొరకూ ఆగదు. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆ స్థితిలో నుండి క్రిందకి దిగజారిన వాళ్లకి రకరకాల చికాకులు ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే ప్రతీ వాళ్లకి చెప్పాలి. మనకి తెలిసినా, తెలియక పోయినా గురువులు ఇచ్చిన అవకాశం వినియోగించుకోకబోతే చాలా చికాకులు పడవలసి వస్తుంది. ఈ విశేష కాలములో ఓ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కి కావలసిన మానసిక స్థితిలో పుట్టాము. దానికి తగిన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని పుట్టాము. ఈ మానసిక స్థితి యుగసంధి కాలములోనే ఉపయోగపడుతుంది. ఇది తరవాత ఉపయోగపడదు. ఓ మిలటరీ వాడు యుద్ధం జరుగుతుంటే రకరకాలుగా ట్రైనింగ్ పొంది యుద్ధానికి సన్నద్ధం అయ్యాడు. ఇంతలో యుద్ధం అయిపోయింది. వాడు నేర్చుకున్న వాటికి ఏమయినా ఉపయోగం ఉంటుందా? మన జీవితం కూడా అలాంటి దుస్థితికి లోనయే ప్రమాదం ఉంది. ఇది అర్థం చేసుకోవలసిన బాధ్యత మన మీద ఉన్నది. గురువులది కాదు. వాళ్ల కృప వల్ల ఇవన్నీ చెప్పబడ్డాయి. నేర్చుకోవలసిన బాధ్యత నీది. నిరంతరం నీ పాత్రత పెంచుకోకపోతే ఎంత గొప్ప గురువు దగ్గర ఉన్నా నీవు వృధా. పాత్రత పెంచుకుంటే ఏ గురువు అక్కరలేదు. శరీరానికి వశమై పనులు చేస్తూనే, చాలా గొప్ప పనులు చేస్తున్నామని భావిస్తాము. ఒక్క సంఘటన చెప్పగలరా? మీ శరీరము విననటువంటి మాటను, చావగొట్టి శరీరము చేత ఈ పని చేయించాను అని. ఒక రోజు రెండు రోజులూ కాదు, సంవత్సరాలు బట్టి శరీరానికి లొంగలేదు, మనస్సుకి లొంగలేదు, ఇంద్రియాలకి లొంగలేదు. గురువు యొక్క వాక్కుకి లొంగాను. మరి గురువు ఏమని చెప్పాడు. గురువులందరూ ఒకొక్కడి దగ్గరకు వచ్చి చెప్పాలా? ఏ గురువూ నీ దగ్గరకి వచ్చి చెప్పడు. ఆ గురుపరంపర అనేక రకాలుగా పుస్తకాల రూపంలో, క్యాసెట్స్ రూపంలో చెప్తూనే ఉంది. ఏ గురువూ నీ దగ్గరకు వచ్చి అనుగ్రహించడు. ఎందుకంటే మనము అంత గొప్పవాళ్లం కాదు. ఒక గురువు నీ దగ్గరకి వచ్చి 24 సంవత్సరాల పాటు రోజు 8 గంటల గాయత్రి జపము చెయ్యి. గోసంస్కారిత ఆహారం తీసుకో అంటే చేస్తావా? మరి మన దగ్గరకు గురువు ఎందుకు వస్తాడు. జీవితాన్ని

మార్చుకోవాలి. ఇంకొక దారి లేదు. ఆహారాన్ని మార్చుకుని తద్వారా మానసిక స్థితిని మార్చుకుని అహింస, సత్యం, అస్తేయం, అపరిగ్రహము, బ్రహ్మచర్యమనే నియమములు; శౌచము, సంతోషము, స్వాధ్యాయము, తపస్సు, ఈశ్వర ప్రణిదానము అనే మానసిక స్థితి రానంతవరకూ మనము గురువులకి ఎందుకు పనికి రాము.

**యజ్ఞము యొక్క వ్యాపకత - సూక్ష్మత :**

యజ్ఞము అనే సూత్రము ఎంత వ్యాపకమో అంత సూక్ష్మము. యజ్ఞము భారతీయ సంస్కృతికి ప్రతినిధిత్వము కాదు. ప్రతి మానవ శరీరధారి, యజ్ఞము అనేది పుట్టుకతో తెచ్చుకుంటాడు. అతను ఆఫ్రికన్ అయినా గాని, జపాన్ దేశస్థుడైనా గానీ, ముస్లీం అయినా కానీ, నాస్తికుడు అయినా కానీ ఎవరయినా గానీ పుట్టాడు అంటే యజ్ఞముతోనే పుడతాడు.

**సహాయజ్ఞాః ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**

**అనేన ప్రసవిష్యధ్వమేషవో స్విష్ట కామధుక్ (భ.గీ - 3-10)**

తాత్పర్యం : కల్పారంభములో ప్రజాపతి బ్రహ్మ ప్రజలను యజ్ఞ సహితముగా సృష్టించి వారితో మీరు ఈ యజ్ఞము ద్వారా పురోభివృద్ధి చెందండి. ఇది మీరు కోరిన కోరికలు ప్రదానము చేయును అని అన్నాడు.

ఈ యజ్ఞ ప్రణాళికలో జపయజ్ఞము చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది. జగద్గురువు భగవద్గీతలో ఇలా అంటాడు.

**మహర్షీణాం భృగురహం గిరామస్యేకమక్షరమ్**

**యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయః (భ.గీ - 10-25)**

తాత్పర్యము : నేను మహర్షులలో భృగువును, శబ్దములలో ఏకాక్షరమగు ఓంకారమును, యజ్ఞములలో జపయజ్ఞమును మరియు చలనము లేని వానిలో హిమాలయమును నేను.

జపయజ్ఞం పనికిరాని దానిని తీసివేయడానికి, పనికి వచ్చే దానిని ఉంచేయడానికి ఉపయోగపడుతుంది.

ప్రస్తుతము మానవాళి రెండు గ్రూపులుగా విడిపోయింది. టెర్రరిజమ్ (ఆటంకవాదులు), యాంటి టెర్రరిజమ్ (నిరాటంకవాదులు). ఏ పేరు పెట్టుకున్నప్పటికీ

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

రెండు గ్రూపులు కనిపిస్తాయి. ఇది మహాకాలుడే చేస్తున్నాడు. ఇది నాశనము కొరకే. కానీ భగవంతుడు పనికి రాని దాన్నే నాశనం చేస్తాడు. మనం మన ఇల్లు శుభ్రం చేస్తాం కదా! భగవంతుడు కక్షకట్టి ఏమి చెయ్యడం లేదు. పనికి వచ్చే వాళ్లను, ఆ క్షణములో మారిపోయిన వాళ్లను . . . . అందుకే ఈ కార్యక్రమములో మీరు ఉంటే ఏమీ అవదని, క్షేమముగా ఉంటారని గురువులు చెప్తున్నారు.

మహాభారత యుద్ధం మొదలైనప్పుడు ధర్మరాజు ఒక ప్రకటన చేస్తాడు. ఇప్పుడు మించి పోయింది లేదు. ఇరుపక్షాల వారు ఎవరైనా ఎటు ప్రక్కకైనా వెళ్లిపోవచ్చుని. పాండవుల ప్రక్క నుంచి కౌరవుల వైపు ఎవరూ వెళ్లలేదు కానీ కౌరవుల ప్రక్క నుంచి ఒక గ్రూప్ ఇటు ప్రక్కకి వస్తుంది.

**పురుషయే వేదగం సర్వం యద్భూతం యచ్చభవ్యం,**

**ఉతా మృతత్వస్యేశానః యదన్నే నాతి రోహతి (పురుషసూక్తం)**

గాయత్రి మంత్రమును ఉచ్చరిస్తున్నప్పుడు మనలో ఒక కోరిక ఉండాలి. అది మంత్రవిజ్ఞానం యొక్క ఆధారం. ఆలోచనతో పాటు, భావనతో పాటు రూపాన్ని కూడా ఊహించుకుంటే ఆ భావనకు ప్రాణం వస్తుంది. మనలో ఏమి కోరిక ఉన్నది?

తత్ సవితుర్ వరేణ్యం - ఆ శ్రేష్ఠమైన సవితా శక్తి ఎక్కడుంది?

పురుషయేవేదగం సర్వం యద్భూతం యచ్చభవ్యం ఉతామృతత్వస్యేశానః యదన్నే నాతి రోహతి - అన్నం తింటున్నటువంటి, అన్నం మీద ఆధారపడుతూ అన్నం కంటే ఎక్కువ స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వం సవితాశక్తి. మన జీవితాలన్నింటిని నడిపిస్తుంది. నా జీవితం కాదు, మన జీవితం. ఎలాంటిది మన జీవితం? అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరం, యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః - దాన్నే సాసన, అశాసన - ఆహారం తీసుకునేది, ఆహారం తీసుకోనటువంటిది. ఖనిజాలు ఆహారం తీసుకొనవు. వృక్షాలు, జంతువులు ఆహారం తీసుకుంటాయి. ఇదంతా సవితా శక్తి ప్రేరణతో జరుగుతుంది.

భర్గోదేవస్య ధీమహి - కానీ మనము అంధకారములో ఉన్నాము. సవితా శక్తి, ద్వారా ఇదంతా జరుగుతుందని అర్థం కావడం లేదు. అది నాకు అర్థం కావాలి. నా 'ధీ' లో, నా చేతనత్వములో ఆ జ్ఞానం రావాలి. ఆ సవితాశక్తే ఖనిజ జగత్తు నుంచి మానవ శరీరధారి అయినటువంటి ఈ స్థితికి తీసుకువచ్చినప్పుడు ఏమి అనుకుంది?

ధియోయోనః ప్రచోదయాత్ - మేమందరమూ కూడా కలసి సన్మార్గం వైపు వెళుదుము గాక. కానీ గాయత్రి మంత్రము చేస్తున్న వాళ్లు రెండవరోజు వేరయి పోతారు. అందువల్ల గాయత్రి మంత్రం ఉచ్చారణ చేస్తున్నప్పుడు ఈ కోరిక ఉండాలి. తత్ సవితుర్ వరేణ్యం - ఆ శ్రేష్ఠమైన సవితాశక్తి; భర్గోదేవస్య ధీమహి - నాలోని అంధకారాన్ని తొలగించి; ధియోయోనః ప్రచోదయాత్ - మమ్ములను సన్మార్గం వైపు ప్రేరేపించుగాక. దానిని చెయ్యనివ్వాలి. అది చేస్తుంది. ఆ భావన మంత్రోచ్చారణ చేస్తున్నప్పుడు ఉండాలి. అనుగ్రహమాలా మంత్రము ఇవ్వబడ్డది. ఆ మంత్రం వింటే చాలు. ఆ మంత్రం అర్థం అయినా, కాకపోయినా ఆ మంత్రశక్తి పని చేస్తుంది. కానీ అర్థం తెలిస్తే విరుద్ధమైన పనులు చెయ్యము. ఈ విధముగా మంత్రజప సాధన ఒక నిర్ణీత సమయములో ప్రతినిత్యము చక్రీయగమనంలో చేసుకుంటూ పోతూ ఉంటే అది యజ్ఞముగా మారుతుంది. అదే యజ్ఞము యొక్క సూత్రము. అది ఎంత వ్యాపకమో అంత సూక్ష్మమైనది.

ఋషులు ఏమి ఘోషణ చేసారంటే యజ్ఞప్రక్రియ వేదికల పైన మాత్రమే లేదు. ప్రతీ అణువులోనూ, ప్రతీ శరీరములోనూ నిరంతరం కొనసాగుతూ ఉన్నది. యజ్ఞప్రక్రియ అన్న చక్రీయగమనమన్నా ఒక్కటే. అదే విష్ణువు చేతిలో ఉన్న సు-దర్శన చక్రము. మంచిని మాత్రమే దర్శించగలిగేటువంటి చక్రము. ఈ యజ్ఞప్రక్రియ అగ్ని అనే దేవతా శక్తి మీద ఆధారపడి నడుస్తుంది. దేవతాశక్తి అన్న ప్రకృతిలోని శక్తి అన్నా ఒక్కటే. అగ్ని అనే దేవత అగ్నేయ దిశకు అధిపతి. దిశ అంటే ఆలోచనల యొక్క దిశ. మానవ జీవితములో ఆలోచనలే ప్రముఖ పాత్ర వహిస్తాయి. విద్య అంటే ఆలోచనలు మార్చుకొనుటయే. ఎమ్.బి.బి.ఎస్ చదువుకున్న వాడికి రోగనివారణకి సంబంధించిన ఆలోచనలు వస్తాయి. ఇంజనీరింగ్ చదివిన వాడికి కట్టడాలు ఎలా కట్టాలి, ఎలా కడితే ఏమవుతుంది, ఏది కట్టడాలను భరించగలదు, ఏది భరించలేదు అనేటువంటి ఆలోచనలు వస్తాయి. అందుచేత ఆలోచనలను మార్చగలిగే శక్తిని అగ్ని అంటాము. మీకు ఇతరులను ప్రభావితం చేయగలిగేటువంటి అగ్ని ఉంది అంటే మీ యొక్క ఆలోచన వాడి యొక్క ఆలోచన కన్నా పటిష్టమైనదని. ఎవరో ఒకరు లీడర్ అయిపోతాడు. వాడి ఆలోచనల ప్రకారము ఆ గ్రూప్ నడుస్తూ ఉంటుంది. అది గమనించాడు చాణుక్యుడు చంద్రగుప్తునిలో. మనము కూడా మారిపోవచ్చు. అదే అగ్ని విద్య.

పరమాణువు నుండి బ్రహ్మాండము వరకు సంచాలన చేసే యజ్ఞవిద్యకు ఆధారము అగ్ని. అగ్ని అంటే ఆలోచనలు. మనకి ఆలోచనలు ఎప్పుడూ ఆగ్నేయ దిశ నుండి వస్తాయి. మరి ఆగ్నేయ దిశ మన శరీరములో ఎక్కడ ఉన్నది అనే ప్రశ్న వస్తుంది. శరీరములో ఆగ్నేయదిశ ఎక్కడ ఉన్నదో తెలిస్తే, శరీరము యొక్క ఆ భాగము మనము సవ్యముగా ఉపయోగించుకుంటే. . . . . .? సవ్యముగా అంటే బాలెన్స్డ్‌గా.

కానీ గురువులు చెప్పేది ఏమిటి అంటే మీరు ఈ విద్యలో బాలెన్సింగ్ అనేది ఆలోచించకండి. అనేక వేల జన్మల నుంచి సవ్యముగా ఆలోచించడం రాదు. ఈ ఒక్క జన్మలో సవ్యముగా ఆలోచించడం వల్ల బాలెన్స్ రాదు. దీనికి దిగులు పడవలసిన పని లేదు. అందుకొరకే లక్షల లక్షల మంత్రజపము చెయ్యమనేది. మంత్రజపము అంటే ఆలోచనలే కదా. ఉత్తినే మంత్రజపము చేసినా దాని ఫలితము దానికుంటుంది. రాదని అనడం లేదు. కానీ అదే ఆలోచనని ఓం భూర్ భువః స్వః తత్ సవితుర్ వరేణ్యం - ఆ శ్రేష్ఠమైన సవితాశక్తి; భర్గోదేవస్య ధీమహి - నాలోని అంధకారాన్ని పోగొట్టి; ధియోయోనః ప్రచోదయాత్ - మమ్ములను సన్మార్గం వైపు ప్రేరేపించుగాక అనేది మంత్రముతో పాటు మనస్సులో మెదలాలి. ఈ విధానము జీవితాలను మార్చివేస్తుంది. ఇది మంత్రవిజ్ఞానము యొక్క ఆధారము. ఈ భావనతో పాటు రూపాన్ని కూడా ఊహించుకుంటే ఆ భావనకి ప్రాణం ఇస్తుంది.

పెన్ అనగానే పెన్ అనే రూపము మెదులుతుంది గానీ పెన్సిల్ రూపం రాదు. కుక్క అనగానే కుక్క రూపం మనస్సులోకి వస్తుంది. ఆవు బొమ్మ మనస్సులోకి రాదు. అందుచేత సన్మార్గం గురించిన ఆలోచనలు మీ మనస్సులో మెదుల్తుంటే ఎలాంటి రూపం రావాలో గురువులు చిత్రీకరించి ఇచ్చారు. అదే పంచముఖి గాయత్రి. ఐదు ముఖములున్న గాయత్రి దేవిని ఋషులు

"ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణై
ర్యుక్తామిందు నిబద్ధ రత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికాం,
గాయత్రీం వరదా భయాంకుశ కశా శ్శుభ్రం కపాలం గదాం,
శంఖం చక్ర మధార వింద యుగళం హస్తైర్వహిన్తీం భజే"

గాయత్రి దేవి ఐదు ముఖములు ఈ రంగులలో ఉంటాయి అని చెప్పారు. ఇంత అద్భుతమైన సరళి మనుష్యులు పట్టుకోలేరని చెప్పి అసలు రూపమే వద్దన్నారు దయానంద సరస్వతి. గురువుగారు ఒక మెట్టు ముందుకి వెళదాం అని ఏక ముఖి గాయత్రి అన్నారు ఈనాటి సాధకులకి చాలా అనుభవము ఉంది కనుక 7 ముఖాలు అన్నారు. ఇంకొక ఆయన (మాస్టరుగారు) ఒక ముఖమా? 5 ముఖాలా? లేదా 7

ముఖాలా? ఇదంతా ఏమిటి, అని ఆలోచించడం వల్ల దీనిలోని విజ్ఞానము అర్థం కావడం లేదు. కానీ 7 ముఖములు సహజముగా ఎక్కువ ఉపయోగపడతాయి. ఎందుకంటే సవితాశక్తికి 7 వర్ణములు ఉన్నాయని మనకి తెలుసు కనుక అంతకంటే ఎక్కువ ముఖములు పెట్టలేము. మన శరీరములో ఏడు చక్రములు ఉన్నాయి. అందువల్ల 7 ముఖముల కన్నా ఎక్కువ ముఖములు ఉన్న సవితాశక్తిని ఊహించలేరు. అసంభవం. కానీ ఋషులు 5 ముఖములు ఎందుకు పెట్టారు? అప్పుడు మానవజాతి వికాసక్రమములో 5వ రూట్ రేస్‌లో ఉన్నది. ఇప్పుడు 6వ రూట్ రేస్ ఆవిర్భవించబోతోంది. 7వ రూట్ రేస్‌కి పునాదులు పడుతున్నాయి. 7 ముఖాలున్నటువంటి సవితాశక్తిని గురించిన అవగహన ఉంటే అది విజ్ఞానము. ఈ అవగాహన లేని వారికి ఏమనిపిస్తుంది??? ఆ విజ్ఞానము ఉంటే మనము ప్రపంచము కంటే ఎంత ముందున్నామో తెలుస్తుంది.

అంటే మనము ఋషుల కన్నా గొప్పవాళ్లమా? ఒకసారి న్యూటన్ అంటాడు. "ఐ యామ్ స్టాండిగ్ ఆన్ ది షోల్డర్స్ ఆఫ్ జెయింట్స్" అంటే నేను మహామహా శరీరములు ఉన్నవారి భుజస్కంధముల మీద నుంచుని ఉన్నాను అని. వారి కంటే ఒక అడుగు పైన ఉన్నాను అంటాడు. వాళ్లు ఇంత జ్ఞానాన్ని ఇచ్చారు కనుక, వాళ్లు ఎత్తేసారు కనుక.

మంత్రజపము చేస్తున్నప్పుడు భావన ముఖ్యం. లేకపోతే మంత్రశక్తి కావలసిన పరిణామాన్ని ఇవ్వదు. ఆ రూపాన్ని దగ్గర నుంచి చూసుకుని స్పష్టంగా ఊహించుకోగలగాలి. 7 శిరస్సులు, ఏ ఆయుధం ఎక్కడ ఉన్నది, అనేది మానవశరీరధారికి ముఖ్యము. మధ్యన ఉన్నటువంటి శిరస్సు, రెండు చేతులు. ఒకటి అభయం, రెండోది వరదముద్ర. మనిషి అలా జీవించగలగాలి. వచ్చిన వారందరికి అభయం ఇవ్వగలగాలి. అభయప్రదాత, వరప్రదాత అయిన వ్యక్తే మానవుడు. మహాయోగేశ్వరీ దేవి క్రింద చేతులలో ఉన్నటువంటివి జంతుస్థాయి ఆయుధాలు. పైన ఉన్నవి అతిమానవీయ ఆయుధాలని గుర్తుంచుకోవాలి.



# ౨౦. దేవ సంస్కృతి - శివ పరివారము - జ్ఞానగంగ

దేవ సంస్కృతి మానవ జీవితము యొక్క వైజ్ఞానిక జీవిత విధానము. సైన్స్ ఆఫ్ లివింగ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్. ప్రపంచానికి అందచేయాలి. అశ్వము అనే పదము ఒక జంతు విశేష పదము కాదు. ఒక మానసిక పరిస్థితిని చూపించే పదము. అశ్వము అనే పదము శక్తితో లింక్ అయి ఉంటుంది. ఎలక్ట్రిక్ మోటర్ శక్తిని హార్స్ పవర్‌గా చెప్తారు. అక్కడ గుర్రాలు ఏవి అనే ప్రశ్న రాదు. అశ్వమేధ యజ్ఞములో గుర్రం ఏది అని అడుగుతున్నారు. అశ్వము అనే పదానికి శక్తి అని అర్థం చేసుకోవాలి. మేధా అంటే ఆ శక్తిని ధారణ చేయుట. గంగ యొక్క అద్భుత ప్రవాహాన్ని భగీరథుడు లాంటి తపస్వి భరించ లేకపోయాడు. శివుడు అనే భరించగల వానిని ఎన్నుకున్నాడు. శివత్వం అంటే ఇతరులకు మేలు చేకూర్చేవాడు. తను స్మశానంలో ఉన్నా ఇతరులకు చిరంజీవత్వాన్ని ప్రసాదించగలిగే మానసిక స్థితి. వాడు భిక్షాటన చేయవచ్చు. చుట్టూ పాములు ఉండవచ్చు. పాములు అంటే బాధకరమైన విషము కక్కే పదార్థాలు. అవి తన చుట్టూ ఉన్నా కూడా ఆ పరమ శాంత స్థితి, శిరస్సు మీద చల్లదనం నిరంతరం ఉంటుంది. అలాంటి వాడు జ్ఞాన గంగను భరించగలడు.

మనము జ్ఞానగంగను భరించలేకుండా ఉన్నాము. ఆహారాన్ని మార్చుకోవాలి. అలవాట్లు మార్చుకోవాలి. జీవిత విధానము మార్చుకోవాలి. పదిమందితో జీవితము పంచుకోవాలి. సమన్వయమైన జీవిత విధానము రావటం లేదు. అంటే శివత్వము లేదు. అది మరచి శివుని తల మీద గంగ పడింది అనే భ్రాంతిలో జీవిస్తున్నటువంటి భారతీయులను, భారతీయులని ఎలా అనగలము. ఒక డాక్టరుకి డిగ్రీ వచ్చింది. ఫ్రేము కట్టి పెట్టుకున్నాడు. కాని ఆ ఎమ్.బి.బి.యస్. డిగ్రీ ఎక్కడ ఉన్నది. వాడి శిరస్సులో ధారణ చేశాడు. మేధా జ్ఞానము అంతా మేధాయే. మనము ఏ జ్ఞానము ధారణ చేయటం లేదు. త్రాగుబోతు భర్త త్రాగి వచ్చి చావబాదుతుంటాడు. కాని వదిలి వెళ్లిపోదే? పోవచ్చుగా. కాని ఒక మంచి పని కోసం ఇద్దరు కలవలేరు. వాడు నేను చెప్పినట్టు వినలేదని వెళ్లిపోతుంటాడు. ఆ జ్ఞానము మనలో అవతరించనంత వరకు ఆ మేధా జ్ఞానము ఋషులు ఎందుకు పెట్టారో మనకి అర్థం కాదు. కుటుంబములో ఒకరికొకరికి పడదు.

కాని కలిసే ఉంటున్నాము. కలిసి ఉండటమే కాదు. వాడి మేలు కోరుకుంటున్నాము. అది శివత్వం అంటే. అందుకే శివుని పరివారమును అంత అద్భుతంగా ఋషులు చిత్రీకరించారు. శివుని వాహనము ఎద్దు. పార్వతి వాహనము సింహము. ఆ రెండింటికి పడుతుందా? లంకె కుదురుతుందా? వినాయకుడి వాహనము మూషికము, శివుని మెడలో పాములు. ఎలుక, పాములు కలిసే ఉంటున్నాయిగా. అలాగే మనము చచ్చినట్టు కలిసి జీవిస్తున్నాము. భారతీయ ఋషుల సైకాలిజికల్ ఎనాలిసిస్ ఈనాటి వైజ్ఞానికులకు అర్థం కాదు. అర్థమయినా అంతకన్నా అందంగా చిత్రీకరించలేరు. కానీ మనకు నచ్చిన ఆదర్శాలు ఉన్న సంస్థలో కలిసి ఉండలేకపోతున్నారు. అది నేర్చుకోవడమే శివత్వం. శివత్వం నేర్చుకొనడమే మేధా. మేధా అంటే అలా మనస్సులో ధారణ చేసి అలా జీవించడం. అప్పుడు శివుని బొమ్మ ఎదురుగా పెట్టుకోండి. రోజురోజుకి మార్పులు వస్తాయి. ఉత్తినే శివలింగం మీద నీళ్లు పోసేస్తే ఏమీ కాదు. కానీ ఆ అలంకారిక వర్ణన, వాళ్ల స్వరూపాలు, వారి ఆకృతులు, ఒకదానికొకటి విరుద్ధముగా ఉన్నటువంటి అనేక తత్వాలను ఎవరు సమీకరించగలుగుతారో వాడు మాత్రమే జ్ఞాన గంగను భూమి మీదకు దింపగలడు. భగీరథుడు కూడా దింపలేడు. హీ కెన్ ఓపెన్ ఇట్. కానీ ఓపెన్ చేసిన తరవాత అలాంటి వాడి శిరస్సు మీదే దిగుతుంది జ్ఞానగంగ. అందువల్ల మన కుటుంబములలో ప్రతీ ఒక్కరికి ఆ జ్ఞానగంగ దింపుకునే హక్కు ఉంది. అలాంటి పరివారమే మనము కూడా. ఈ పరస్పర సమన్వయం మనకు తెలియకుండానే కుటుంబములలో ప్రకృతి నేర్పుతుంది. కానీ ఈనాడు కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసుకుంటున్నాము. అశ్వమేధ యజ్ఞము భూమి మీద అలాంటి శక్తిని, జ్ఞానాన్ని దింపడానికి జరిగే అద్భుత ప్రయోగము. జీవితము యొక్క అవగాహన రావాలి. ఇది మూడు స్థాయిలలో ఉంటుంది. 1)వ్యక్తిగతము 2) కుటుంబము 3) సామాజికము.

**1) వ్యక్తిగతము :**

వ్యక్తిగతముగా ఎవరి జీవితము వారిదే. భార్యతో గానీ, భర్తతో గానీ ఎవరితోనూ లింకు ఉండదు.

**2) కుటుంబము:**

కుటుంబము అనేదాన్ని చాలా విస్తృతంగా అర్థం చేసుకోవాలి. కుటుంబము అంటే రక్త సంబంధీకులే కాదు. సాయి కుటుంబము అంటే సాయి భక్తుల సమూహం, గాయత్రి

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

పరివార్ అంటే గాయత్రి సాధన చేసే ఒక సమూహం. అలాగే త్రాగుడు తాగే కుటుంబము, పొద్దున లేచి నడిచే వాకర్స్ ఫ్యామిలీ. ఒకే వ్యక్తి అనేక కుటుంబాలలో సభ్యుడిగా ఉండవచ్చు. ఒకే కుటుంబములో పెద్దవాళ్లు ఉండవచ్చు, పిల్లలూ ఉండవచ్చు. కానీ పిల్లల పాత్ర ఆడుకోవడమే. తిండి ఎలా వస్తుందో ఆలోచించడు. ఆకలి వేస్తే అమ్మా అంటాడు. వాడు కుటుంబానికి చేసేది ఏమీ లేదు. పిల్లల పైన ప్రేమ, మోహము ప్రక్కన పెడితే అది బరువు అనిపిస్తుంది. అందువలన మొట్టమొదట వ్యక్తిగత జీవనము మొదలు అవదు, కుటుంబ జీవనం మొదలు అవుతుంది. కుటుంబము అంటే సామూహికత. 8వ క్లాసు చదివే పిల్లలందరూ ఒక కుటుంబము. 10వ క్లాసు చదివే పిల్లలు అందరూ ఒక కుటుంబము. కెమిస్ట్రీ చదివే వాళ్లందరూ ఒక కుటుంబము. ఇంతకీ మనము ఏ కుటుంబానికి చెందిన వారము అనేది అర్థం కాక, కుటుంబ వ్యవస్థ తగలడుతున్నది. ప్రతీవారి నోటిలోనుంచి వినపడే మాట ఇంట్లో వాళ్లకన్నా బయటి వాళ్లు నయము. అంటే బయటి వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అటువంటి వారు ఒక కుటుంబమునకు చెందిన వారు.

కుటుంబ వ్యవస్థలో ఒకడు చాలా మందిని పోషిస్తాడు. కుటుంబములో చాతకాని వాళ్లు, బలహీనులు, దుర్భలులు, ఒకడి మీద ఆధారపడి ఉంటారు. అప్పుడు దానిని కుటుంబము అంటాము. ఎప్పుడయితే కుటుంబములో ఆధారపడడం తగ్గిందో, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నది. “నువ్వు లేకపోయినా బతకగలను”. అలా అనగలగినప్పుడు కుటుంబాలు అవసరం లేదు. వ్యక్తి స్వయముగా జీవించే స్థితి రానంతవరకూ కుటుంబము అవసరం అవుతుంది. ఇంకొక కుటుంబము ఎప్పుడు ఏర్పడుతుందో, కొట్లాటలు, గొడవలు ఏర్పడుతాయి. అత్తాకోడళ్ల గొడవ అందుకు వస్తుంది. అదొక కుటుంబము, ఇదొక కుటుంబము. నా మీద ఆధారపడు అంటారు. వాడు ఆధారపడలేడు. అసంభవం. దాని మీద ఎన్ని సినిమాలు తీసినా ఏమీ అవదు. ఎందుకుంటే కుటుంబ వ్యవస్థ అంటే కొంతమంది ఒకడి మీద ఆధారపడాలి. ఆధారపడడం లేకపోతే కుటుంబం ఉండదు. ఈ గందరగోళం అంతా సూర్యకిరణాల వల్ల, నీటి వల్ల వస్తుంది. ఎటువంటి నీరు త్రాగుతామో, అటువంటి ప్రాణాలు మనకి వస్తాయి. ఎటువంటి అన్నము స్వీకరిస్తామో అటువంటి మనస్సు ఏర్పడుతుంది.

**నీవు త్రాగే నీరే నీ ప్రాణశక్తి. నీవు తినే అన్నమే నీ మనస్సుని ఏర్పరుస్తుంది.**

గృహలక్ష్మి అనేమాట భారతీయ సాంప్రదాయంలో ఉన్నది. ఆహారం మార్చివేసి, మనస్సును మార్చి వేయగలదు. ఒకప్పుడు ఆ సామర్థ్యం ఉండేది. ఇప్పుడు కూడా మన ఇళ్లలో బామ్మలకి పెద్ద పెద్ద రోగాలకి చిట్కాలు తెలుసు. డాక్టర్లు నయం చేయలేనిది, ఆ చిట్కాలతో చేసేస్తారు. అది పూర్వకాలపు ఆహార వ్యవస్థలో ఎందుకూ పనికి రాని అంశము.

రోగాలుచాలా తక్కువ వస్తాయి మనిషికి. హాస్పటల్స్ ఎన్ని ఉన్నా, యావరేజ్ లైఫ్ తీసుకుంటే మనము రోగగ్రస్తముగా జీవించే సమయం చాలా తక్కువగానే ఉంటుంది. రోగులుగా జీవించము, ఆరోగ్యంగానే జీవిస్తాము. రోగం వచ్చినప్పుడు ఏ ఆహారం తీసుకోవాలి అనేది బామ్మగారి చిట్కాలు. ఆహారం ఎందుకు తింటున్నాము? మనస్సును ఏర్పరచుకోవడానికి తింటున్నాము. అందువల్ల ఇంజనీరింగ్ చదివే కుర్రాడు ఎలాంటి ఆహారం తీసుకోవాలి? వైద్యం చదువుకునే కుర్రాడు అలాంటి ఆహారం తీసుకుంటే కుదరదు. అల్లరి చేసే, కనిపించిన దాన్నల్లా విరగకొట్టే కుర్రాడికి ఏ ఆహారం ఇవ్వాలి? ఒకడు ఎవరితోనూ మాట్లాడడు. వాడికి ఏ ఆహారం పెట్టాలి? ఈ ఆహార విశ్లేషణ అంతా సౌరకుటుంబం మీద ఆధారపడి ఉన్నది.

### 3) సమాజం :

సమాజం అనేది కుటుంబాల కలయిక. మున్సిపాలిటీ వాళ్లు, ఎలక్ట్రిసిటీ వాళ్లు, డాక్టర్లు, వ్యాపారస్తులు, విద్యార్థులు, టీచర్లు, చదువుకోని వారు, గుండాలు అందరూ మానవ సమాజంలో జీవిస్తున్నారు. కుటుంబాల పరస్పర అవసరాలకి ఒకరికొకరు ఉపయోగపడడం సమాజం. సమాజం అంటూ ఏమీ లేదు. కుటుంబాలు ఉంటే సమాజం ఉంటుంది. కుటుంబాలు లేకపోతే సమాజం లేదు. అందువల్ల సమాజోద్ధరణ అనే మాటకి అర్థం లేదు. నీవు కుటుంబాలని ఉద్ధరించగలవు. ఉద్ధరించబడిన కుటుంబాల వల్ల సమాజం మారిందనిపిస్తుంది. అక్షరాస్యత సమాజంలో మారదు. కుటుంబములో మారుతుంది. ఎక్కువ కుటుంబాలలో ఎక్కువ మందికి అక్షరాస్యత ఉంటే సమాజానికి అక్షరాస్యత వస్తుంది. సమాజం అంటే కుటుంబాల కలయిక అనే భావన. దీనిలో విపరీత ధోరణి గల కుటుంబాలు కూడా కలుస్తాయి. గూండాల కుటుంబాలు ఉంటాయి. గుండాలని శాసించే పోలీసు వ్యవస్థ ఉంటుంది. వీళ్లిద్దరికి పడదు. కానీ గూండాలు లేకపోతే పోలీసులు ఎందుకు? గూండా సమాజం లేదు. పోలీసు సమాజం లేదు. గూండా కుటుంబము ఉన్నది, పోలీసు కుటుంబము ఉన్నది. అందుచేత పరస్పర సంబంధం



లేనట్టు కనిపించే అన్యోన్యాశ్రిత సంబంధాలే సమాజము.

### ఎవరు ఏ ఆహారం తీసుకోవాలి :

ఏది పడితే అది వండేస్తాము. ఎలా పడితే, ఎప్పుడు పడితే అప్పుడు తింటూ ఉంటాము. అయినా మనకు మనస్సులు ఉన్నాయి. లోబ్‌సాంగ్ రాంపా అనే గురువు అంటాడు. "ఇన్‌స్పైట్ ఆఫ్ అవర్ ఎడ్యుకేషన్, చాలా తెలివైన వాళ్లు ఆవిర్భవిస్తున్నారు." "ఇన్‌స్పైట్ ఆఫ్ అవర్ ఎడ్యుకేషన్ - నాట్ బికాజ్ ఆఫ్ అవర్ ఎడ్యుకేషన్". మన విద్యా వ్యవస్థ ఇలా ఏడ్చినా ఇంకా బుద్ధిమంతులు ఆవిర్భవిస్తున్నారు. ముఖ్యంగా ఈ రెసిడెన్షియల్ కాలేజీలు వచ్చాక బుద్ధిహీనులైన విద్యార్థులు ఏర్పడుతున్నారు. ఏమీ తెలియదు. బుర్ర ఉపయోగిచుకోవడం రాదు. ఈ ప్రయత్నం అంతా దానిని సరిచేయడానికే. ఆహారం మారకుండా విద్య మారదు. నువ్వు నేర్చుకునే ఏ విద్య అయినా ఆహారం మారితేనే వంటబడుతుంది.

### ఆముదం :

మనస్సుని మార్చాలంటే, ఆముదాన్ని ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఆముదము చిన్నప్పటి నుండి త్రాగిన వారికి జీవితములో రోగాలుండవు.

మహాభారతంలో ఒక కథ వస్తుంది. అర్జునుడు ద్రోణాచార్యుని వద్ద విలువిద్య నేర్చుకుంటున్నప్పుడు, ఆయన భార్య అర్జునుడికి నెయ్యి అని చెబుతూ ఆముదము వేస్తూ ఉండేది. కొన్ని సంవత్సరాలు ఇలా జరిగాయి. ఒక రోజు అర్జునుడు చెయ్యి అడ్డుపెట్టి నెయ్యి బదులు ఆముదము వేస్తున్నారన్నాడు. ఇన్నాళ్లు నీకు ఆముదమే వడ్డిస్తున్నారు అంటాడు ద్రోణాచార్యుడు. ఇంక చదువు చెప్పడు.

కథ చదివేస్తాము. కానీ ఆముదము మనస్సు నిర్మాణానికి బేసిస్ అని తెలియదు. ఆముదము చాలా ముఖ్యము. ముఖ్యంగా మన ప్రేగులకి. మొత్తం మనం తినే ఆహారం ఆ ప్రేగుల ద్వారానే లీవర్‌కి (కాలేయముకి) వెళుతుంది. లీవర్ అంటే లివ్ - బ్రతికేటటువంటి శక్తి. అక్కడ నుంచి మనస్సుగా శరీరము అంతా వ్యాపిస్తుంది. ఆముదం కాలేయము మీద చాలా ప్రభావం చూపిస్తుంది. పూర్వకాలం ఉగ్గుగిన్నెడు పట్టేవాళ్లట పిల్లలకి. ఇప్పుడు డాక్టర్లు పెట్ట వద్దంటున్నారు. ఎందుకంటే ఆముదము పెడితే డాక్టర్ల అవసరం ఉండదు. ఎవడి బాధ వాడిది. వాడు చదువుకున్న జ్ఞానం ఏమి కావాలి?

మనకి బుర్ర ఉండాలి. ఈనాడు **మానవాళికి ఉన్నటువంటి 90% రోగాలు కడుపు మీద ఆముదం 1 గంట సేపు పట్టి వేస్తే పోతాయి అని డాక్టర్ల రీసెర్చ్ ఫలితము.** ఆముదము పట్టీ అనేక గ్యాస్ట్రిక్ ట్రబుల్స్‌ని నయం చేస్తుంది. డాక్టర్ల దగ్గరకి వెళితే అసలు నయం కాదు. వాడికి తెలుసు ఇది నయం కాదని. "ఆముదానికి పామ్ ఆఫ్ ద క్రైస్ట్" అనే అద్భుతమైన పేరు ఉంది. అంటే క్రీస్తు యొక్క చెయ్యి అని. క్రీస్తు చెయ్యి రోగాలను తీసివేస్తుంది కదా. అంత అద్భుతమైన దానిని ఉపయోగించుకోవడం చాతకావడం లేదు. ఉపయోగించుకునే విధానం ఉంది. వేడి చేస్తే ఎలా ఉంటుంది? ఇది మీరు అధ్యయనం చేసుకోవాలి.

**పదార్థమంటే ఘనీభవించిన సూర్యకిరణాలే :**

ప్రకృతిలోని ఏ పదార్థమయినా ఘనీభవించిన సూర్యకిరణములే అన్నది అవగాహన కావాలి. క్రిస్టలైజ్డ్ సోలార్ ఎనర్జీ. ఆ దృష్టి ఏర్పడాలి. గురువులు ఆ దృష్టితో చూస్తారు ప్రతీదాన్ని. కుక్కని చూసినా, దోమను చూసినా సూర్యకిరణాలే కనిపిస్తాయి వాళ్లకి. జీవించి ఉండాలంటే కాయగూరలు ఏవో తినాల్సిందే కదా. ఈ కాయగూరలు సూర్యకిరణాల ద్వారానే వస్తున్నాయి. కిరణజన్య సంయోగ క్రియ. సూర్యకిరణాలు ఆకుపచ్చని ఆకు మీద పడ్డప్పుడు ఒక విచిత్రమైన ప్రక్రియ జరుగుతుంది. దానికి కావలసిన ఆహార పదార్థాలు ఏర్పడతాయి. అందుచేత కాయగూరలలో మనకు కావలసిన ఆహారము సూర్యకిరణముల ద్వారా ఏర్పడుతుంది. మాంసాహారులు కూడా సామాన్యముగా ఆకులు, అలములు తినే జంతువుల మాంసమునే తింటారు. అందుచేత ప్రకృతి కనిపించే ప్రతి పదార్థము కూడా సునియోజితమైనటువంటి, వ్యవస్థీకృతమైనటువంటి సూర్యకిరణములే. అందుకే బాటనీలో ఫామిలీస్ అని చెప్పుకుంటాము. ఈ చెట్టు ఈ జాతికి, ఈ ఫ్యామిలీకి చెందినది అని చెప్పుకుంటాము.

**భాగవతం - రోగ నివారణ :**

భాగవతంలో నువ్వు ఏది తింటే రోగం వచ్చిందో అదే మందు వలే పని చేస్తుందని చెప్పబడింది. హానిమన్ కూడా అదే చెప్పాడంటారు. లైక్ క్యూర్స్ లైక్ అన్నాడు ఆయన. తోటకూరతో వచ్చే రోగం తోటకూరతోనే పోతుంది. విషంతో వచ్చే రోగం విషముతోనే పోతుంది. అదే హానిమన్ చెప్పిన సూత్రం. కానీ పదార్థాన్ని ఆహారముగా కాక మందుగా స్వీకరించాలి. ఆహారం మనస్సుని ఏర్పరుస్తుంది, ఔషధం బుద్ధిని ఏర్పరుస్తుంది.

**వారం - ప్రాముఖ్యత :**

ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం - ఈ 7 గ్రహాలు మన జీవితాలలో తిరుగుతూ ఉంటే ఒకొక్క వారం గడుస్తుంది. మనము ఎన్ని సంవత్సరములు జీవించినా అది వారాలే. టైమ్ పీరియడ్ వారమే. వారము తరవాత రిపిటీషన్ తప్ప కొత్తది ఏమీ లేదు. చాలా కంటిన్యుయస్ టైమ్ పీరియడ్ ఏమయినా ఉంది అంటే అది వారమే. ఒక సంవత్సరం కావచ్చు, 70 సంవత్సరములు కావచ్చు. కలియుగం కావచ్చు. మొత్తం మానవీయ జీవిత విధానం అర్థం కావాలంటే ఒక వారం అర్థం అయితే చాలు. భాగవత సప్తాహ శ్రవణ విధి. ఒక వారం రోజులు ఎలా జీవించాలో తెలిస్తే చాలు. అది రిపీట్ చేసుకోవడమే. విద్యావిధానములో ఒక వారం టైమ్ టేబిల్ ఇస్తారు. అదే రిపీట్ అవుతూ ఉంటుంది. అదే సిద్ధాంతాన్ని ఆధ్యాత్మిక జగత్తులో అన్వయించుకోమని చెప్పున్నారు. ఇదే బేసిస్. ఒక వారము. ఆ వారములో చిన్ ముద్ర - జ్ఞానముద్ర వేసుకుంటే మంచిది. మనము నిజంగా ఆవేశంగా మాట్లడుతున్నప్పుడు కాళ్ల చేతులు ఆటోమాటిగ్గా కదులుతూ ఉంటాయి. ఆటోమాటిగ్గా ముద్రలు ఏర్పడుతూంటాయి. అలా వృద్ధి అయినదే నాట్యశాస్త్రం. దానినే ఇప్పుడు బాడీ లాంగ్వేజ్ అనే పేరుతో రిడిస్కవర్ చేసుకుంటున్నారు. కానీ దీనిని గురించి మనము పట్టించుకోము.

**సూర్యకిరణాలు - గ్రహాలు :**

సూర్యకిరణ విజ్ఞానము ద్వారా గాయత్రి మంత్రాన్ని ఉపయోగించుకోవాలి. ఇంటింటికి ఈ విజ్ఞానం వెళ్లాలి. ప్రపంచమంతా సూర్యకిరణాలున్నాయి. సూర్యకిరణాల ఫామిలిని విబ్జ్యార్ (వి-ఐ-బి-జి-వై-ఓ-ఆర్) అని చెప్పుకుంటాము. ఆ సూర్యకిరణాలను గ్రహించేటటువంటి కేంద్రాలు ప్రకృతిలో ఉన్నాయి. వాటినే గ్రహాలు అంటాము. గ్రహము అంటే గ్రహించేది. సూర్యకిరణాలను వేరు వేరుగా గ్రహిస్తున్నాయి. గురుగ్రహం గ్రహించే సూర్యకిరణాలు, శని గ్రహము గ్రహించే సూర్యకిరణాలు వేరు వేరు. కానీ ఈ గ్రహాలు సూర్యుని మీద ఆధారపడిఉంటాయి. సూర్యుడే లేకపోత ఈ గ్రహాలే లేవు. ఈ గ్రహాలకి ఎప్పటికీ స్వయం ప్రతిపత్తి రాదు. అవి సౌరకుటుంబములోని భాగాలే. అనేక సౌరకుటుంబాలు కలిస్తే సౌర సమాజం ఏర్పడుంది. అది మన ఆలోచనా పరిధిలో

ఇమడదు. ప్రస్తుతం మనకి సౌరకుటుంబము వరకూ చాలు.

**సవితా శక్తి :**

సవితా శక్తి 7 రకాలుగా, ఏడు గ్రహాలుగా ప్రకృతిలో ఉన్నది. దానిలో వెయ్యోవంతో, లక్షోవంతో పట్టుకుని వైజ్ఞానికులు 'విబ్జియార్' అన్నారు. సూర్యుని యొక్క కిరణములు 7 వర్ణములుగా విడిపోతాయని అన్నారు. ఆ 7 రంగులే తరవాత 7 గ్రహాలుగా మారతాయి. ఈ 7 గ్రహాలు మన భవిష్యత్తుని నిర్ధారణ చేస్తున్నాయి. నువ్వు తప్పించుకోలేవు. ఎందుకంటే నువ్వు కూడా ఆ కుటుంబ సభ్యుడివే. దానినే జ్యోతిష్య శాస్త్రం అన్నారు. దానిని నమ్మాలా వద్దా అనేది కాదు. దానిలో నువ్వు చచ్చినట్టు భాగానివే. దాని మీద నువ్వు ఆధారపడి ఉన్నావు. గ్రహాల నుంచి దూరముగా పోలేవు. ఎలా? మనిషి 60 సంవత్సరాలో, 70 సంవత్సరాలో బ్రతుకుతాడు. ఒక సంవత్సర కాలములో 52 వారాలు ఉంటాయి. ఆ వారాలలోని రోజులకి ఆ గ్రహాల పేర్లే ఉన్నాయి. ఆదివారం (సూర్యుడు), సోమవారం(చంద్రుడు), మంగళవారము(మంగళ లేక కుజుడు), బుధవారము(బుధుడు), గురువారం (గురుగ్రహం), శుక్రవారము(శుక్రగ్రహం), శనివారము(శనిగ్రహం). నువ్వు నమ్మను అన్నా ఆ వారాలలోనే ఉంటావు. తప్పించుకోలేవు. నువ్వు నమ్మకపోయినా ఆ వారాలలోనే ఉన్నప్పుడు నమ్మకపోవడం నీ ఇష్టం. అవగాహన రాహిత్యం. ఎవరైనా జ్యోతిష్య శాస్త్రం నమ్మను అనే వాళ్లతో వాదించము. వాదించవలసిన అవసరము లేదు. వాడితో వాదించామంటే మన మూర్ఖత్వం బయటపడుతుంది. మనకి అర్థం అయితే చాలు. ఈ 7 గ్రహాల నుంచి బయట పడలేవు అనే విషయాన్ని ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం అనే 7 అద్భుత లోకాలుగా, గాయత్రి మంత్రం దర్శనమిస్తుంది. సూత్రం అది. 7 వారములుగా విభజించుకున్నా అవి కంటిన్యుయస్‌గా, అవిచ్ఛిన్నంగా, కలిసే ఉంటాయి. వేరు వేరుగా ఏమీ లేవు. ఆదివారం, సోమవారంలో కలుస్తుది. సోమవారం మంగళవారంలో కలుస్తుంది. ఇవన్నీ మరల ఆదివారంలో కలుస్తాయి.

**జీవితము - సప్తాహ విధానము :**

జీవితాన్ని సప్తాహ విధానముగా జీవించగలగాలి. మనకి తెలిసినా తెలియక పోయినా ఇలాగే జీవిస్తున్నాము. ఈ వారం ఇది చదివాము. ఈ వారం ఇది చదివాము. అన్నీ వారాలే. తల్లి గర్భంలో శిశుప్రాయాన్ని వారములలోనే లెక్కిస్తారు. ఈ వారములలో



ఉన్న అద్భుతము ఏమంటే అవే కాలక్రమంలో రిపీట్ అవుతాయి. ఆదివారం మరల 7 రోజుల తరవాత రిపీట్ అవుతుంది. ప్రతీ వారం 7 రోజుల తరవాత రిపీట్ అవుతుంది. ఈ రిపిటీషన్ మనలను ఎలా రక్షిస్తోందో గాయత్రి మంత్రం చెబుతుంది. ఈ చక్రమే లేకపోతే జీవించి ఉండలేము. మన శరీరములో 7 చక్రాలుంటాయి. సప్తవలయాలు ఉంటాయి. వీటినే 7 శరీరాలుగా చెప్పుకుంటాము. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. కాని అన్నింటికి మూలకారణము హృదయము. రక్తము అక్కడ నుంచే పంప్ అయి తిరిగి అక్కడికే చేరుతుంది. ఈ చక్రీయ గమనము అర్థం అయితే అమరత్వం వస్తుంది. మృత్యువు ఉండదు. జపము చేయు విధానం దీనినే తెలుపుతుంది. 9 గ్రహాలు, 12 రాశులలో తిరుగుతున్నప్పుడ 108 చక్రాలు లేదా గోళాలు ఏర్పడుతాయి. ఈ మంత్రజపము మనలో ఎలా ప్రాణశక్తి నింపుతుందో తెలుసుకోవాలి. ఇదే జీవనీ విద్య. దీన్ని బాగా లోతుగా అధ్యయనం చేయాలి.

**చిన్ముద్ర :**

భారతదేశము రెండు గ్రహాలకి ప్రాముఖ్యతనిచ్చింది. 1) గురుగ్రహము 2) శుక్రగ్రహము. ఈ రెండు గ్రహాల కలయికతో చిరంజీవత్వము వస్తుంది. గురువులు ఎప్పుడూ చిన్ముద్రలో ఉంటారు. చిన్ముద్ర అంటే చూపుడు వేలు, బొటన వేలు కలిపి ఉంచడమే. చూపుడు వేలు గురుగ్రహానికి, బొటనవేలు శుక్రగ్రహానికి సంబంధించినవి. మనకి తెలిసినా తెలియక పోయినా ఈ పొజీషన్‌లో ఉంటే ఖచ్చితంగా ఆరోగ్యం బాగు పడుతుంది. తెలిసి చేస్తే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. అందువల్ల గాయత్రి యొక్క 24 ముద్రలు తెలియని వాడు గాయత్రిని ఏమి ఉపయోగించుకోగలడు అన్నారు. గాయత్రి నిష్ఫలాత్ భవేత్ - అంటే నిష్ఫలము అవదు. ఇది తెలిస్తే ఎక్కువ ఉపయోగించుకోగలరు. ప్రాణాయామం చేస్తున్నప్పుడు చిన్ముద్రలో ఉండి చేస్తే మంచిది. ఈ సైకిల్ జాగృతం అవుతుంది. ఏ రెండు వేళ్లు కలిపినా, ఏదో ఒక చక్రం జాగృతం అవుతుంది. ఈ విజ్ఞానం నేర్చుకోవాలి.

మంత్రజపం చేస్తున్నప్పుడు ఈ చక్రీయగమనము పూర్తవుతుంది. జపమాల తిప్పుతున్నప్పుడు ఒక పూస నుండి ఇంకో పూసకి వెళ్లే గ్యాప్‌లో నెర్వస్ ఎనర్జీ డెవలెప్ అవుతుంది. శరీర నాడులలో నరాల యొక్క కణాలు ఉంటాయి. ఈ కణాల మధ్య ఖాళీజాగా ఉంటుంది. ఒక కణము నుంచి, ఇంకో కణమునకు సంకేతం వెళ్లాలి అంటే

మధ్యలో ఖాళీజాగా ఉంటుంది. సంకేతం జంప్ చేయవలసి వస్తుంది. నెర్వస్ ఎనర్జీ ఈ సైకిల్ పూర్తవుతే డెవలెప్ అవుతుంది. రామాయణం అంతా గాయత్రి మంత్రాన్ని వివరించడానికి వాల్మీకి చేసిన ప్రయోగం అని గాయత్రి రామాయణం చెప్తుంది. ఈ సంఘటనని సేతు బంధనముగా రామాయణములో వర్ణించారని పెద్దల అభిప్రాయము.

ఆసనములు, ప్రాణాయామము ప్రాక్టీస్ చేసుకునే వారికి ఆరోగ్యమే కాదు, ఆధ్యాత్మిక జ్ఞానం లభ్యమవుతాయి. ఒకటి, రెండు రోజులలో ఫలితాలు రావు. చాలా కష్టపడాలి. తమాషా ఏమిటంటే డాక్టర్‌కి డబ్బు ఇచ్చుకునేందుకు కష్టపడతాము కానీ ఆరోగ్యం కొరకు కష్టపడలేము. ఆరోగ్యము కొరకు ఆహారాన్ని మార్చుకోలేము. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయము. **ఆముదపు పట్టి ప్రతీరోజు ఒక సంవత్సరము వేసుకుంటే అన్ని రోగముల నుంచి విముక్తి లభించి ఆరోగ్యం లభిస్తుంది. కానీ కండిషన్ ఏమిటంటే ఆహారపు అలవాట్లు మారాలి.** ఆ తిండే తినాలి అంటే ఎవరు ఏమి చేయగలరు? సిగరెట్లు వదలనంటే ఎవరు ఏమి చేయగలరు? బ్రతకాలని ఉంటే ఆ అలవాట్లు మానుకోవాలి. గాయత్రి మంత్రం ఆ శక్తినిస్తుంది. ఈ ధారణ - ధియోయోనః ప్రచోదయాత్ - నః అంటే గ్రూప్‌లో తప్ప విడిగా చేయలేము. ఒకళ్లు ఒంటరిగా ఆసనాలు వేయలేరు. పదిమంది కలిస్తే గ్యారెంటీగా చేయగలుగుతాము. అందుకే గ్రూప్ డిస్కషన్, కంబైన్డ్ స్టడీస్ అనేది. రెసిడెన్షియల్ కాలేజీలు వచ్చాయి. ఇంటి దగ్గర చదువుకోలేమని ఒప్పుకుంటాము. కానీ ఆధ్యాత్మిక జగత్తులో మాత్రము ఒప్పుకోము. అదీ తమాషా. గ్రూప్ లివింగ్ యొక్క, గ్రూప్ యాక్టివిటీ యొక్క గాయత్రి శక్తిని అర్థం చేసుకోండి.

**పురుషసూక్తం :**

ఈ వేద విజ్ఞానము, సప్తాహ విద్య పురుష సూక్తముగా చెప్పబడింది. పురుష సూక్తాన్ని అధ్యయనం చేసిన కొద్ది కొత్త విషయాలు దృష్టిగోచరం అవుతాయి. మీ జ్ఞానం పెరుగుతుంది. అందుచేత దేవాలయాలలో పురుష సూక్తం, శ్రీసూక్తం, ఈ సూక్తాలకు ఫలితమైనటువంటి మంత్రపుష్పం చదువుతూ ఉంటాము. కానీ వీటిని ఉపయోగించుకోవడం తెలియాలి. ఎ,బి,సి,డి లు నేర్చుకుని, ఉచ్ఛారణ నేర్చుకున్నాము కానీ, పదజాలము నేర్చుకోలేదు. ఇంగ్లీషులో అన్ని పుస్తకములు చదవగలడు. కానీ అర్థం అవదు. అలాగే పురుష సూక్తం, శ్రీసూక్తం అక్షరములు అయితే, మంత్రపుష్పం ఉచ్ఛారణ. దేవతా శక్తులను - అక్షరాలను నేర్చుకున్నాము. మిగితా అధ్యయనం లేదు కనుక దేవాలయమును ఉపయోగించుకోలేక పోతున్నాము. అక్షరాలు అవే. ఉచ్ఛారణ అదే. శ్రీరామశర్మ ఆచార్య అయినా రాబోయే రోజులలో ఏ మహానుభావుడు అయినా, ప్రకృతిలోని శక్తులను ఉపయోగించుకోవాలంటే ఈ అక్షరాలనే ఉపయోగించుకోవాలి. అవగాహన అయిన తరవాత దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో అందులోనే ఉన్నది. ఇ=ఎమ్‌సి$^2$ అనే సూత్రములో 'ఇ' అంటే ఏమిటి? 'ఎమ్' అంటే ఏమిటి? 'సి' అంటే ఏమిటి? అన్ని నేర్చుకుని ఆ శక్తిని ఉపయోగించుకోవాలంటే మరల ఆ సూత్రానికే వెళ్లాలి. దేవాలయాలలో ఈ శక్తిని ఉపయోగించుకోవాలంటే గాయత్రి మంత్రానికే వెళ్లాలి. గాయత్రి మంత్రము యొక్క 3 పాదాలు మూడు సూక్తాలుగా మారాయి.

తత్స్ వితుర్వరేణ్యం - పురుష సూక్తం
భర్గో దేవస్య ధీమహి - శ్రీసూక్తం
ధియోయోనః ప్రచోదయాత్ - మంత్రపుష్పం.

పురుషసూక్తం, శ్రీసూక్తం, మంత్రపుష్పము నేర్చుకున్నాక, తిరిగి గాయత్రి మంత్రానికే వెళ్లాలి. ఎవరయినా ఈ జ్ఞానముతో అశ్వమేధ యజ్ఞములో పాలుపంచుకుంటే, అశ్వమేధ యజ్ఞాన్ని చాలా ఉపయోగించుకోవచ్చు.

**పదార్థము - ప్రాణము :**

శివుడిని భూతనాధుడు అంటారు. భూతనాధుడు అంటే మూలకముల (ఎలిమెంట్స్) యొక్క నాధుడు, తత్వముల యొక్క నాధుడు. సృష్టి ఆదిలో తత్వాలు ఉన్నాయి. కానీ వాటిలో ప్రాణము లేదు. చైతన్యంలేదు. సృష్టి నిర్మించిన ఆ శక్తి ప్రాణస్వరూపముగా పదార్థములలో ప్రవేశించినదట. అంటే మొదట ప్రాణరహిత పదార్థాలున్నాయి. వాటిని చేతనత్వముగా మార్చడానికి భగవత్ స్వరూపమే ప్రాణశక్తిగా వాటిలో ప్రవేశించింది. ఆ ప్రాణశక్తి సర్వత్రా ఆవరించి ఉంటుంది. ఆ ప్రాణశక్తిని అశ్వము అన్నారు. అశ్వము అంటే గుర్రం కాదు. పంకజం అంటే పద్మము కాదు. బురదలో నుంచి పుట్టినది. కానీ నీవు పంకజము అంటే పద్మము అంటే ఋషి ఏమి చేయగలడు. సర్వత్రా వ్యాపించి ఉన్న ఆ ప్రాణశక్తి, ప్రాణరహిత పదార్థములలో దూరినది.

**అగ్ని విద్య యొక్క రహస్యము :**

ఎలా దూరింది. అదే అగ్ని విద్య యొక్క రహస్యం. యజ్ఞము యొక్క కర్మకాండ

రహస్యం ఇదే. యజ్ఞములలో ఔషధ రూపములో పదార్థాలు వేస్తున్నాము. ఆహారం అంటే ఎక్కువగా తినేది, ఔషధం అంటే తక్కువగా తినేది. యజ్ఞములో ఆహుతులు అగ్నికి సమర్పించే సమయములో మనము కుడిచేతి మధ్య వేలు, ఉంగరం వేలు, బొటన వేలుతో పదార్థాన్ని తీసుకుంటాము. దీనిని గోముద్ర లేక మృగముద్ర అంటాము. గోముఖీ ముద్ర అని కూడా అంటారు. హస్తసాముద్రిక శాస్త్రములో మధ్యవేలుని శని గ్రహముతోనూ, ఉంగరం వేలుని సూర్యునితోనూ, బొటన వేలుని శుక్రుడితోనూ పోలుస్తారు. ఈ 3 వేళ్లతో ఆహారాన్ని తీసుకుని అగ్నికి సమర్పణ చేస్తాము. యజ్ఞములో ఆహుతి ఎలా వేస్తామో, ఆ ప్రాణశక్తి అలాదూరింది అంటారు. **పదార్థానికి గోముఖీ ముద్రవల్ల ప్రాణశక్తి వస్తుంది.** వాయువు ప్రాణానికి సంకేతము. శ్వాస ఆడుతూ ఉంటే ప్రాణము ఉన్నట్లు, శ్వాస ఆడకపోతే ప్రాణము లేనట్లే. ప్రాణమును బాగా అర్థం చేసుకోవాలంటే గోముఖాసనం బాగా ఉపయోగపడుతుంది. గోముఖ ఆసనంలో గోముఖి ముద్రను ఉపయోగించాలి. పరమ పవిత్రమైన ఆసనం. మీరు ఎలాంటి అహారం తిన్నా, పవిత్రము చేస్తుంది. కానీ నూనెతో చేసిన పదార్థాలు, ఎండు మెరపకాయలు, చింతపండు మాత్రం వదిలి వేయాలి. అలా చేయక పోతే ఈ ఆసనాలు, ప్రాణాయామం పెద్దగా ఉపయోగపడవు. చిల్లు ఉన్న బక్కెట్‌తో నీళ్ల తోడుకున్నట్లే.

**ఆహారం ఎలా తీసుకోవాలి? :**

ఆహారం తీసుకునేటప్పుడు రెండు అలవాట్లు చేసుకోవాలి.

1) భోజనానికి కూర్చున్నప్పుడు మొదటి ముద్దను స్వయంగా బయటకు వెళ్ళి పెట్టాలి. ఇతరులకి అప్పచెప్పకూడదు. ఈ పనిని. ఆకలిగా ఉన్న ఏదో ప్రాణి దానిని తింటుంది. భక్తితో చేయండి. ఇది షిరిడి సాయి బాబా చెప్పారు.

2) ఇది శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు చెప్పినది. నీవు తీసుకున్న ప్రతీ ఆహారం ఆహుతిగా తీసుకో. అసలు భోజనం చేయడం మానేయండి. యజ్ఞం చేయండి. ప్రతీ ముద్ద ఆహుతిగా వెళ్లాలి. మొదటి అయిదు ముద్దలే కాదు. యజ్ఞీయ భావనతో ఆహారం తీసుకుంటే నువ్వు తిన్న ఆహారం ప్రపంచములో ఆకలిగా ఉన్నవారి ఆకలిని రూపుమాపుతుంది. ఆ భావన కావాలి. ఆహారం తీసుకునేటప్పుడు మాట్లాడకూడదు. మౌనం పాటించాలి. అది యజ్ఞమే. యజ్ఞీయ భావనతో తీసుకునే ఆహారముతో మన శరీరములోని దేవతలను తృప్తి పరుస్తాము.



**24 గంటల సాధన :**

ఆధ్యాత్మిక విజ్ఞానములో నిద్ర లేచిన దగ్గర నుంచి, నిద్ర పోయిందాకా సాధనే. 24 గంటలకన్నా తక్కువ సమయం సాధన చేస్తే అది సాధన అనిపించుకోదు అని అన్నారు శ్రీరామశర్మ ఆచార్య. నేను 3 గంటల జపం చేసానండి. అది సాధన కాదు. అది ఉపాసన. ఉపాసన వేరు, సాధన వేరు. సాధన ఎలా ఉండాలి అంటే నిద్రలో కూడా సాధనే చేయాలి.

**'పానీయంబుల్ త్రాగుచున్, కుడుచుచున్, భాషించుచున్,**

**హాసలీలా నిద్రాదులను చేయుచున్, తిరిగుచున్, రక్షించుచున్,**

**సంతత శ్రీనారాయణ పాదపద్మయుగళే చింతామృత**

**సాధసంతానుడై మరిచిన్ సురారి సుతుడు'**

విశ్వాన్ని మర్చిపోండి. వాడిలా చేస్తున్నాడు, వీడిలా చేస్తున్నాడు. ఈ లోకములో పడిపోండి. మీరు ఏ పని చేసినా ఇదే. మీరు ఏ పని మార్చుకోనవసరం లేదు. నీళ్లు తాగుతుంటే తాగండి. ఆహారం తీసుకుంటే ఆహారం తీసుకోండి. సినిమాలు చూడండి, టి.వి. చూడండి. ఏదీ వదలి వేయనక్కరలేదు. కానీ మానసిక స్థితి మారాలి. యజ్ఞీయ భావన ఉండాలి. అదొక మానసిక స్థితి. ఆస్థితిలో అన్నీ చేసుకోవచ్చు. ఈ భావన అర్థం అయితే గాయత్రి మంత్ర ఉపాసనా విధానాలు మనకి అర్థం అవతాయి. కానీ కుటుంబము అంటే ఆధారపడుట. ఆఖరికి దేవర్షి నారదుడు కూడా సూర్యుని మీద ఆధారపడ్డ వాళ్లే. మనము కూడా సూర్యుని మీధ ఆధారపడాలి. సూర్యుడిని ఉపయోగించుకోవాలి.

# 21. మహాత్ములు, సంస్కర్తలు, బలిదానం ఇచ్చేవారు

మానవీయ చేతనత్వము సామాన్యమైన సామాజిక చేతనత్వం కాకుండా జీవించే దాన్ని మూడు స్థాయిలలో చెప్తారు. మహాత్ములు, సంస్కర్తలు, బలిదానం ఇచ్చేవారు. మహాత్ములు అంటే వాళ్లకి అర్థం అయ్యింది వాళ్లు జీవిస్తూ ఉంటారు. ఎవరైనా వచ్చి అడిగితే చెప్తారు. ఎవరిని బలవంతం చేయరు. ఒక కల్ట్ ఏమీ ఉండదు. మీరాబాయి, సూరదాస్, తులసీదాస్, త్యాగరాజు, నామ్‌దేవ్ - వీరందరూ మహాత్ములు. వారికి స్వంతమైన అనుభూతి ఉంటుంది. దానిలో వారు జీవిస్తూ ఉంటారు. అడిగిన వాళ్లకి, చెప్పదలచుకున్న వారికి చెప్తూ ఉంటారు. కానీ అది ఒక విధానముగా అందరికి అందచేయాలనే తపన ఉండదు వాళ్లకి. అది ఒక రకమైన చేతనత్వం.

రెండో రకమైన చేతనత్వం గలవారు సంస్కర్తలు అని పిలవబడతారు. వీరు మహాత్ముల చేతనత్వం నుండి కొన్ని ఆదర్శాలు పట్టుకుంటారు. రాజారామ్మోహనరాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, అరవిందో, శ్రీరామశర్మ ఆచార్య, దయానంద సరస్వతి -లాంటి వారు ఈ కోవకి చెందిన వారు. రాజారామ్మోహన్‌రాయ్, వీరేశలింగం పంతులు, స్త్రీలు పునఃవివాహం చేసుకోవచ్చు అన్నారు. దయానంద సరస్వతి, శ్రీరామశర్మ ఆచార్య గాయత్రి అందరూ చేయవచ్చన్నారు. వారి మీద ఎన్ని రకాల బాంబులు వేశారు. సమాజం మార్చనివ్వలేదు. అడగడుగునా అడ్డంకులే. కానీ వాళ్లు మార్చారు. సంస్కర్తలు అందరూ మహాత్ములే. కానీ డిగ్రీ డిఫరెన్స్ ఉన్నది. మేము ఏది మంచిది అనుకుంటున్నామో, అది మంచిది అనుకునే వాళ్లకి ఆ అగ్ని అందచేయడం, ఆ వేడి అందచేయడం, ఆ ఉత్సాహాన్ని అందచేయడం, అందచేసిన తరవాత ఆ ఉత్సాహాన్ని కాపాడుకుంటూ ఉండడం- యజ్ఞాగ్ని చల్లారకూడదు. దానినే షిరిడి సాయి ధునిగా మార్చాడు. అఖండంగా అది మండుతూనే ఉంటుంది. అది మండితే ఏమిటి లాభం? ఇట్ ఈజ్ ఏ సింబల్. ఆస్పత్రి వుంటే డెట్టాల్ వాసన వేస్తుంది. రాలేదు అంటే అది ఆస్పత్రి కాదు. వంటిల్లు-దాని నుండి వచ్చే వాసనల బట్టి తెలుస్తుంది. మరి ధుని ఉన్నచోట ఏమి వాసనలు రావాలి? ఉత్సాహం రావాలి. కానీ మామూలు మనుష్యలలో జీవించాలని ఉండే ఉత్సాహం కూడా కనిపించడం లేదు. ఆ ధునిని ఉపయోగించుకోవడం లేదు . కానీ ఆ ధుని తన

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

పని తను చేసుకుంటూ పోతుంది. అగ్ని దేవుడు నీ కోసం, నా కోసం లేడు అక్కడ. అగ్నిదేవుడు సర్వవ్యాపకమైన శక్తి. కనుక అతను చేసే పని అతడు ఎలాగూ చేస్తాడు. ఆ ధునిని పెట్టిన వాడు చాలా గొప్పవాడు. సంస్కర్త. ఆ నిప్పు ఆరనివ్వకుండా చూచుకుంటాడు. కానీ నువ్వు నేర్చుకుంటున్నావా? కాలేజీలో ఒక లెక్చరర్ చెప్పిన పాఠం విని గోల్డుమెడల్ వచ్చిన వాళ్లూ ఉంటారు, పరీక్షలో తప్పిన వాళ్లు కూడా ఉంటారు. మీ జీవితాన్ని సంస్కరించుకోవడానికి మీరు సిద్ధంగా ఉండాలి. మీరేమి నేర్చుకుంటున్నారు? మీ జీవితం ఇంకొకరికి ఉదాహరణ కావాలి. కాలేజీలలో చెప్పే పాఠాలతో పాటు స్టడీ సర్కిల్స్ ఉన్నాయి. ఈ స్టడీ సర్కిల్స్‌లో కొత్తవేమీ చెప్పరు. కానీ చర్చించుకుంటారు. అలాంటి స్టడీ సర్కిల్స్ ఆధ్యాత్మిక విద్య నేర్చుకోవడానికి చాలా అవసరం. క్లాసులో మాస్టారు ఏమి చెప్తున్నారు? తెలియదు. యజ్ఞం అంటారు, పొగ వస్తూంటూంది. ధుని అంటారు అక్కడ మంట కనిపించదు. ఎప్పుడైనా ధుని ఆరిపోతుందేమో తెలియదు. అవగాహన రాహిత్యం ఉన్నచోట ఎంత గొప్ప ఆదర్శం ఉన్నా మీకు పనికి రాదు. అవగాహన ఉన్నచోట ఆదర్శాలు లేకపోయినా వాడి జీవితం గాడిలో పడిపోతుంది. దీనినే యజ్ఞప్రక్రియ అంటారు.

మహాత్ముడు, సంఘ సంస్కర్త, బలిదానం ఇచ్చేవారిని ఇంగ్లీషులో సెయింట్, రిఫార్మర్, మార్టిర్ అంటారు. ఈ లక్షణాలు ఆ,ఉ,మ ఓంకారసాధనలో పెంపొందించుకోకపోతే అది నటన అవుతుంది. ఓంకార సాధన అర్థం కావాలంటే మాండూక్యోపనిషత్ చదవాలి. మూడు రకాలైన గురువులు అవిర్భవిస్తూ ఉంటారు. 1) మహాత్ములు, 2)సంస్కర్తలు, 3)మార్టిర్. ఈ ముగ్గురు ఆధ్యాత్మిక మార్గదర్శకులే.

మహాత్ములు వ్యక్తిగతముగా ఆధ్యాత్మిక జగత్తులో జీవిస్తూ ఆనాటి దేశకాల పరిస్థితులలో ఉన్న వ్యక్తులకు మార్గదర్శనం చేస్తారు. కానీ ఎవరినీ బలవంత పెట్టరు. అలా జీవించండి అని ఎవరిని అడగరు. వాళ్లు కేవలము పుష్పముల వలె తమ సుగంధాన్ని తాము ఉన్నచోట వెదజల్లుతూ ఉంటారు. కొందరు ఆ సుగంధాన్ని ఆఘ్రాణించవచ్చు., ఆనందించవచ్చు. కొందరు ఆ సుగంధాన్ని గుర్తించలేక పోవచ్చు. అనేకమంది ఆ సుగంధానికి వశీభూతులై పోవచ్చు. షిరిడి సాయి, సత్యసాయి, ఓ వెంకయ్యస్వామి, ఓ జీసెస్, ఓ మహమ్మద్, ఓ బుద్ధుడు లాంటి వాళ్లు. వెంకటేశ్వర స్వామికి మొక్కుతూ ఉంటాము. మొక్కుబడి తీర్చుకుని వచ్చేస్తాము. ఆ పుష్పం వాసన చూస్తున్నంతసేపు సుఖముగా ఉంటుంది. ఏదైనా కష్టం వస్తే దండం పెట్టుకుంటాము. వీరిని సుగంధ

పుష్పాలుగానే గుర్తిస్తాము. అంటే వారి జీవితము సుగంధాన్ని ఇస్తాయి తప్ప మిమ్మల్ని వారి మార్గములో నడవమని ప్రేరణ ఇవ్వవు. కానీ ఒకొక్కసారి పూర్వజన్మ సుకృతం వల్ల వస్తే రావచ్చు. అది వేరే విషయం. వాళ్లు ఎవరికి గురువులు కాదు. వాళ్లు మార్గదర్శకులు కాదు. మానవజాతి అనే వృక్షం మీద ఆవిర్భవించిన పుష్పాలు.

తరువాత శ్రేణి సంఘసంస్కర్తలు. రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు - వాళ్లు ఆదర్శంగా నమ్మినటువంటి ఆలోచనలు అందరికి అంటించాలి. కొంచెం తీవ్రస్థాయిలో ఉన్నవాళ్లు, వీరు అందరిని లొంగదీయడానికి ప్రయత్నిస్తారు. గాయత్రి మంత్రాన్ని అందరూ చేయకూడదు. ఫలానా జాతి వాళ్లు చేయకూడదు. ఫలానా జాతి వాళ్లే చేయాలి. సమాజ ధోరణిని మారుస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు చదువుకోకూడదు. పదిమంది ముందుకు రాకూడదు. కానీ ఇప్పుడు సంఘసంస్కర్తలు ఆలోచించే విధానాన్ని మార్చేశారు. ఇంకో సంఘ సంస్కర్త వచ్చేవరకూ ఆలోచనా ధోరణి ఇలాగే ఉంటుంది.

ఇక మూడవరకం వారున్నారు. త్యాగమూర్తులు. వారినే సద్గురువులు అంటాము. వారికి ఏ విధమైన కోరికలు లేకపోయినా, ఏ విధమైన భవబంధాలు లేకపోయినా, ఏ విధమైన అవసరం లేకపోయినా, కేవలం మానవజాతిని బలవంతంగా సన్మార్గం వైపు మరలించడానికి ఒక జీవితం తరువాత ఒక జీవితం, ఒక జీవితం తరువాత ఒక జీవితం త్యాగం చేసుకుంటూ వస్తారు. ఆ త్యాగం ఎంత గొప్పదో ఎవరు అర్థం చేసుకోగలరు. గురువులకి జన్మించాల్సిన అవసరం లేదు. సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలు లేవు. ఏ బంధములు లేవు. వారికి త్యాగశీలత ఉన్నది.

**యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతు భారత**

**అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ (భ.గీ 4-7)**

ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో అప్పుడప్పుడు పుడుతూ ఉంటారు వాళ్లు. వాళ్లకి చావు, పుట్టుకలు అవసరం లేదు. అంత స్వేచ్ఛ ఉన్న తరవాత కూడా జన్మిస్తూంటారు, మరణిస్తూంటారు.

**అజో2పి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరో2పి సన్**

**ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా (భ.గీ 4-6)**

ఊహించుకోండి. ఎంత పెద్ద త్యాగమో. ఎటువంటి స్వేచ్ఛ వారిది. ఎటర్నల్ ఫ్రీడమ్.



అలాంటి స్వాతంత్ర్యం లభించాక కూడా సంపూర్ణ మానవజాతికి కొరకు జన్మ తీసుకుంటారు. మరల శరీరాన్ని వదిలి వేసస్తూంటారు. అలాంటి వ్యక్తులను సద్గురువులంటాము. మనము ముందు మహాత్ములుగా మారాలి. మన జీవిత విధానము ఇంకొకరికి సంతోషము కలుగచేయాలి. ఇతరులకి సువాసన కలుగచేయాలి. యుధిష్ఠరుడు కొన్ని కారణముల వల్ల నరకానికి వెళ్లాడు. ఆయన చేసిన కొన్ని పనులకు నరకద్వారము వద్ద 3 గంటలు నుంచుంటే చాలు అనే శిక్ష పడింది. అప్పుడు ఏమి జరిగింది అంటే ఆ మూడు గంటలలో నరకములో ఉన్న వారికి శాంతి లభించింది. ఆయన సువాసన, ఆయన మహత్యము, ఆయన జీవిత విధానము అంత శాంతి కలుగచేస్తుంది. మన జీవిత విధానము ముందు మనకి శాంతి కలుగచేయాలి. ఆ శాంతిని పొందడానికి ఆహార నియమాలలో మార్పు, తద్వారా వచ్చే యమనియమములు చాలా ముఖ్యం. ఇది అభ్యాసం చేయడం వల్ల మహాత్ముల స్థితికి వెళతాము. ఇప్పుడు చేయకపోతే ఏదో జన్మలో చేయవలసినదే. శ్రీరామ శర్మ ఆచార్యలాంటి మహానుభావుడికైనా, రామకృష్ణ పరమహంసకైనా, షిరడిసాయికైనా, క్రైస్ట్‌కైనా, మహమ్మద్ అయినా ఆహారములో మార్పుచేయవలసి వచ్చింది. అధ్యాత్మిక ప్రగతికి ఆహారం లో మార్పు అనివార్యము.

# 22. ఆధ్యాత్మిక విద్య
# అందరూ నేర్చుకోవాల్సిన సమయము ఆసన్నమయ్యింది

ఇక్కడ చెప్పబడుతున్న విద్య సర్వజనీనము కావాలి. లేకపోతే వీరబ్రహ్మంగారు చెప్పినట్లు ఇంటికి ఒకరు మిగులుతారు. గురువుల ప్రేమ ఎలాగుంటుందంటే అది జరుగుతుందని తెలిసినా ఆపడానికి ప్రయత్నిస్తారు. శ్రీకృష్ణుడికి యుద్ధం అనివార్యమని తెలుసు. ఆయన జన్మించినది మహాభారత యుద్ధం కొరకే. ఆయన యుద్ధం ఆపడానికి తన వాళ్లయిన పాండవులను అరణ్యంలో ఉండమన్నారు. అడుక్కుతిననిచ్చాడు. యుద్ధం తప్పదని తెలిసి కూడా సంధి ప్రయత్నానికి వెళ్లాడు. కానీ అనివార్యత అనివార్యతే. మానవజాతి నేర్చుకోను అంటుంది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. ఈ విద్యను ప్రపంచానికి ఎంత తొందరగా అందచేయగలిగితే అంత తొందరగా పరిస్థితులు చక్కబడవచ్చు.

మీరు ఎటు వైపున ఉన్నారు? మాటలు కాదు, మీ చేతలు చెప్తాయి. మిలటరీలో కమాండర్ ఆర్డర్ ఇస్తే క్రిందవాళ్లు యధావిధిగా పాటిస్తారు. ఎందుకు ఆ ఆర్డర్ ఇచ్చాడో తెలియనప్పటికి. అలాగే ఇక్కడ గురువులు చెప్పినది చెప్పినట్లు చేయాలి సకాలములో.

స్వాతంత్ర్య సంగ్రామములో గాంధీజీ అందరిని వారి వారి పనులు అవి ఏమయినా సరే వదిలేసి స్వాతంత్ర్య సమరములో పాల్గొనమని పిలుపునిచ్చారు. ఎక్కువ మంది ఈ సంగ్రామములో పాల్గొనలేదు. లెక్క పెట్టగలిగితే 100-200 మంది ఉంటారు యాక్టివ్‌గా పాల్గొన్నవాళ్లు. వాళ్లు భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలిగారు. ఇప్పుడు ప్రపంచానికి కావాలి స్వాతంత్ర్యం, భారతదేశానికి కాదు. దాని కొరకు చేసే ప్రచండ పురుషార్థమే అశ్వమేధము. పురుషార్థము అంటే కృషి. పురుషుడు చేసేటువంటి పని. శరీరము గలవాడు పురుషుడు. స్త్రీ శరీరము కావచ్చు, పురుష శరీరము కావచ్చు. ఆఖరికి ఒక పురుగు కూడా పురుషుడే.

**పురుష ఏవేదగ్ం సర్వం, యద్భూతం యచ్చ భవ్యం**

**ఉతామృతత్వ స్యేశానః యదన్నే నాతి రోహతి"**

కనిపించేదంతా పురుషుడే. ఈ కనిపిస్తున్న జగత్తుకి ఒక లక్ష్యం ఉన్నది. ప్రపంచములో అన్ని ప్రాణులు వాటికి తెలియకుండానే లక్ష్యం వైపు కాలప్రవాహములో కొట్టుకు పోతాయి. మనిషి ఒక్కడే లక్ష్యహీనుడై జీవిస్తున్నాడు. జంతువులకి వాటి జననేంద్రియములపైన, స్వాదేంద్రియముల పైనా అద్భుతమైన నియంత్రణ ఉన్నది. మనిషికే ఎటువంటి నియంత్రణ లేదు. భగవంతుడు స్వేచ్ఛనిచ్చాడు కానీ మనము విశ్వప్రణాళికకు అనుగుణ్యముగా జీవించాలి. ఓ షిరిడి సాయి, వెంకయ్యస్వామి, రామకృష్ణ పరమహంస లాంటి కొంతమంది వ్యక్తులు తప్ప మిగిలిన వారు అలా జీవించడం లేదు. పరిణామక్రమము తెలియకుండా ఏమి చేసినా తప్పే అవుతుంది. పరిణామక్రమము స్థిరంగా ఉండదు. ఎదుగుతూ ఉంటుంది.

కెమిస్ట్రీలో డాల్టన్ నియమము చదువుకున్న వాడికి తరవాత డాల్టన్ నియమం తప్పని చెప్తారు. అప్పుడు డాల్టన్ చెప్పినది కరెక్ట్. ఇప్పుడు డాల్టన్ చెప్పింది తప్పు పరిణామక్రమంలో. ఈ రోజులలో ఐన్‌స్టీన్ చెప్పింది కరెక్టు. రేపు ఐన్‌స్టీన్ చెప్పింది తప్పంటారు.

మానవజాతి లభించిన స్వేచ్ఛని దురపయోగం చేసింది. పరమాణుశక్తి జోలికి పోవద్దు అంటే వినలేదు. అందువల్ల గురువులు పరమాణుశక్తిని సీలు చేసేసారు. ఈ పరమాణుశక్తితో అద్భుతాలు సాధించవచ్చునని అనుకునే వ్యక్తులకు పరమాణు శక్తిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియడం లేదు. ఇప్పుడు కేవలం 16వ శతాబ్దములో కనిపెట్టబడిన విద్యుచ్ఛక్తి మీదే మానవుడు ఆధారపడి ఉన్నాడు. గురువులు ఈ పరమాణుశక్తి పైన అనేక స్థాయిల ఎత్తున ఉన్నటువంటి కుండలిని శక్తి మీద ఆధారపడి ఉన్నారు. కుండలిని శక్తి మానవ శరీరము మాత్రమే ఉపయోగించుకోగలదు. కానీ స్వాదేంద్రియము, జననేంద్రియము నియంత్రణ చేసుకోలేనివాడు ఆ శక్తి దగ్గరకు వస్తే మాడిపోతాడు. అందుకని అది రాదు. అది ఆటోమాటిగ్గా కంట్రోల్‌లో ఉన్నది.

గురువుల దగ్గరకు వచ్చి గురుప్రణాళికలో భాగముగా మనము వేగముగా పనిచేయలేకపోతే శరీరము రోగగ్రస్తము అవుతుంది. గురువులకి శక్తి ఉన్నది. ఆ శక్తిని మనము ఉపయోగించుకోకపోతే మన శరీరము రెండు రకములుగా రోగగ్రస్తమవుతుంది. శక్తి ఎక్కువయినా బండి నెమ్మదిగా నడుస్తుంది. శక్తి తక్కువయినా బండి నెమ్మదిగా నడుస్తుంది. సమత్వం యోగ ఉచ్యతే - యజ్ఞమయ జీవితము గురించి చెప్పబడుతున్నది. భావ తీవ్రత లేనందువలన పని జరగడంలేదు. కానీ గురువుల పనులు ఆగవు. భారతదేశ

స్వాతంత్ర్యం కొరకు కొద్దిరోజులు పాటుబడి ఉరికంబం ఎక్కిన భగత్‌సింగ్‌లాంటి వాళ్లు ఉన్నారు, కనిపించకుండా పోయిన సుభాష్ చంద్రబోసు లాంటి వారున్నారు. నిలబడి యుద్ధం చేసి దేశాన్ని నడిపించినటువంటి వారున్నారు. అందరూ భాగస్వాములే. గాంధీజీ వల్ల మాత్రమే స్వాతంత్ర్యం రాలేదు. ఉప్పు సత్యాగ్రహములో మనకి తెలియని వాళ్లు ఎంత మంది పాల్గొన్నారో? వాళ్లు పాల్గొనబట్టే కదా ఇదంతా జరిగింది. అలాగే మనము తీవ్రంగా ప్రయత్నం చేయాలి. ఆచరణ కావాలి. ఇట్ ఈజ్ నెవర్ లేట్.

మనము గుర్తుంచుకోవలసింది ఏమంటే ఏ ఆలోచన మనది కాదు. ఆలోచనలు అన్ని కూడా కాలప్రవాహములో ప్రవహిస్తూంటాయి. ఎవరికి రుచి ఉన్న ఆలోచన వాడు పట్టుకుంటాడు. గంగానదిలో కుళ్లిపోయిన శవాలు కొట్టుకుపోతూ ఉంటాయి. గులాబీ పువ్వులు కొట్టుకు పోతూ ఉంటయి. హిమాలయాలలోని వనమూలికల సారం కూడా ప్రవహిస్తూంటుంది. మీరేమి పట్టుకుంటారు? కుళ్లిపోయిన శవాలని చూసి అసహ్యించుకుంటారా? గులాబీ పువ్వులు దొరికాయని ఆనందిస్తారా? లేదా హిమాలయాల నుంచి వస్తున్న ఆ వనమూలికల సారాన్ని ఉపయోగించుకుంటారా? గంగానది ప్రవహిస్తూనే ఉంటుంది. అలాగే కాలప్రవాహములోని ఆలోచనలను మన కోరికలని బట్టి పట్టుకుంటాము. అశ్వమేధ యజ్ఞం చేయాలనేది ఒక సంస్థ కోరిక కాదు. కాలప్రవాహములో ఉన్నది ఆ సంస్థ పట్టుకోగలిగింది. అమరత్వం సాధించాలనేది అరవిందో కోరిక కాదు, శ్రీరామ శర్మ ఆచార్య కోరిక కాదు. అది కాలప్రవాహములో ఉన్న కోరిక. అందువల్ల ప్రణాళికలు అన్ని కాలప్రవాహములోని కోరికలే. ఓపెన్ యూనివర్సిటీ కాలప్రవాహములో ఉన్నది కనుక ఓపెన్ యూనివర్సిటీలు మొదలు అయ్యాయి కానీ పనికి రాని విద్యను అందించడానికి మొదలయ్యాయి.

'ద' అన్నాడు బ్రహ్మ. దయ చూపించాలి కాబోలు అనుకున్నారు రాక్షసులు. మానవులు దానం చెయ్యాలి కాబోలుననుకున్నారు. దమము కావాలి కాబోలునని దేవతలనుకున్నారు. ఆయన 'ద' తప్ప ఏమీ అనలేదు. అలాగే ప్రకృతి ఓపెన్ యూనివర్సిటి అని చెప్పింది. ఓపెన్ యూనివర్సిటీ అంటే శిక్షణకి అవధులు వద్దు. దమ్ముంటే చదువుకోండి. అక్కడ చదువుకోవాలంటే ఎలాంటి విద్యార్హతలు అవసరము లేదు. ఎంట్రన్స్ టెస్ట్ పెడతారు. మరల ఫైనల్ పరీక్షలు ఉంటాయి. ఈనాడు ఆధ్యాత్మవిద్య నేర్చుకునేందుకు ఓపెన్ యూనివర్సిటీలు కావాలి.

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఆధ్యాత్మ విద్య, ఆత్మ విద్య ఈనాటి కాలప్రవాహములో నున్నది. సాధకులుగా మారాలి. పట్టుకోవాలి ఆ విద్యను. వెంకయ్యస్వామిలాంటి చదువుకోని వారు, అరవిందోలాంటి విదేశాలలో చదువుకున్న వ్యక్తి ఈ విద్యను పట్టుకున్నారు. వీళ్లిద్దరూ వైవిధ్యము గల వ్యక్తులు. ఇక్కడ ప్రశ్న ఏమంటే మనకి పట్టుకోవాలని ఉన్నదా? ఆ విద్య నేర్చుకోవాలనే ఆర్తి ఉన్నదా? గురుపరంపర అంతా ఇలా, ఇలా చేసుకుంటూ పోతే సులభముగా ఆత్మవిద్యను పట్టుకోగలరని చెప్తున్నారు. వారి దగ్గరకి వెళ్లి నేర్చుకోవచ్చు. వెళ్లకుండానూ నేర్చుకోవచ్చు.

దీని కొరకు మూడు లక్షణాలు మనకి బాగా గుర్తుండాలి. దేవ పూజనము, సంగతీకరణము, దానము. దేవపూజనము అంటే గురువుల యొక్క లక్షణాలు మనలో ప్రతిబింబించాలి. సంగతీకరణము అంటే గురువుల లక్షణాలు తనలో ప్రతిబింబించాలి అనుకునే వారంతా ఒకచోట కలవాలి. దానం అంటే ఆ లక్షణాలు ప్రపంచానికి అందచేయాలి. ఈ మూడూ జరుగుతుంటే అది అద్భుత పురుషార్థము. సామూహిక యజ్ఞప్రకియ యొక్క రహస్యము. యజ్ఞమయ జీవితం అంటే ఇది ముందు ఉత్కృష్ఠమైన ఆలోచనలు మన జీవితములో అలవరచుకోవాలి. ఇలాంటి వారు సమూహికంగా ఏర్పడాలి. ఇలా జీవించడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా అని ఎవరైనా అడిగితే దానం చెయ్యాలి.

ఋషి పరంపర యొక్క ఆధునిక ఆధ్యాత్మ విద్య యొక్క అతి సూక్ష్మమైన, సారవంతమైన రసము ఆ అశ్వమేధ విజ్ఞానము. యజ్ఞములో పదార్ధము యొక్క సూక్ష్మరూపం పని చేస్తుంది. ఎండు మెరపకాయలతో అన్నం తింటే నీకొక్కడికే కళ్ల వెంబడి నీళ్లు వస్తాయి. కొరబోతుంది. మంట పుడుతుంది. అదే మిరపకాయ నిప్పులో వేస్తే చుట్టుపక్కల ఉన్న వాళ్లందరికి కళ్లలో నీళ్లు వస్తాయి.

యజ్ఞప్రక్రియ మన భావాలను ఇతరులలో సులభముగా ప్రవేశపెట్టగలదు. ఆ విజ్ఞానం నేర్చుకోవాలి. యజ్ఞము అయితే చేస్తున్నాము, గాయత్రి మంత్ర ఆహుతులు వేస్తున్నాము. కానీ అందరికి సద్బుద్ధి రావడం లేదు. ఏమి చేస్తే వస్తుంది? ఎలా చేస్తే వస్తుంది. ఆ ప్రబలమైనటువంటి ప్రయత్నమే ఈ అశ్వమేధ యజ్ఞము. అనేక కుటుంబాలలో దీని బీజాలు వేసి, సామూహికముగా వీరందరూ కలిసి మొత్తం ప్రపంచం యొక్క ఆలోచనా విధానాన్ని మార్చి, సద్బుద్ధిని పెంపొందింపచేసే భగీరథ ప్రయత్నం ఇది. దీని కొరకు గురువులందరూ కలిసి పని చేస్తున్నారు. అందుచేత ఆ గురువుల

శిష్యులు అందరూ కలిసి పనిచేయవలసిన తరుణము ఇది.

## 23. సంపూర్ణ సృష్టి - సూర్యకిరణములు

మానవ జీవితములో, ప్రపంచములో వచ్చినటువంటి అద్భుతమైన మలుపులకు మనము ద్రష్టలుగా ఉండడం మన అదృష్టం. టెలీకమ్యునికేషన్స్‌లోనూ, ట్రాన్స్‌పోర్టేషన్‌లోను, అస్త్రవిద్యలోను (యుద్ధాలు) శస్త్రచికిత్సలలోను అద్భుతమైన మార్పులు జరుగుతున్నాయి. వీటికి కారణము సూర్యుని యొక్క 7 కిరణములే. సృష్టిలో కనిపించే ప్రతి మార్పు సూర్యుడి వల్ల వస్తుంది అనేది ఒక సూత్రము. ఋషులు అందించినటువంటి ఖచ్చితమైన నిర్ణయము ఏమంటే సంపూర్ణ సృష్టి సూర్యుని యొక్క కిరణములపై ఆధారపడియున్నది. అది కరెక్టేనని మనకి తెలుస్తూనే ఉన్నది.

**సూర్యనారాయణ తత్వము :**

సూర్యుడు, నీరు లేనిదే సృష్టి లేదని మనకి తెలుసు. సూర్యనారాయణుడు - నారాయణుడు అంటే జలతత్వము. సూర్యనారాయణుడు ఒకటి కాదు. లక్ష్మీనారాయణులు, శివపార్వతులు, సీతారాముల వలె ప్రకృతిలో ఉన్న ద్వంద్వము సూర్యనారాయణ తత్వము. సూర్య, నారాయణ తత్వములు కలుస్తాయి. అప్పుడు దానిని సవిత అంటాము. సవితా అంటే ఈ రెండు శక్తుల కలయికే. నారాయణ అంటే నారమే ఆయనములుగా కలవాడు. నారము అంటే నీరు. నీరే కళ్లుగా కలవాడు. అంటే జలతత్వమే. సృష్టిలో నీరు లేకపోతే, నారాయణ తత్వము లేకపోతే సూర్యుడు ఉండడని ఋషులు చెప్తున్నారు. జలతత్వమే లేకపోతే సూర్యుని అవసరమే లేదు. మురికి నీళ్లలో నుంచి పవిత్రమైన నీటిని మరల మరల రీసైక్లింగ్ చేసే శక్తి సూర్యుడు. సూర్యుడు నీళ్లను భాష్పీకృతము చేసి, మేఘముగా మార్చి తిరిగి భూమిపైకి పంపిస్తాడు. మరల మురికి అవుతుంటాయి. మరల పైకి తీసుకువెళ్తుంటాడు. ఈ జల చక్రం తిరుగుతూనే ఉంటుంది. సూర్యుడు నారాయణ తత్వాన్ని బ్యాలెన్స్ (సంతులన) చేస్తాడు. ఇదే సవితా. ఈ శక్తే మన శరీరములలో ప్రాణశక్తిగా ప్రవహిస్తుంటుంది.

**జల తత్వము అంటే ఏమిటి? :**

జల తత్వము అంటే ప్రవహించే గుణము. ప్రవహించే ఏ పదార్థాన్నయినా నీరనే పిలవాలి. ఈ ద్రవ లక్షణము ఎక్కువగా కలిగినటువంటి పదార్థము నీరు.



ప్రవహించే గుణమున్న ప్రతి పదార్థము నారాయణ తత్వమే. మన శరీరములో ప్రాణశక్తి ప్రవహించక పోతే మనము జీవించి ఉండము కనుక ప్రాణశక్తికి జలతత్వమునకు చాలా దగ్గర సంబంధం ఉన్నది. నీరు లేకుండా ఏ గుణము ఆవిర్భవించదు. ఏ పదార్థము వృద్ధి చెందదు. నీరు లేకుండా విత్తనములు మొలకెత్తవు. నీటి యొక్క లక్షణాన్ని ఉపయోగించుకొని సూర్యుని యొక్క సమక్షములో మనలో సద్బుద్ధి నాటుకునే విద్య యజ్ఞము. అది మరచి కర్మకాండ మాత్రం చేయటం వలన ఫలితాలు రావటం లేదు. ముందు బీజాలు కావాలి. ఆ బీజాలను ప్రోధి చేసే నీరు కావాలి. భూమి మీరే. భూమి అదే. దాన్ని సాగు చేసుకోవాలి.

దేహో దేవాలయ ప్రోక్తః - దేహం అనే దేవాలయములో దైవత్వం అనే బీజము వేసుకొని నారాయణ తత్వముతో ప్రోధి చేసుకుంటూ, మనలో మలినమైన నీటిని సూర్యుని ద్వారా పవిత్రం చేసుకుంటూ జీవించే ప్రక్రియ యజ్ఞము. మన భౌతిక శరీరములో ముఖ్యముగా మెదడులో సద్గుణములు నాటుకుని, వాటికి నీరు పోయాలి. అదే నారాయణ తత్వము. ఎంత మంచి నీరు పోసినా భూమిలోకి వెళ్లగానే మురికి అవుతుంది. మురికి అయిన తరువాత మరల భాష్పీకృతము చేసుకొని మంచి నీటిని భూమి మీదకు తెచ్చే ప్రక్రియ సూర్యుని వల్ల జరుగుతుంది. అందువల్ల **సూర్యనారాయణోపాసన ప్రకృతిలోని ఏకైక ధార్మిక కృత్యము.**

**గురువు సూర్యుడు తప్ప మరెవరు లేరు :**

నాటు - పెంచుకో - కోసుకో. మూడు స్టెప్స్ గుర్తుంచుకోవాలి. దానిని సృష్టి, స్థితి, లయ. బ్రహ్మ, విష్ణు, మహేశ అంటారు. ఈ మూడు స్థితులను కలిపితే గురువు అంటారు. ఈ గురువు సూర్యుడు తప్ప మరెవరు కారు. ఎందువల్ల నంటే ఉదయపు సూర్యుని బ్రహ్మ అని, మధ్యాహ్నపు సూర్యుని విష్ణువని, సాయంత్రం సూర్యుని శివుడని చెప్తారు. ఈ మూడు స్థితుల సంబంధ భాంధవ్యాలను తెలిపేది యజ్ఞ విద్య యొక్క మేఖల. మేఖల అంటే యజ్ఞకుండం చుట్టూ 3 మెట్ల వలె వస్తాయి. ఈ మూడు జరగాలి అక్కడ. కాని మెకానికల్ చేసుకోవడం వల్ల ఈ విజ్ఞానం ఉపయోగపడడం లేదు.

**సూర్యనారాయణోపాసన :**

సూర్యనారాయణోపాసన మరచిపోయాము. కాని సూర్యనారాయణోపాసన అంటే హిందువుదనిపిస్తుంది. హిందువులు గాని, క్రిస్టియన్స్ గాని, ముస్లిమ్స్ గాని సూర్యుని

ఉపయోగించుకొనే బ్రతకాలి. సూర్యుడు లేకపోతే ఎవరు బ్రతకలేరు. సూర్యుడు ఉంటేనే అన్ని మతాలు బ్రతుకుతాయి. అసలు ఇన్ని మతాలు ఎందుకు? సద్బుద్ధి నాటుకుని దాని కల్పవృక్ష నీడలో సమస్త మానవులు స్వర్గోపనీయము అయిన జీవితము జీవించమని చెప్పే విద్య యజ్ఞవిద్య.

సూర్యనారాయణోపాసనకి పురుష సూక్తములోని మంత్రము -

**పురుష ఏ వేదగ్ం సర్వం**

**యద్భూతంయచ్చ భవ్యం**

**ఉతామృతత్వ స్యేశానః**

**యదన్నే నాతి రోహతి.**

మనము తినే ఆహారము అరిగి ప్రాణ శక్తిగా మారుతుంది. పనికి రానిది బహిర్గతము అవుతుంది. ఇది కూడా యజ్ఞ ప్రక్రియే. ఆహారాన్ని ఆహుతి చేస్తున్నపుడు స్వాహా అరగదీస్తుంది. స్వధా వదిలి వేస్తుంది. అన్నం ద్వారా జరిగే ఈ యజ్ఞం వల్ల అన్నం కంటే అతీతమైన శక్తి మనలో ప్రాదుర్భవిస్తుంది. దానినే జీవితము (లైఫ్) అంటాము. కాని భోజనము జీవితము కాదు. కాని భోజనము చాలా అవసరమే. ఈ అద్భుతమైన ప్రాణాశక్తి క్రిస్టియన్స్‌లో ఉంది, హిందువులలో ఉంది, ముస్లిమ్స్‌లో ఉన్నది. అందరిలోను ఉన్నది. మనకు ఎవరిని చూచినా 'ఉతామృతత్వ స్యేశానః' వాడు అమృతత్వం వాడే కదా లేకపోతే వాడిలో ప్రాణము ఉండదు. దోమను చూచినా ఇదే గుర్తుకు రావాలి. ఆహారము తీసుకున్నా కూడా ఆహారమునకు అతీతమైన అమృతమూర్తివి ఈశ్వరుడు నీవే కదా - ఈ ఈశ్వరతత్వము సూర్యుడి వల్లె వచ్చింది. సూర్యుడే లేకపోతే ప్రాణశక్తి లేదు. ఈ ప్రాణశక్తి ఇవాళ నాలో ఉంది. ఇంతకు ముందు నా తాతముత్తాతలలో ఉన్నది. రాబోయే రోజులలో నా మునిమనుమలలో ఉంటుంది. ఇదంతా పురుషుడే. ఈ శరీరములోని శక్తే. ఈ ప్రాణ శక్తి యొక్క ఉపాసకులే మానవ జాతి. అందుకే మానవ జాతి అంతా ఒక్కటేనని చెప్పేది. కాని మనము బ్రాహ్మణులమా, క్షత్రీయులమా, వైశ్యులమా, సూద్రులమా, షెడ్యూల్డ్ కాస్టా, షెడ్యూల్డ్ ట్రైబా ఈ గందరగోళములో ఉన్నాము. మనిషే కాదు ప్రతి ప్రాణికి ప్రాణం ఉంటుంది. అందుకే గురువుని "అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరం" - చరములోను, అచరములోనున్నది

www.missionrk.com అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము

ఆ గురువు; 'యద్భూతం యచ్ఛ భవ్యం - ఉతా మృతత్వ స్యేశానః యదన్నేనాతి రోహతి'. ఈ మంత్రాలన్నీ ప్రాణశక్తి యొక్క ఉపాసన చెప్తాయి. దానిని గాయత్రీ ఉపాసన అంటాము. గాయత్రి అంటే గాయత్రి మంత్రము కాదు. గాయత్రి మంత్రము ఏ శక్తి గురించి చెప్తుందో అది గాయత్రి. ఎలక్ట్రిసిటి అనే పదము ఖచ్చితముగా ఎలక్ట్రిసిటీ కాదు. ఎలక్ట్రిసిటీ అని ఉచ్చారణ చేస్తే ఎలక్ట్రిసిటీ వస్తుందా? గాయత్రి మంత్రాన్ని గాయత్రి అని ఎందుకు అనుకుంటారు? గాయత్రి మంత్రము ఒక సూత్రము. సూత్రాన్ని శక్తి అంటే ఎట్లా? సూత్రాన్ని ఉపయోగించుకుంటే శక్తిగా మారవచ్చు. "ఇ=ఎమ్.సి$^2$ "అదొక సూత్రము. ప్రకృతిలో పరమాణు శక్తిని తయారు చేసుకునే సూత్రము. కాని "ఇ=ఎమ్.సి$^2$" పరమాణు శక్తి కాదు. కాని ఆ సూత్రము ప్రకృతిలోని శక్తిని పట్టుకునేందుకు ఒక దిశ ఇస్తుంది. సులభముగా పట్టుకోగలుగుతారు. గాయత్రి అంటే "గయాన్ త్రాయతి ఇతి గాయత్రి" ప్రాణములను రక్షించేది గాయత్రి. అదే ప్రాణశక్తి. ఆహారము తీసుకొని ప్రాణిగా ఉండడానికి కారణము ఆ ప్రాణశక్తే. ఆ ప్రాణశక్తినే గాయత్రి అంటున్నాము. పేరేమి అయితేనేమి? వాడు అల్లా అంటున్నాడు, వీడు గాడ్ అంటున్నాడు, ఏమన్నా అది ప్రాణశక్తే. ప్రాణశక్తి ఒక్కటే.

### పర్జన్య వర్షము:

ఆహారము లోపల ఉన్న దివ్యమైన శక్తిని అగ్ని సంపర్కము ద్వారా లేవదీసే ప్రక్రియ యజ్ఞము. యజ్ఞము చేసినపుడు ఆ ప్రాంతములో ప్రాణశక్తి వర్షిస్తుంది. తక్షణమే ఆ పర్జన్య వర్షం కురుస్తుంది. మరి మాకు తెలియటం లేదే. దున్నపోతు మీద వర్షం కురిస్తే ఏమవుతుంది? రాయి మీద పడితే అంటే ఇంకా మంచి ఉదాహరణ. కాని దున్నపోతు అనటంలో ఉద్దేశ్యం ఏమిటి? దుర్గా సప్తశతిలో మహిషాసురిని చంపటంలో అంతరార్ధం ఏమిటి? ప్రాణ శక్తికి మనిషికి సంబంధం ఏమిటి? మృత్యుదేవత అయిన యముడికి దున్నపోతుకి సంబంధం ఏమిటి? అని ఆలోచించమని చెప్తే కోపం కూడా వస్తుంది. కాని ఈనాడు ఈ విషయాలు స్పష్టముగా మాట్లాడుకోకపోతే మానవ జీవితమే నాశనం అయిపోతుంది. మానవ జీవితములో గొప్పదనం ఏమిటి? మానవ జీవితానికి లక్ష్యం ఏమిటి అని ఆలోచిస్తే దేవతలకి కూడా ఉపయోగపడగలడు. కాని వాడు ఒక పనిముట్టుగా మారాలి. 'కరిష్యే వచనం తవ' నువ్వు ఏమి చెపితే అది చేస్తాను అని గురువుతో చెప్పటమే మానవ జాతి యొక్క పరమార్ధము. ఇంకొక మాట అంటే

బుద్ధిహీనతే. ఒక పెన్ ఉన్నది. నేను నవలే వ్రాస్తాను. యండమూరి వ్రాస్తే వ్రాస్తాను, లేదా శ్రీరామ శర్మ ఆచార్య చెప్తే వ్రాస్తాను. అంటే? ఎవరు వ్రాసినా బాగా రాయాలి. బాగా రాస్తే మంచి పెన్ అంటాము. పరీక్షలో పేజీలు పేజీలు వ్రాయాలి. పెన్ను రాయటం మానేసింది. విసిరిపారేస్తారు ఆ పెన్నుని. అలాగే కరిష్యే వచనం తవ - గురువులు చెప్పినట్లు వ్రాయాలి. గురువులు చెప్పినట్లు నడుచుకోవాలి. లేదా మానవజాతి క్రింద జాతికి, జంతుస్థాయికి వెళ్లిపోతుంది. కరిష్యే వచనం తవ - ఇంకో మార్గం లేదు మానవుడికి.

నేచర్ ఈస్ ఆల్వేస్ రైట్. నేచర్ ఈజ్ గురు. అది సూత్రము. రేపు రాబోయే ధర్మాలలో ఈ రెండు నియమాలే ఉంటాయి. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ ప్రకృతిలో నీ కళ్ల ముందు ఏమి జరుగుతున్నా అది సరయినదే అని గుర్తించగలగాలి. నీకు నచ్చినా, నచ్చకపోయినా తరువాత ఏమి జరగాలి. నీవు కాస్త ఆలోచించగలుగుతే ప్రకృతి నిన్ను ఏమి చేయమంటుందో చెప్తుంది. అప్పుడు ప్రకృతి గురువు అవుతుంది. చంద్రమా మనసోజాతః - చంద్రుడు మనస్సు అయ్యాడు, సూర్యోచక్షే అజాయత- సూర్యుడు కళ్లు అయ్యాడు (పురుషసూక్తం). మనస్సు గొప్పదా, కళ్లు గొప్పవా? మనకు సూర్యుడు ముఖ్యం అనిపిస్తుంది. కాని ఆధ్యాత్మికత చంద్రుడు ముఖ్యం అని చెప్తుంది. అందు వల్ల చంద్రుడు ఊర్ధ్వలోకములో ఉన్నట్లు, సూర్యుడు అధోలోకములో ఉన్నట్లు చెబితే శాస్త్రజ్ఞులకి నవ్వు వస్తుంది. వీళ్లు భౌతికమైన సూర్యుని గురించి చంద్రుని గురించి మాట్లాడడం లేదు. మీ మనస్సుల, కళ్ల యొక్క ప్రిన్సిపిల్ గురించి (సూత్రాలు/సిద్ధాంతము) గురించి మాట్లాడుతున్నారు.

**ఉల్లిపాయ ప్రభావము :**

నువ్వు ఏ విధమైన ఆహారము తీసుకుంటావో ఆ రకమైన మనస్సు ఏర్పడుతుంది. క్రూరముగా ఉన్నవాడు శాఖాహారి అయినపుడు సాధువుగా మారిపోతాడు. కాని శాఖాహారులందరూ సాధువులుగా లేరు. అందువల్ల అన్నంతో పాటు తీసుకునే వస్తువుల సూక్ష్మసంస్కారాలు తెలియాలి. ఉల్లిపాయ తింటే ఆరోగ్యం బాగుండవచ్చు కాని సంస్కారాలు నాశనం అవుతాయి. అందువల్ల ఉల్లిపాయలు ఎప్పుడు తినాలి, ఎప్పుడు తినకూడదు తెలుసుకోవాలి. బ్రహ్మ చేసిన అశ్వమేధ యజ్ఞములో ప్రాణశక్తిగా పదార్థములలో దూరి కూర్చున్నాడు. చంద్రుడు మనస్సుగా మారాడు. సూర్యుడు కన్నుగా మారాడు. ఇది మానసిక తలము గురించి చెప్తున్నాము. భౌతిక సూర్యుని గురించి,



భౌతిక చంద్రుని గురించి చెప్పబడటం లేదు. భూః భువః స్వః - స్థూల, కామమయ, మనోమయ జగత్తులు. మనోమయ జగత్తులో రెండు తలాలు ఉంటాయి. అరూపా, సరూపా. అరూపా అంటే రూపము లేని మనస్సు (చంద్రుడు), సరూప రూపమగు మనస్సు (సూర్యుడు) ఏది గొప్ప? ఎప్పుడు ఏది అవసరమో అది గొప్ప.

యత్పురుషేణ హవిషా దేవా యజ్ఞ మత న్వత
వసన్తో ఆస్యాసి దాజ్యం గ్రోష్మ ఇద్మశ్శరద్దవిః (పురుషసూక్తం)

విరాట్ పురుషుడు చేసిన యజ్ఞములో వసంత ఋతువు నెయ్యి చేయవలసిన పని చేసింది. గ్రీష్మ ఋతువు సమిధల - ఇంధనం పని చేసింది. శరద్ ఋతువు హవిష్యాన్నం యొక్క పని చేసింది. నెయ్యి, సమిధలు, హవనసామాగ్రి, ఈ మూడు ప్రతి సారి మనకు నిత్య జీవితములో అవసరమవుతాయి.

మొట్టమొదట ఒక కోరిక ఏర్పడాలి. (ఇచ్ఛాశక్తి) ఆ కోరిక తీరటానికి కావలసిన ఇంధనం (జ్ఞానశక్తి) కావాలి. ఆ జ్ఞానమును ఆచరించాలి(క్రియాశక్తి) క్రియాశక్తి, ప్రాణశక్తి అన్నం ద్వారా వస్తుంది. మనము తినే అన్నము క్రియాశక్తిగా మారుతుంది. ఈ మూడు చరణాలు మన జీవితములో చాలా ముఖ్యము. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఇచ్ఛ అనేది హేమంత ఋతువు, జ్ఞానము గ్రీష్మఋతువు, క్రియాశక్తి శరద్ఋతువు. ఈ ప్రక్రియ అంతా సూక్ష్మ జగత్తులో జరుగుతుంది. అంతరిక్షములో జరుగుతుంది. విరాట్ పురుషుడు ఇంకా భౌతిక సృష్టి ప్రారంభము చేయలేదు.

జ్ఞానం సంపాదించుకోవాలనే తపన, ఆ తెలిసిన జ్ఞానాన్ని ఆచరించాలనే దీక్ష ఉండాలి. ఇది మానవజాతికి పరీక్షా కాలం. పిల్లవాడిని కొప్పడి చదువుకోమని చెప్తే, వాడు 5 రూపాయలు ఇయ్యి సినిమాకు వెళ్లాలి అంటే ఎలా ఉంటుంది? మీరు అడిగే కోరికలు గురువులకు అలాగే ఉంటాయి. అక్కడ కొంపలు అంటుకుపోతుంటే మా అమ్మాయికి ఇది కావాలి, మా అబ్బాయికి ఇది కావాలి అంటే ఎలా? వద్దు అని అనటం లేదు. కాని బాల బుద్ధి. మామూలు జగత్తులో మనిషి తన కాళ్ల మీద తాను నిలబడి, తన ప్రయత్నాలు చేసుకున్న తరువాత దేవుడా అంటాడు. ఇక్కడ అది కూడా లేదు.

**సక్రియ ఆసనాలుః-**

సక్రియ ఆసనాలు వల్ల కాటరాక్ట్ ఉండదు. సెర్వికల్ స్పాండిలైటిస్ ఉండదు. సయాటికా ఉండదు. మోకాళ్ల నొప్పులు ఉండవు. కానీ ప్రతి దినము అభ్యాసం చెయ్యాలి. సంవత్సరాల

తరబడి శరీరములో ఉన్న విషపదార్థములు (టాక్సిన్స్) రెండు, మూడు రోజులలో పోతాయా? తగ్గదని తెలిసినా డాక్టర్ల దగ్గర సంవత్సరాల తరబడి మందులు తీసుకుంటారు. సంవత్సరాల తరబడి ఈ సక్రియ ఆసనాల వల్ల ఖచ్ఛితముగా తగ్గుతాయి, కానీ చేయరు. అది మన మానసిక స్థితిని తెలుపుతుంది.

చాలా మందికి వయస్సుతో కాళ్లనొప్పులు, చేతుల నొప్పులు వస్తూంటాయి. వీటి కొరకు సక్రియ ఆసనాలు చెప్పబడ్డాయి. సక్రియ ఆసనాలు స్థిరముగా ఉండి చేసేవి. ఇవి మూడు రకాలుగా విభజింపబడ్డాయి.

1) కాళ్లు, చేతుల మీద ప్రభావం చూపేవి.

2) కడుపులో ఉన్న అంగములు అంటే మూత్రపిండములు, లివర్, స్ప్లీన్, పాంక్రియాస్, చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు, ప్రోస్టేట్ గ్లాండ్, ఓవరీస్ మీద ప్రభావం చూపేవి.

3) ప్రాణశక్తి ప్రభావాన్ని, పర్జన్యాన్ని కంట్రోల్ చేసేవి.

ప్రాణాయామానికి చెయ్యి పొజిషన్ ముఖ్యం. కొంచెం తెలివి ఉన్నవాడు అల్లుకు పోతాడు. ఊపిరితిత్తులలో మార్పులు తేవాలంటే చేతులను ఉపయోగించుకుంటాడు. దృష్టిలో మార్పు కావాలంటే కాళ్లను ఉపయోగించుకోవాలి. ఇవి మూల భూత సిద్ధాంతాలు. ఇది అర్థం అయితే ఎన్ని మాజిక్స్ అయినా చేయచ్చు. హిమాలయాలు వదిలి ఋషులు కిందకి రారు. కానీ ప్రపంచములోని అన్ని మార్పులు వారి వల్లే వస్తాయి. మనకి ఆలోచించడం రాదు. ఆలోచిస్తున్నామనే భ్రమలో ఉన్నాము. ఆలోచన ప్రవాహం విడుదల అయితే మన సంస్కారానికి తగిన ఆలోచనలు పట్టుకుంటాము. గంగానదిలో కుళ్లిపోయిన శవం కొట్టుకు వస్తూంటుంది. మంచి వాసన ఉన్న గులాబీ పువ్వు కొట్టుకు వస్తుంది. హిమాలయాల నుండి అద్భుతమైన వనమూలికల సారం కొట్టుకు వస్తుంది. మీరేమీ చూస్తారు. మీరేమి గ్రహిస్తారు. మన సంస్కారాల మీద ఆధారపడి ఉంటుంది. అలాగే ఏ ఆలోచన మీది కాదు. వాడు మంచి వాడు, వీడు చెడ్డవాడు. ఇవి మీ ఆలోచనలు కావు. అవి మీ ఆలోచనలని మీ భ్రమ. ఆ అపోహల నుండి మనము బయట పడాలి, ఇతరులను బయట పడేయాలి. ఆసనాలు దేనికి పనికి వస్తాయి. ఊపిరితిత్తులలోని సంస్కారములను పోగొట్టుకోవడానికి చేతులు, దృష్టిలోని సంస్కారములను పోగొట్టుకోవడానికి కాళ్ల సక్రియ ఆసనాలను ఉపయోగించుకోవాలి.

సంవత్సరాల తరబడి పనికిరాని ఆలోచనల వల్ల చేరిన విషపదార్థాల వల్ల నొప్పులు వస్తూంటాయి. చేతుల నొప్పులు వచ్చాయంటే లంగ్స్‌లో ఏదో సమస్య ఉందనే.



కాళ్లలో నొప్పులు వచ్చాయంటే మీ దృష్టిలో ఏదో సమస్య ఉందని. గురువుకి సమర్పణ చేసుకుంటే, ప్రతీ వాళ్లలో గురువును చూడగలిగితే ఈ నెప్పులు ఉండవు.

**మెడ ఎక్సర్‌సైజ్:**

మెడ ఎక్సర్‌సైజ్ చాలా ముఖ్యం. కాటారాక్ట్‌ను పోగొడుతుంది. కంటిదోషాలను పోగొడుతుంది. చూపును తీవ్రతరం చేస్తుంది. రెండు సంవత్సరాల పాటు ప్రతీ రోజు 2, 3 గంటలకు ఈ ఎక్సర్‌సైజ్ చేసుకునే వాళ్లకి కళ్లజోడు అవసరం ఉండదు. ఉన్న కళ్లజోడు తీసివేయబడుతుంది. దీనిలో ముందుకి వంగేడప్పుడు గొంతు క్రింద వత్తిడి రావాలి. దీనినే 'జలంధర బంధమనే' అద్భుతమైన ప్రక్రియ అంటారు. ఈ మెడ వ్యాయామం వల్ల సెర్వికల్ స్పాండిలైటిస్ పోతుంది. ఈ నెక్ ఎక్సర్‌సైజ్ చాలా నెమ్మదిగా చేయాలి. క్రింద నొక్కుకోవడానికి ప్రయత్నించాలి. ప్రతీ చోట వత్తిడి ఫీల్ అవ్వాలి. ఇది కూడా సక్రియ ఆసనాలలోకి వస్తుంది. ఆసనములలో ఆపోజిట్‌ని కలపాలి. అంటే ముందుకి వంగితే తరవాత వెనుకకి వంగాలి. ముందు కుడి పక్కకు వంచితే, తరవాత ఎడమ పక్కకి వంచాలి. ఒక వైపు చేసిన తరవాత రెండవ వైపు చేయకపోతే బట్టను ఒక ప్రక్కకి లాగి, రెండవ ప్రక్క లాగలేదనుకోండి. షర్ట్ అలా వేసుకుంటే ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఆ వత్తిడి, ఆ నొప్పి భరించగలుగుతే ఆ పొజిషన్‌లో ఉండండి. ప్రాణశక్తి ప్రవహిస్తుంది.

**ఏ పొజిషన్‌లో నయినా నొప్పి వస్తే ఏం చేయాలి?**

ఎదైనా ఒక పొజిషన్‌లో నొప్పి వస్తే ముందు ఆ పొజిషన్ నుంచి బయటకు రావాలి. వచ్చాక ఆ పొజిషన్ రిపీట్ చేస్తాము. రిపీట్ చేస్తున్నప్పుడు నొప్పి ఎక్కడ ప్రారంభం అవుతోందో గమనించుకుని ఆ పొజిషన్‌లో ఆగిపోతే నొప్పి పోతుంది. అగిపోతే ప్రాణశక్తి ప్రవహిస్తుంది. నెప్పి అంటే అర్థం అక్కడ ఏదో తప్పు ఉందని జ్ఞానేంద్రియం చెబుతుంది. దానికి ప్రకృతి రియాక్ట్ అవుతుంది. శరీరములో అంతర్గతంగా ఉన్న కర్మేంద్రియములు రియాక్ట్ అవుతాయి. వాటిని కడిగేస్తాయి. ఈ టెక్నిక్ గుర్తుంచుకుంటే చాలా రోగాలు నివారణ చేయవచ్చు. ఆ ఆసనమే తిరిగి వేయాలి. ఆ బాధ తీవ్రంగా ఉండకూడదు. ఎక్కడ నొప్పి కలిగిందో అక్కడే ఉండిపోతే మరునిమిషంలోనే నొప్పి తగ్గుతుంది చాలా చోట్ల. మనము సామూహికముగా ఆసనాలు వేస్తే సరియైన దృష్టి, సరియైన శ్వాస ప్రపంచానికి వెళ్తుంది. ప్రపంచానికి ఇవి రెండు కావాలి. ఇప్పుడున్నటువంటి నాయకులకు

సవ్యమైన ఆచరణ కావాలి, సవ్యమైన శ్వాస కావాలి. ఇవి చాలా సార్లు చేయాలి. కలిసి చేయాలి. రెండు, మూడు గంటలకి చేయాలి.

భాగవత మహా పురాణములోని 4వ స్కందములో 14వ ఆధ్యాయములో ఇలా చెప్పబడినది - రాజా వేన్ ఏమని చెప్పాడంటే - రాజు యొక్క శరీరములో అన్ని దేవతలు ఉంటారని చెప్పబడింది కనుక దేవతల పూజలు, యజ్ఞములు చెయ్యనవసరము లేదు. నన్నే పూజించాలి అని ఆర్డర్ వేసాడు. అప్పుడు ఏమి జరిగిందంటే ఋషి గణాలు అర్ధమయ్యేలాగా ఇలా చెప్పారు - అన్ని లోకముల దేవతలు యజ్ఞములో నివశిస్తారు. ఆ వేదత్రయ రూపమైనటువంటి ద్రవ్యమయినటువంటి, తపోమయమైనటువంటి విప్రగణాలు మీ యొక్క కళ్యాణం కొరకు, ప్రజల యొక్క సమృద్ధి కొరకు చిత్ర విచిత్రమైన యజ్ఞముల ద్వారా దేవతలను పూజిస్తారు. మీలాంటి రాజు అలాంటి యజ్ఞాలకు సహాయం చేయాలి. మీ యొక్క రాజ్యములో రకరకాల మానసిక స్థితిని తెలిపేటటువంటి శ్రీనారాయణుడు, దేవతా గణాలు సంతుష్ఠులై అందరి మనోవాంఛితాలు తీరుస్తారు. అందువల్ల యజ్ఞాలను అవహేళన చెయ్యద్దు అని అన్నారు.

ఇంత చెప్పినా, ఋషులు ఎంత నచ్చ చెప్పినా, ఆ రాజు నేను యజ్ఞాలను చేయనివ్వను అంటే అతనిని శపించి మృత్యుముఖములోనికి పంపారు. ఋషులు శపించటమేమిటనే ప్రశ్న ఇక్కడ వస్తుంది. ఋషులు ఎవరిని శపించరు. అతని యొక్క కర్మలే అతనిని ఆ స్థితికి తీసుకుని వెళ్లాయి. అశ్వమేధము యొక్క అద్భుత అవకాశాన్ని గుర్తుంచుకుని, చేయవలసిన పనులు చేయాలని ఉన్నప్పటికి చేయలేకపోయాడు. అదే శాపమంటే. తెలిసి ఆచరణలో పెట్టలేక పోవడమే.

చనిపోయిన రాజు వేన్ యొక్క చేతులను మధించారు. సక్రియ ఆసనాల పేరుతో చెప్తున్నది అదే. దీని వల్ల పృధు అనే చక్రవర్తి ఆవిర్భవించాడు. ఆయన పేరు మీదనే భూమండలాన్ని పృధ్వి అన్నారు. ఎన్నో అద్భుతమైన యజ్ఞాలను చేసిన మహారాజు. రాజా వేన్ యొక్క చేతుల మంధనం నుంచి ఆవిర్భవించాడు. చేతులు వాయువు యొక్క కర్మేంద్రియాలు. వాయువు యొక్క కర్మేంద్రియాలు శ్వాస మీద ఆధారపడి ఉంటాయి. శ్వాసనే ప్రాణవిద్య అని చెప్తాం. అందుచేత యజ్ఞం యొక్క మంధన ప్రక్రియ చేతులతో జరుగుతుంది. సక్రీయ ఆసనాల వల్ల హై బి.పి., ఊపిరితిత్తులకు సంబంధించిన ఏ రోగమయినా, ఆస్తమా, బ్రాంకైటిస్ మొదలైనవి పోతాయి. చర్మ సంబంధమైన సమస్యలు, రక్తప్రసరణకి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడతాయి. కానీ ఆహారపు



అలవాట్లు మారాలి. మనము తినే గడ్డి తింటూ, రోగాలు తగ్గాలంటే తగ్గవు.

ఎప్పుడైతే సక్రియాసనములో చేతుల వేళ్ల వెడల్పు చేస్తారో, ప్రపంచములో ఉన్న 5 ప్రవాహాలు మంధనం చేస్తున్నారు. మూసేసినప్పుడు ఏకీకృతము అవుతున్నాయి. ఏకీకృతము అయినటువంటి, విస్తరించినటువంటి ఆ శక్తిని ఎలా ఉపయోగించుకోవాలో ఋషులు చూచుకుంటారు. ఈ రోజులలో మనము టాక్స్ రూపములో కట్టే డబ్బు చాలడం లేదు. అందుచేత ప్రాణప్రవాహం పెంచాలి. ఇది రెగ్యులర్‌గా చెయ్యిమని చెప్పుంటే,అది కూడా చెయ్యక పోతే ఏమి అర్థం అయ్యింది. ఆ ఆవేదన, ఈ విజ్ఞానం తెలియాలి. లేదా తెలిసిన వాడు చెప్పినప్పుడు క్రోడికరించగలగాలి. చెప్పింది చేయాలి.

ఎవరు వినడం లేదు మాస్టారు. మనమెక్కడ వింటున్నాము. వినకనే కదా ఈ పరిస్థితి తెచ్చు కున్నాము. నా మాట ఎవరూ వినడం లేదే అనేది వదిలేయండి. నేను ఆచరించలేకపోతున్నానే అనే బాధ ఏర్పడడం లేదు. ముందు మనం ఆచరిద్దాం. ఈ విధమైన అవగాహన ఉన్నవాడు మహాత్ముడు. నెమ్మది నెమ్మదిగా వాడి జీవితము యొక్క సువాసన ఒక సంస్కర్తను తయారు చేస్తుంది. నెనొక్కడినే ఎందుకు బాగుపడాలి. ఇతరులకి కూడా దీని గురించి చెప్దాము అనుకునే వ్యక్తి సంస్కర్త.

ప్రపంచములో మానవజాతి వికాస క్రమములో 2000వ సంవత్సరము నుంచి చాలా అద్భుతమైన మార్పులు వస్తాయని ప్రపంచ మొత్తానికి తెలిసినటువంటి భవిష్యవాణి.

ప్రపంచ చరిత్రలో దేశాన్నే ఉపాస్యదేవతగా నిర్ణయించుకున్న దేశం భారతదేశము. ఇంకెక్కడా ఇది కనిపించదు. భారతమాత అనే కాన్సెప్ట్. హిట్లర్ జియో-పొలిటికల్ కాన్సెప్ట్ అనే విచిత్రమైన రహస్యాన్ని చేధించాడు. ఆ రహస్యం ఏమంటే దేశాన్ని కంట్రోల్ చేసేది పాలిటిక్స్ కాదు. జియోగ్రఫి, పాలిటిక్స్‌ని మలుస్తుంది. భౌగోళికమైన పరిస్థితికి అనుగుణ్యముగా రాజనీతి మలచబడుతుంది. భారతదేశం కనిపెట్టింది ఏమంటే దేశాన్ని రాజనీతిజ్ఞులు మలచరు. దేశము రాజనీతిజ్ఞులని మలుస్తుంది.

రాష్ట్రముల, ప్రపంచము యొక్క ఏకీకరణ ప్రయత్నాలు చాలా కాలం బట్టి జరుగుతున్నాయి(యు.ఎన్.ఓ). దేశములోని రాష్ట్రాలన్నీ కలిసి మెలసి ఆ దేశములోని ప్రాంతాల వలే ఉన్నట్లు, ప్రపంచములోని దేశాలన్నీ ఒకే విశ్వం యొక్క ప్రాంతాల వలె జీవించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పుడే కాదు, ఇంతకు ముందు అలెగ్జాండెర్ ప్రయత్నించాడు. ఈ మధ్యకాలములో హిట్లర్ ప్రయత్నించాడు. పూర్వకాలములో వైదికీ

ఋషులు ప్రపంచములో ఉన్న అన్నీ భౌగోళిక ప్రాంతాలు కూడా ఒకే చక్రవర్తి యొక్క శాసన తంత్రములో ఉండడం అనేది అశ్వమేధ యజ్ఞముల ద్వారా సాధించగలిగారు.

ఇప్పుడున్నటువంటి ఇన్ని దేశాల అవసరం ఉన్నదా? అన్ని భూభాగాలు ఒకే విశ్వంలోని విభిన్న రాష్ట్రములుగా జీవించవచ్చు. ఇది ఒక కామన్ లక్ష్యం ఉంటే సాధ్యం అవుతుంది. అందరూ ఒకే లక్ష్యసాధనకు జీవించగలిగితే సాధ్యము అవుతుంది. అటువంటి మానసిక స్థితిని యోగస్థితి అంటాము. దానికే అష్టాంగ యోగవిద్య అని పేరు. దీనిలో యమ-నియమములు, ఆసన-ప్రాణాయామములు, ప్రత్యాహార-ధారణ, ధ్యాన-సమాధి అనేవి 4 జంటలు.

ఇందులో ఆహారము మీద ఆధారపడేవి యమనియమములు. పృధ్వీ మండలం అంతా తీసుకున్నా, ఫలవంతమైన పదార్ధములు ముఖ్యముగా ఫలములుచూస్తే గమనించేది ఏమిటంటే మూడవవంతు నీరు ఉంటుంది వాటిలో. ఒక వంతు పదార్ధము ఉంటుంది. అందుకే మనము తీసుకునే ఆహారంలో నీటి ప్రాధాన్యత పెంచడం చాలా ముఖ్యం. అశ్వమేధ యజ్ఞం తరవాత చేసేటటువంటి అపభృత స్నానానికి చిహ్నముగా ఓం ద్యౌః శాంతిః అంతరిక్షగుం శాంతిః .... అని నీరు చల్లుతాము. ఏడు సముద్రాల అపభృత స్నానం ఎవరు చేయగలరు? యాక్చువల్‌గా అశ్వమేధ యజ్ఞం తరవాత 7 సముద్రాలు కలిసిపోతాయి. ఒకే వ్యక్తి యొక్క శాసన తంత్రానికి వస్తాయి. అపభృత స్నానంగా ఆ ఏడు సముద్రాలు కలుస్తాయి. ఆ ఏడు సముద్రాలకి మన దేశములో ఉన్న 7 నదులను లింక్ చేసారు. దానిని జియో-పాలిటిక్స్ అన్నారు. అదే మన శరీరములో ఉన్న ముఖ్యమైన నాడులు - రెండు చెవులలోకి వెళ్లే నాడులు, రెండు కళ్లలోకి వెళ్లే నాడులు, రెండు ముక్కులోకి వెళ్లేనాడులు, ఒకటి నోటిలోకి వెళ్లే నాడి. ఈ 7 నాడులు మన శరీరములో ఉన్న 7 నదులు. బాహ్య జగత్తులో ఉన్న 7 నదులను, బాహ్య జగత్తులో ఉన్న 7 సముద్రాలను కలిపే అద్భుత ప్రయోగం అశ్వమేధ యజ్ఞము. దానికి సంకేతముగా గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య వాజపేయ యజ్ఞ పరంపరని ''సంక్షిప్త గాయత్రి హవన విధి''' అనే పేరుతో మొదలు పెట్టారు. అదే మహాయజ్ఞములుగా, సహస్రకుండీ యజ్ఞములుగా ఎన్నో జరిగాయి. కానీ కావలసినది ప్రయాజ-అనుయాజ. ఎందుకు చేశాము, చేసిన తరవాత ఏమి చెయ్యాలి?

**అశ్వమేధ యజ్ఞ ఫలశృతిః-** ఒకానొక కాలములో సూర్యవంశపు రాజైన వైవస్వత మనువు

www.missionrk.com **అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము**

ఆయోధ్యలో చక్రవర్తిగా శాసనం చేస్తూండేవాడు. ఆయన నిరంతరం దానాలు, మహాయజ్ఞాలు చేస్తుండేవాడు. అందువల్ల ఆయోధ్యా నగరములో ఎవరికీ మృత్యువులేదు, వృద్ధాప్యము లేదు. అశ్వమేధ యజ్ఞముల ఫలశృతి ఇంకా గొప్పది. పూర్వకాలములో అశ్వమేధ యజ్ఞములు కేవలం లోకకళ్యాణం కొరకు జరిగేటటువంటి మహాయజ్ఞములు. వేదాలలో, ఉపనిషత్తులలో, దర్శనాలలో, పురాణాలలో అశ్వమేధ యజ్ఞ లాభాలు చాలా విశదముగా చెప్పబడ్డాయి. ప్రాచీన కాలములో అశ్వమేధ యజ్ఞములు మూడు లక్ష్యాలతో చేయబడేవి.

1) ప్రకృతి యొక్క సంతులన, 2) దేవతల అనుగ్రహము, 3) రాష్ట్రీయ సంఘటనము.

మత్స్య పురాణములో అశ్వమేధయజ్ఞములో పాలుపంచుకున్న వాడికి గయతీర్థము యొక్క లాభము, గంగాయమునల సంగమములో స్నానం చేసిన పుణ్యఫలం, కోటి యజ్ఞములు చేసిన పుణ్యఫలము లభిస్తుందని చెప్పబడింది. యజుర్వేదములో (25/46) అశ్వమేధం వల్ల సంపూర్ణ ప్రపంచము సుఖముగా ఉంటుందని చెప్పబడినది. గణములతో పాటు ఇంద్రుడు, సంపూర్ణ దేవతలు, ద్వాదశాదిత్యులు, 49 మరుత్‌గణాలు, సృష్టిలోని సమస్త ఔషధులు అశ్వమేధం వల్ల పుష్టి చెందుతాయి. ఐశ్వర్యవంతుడైన ఇంద్రుడు యజ్ఞం వల్ల మనుష్యుల శరీరాన్ని, వారి పిల్లలను శ్రేష్ఠ గుణ సంపన్నులుగా మారుస్తాడు. అశ్వమేధ యజ్ఞం వల్ల అన్ని కోరికలు తీరుతాయి. ఆయుష్షు పెరుగుతుంది. అశ్వమేధ యజ్ఞంలో పాలుపంచుకునవాళ్ల పుణ్యం ఎంత అంటే వాళ్లు తిని పారేసిన ఎంగిలి కూడా జంతువులను స్వర్ణమయంగా మారుస్తుంది. రాష్ట్రం లోని వ్యక్తుల సామర్థ్యాన్ని పెంచడమే అశ్వమేధము యొక్క ఉద్దేశ్యము.

# 24. భవిష్య ప్రణాళిక

అశ్వమేధము తరవాత ప్రతీనెల ఒక అశ్వమేధము జరగాలి. 12 నెలలలో 12 అశ్వమేధ యజ్ఞములలో 12 విషయములపై ఫోకస్ చేయాలి. ఫోకస్ అంటే లక్ష్యం. ఈ ఫోకస్ భాగవతం యొక్క 12 స్కందములపై జరుగుతుంది. అది ఋషులు ఇచ్చే ఉన్నారు. ఆచరిస్తే చాలు. క్రొత్తగా ఏమీ కనిపెట్టనక్కరలేదు. కానీ సమూహం కావాలి. 1000 కుండాలు పెట్టి యజ్ఞం ఎప్పుడైనా చేయవచ్చు. అది కర్మకాండ మాత్రమే అవుతుంది. దానిని ఉపయోగించుకోవడానికి భగవద్గీతలోని ఒక శ్లోకం ఉపయోగించుకుంటాము.

"అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మ బ్రహ్మవిదో జనాః" (భ.గీ8-24)

అగ్ని, జ్యోతి, అహః, శుక్లః - నాలుగు కాలములలో (ఋతువులలో) ఈ నాలుగింటిపయినా ఫోకస్ చేద్దాం. మొదటి మూడు నెలలు అగ్ని మీద ఫోకస్, తరవాత 3 నెలలు జ్యోతి మీద ఫోకస్, తరవాత మూడు నెలలు అహః మీద ఫోకస్, తరవాత 3 నెలలు శుక్లః మీద ఫోకస్. శుక్ల యజుర్వేదం అని, కృష్ణయజుర్వేదం అని ఉన్నాయి. యజనము అంటే యజ్ఞము చేసే విధానము. శుక్ల పక్షములో చేయవచ్చు, కృష్ణ పక్షములో చేయవచ్చు. వీటిని సమన్వయం చేసుకోగలిగితే ఈక్వినాక్స్ చెప్పుకుంటాము. మేషరాశిలో వచ్చే ఇక్వినాక్స్ , తులరాశిలో వచ్చే ఇక్వినాక్స్ ఈ సెప్టెంబర్ 11 ననే సౌత్‌పోల్, నార్త్ పోల్ పటపటమన్నాయి. ఈ రోజననే వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద దాడి జరిగింది. చాలా సమన్వయాలున్నాయి. చాలా అద్భుతమైన కాలములో జీవిస్తున్నాము. చతుర్దశి పౌర్ణమి, ప్రతిపద. చాలా అభాండాలు వచ్చాయి. గురువుగారే 1000 కుండాలు దాటి చెయ్యకపోతే మీరు 2400, 5000 కుండాలతో యజ్ఞములు ఎలా చేస్తారు. అసంభవం అన్నారు. ఆడుతూ పాడుతూ చేసారు. దానికి కారణం ఏమిటంటే ప్రయాజ, అనుయాజ లేదు. చేసేశారు అంతే. ఎందుకు చేయించామంటే దానికి కావలిసిన మంత్ర శక్తి, తపశక్తి గురుదేవుల దగ్గర అనంతంగా ఉన్నది. శక్తి దిగుతుంది కాని ఉపయోగించుకోకపోతే? జరుగుతున్న తప్పు అది.

2000 ల సంవత్సరాల తరువాత ఈ అశ్వమేధ ప్రక్రియలు తిరిగి మొదలయ్యాయి. ఈ యజ్ఞ ప్రక్రియలను వన్ వరల్డ్ - వన్ రిలీజియన్, వన్ లాంగ్వేజి



కొరకు వినియోగించుకోవాలి ఒకే మతం. హిందూ మతం వద్దు, క్రైస్తవ మతం వద్దు, ముస్లిం మతం వద్దు. ఏ మతం వద్దు. ఏమి కావాలంటే దేహో దేవాలయ ప్రోక్తః - మానవ దేహమే దేవాలయం కావాలి. ప్రతి మానవ దేహములో ఉన్న దేవత్వం వెలికి రావాలి. దీని కొరకు మరల యమనియమాలు, ఆహారంలో మార్పు.

పూర్వ కాలములో అనేక మంది అశ్వమేధాలు చేశారు. చివరిసారిగా భారతదేశములో పుష్యమిత్రుడు, సముద్రగుప్తుడు లాంటి వారు అశ్వమేధము చేశారు. మరల సుమారు 2000ల సంవత్సరముల తరువాత ఈ అశ్వమేధ పరంపర ప్రారంభం అయ్యింది. ఈ ప్రారంభం యొక్క లక్ష్యము ఏమంటే వన్ వరల్డ్(ఒకే ప్రపంచము), వన్ రిలీజియన్(ఒకే ధర్మము), వన్ లాంగ్వేజ్ (ఒకే భాష).

**ఒకే ప్రపంచము (వన్ వరల్డ్):**

భారతదేశము గొప్పదయిపోవటము గాదు. భారతదేశముతో సహా మిగతా అన్ని దేశాలు గొప్పవిగా అయిపోవాలి. ఈ దేశాల మధ్య ఎల్లలు ఉండకూడదు. ఇప్పుడు తమిళనాడుకి వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసా అక్కరలేదు. అలాగే ఏ దేశానికి వెళ్లాలన్నా వీసా, పస్‌పోర్ట్ అక్కర్లేని పరిస్థితి వస్తుంది.

**ఒకే ధర్మము (వన్ రిలీజియన్):**

ఒకే సంస్కృతి. భారతదేశములో కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు ఒకే పండుగలు జరుపుకుంటారు. ఈ పండుగల వెనకాతల వున్న కథలు కూడా ఒక్కటే. భాష మారుతుంది. సాంప్రదాయం మారలేదు. ఎందుకంటే అది మానవ శరీరానికి సంబంధించిన కథలే. హిందుత్వము కాదు చెప్పుకోలసినది. మన పూర్వీకులు మానవ శరీర విజ్ఞానము బాగా అర్థం చేసుకున్నారు. దేహో దేవాలయ ప్రోక్తః ఇక్కడ హిందూ మతమేమి లేదు. శరీర ధర్మాన్ని గురించి మాట్లాడుతున్నాము. ఆ శరీరాన్ని లొంగదీసే విధానాన్ని గురించి మాట్లాడుతున్నాము.

**ఒకే భాష (వన్ ల్యాంగ్వేజ్):**

ప్రకృతిలోని భాష మౌనము. ప్రకృతిలో ఉన్న జీవాణువుల భాష. రామకృష్ణపరమహంసకు చీమలు మాట్లాడుకునేది అర్థమయ్యేదట. శిర్డిసాయి బల్లులు మాట్లాడుకుంటే చేప్పేవాడు. ప్రాణుల భాష తెలుసుకోవటానికి కావలసిన చేతనత్వము పెంపొందించుకోవాలి. అది ఉంటే ఆ మౌనభాష తెలిస్తే ఎవరు ఏమనుకుంటున్నారో

www.missionrk.com **అశ్వమేధయజ్ఞము - చేతనత్వ విజ్ఞానము**

తెలుస్తుంది.

గురువుల దగ్గర మనకు ఆ అనుభూతి ఉన్నది. అన్ని వారికి తెలిసి పోతున్నాయని. ఆ భాష మౌనము. అది ఆజ్ఞా చక్రమును కేంద్రముగా చేసుకుంటుంది. చెట్టు ఏమి చెప్తుంది మనకి? కైకేయికి తెలుసుట ఆ భాష. చాలా విచిత్రమైన రాజులు, రాణులు ఉన్న దేశము మనది. మనము తెలుసుకోవచ్చు. ఇవన్నీ తెలుసుకోవటానికి కావలసిన సప్త నదులు, సప్త ద్వీపాలు, ఏడు రకాలైన పదములతో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యానం ద్వారా వచ్చే సమాధి స్థితిలో ఉండే సమూహాలు నిర్మిద్దామనే కోరికతో అశ్వమేధ యజ్ఞాలు చేస్తున్నాము.

**ఒకే ప్రపంచము,ఒకే మతము, ఒకే భాష.**

www.missionrk.com అశ్వమేధయజ్ఞము – చేతనత్వ విజ్ఞానము